

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+20 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 148

శుక్రవారం 18-8-2017



సానియా జంట జోరు...
సిన్సినాటి ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన భారత స్టార్
-స్పోర్ట్స్‌లో



పుత్తడి పరుగు
ఢిల్లీలో రూ. 30,000 దాటిన ధర. రూ.745 పెరిగిన వెండి ధర
-14లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR| KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఉగ్రదాడి దృశ్యం. (ఇన్‌సెట్లో) పోలీసులు అరెస్టు చేసిన అనుమానితుడు ఔకబిర్

స్పెయిన్‌లో ఉగ్ర దాడి

13 మంది మృతి..

50 మందికి తీవ్ర గాయాలు

- పాదచారులపైకి దూసుకెళ్లిన వ్యాను
- అప్రమత్తమైన ఐరోపా దేశాలు
- బాధితుల్లో భారతీయులు లేరు: సుష్మ

11లో



గురువారం ఢిల్లీలో యువ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ

అవినీతి.. వ్యవస్థీకృతమైంది

దానిని పెకిలించేందుకు చర్యలు తీసుకుంటున్నాం

యువ వాణిజ్యవేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ

- సామాన్యుల కష్టాలను తొలగించేందుకు మరిన్ని కార్యక్రమాలు
- ప్రతి భారతీయుడు నవభారత నిర్మాణం కోసం శ్రమించాలి
- గతంలో మంత్రుల ప్రతిపాదనల ఆధారంగా 'పద్మ' అవార్డులు
- ఇప్పుడు ఎవరైనా సరైన వ్యక్తులను అవార్డులకు సిఫారసు చేయవచ్చు

11లో



జయ మృతిపై విచారణ కమిషన్

- అన్నాడీఎంకే అధినేత్రి, దివంగత ముఖ్యమంత్రి జయలలిత మరణంపై తమిళనాడు సీఎం ఎడపాడి పళనిస్వామి న్యాయ విచారణకు ఆదేశించారు. మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జయలలిత మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవడంతో వాటి నివృత్తి కోసమే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు పళనిస్వామి చెప్పారు.

- వివరాలు 11లో

మన పాతబస్తీలో..



మరో పుత్తడిబొమ్మ

మళ్లీ వేటాడిన ముసలి షేక్


76 ఏళ్ల అరబ్ షేక్‌తో మైనర్ బాలికకు పెళ్లి
రూ.5 లక్షలు తీసుకొని వివాహం జరిపించిన మేనత్త
కష్టాలు తీరుతాయంటూ తల్లిదండ్రులకు మాయమాటలు
ఒమన్‌కు వెళ్లాక అమ్మాయికి నరకం
షేక్ కొడుకులు, మనవళ్ల లైంగిక దాడి
ఇక్కడుంటే చనిపోతానంటూ ఫోన్ చేసిన బాలిక
పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు
మేనత్తపై కేసు.. మైనర్‌ను తెస్తామని వెల్లడి

సాక్షి హైదరాబాద్: అరబ్బుల దాష్టీకాలకు పాతబస్తీ అమ్మాయిలు బలవుతున్నారు. ఎడారి దేశం నుంచి వచ్చి వాలుతున్న కామాంధులు మైనర్లను కూడా పెళ్లిళ్లు చేసుకొని వారి గొంతు కోస్తున్నారు. తల్లిదండ్రులకు లక్షల్లో డబ్బు ఆశ చూపి అమ్మాయిలను పెళ్లి చేసుకోవడం, తర్వాత వారి దేశం తీసుకెళ్లడం, కామవాంఛ తీరిన తర్వాత నరకం చూపిస్తుండటంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు. షేక్ కుటుంబీకులు కూడా లైంగిక దాడులకు పాల్పడుతుండటంతో దేశం కాని దేశంలో అత్యంత దుర్భర జీవితాలను గడుపుతున్నారు. తాజాగా ఇలాంటిదే ఓ ఘటన వెలుగుచూసింది. తొమ్మిదో తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయిని ఆమె మేనత్తే ఒమన్‌కు చెందిన 76 ఏళ్ల అరబ్ షేక్‌కు కట్టబెట్టింది. పెళ్లి తర్వాత ఒమన్ వెళ్లిన ఆ అమ్మాయి తన దారుణ పరిస్థితిని తల్లిదండ్రులకు ఫోన్‌లో తెలిపింది. ఈ నరకం నుంచి తనను కాపాడకుంటే విషం తాగి చనిపోతానని విలపించింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో డీసీపీ వి.సత్యనారాయణ, అదనపు డీసీపీ కె.బాబురావులు గురువారం ఈ వివరాలు వెల్లడించారు.

మాయమాటలు చెప్పి పెళ్లి..

ఫలక్‌నుమా పరిధిలోని నవాబ్‌సాబ్‌కుంట ప్రాంతానికి చెందిన

మిగతా 6వ పేజీలో ▶



సంప్రదాయ వృత్తుల్లోనే ఆరు లక్షల మంది

అత్యధికంగా 91 వేల మంది లాండ్రీ వర్కర్లు

- 85 వేల మంది గీత కార్మికులు.. 75 వేల మంది కార్పెంటర్లు
- పని చేసే వయసులో ఉన్నవారు మొత్తం 2.39 కోట్ల మంది
- సమగ్ర సర్వేలో తేలిన లెక్కలివీ..
- కులాల వారీగా వృత్తిదారులకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ ప్రణాళికలు

సాక్షి, హైదరాబాద్

కుల వృత్తులకు చేదోడుగా నిలిచేందుకు రాష్ట్ర సర్కారు కసరత్తు చేస్తోంది. వృత్తిదారులకు నైపుణ్యాల శిక్షణతో పాటు ఆధునిక వసతులు కల్పిస్తే.. గ్రామాల ఆర్థిక స్థితిగతులు వృద్ధి చెందుతాయని రాష్ట్రంలో ఇప్పటివరకు నిర్వహించిన సామాజిక ఆర్థిక విశ్లేషణలు స్పష్టం చేశాయి. దీంతో వారి అభ్యున్నతి కోసం పలు పథకాలు రచించింది. ప్రధాన వృత్తులకు అనుబంధంగా కులవృత్తులు, వృత్తిదారులు, చిన్నాచితక పనులు చేసుకొని బతికే వారిని లక్ష్యంగా ఎంచుకుంది. సమగ్ర సర్వే సందర్భంగా ప్రభుత్వం 15 నుంచి 59 ఏళ్ల వయసు మధ్యలో ఉన్న వారందరినీ పనిచేసే వయసు వారీగా

మిగతా 2వ పేజీలో ▶

మెడికల్ డివైజెస్, ఫార్మాసిటీలపై

ఫోకస్ పెట్టండి

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశం

- 8,500 ఎకరాలు అవసరమని ప్రాథమిక అంచనా
- ఈ పార్కుల ద్వారా కలిగే లాభాలను ప్రజలకు తెలపండి
- 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం మళ్లీ నంబర్ వన్‌గా నిలవాలి



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ ఫార్మా సిటీ, మెడికల్ డివైజెస్ పార్కుల పురోగతిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, నిర్ణీత గడువులోగా వీటిని పూర్తి చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అధికారులను ఆదేశించారు. ఏరోస్పేస్ రంగంలో మరిన్ని పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేయాలన్నారు. భాగ్యనగరంలో ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక కంపెనీలు ఉన్నాయని, మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను నగరానికి తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు పలు కంపెనీల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆసక్తిని బట్టి ఈ రెండు పార్కులకు ప్రాథమికంగా దాదాపు 8,500 ఎకరాల

మిగతా 2వ పేజీలో ▶

ప్రమోషన్లు.. మాకంటే మాకు

విద్యాశాఖలో పదోన్నతుల లొల్లి

- పర్యవేక్షణాధికారుల పోస్టుల కోసం వెల్లువెత్తుతున్న డిమాండ్లు
- ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్ల పట్టు
- తమకు కూడా ఇవ్వాలంటున్న జోనల్ కేడర్ టీచర్లు
- ఏకీకృతం పరిధిలోకి తేవాలంటున్న గిరిజన ఉపాధ్యాయులు
- ఏం చేయాలన్న దానిపై విద్యాశాఖ తర్జనభర్జన



6లో

బీ ఇండిపెండెంట్..!

సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు హైదరాబాదీల యత్నం

- గతేడాదిగా ఇండిపెండెంట్ ఇళ్ల కొనుగోలులో 25% పెరుగుదల
- శివారు ప్రాంతాల్లో తక్కువ బడ్జెట్ స్వతంత్ర ఇళ్లపై దృష్టి
- వాణిజ్య, వ్యాపార, ఉపాధి, విద్యా అవకాశాలు పెరగడమే కారణం
- ప్రాపర్టీ సెర్చ్ ట్రెండ్స్ సర్వేలో వెల్లడి



సాక్షి, హైదరాబాద్

అజయ్ ఓ ప్రైవేటు ఉద్యోగి. వేతనం రూ.35 వేలు. ప్రధాన నగరంలో ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటున్న అతను.. ఇటీవల శివారు ప్రాంతాల్లో సొంతిల్లు కొనుగోలుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అపార్ట్‌మెంట్ కంటే.. శివారు ప్రాంతాల్లో రూ.25 నుంచి రూ.28 లక్షల్లో ఇండిపెండెంట్ హౌస్ కొనుగోలుకే అతను మొగ్గు చూపుతున్నాడు. ఇది అజయ్ ఒక్కరి ఆలోచనే కాదు.. ఇటీవలి కాలంలో మధ్యతరగతి వేతనజీవులంతా దాదాపు స్వతంత్ర గృహాల కొనుగోలుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది.

రియాల్టీలో నయా ట్రెండ్..

రణగొణ ధ్వనులు లేని.. స్వచ్ఛమైన గాలి, వెలుతురు ఉండే ఆహ్లాదకర వాతావరణంలో సొంతిల్లు.. అదీ ఇండిపెండెంట్ హౌస్ కొనుగోలుకు గ్రేటర్ వాసులు ఇటీవల ఆసక్తి కనబరుస్తున్నారు. ఇరుకు గదులు.. అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారు సైతం.. శివారు ప్రాంతాల్లో స్వతంత్ర గృహాలైతేనే మేలన్న నిశ్చితాభిప్రాయానికి రావడం నగర రియాల్టీలో నయా ట్రెండ్‌గా మారింది. ఐటీ, బీపీవో, కేపీవో, ప్రైవేట్, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న వేతనజీవులు వారి స్తోమత, స్థాయిని బట్టి ఇంటి కొనుగోలుకు మక్కువ చూపుతున్నట్లు తాజా అధ్యయనంలో తేలింది. వీరు ప్రధాన నగరానికి 20-25 కి.మీ. దూరంలో ఉన్న శివారు ప్రాంతాల్లో స్వతంత్ర గృహాల కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నారట. ఏడాదిగా ఈ రంగంలో 25 శాతం పెరుగుదల నమోదైనట్లు ప్రముఖ రియాల్టీ సైట్ మ్యాజిక్ బ్రిక్స్.. హైదరాబాద్‌లో ఇళ్ల కొనుగోలు విషయంలో కన్స్యూమర్ సెర్చ్ ట్రెండ్స్‌పై తాజా అధ్యయనంలో తేలింది.

ట్రెండ్ ఇదీ..

సొంతింటి కలను నిజం చేసుకునేందుకు గత ఏడాదిగా వివిధ సైట్లలో సెర్చ్ చేస్తున్న వారి సంఖ్య ఇలా ఉంది...

ఇంటి ధర	జూలై 2016	జూలై 2017
రూ.25-80 లక్షలు	17,500	21,900
రూ.80 లక్షలు - రూ.1.50 కోట్లు	5,700	7,200

జీవించేందుకు అనువైన నగరం..



ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే జీవించేందుకు హైదరాబాద్ అత్యంత అనువైన నగరం. శివారు ప్రాంతాల్లో విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరిగాయి. తాగునీరు, రహదారుల వంటి మౌలిక సదుపాయాలు పెరగడంతో రియాల్టీ రంగం వేగంగా పురోగమిస్తోంది. ఇదే క్రమంలో సొంతింటి కల నిజం చేసుకునే వారికి తమ బడ్జెట్‌లోనే ఇళ్లు లభిస్తుండడంతో ఈ ట్రెండ్ పెరిగింది.
– రాంరెడ్డి, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు

మహానగరంలో తాజా పరిస్థితి ఇదీ..

మహానగరం శరవేగంగా విస్తరిస్తుండటం.. శివార్లలో వాణిజ్య, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెరగడం, కోర్ సిటీలో ధరలు ఆకాశాన్నంటడంతో వేతనజీవులు, మధ్యతరగతి ప్రజలు శివారు ప్రాంతాల్లో సొంతింటి కొనుగోలు యత్నాలు చేస్తున్నారు. దీంతో హయత్‌నగర్, అత్తాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో ఇటీవలికాలంలో స్వతంత్ర గృహాలు(ఇండిపెండెంట్), విల్లాల నిర్మాణం ఊపందుకుంది. గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇండిపెండెంట్ ఇళ్ల ప్రాజెక్టులు 200 వరకు ఉన్నట్లు రియాల్టీ వర్గాలు చెపుతున్నాయి. వీటిల్లో సుమారు 25 వేల వరకు స్వతంత్ర గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, ప్రధానంగా రూ.25 లక్షల నుంచి రూ.80 లక్షలలోపు ధర పలికే ఇళ్లకు డిమాండ్ 25% పెరిగినట్లు తెలిపాయి.

బెంగళూరు కంటే ధరలు తక్కువే..

అభివృద్ధి, ఐటీ రంగంలో బెంగళూరు నగరంతో పోటీపడుతున్న గ్రేటర్ సిటీలో సొంతింటి ధరలు అక్కడితో పోలిస్తే 20% మేర తక్కువే. ఉదాహరణకు నగరంలో ప్రాంతాన్ని బట్టి, కల్పించే మౌలిక వసతులను బట్టి ప్రతి చదరపు అడుగు నిర్మాణ వైశాల్యానికి రూ.3 వేల నుంచి రూ.4 వేల ధర పలుకుతుండగా.. బెంగళూరులో రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ధర పలుకుతోందని బిల్డర్లు చెబుతున్నారు. దీంతో వేతనజీవులతోపాటు ఎన్‌ఆర్‌ఐలు నగరంలో గృహాలు, విల్లాల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. గృహరుణాలపై వడ్డీరేట్లు తగ్గించడం వల్ల కూడా వినియోగదారులు సొంతింటి ప్రయత్నాలు చేస్తున్నారని చెపుతున్నారు.

సాక్షి ఫొటో జర్నలిస్టులకు అవార్డులు

సాక్షి, హైదరాబాద్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో పలు కేటగిరీల్లో సాక్షి ఫొటో జర్నలిస్టులు విజేతలుగా నిలిచారు. బంగారుతెలంగాణ కేటగిరీలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంపై బెస్ట్ ఫొటో తీసినందుకు సంగారెడ్డి జిల్లా ఫొటో జర్నలిస్టు శివప్రసాద్ ప్రోత్సాహక బహుమతి (కన్సోలేషన్ ప్రైజ్) దక్కించుకున్నాడు. కేటగిరీ-2లో జనగామ జిల్లా ఫొటో జర్నలిస్టు జి.వేణుగోపాల్ తృతీయ బహుమతి, హైదరాబాద్ ఫొటో జర్నలిస్టు ఎం.రవి కన్సోలేషన్ ప్రైజ్ సొంతం చేసుకున్నారు. కేటగిరీ-3లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫొటో జర్నలిస్టు వై.శ్రీకాంత్ ప్రథమ బహుమతి, హైదరాబాద్ ఫొటో జర్నలిస్టు ఎ.సురేశ్ కుమార్ తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఇదే కేటగిరీలో కరీంగనర్ ఫొటో జర్నలిస్టు జి.స్వామి ప్రోత్సాహక బహుమతి దక్కించుకున్నాడు. వీరంతా ఈ నెల 19న హైదారాబాద్‌లో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతులు అందుకోనున్నారు.

టీపీజేఏ అవార్డుల్లోనూ హవా: తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లోనూ సాక్షి ఫొటో జర్నలిస్టులు పలు అవార్డులు దక్కించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫొటో జర్నలిస్టు దశరథ్ రజువా, హైదరాబాద్ ఫొటో జర్నలిస్టు రాకేశ్, మహబూబ్‌నగర్ ఫొటో జర్నలిస్టు భాస్కరాచారి కన్సోలేషన్ ప్రైజులు సొంతం చేసుకున్నారు. వీరంతా 19న అవార్డులు అందుకోనున్నారు.

సంప్రదాయ వృత్తుల్లోనే ఆరు లక్షల మంది

▶ మొదటి పేజీ తరువాయి


గుర్తించి.. వృత్తిదారుల సమగ్ర వివరాలను సేకరించింది. ఇందులో పలు ఆసక్తికరమైన అంశాలు వెల్లడయ్యాయి. ఆ వివరాలివీ..

రోజువారీ కూలీలే ఎక్కువ

రాష్ట్రంలో పనిచేసే వారిలో రోజువారీ కూలీలే అత్యధికంగా ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 2.39 కోట్ల మంది పని చేసే వయసులో ఉండగా.. వారిలో 31 శాతానికిపైగా రోజువారీ కూలీలున్నారు. 29 శాతంతో రెండో స్థానంలో వ్యవసాయ కార్మికులున్నారు. 11 శాతం మంది సొంత వ్యవసాయం చేసుకునే రైతులున్నారు. వీరిది మూడో స్థానం. బీడీ కార్మికులు 4 శాతం మంది ఉన్నారు. తర్వాతి స్థానంలో డ్రైవర్లు, చిల్లర వ్యాపారులు, వలస కూలీలు, ఇతర వృత్తులు, ఇతర నైపుణ్యాలున్న వారున్నారు. దాదాపు లక్ష మంది ఇతర దేశాల్లో పని చేస్తున్నారు.

లాండ్రీ వర్కర్లు అత్యధికం

రాష్ట్రంలో ఆరు లక్షల మందికి పైగా సంప్రదాయ వృత్తుల్లో ఉన్నారు. వీరిలో అత్యధిక సంఖ్యలో ఉన్నది లాండ్రీ వర్కర్లు (రజకులు). గీత కార్మికులు రెండో స్థానంలో ఉన్నారు. తర్వాతి స్థానంలో చర్మకారులు, వడ్రంగులు, చేనేత కారులు, క్షురకులు, జాలర్లు, దర్జీలు, బంగారం పనివారు (స్వర్ణకారులు), పశుపోషకులు, కమ్మర్లు, కుమ్మర్లు, లోహ విగ్రహాలు తయారు చేసేవారున్నారు. సంప్రదాయ వృత్తులన్నీ కులాలతో ముడిపడి ఉన్నవి కావటంతో సంక్షేమ కార్యక్రమాల్లో వీరిని లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు రూపకల్పన చేస్తోంది. యాదవులను, గంగపుత్ర, ముదిరాజ్, బోయ కులాలకు ఇప్పటికే గొర్రెల పంపిణీ పథకం, చేపల పంపిణీ పథకాలను అమలు చేస్తోంది. రజకులు, నాయీబ్రాహ్మణుల పథకాలకు రూ.500 కోట్లు కేటాయించింది. వీటితో రజకులకు వాషింగ్ మిషన్లు, డ్రయర్లు, ఐరన్ బాక్సుల పంపిణీ, ధోబీఘాట్ల నిర్మాణంతో పాటు నాయీ బ్రాహ్మణులకు మోడర్న్ సెలూన్లను నెలకొల్పే పథకాలకు రూపకల్పన చేస్తోంది. విశ్వకర్మలుగా పిలిచే ఔసల, కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పకారులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించేందుకు రూ.200 కోట్లు, బట్టలు కుట్టే మేర, గీత కార్మికులకు, కుమ్మరి పనివారికి పరికరాల పంపిణీ, ఎంబీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ.1,000 కోట్లు, చేనేతలకు రూ.1,200 కోట్లు కేటాయించింది.



వలస వెళ్లింది 93 వేల మంది

రాష్ట్రం నుంచి దాదాపు 93 వేల మంది ఇతర దేశాల్లో పని చేసేందుకు వలస వెళ్లారు. వలస జీవులతో పాటు నిరుద్యోగుల సంఖ్య భారీగానే ఉందని సర్వేలన్నీ వెల్లడిస్తున్నాయి. అసలు ఏ పని చేయకుండా ఉన్న కేటగిరీలో దాదాపు 8.36 లక్షల మంది ఉన్నారు. వీరందరూ నిరుద్యోగులని, నిరుద్యోగం కారణంగానే తాము ఏ పని చేయడం లేదని చెప్పుకున్నట్లు ఇటీవల ఆర్థిక, సామాజిక సర్వే సైతం వెల్లడించింది.

ఫీజు బకాయిలకు మోక్షం

రూ.418.11 కోట్లు విడుదల

సాక్షి, హైదరాబాద్: పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉపకార వేతనాలకు మోక్షం లభించింది. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతన నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. తొలివిడతలో రూ.418.11 కోట్లు విడుదల చేయగా వీటిని ప్రాధాన్యతాక్రమంలో విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో అధికారులు జమ చేశారు. 2016-17 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా 13.67 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతన పథకాలకు అర్హత సాధించారు. ఈ పథకాల కింద అర్హులకు దాదాపు రూ.2,050.55 కోట్లు చెల్లించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

దరఖాస్తుల పరిశీలన 60 శాతం పూర్తి

2016-17 విద్యా సంవత్సరంలో 13.67 లక్షల దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. ఏప్రిల్ రెండో వారంలో పరిశీలన ప్రక్రియ మొదలు పెట్టారు. వసతిగృహ సంక్షేమాధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది ఇప్పటివరకు 10.20 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. పరిశీలించిన దరఖాస్తులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల కింద రూ.1,556 కోట్లు చెల్లించాల్సి ఉంది.

వచ్చే నెలలో మరో రూ.400 కోట్లు!

ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతన బకాయిలకు సంబంధించి సెప్టెంబర్ రెండో వారంలో మరో రూ.400 కోట్లు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఆలోపు దరఖాస్తుల పరిశీలన సైతం పూర్తికానుందని, బకాయిలపై స్పష్టత వచ్చిన తర్వాత మూడోవిడత పెద్ద మొత్తంలో నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

మెరుగైన సేవలందించండి

రైల్వే సహాయ మంత్రి గొహెయిన్



సాక్షి, హైదరాబాద్: రైల్వే ప్రయాణికులకు మెరుగైన వసతులు అందించాలని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గొహెయిన్ పేర్కొన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. గురువారం ఆయన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ జాన్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

'ఫైన్‌ఆర్ట్స్' ప్రవేశాల్లో గందరగోళం!

ఓపెన్ కోటాలో పూర్తి సీట్లు భర్తీ చేయకపోవడంపై ఆందోళన

సాక్షి, హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్ వర్సిటీ ప్రవేశాల్లో గందరగోళం జరిగిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఓపెన్ కోటాలో సీట్లను భర్తీ చేయకుండా వాటిని పక్కనపెట్టి అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని వాపోతున్నారు. వర్సిటీలోని ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో బీఎఫ్‌ఏ కోర్సు కింద అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, యానిమేషన్, ఫొటోగ్రఫీ, శిల్పకళతో పాటు ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులు ఉన్నాయి. వీటిలో 60 సీట్ల చొప్పున ఉన్న యానిమేషన్, ఇంటీరియర్ డిజైనింగ్ విభాగాలు అన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులే. ఇవికాక మిగిలిన విభాగాల్లో రెగ్యులర్ కోర్సులున్నాయి. రెగ్యులర్ కోర్సుల్లోని సీట్లలో 15% సీట్లు ఓపెన్ కోటాలో భర్తీ చేయాల్సి ఉండగా, మిగిలిన 85% సీట్లను ఆంధ్రా, ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర వర్సిటీల వారికి 42:36:22 నిష్పత్తిలో కేటాయిస్తారు. సాధారణంగా ఓపెన్ కోటా సీట్లను భర్తీ చేశాక రిజర్వేషన్ కోటా సీట్లు భర్తీ చేస్తారు. ఓపెన్ కోటాలో అన్ని సీట్లు భర్తీ చేయకుండా పక్కన పెట్టడం అనుమానాలకు తావిస్తోంది.

ఇదీ ఉదాహరణ..

ఫొటోగ్రఫీ విభాగంలో 30 జనరల్, 15 సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లుండగా తొలి జాబితాలో 26 జనరల్, 9 సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు కేటాయించారు. ముందు ఓపెన్ కోటా సీట్లు భర్తీ చేశాక యూనివర్సిటీల నిష్పత్తి, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు భర్తీ చేయాల్సి ఉంది. అధికారులు ఓపెన్ కోటాలో రెండు సీట్లే భర్తీ చేసి, రెండు ఖాళీలు ఉంచి జాబితా ప్రకటించారు. ఓపెన్ కోటాలోని 4 సీట్లను, సెల్ఫ్ ఫైనాన్స్‌లో 6 సీట్లను భర్తీ చేయకుండా పక్కన పెట్టడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

మెడికల్ డివైజెస్, ఫార్మాసిటీలపై ఫోకస్ పెట్టండి

▶ మొదటి పేజీ తరువాయి

డిమాండ్ ఉందని తెలిపారు. పర్యావరణ అనుమతులకు సంబంధించి త్వరలోనే బహిరంగ విచారణ ఉన్నందున ఫార్మా సిటీ ద్వారా కలిగే లాభాలు, ఉద్యోగావకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జీరో లిక్విడ్ డిశ్చార్జి సదుపాయాలు కల్పిస్తున్నందున కాలుష్య ప్రమాదం కూడా ఉండదన్న విషయాన్ని వివరించాలని అధికారులను ఆదేశించారు. గురువారమిక్కడ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కేటీఆర్.. పరిశ్రమల శాఖ, ఐటీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు శాఖల్లో అమల్లో ఉన్న కార్యక్రమాలు, కొత్త ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.



గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కేటీఆర్

టాస్క్‌ను జిల్లాలకు విస్తరించండి

తెలంగాణ ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును మిషన్ భగీరథ ప్రాజెక్టుతో సమన్వయం చేసుకుంటున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు వివరించారు. మిషన్ భగీరథ ప్రాజెక్టుతోపాటే తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కూడా పూర్తవుతుందని చెప్పారు. టాస్క్ ద్వారా ఇప్పటిదాకా ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని, త్వరలో ఈ శిక్షణ కార్యక్రమాలను హెల్త్, ఫార్మా, ఆటోమోటివ్స్ రంగాలకు విస్తరిస్తామని తెలిపారు. టాస్క్ కేంద్రాలను జిల్లాలకు విస్తరించేందుకు దశల వారీగా ప్రయత్నాలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి శాఖాపరమైన మైలురాళ్లను ముందే తెలియజేయాలన్నారు. ఈ లక్ష్యం అందుకోలేని అధికారులపై కఠినంగా వ్యవహరించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. గతేడాది ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈసారి అదే స్థానాన్ని కొనసాగించేలా పనిచేయాలని అధికారులను కోరారు. పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పరిశ్రమల కమిషనర్ నదీమ్ అహ్మద్, టీఎస్ఐఐసీ ఎండీ వెంకట నర్సింహారెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇదండీ సంగతి



మంచి పని చేశార్సార్! అతన్ని దారిలోకి తెచ్చుకోవాలంటే ఇంతకు మించి మార్గం లేదు!

శాంతి భద్రతలే ప్రగతిపథ వారధులు

కేంద్ర హోం శాఖ సహాయమంత్రి కిరెన్ రిజిజు



సాక్షి, హైదరాబాద్: దేశం ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే శాంతి భద్రతల పరిరక్షణ అవసరమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు పేర్కొన్నారు. సీమాంతర ఉగ్రవాదం, డ్రగ్స్ అక్రమ రవాణా, దొంగ నోట్ల వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి పటిష్టమైన భద్రత ఉండాలని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకే)ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో జరిగిన 'జాతీయ భద్రతపై యువ సమ్మేళనం' అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇక ఎంతో కాలం భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండబోదని, దేశం పురోగమించడానికి ఇదే మంచి సమయమని పేర్కొన్నారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్ల వయసు లోపు వారేనని, ఈ యువత వృద్ధాప్యం పొందేలోపు మన దేశం సంపన్న దేశంగా ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడిని సంతోషంగా ఉంచాలనే ఉద్దేశంతోనే కేంద్రం ప్రజాసంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తోందని చెప్పారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని చెప్పారు. నెహ్రూ యువక కేంద్ర సంఘటన్ వైస్ చైర్మన్ శేఖర్‌రావు, యువకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విదేశీ కరెన్సీ పట్టివేత

శంషాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దుబాయ్ నుంచి ఎమిరేట్స్ ఎయిర్ లైన్స్ విమానంలో వస్తున్న ఓ ప్రయాణికుడి నుంచి రూ.57 లక్షల విలువైన విదేశీ కరెన్సీని డీఆర్ఐ అధికారులు బుధవారం రాత్రి తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. అధికారులు నిందితుడిని గురువారం కోర్టులో హాజరుపర్చారు.



శ్రీవారి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి

శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ లక్ష్మణరెడ్డి

సాక్షి, తిరుమల: రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి వచ్చారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకున్నారు. అనంతరం శ్రీవారిని, వకుళమాతను దర్శించుకుని, హుండీలో కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

హౌరా-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్ (విజయవాడ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా హౌరా–సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జె.వి.ఆర్.కె.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02514వ నంబరు రైలు ఈ నెల 18న అర్ధరాత్రి 1.05 గంటలకు హౌరాలో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4 గంటలకు సికింద్రాబాద్ చేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంబేడ్కర్ విద్యానిధికి 31 మంది ఎంపిక

సాక్షి, హైదరాబాద్: అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద 2017–18 విద్యా సంవత్సరానికి 31 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం ఈ మేరకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూలను దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి అజయ్‌మిశ్రా నేతృత్వంలో నిర్వహించారు. ఈ పథకం కింద 37 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 31 మంది అర్హత సాధించారని ఎస్సీ అభివృద్ధి శాఖ సంచాలకుడు కరుణాకర్ తెలిపారు. దీనిలో భాగంగా ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ప్రవేశ పరీక్ష–2017 ఫలితాలను గురువారం యూనివర్సిటీ విడుదల చేసింది. ఈ నెల 6వ తేదీన నిర్వహించిన రెండో దఫా ప్రవేశ పరీక్షకు 14,512 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో 12,018 మంది ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. అభ్యర్థులు ఫలితాలను https://www.braouonline.in వెబ్‌సైట్‌లో చూడవచ్చని విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. 2017–18 విద్యాసంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని విశ్వ విద్యాలయం వెల్లడించింది. విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు ఈ నెల 26వ తేదీ ఆఖరి గడువు.

సాక్షి

శుక్రవారం, ఆగస్టు, 18


కోర్టుల్లో కెమెరా కన్ను!

దేశంలో చాన్నాళ్లుగా అందరూ కోరుకుంటున్నట్టు న్యాయ స్థానాల్లో క్లోజ్డ్ సర్క్యూట్(సీసీ) కెమెరాలు రాబోతున్నాయి. రాష్ట్రానికి రెండు జిల్లాలు చొప్పున ఎంచుకుని అక్కడి జిల్లా న్యాయస్థానాల్లో కెమెరాలు అమర్చాలని మొన్న మార్చిలో ఆదేశాలిచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనం సర్వోన్నత న్యాయస్థానం మొదలుకొని దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో, ట్రిబ్యునళ్లలో ఈ ఏర్పాటు చేయాలంటూ మూడు రోజుల క్రితం ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదిక దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్ పడుతున్న కేసులపై అందరికీ ఆదుర్దా ఉంది. అయితే పరిష్కారంపై న్యాయవ్యవస్థతోసహా ఎవరికీ స్పష్టత లేదు. ఎందుకంటే ఇది ఏదో ఒక్క అంశంతో ముడిపడి ఉన్న సమస్య కాదు. చాలినంతగా న్యాయమూర్తులు లేకపోవడం మొదలుకొని చీటికి మాటికీ కేసులు వేసే ప్రభుత్వ యంత్రాంగం వైఖరి వరకూ ఇందులో ఎన్నో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, వివిధ రంగాలకు ట్రిబ్యునళ్లు, ఫ్యామిలీ కోర్టులు, మొబైల్ కోర్టులు, న్యాయస్థానాల సంఖ్య పెంచడం... ఇలా రకరకాల విధానాల ద్వారా పెండింగ్ సమస్యను దారికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ అందువల్ల పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే పెద్దగా ఎవరి దృష్టీ పడని అతి ముఖ్యమైన అంశం పారదర్శకత. కింది కోర్టుల్లో నిర్దేశించిన విధా నాలను పాటించక ఇష్టానుసారం వ్యవహరించడం పెండింగ్ కేసులు కొండలా పెరిగిపోవడానికి కారణమన్న వాదన ఎప్పటినుంచో ఉంది. కేసుల విచారణ తీరు తెన్నులను రికార్డు చేసేందుకు సీసీ కెమెరాలు అమరిస్తే అన్నీ పద్ధతిగా జరుగు తాయని ఇలా వాదించేవారి అభిప్రాయం. విచారణ దశలో వివిధ అంశాలను లిఖితపూర్వకంగా రికార్డు చేయడం ఎప్పటినుంచో ఉన్నదే. అయితే కేసులో కీల కమైనవని న్యాయమూర్తి భావించి మౌఖికంగా చెప్పే విషయాలు మాత్రమే అందులోకి ఎక్కుతాయి. కేసులో ఏది న్యాయమో, ఏది కాదో నిర్ధారించేందుకు ఆ అంశాలు ఉపయోగపడతాయి తప్ప మొత్తంగా విచారణ ఎలా జరుగుతున్నదో, తరచు వాయిదా పడటానికి దారితీస్తున్న పరిస్థితులేమిటో అవి తేటతెల్లం చేయలేవు. కేసు విచారణల వార్తల్ని సేకరించేందుకు మీడియాను దాదాపు అన్ని దేశాల్లోనూ అనుమతిస్తున్నారు. అయితే దానికుండే పరిమితులు దానికున్నాయి.

ఏ వ్యవస్థకైనా గోప్యతనేది అవసరమే కావొచ్చుగానీ అది మోతాదుకు మించి ఉంటే అవరోధంగా మారుతుంది. పకడ్బందీ పర్యవేక్షణ ఉన్నచోట అన్నీ సక్రమంగా కొనసాగుతాయి. లేనిపోని జాప్యానికి అడ్డుకట్ట పడుతుంది. హైకోర్టుల్లో పోర్టుఫోలియో జడ్జీలుండి తమ తమ పరిధుల్లోని జిల్లాల్లో ఏం జరుగుతున్నదో... కేసుల కదలిక ఎలా ఉంటున్నదో గమనిస్తుండటం, అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం ఇందులో భాగమే. అయితే ఇది ఎంతమాత్రమూ సరిపోదన్నది పారదర్శకత కోరుకునేవారి వాదన. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత ఆదాయానికి మించిన ఆస్తుల కేసు ఏళ్ల తరబడి సాగిన తీరుపై తీవ్ర విమర్శలు చెలరేగాయి. తీరా తుది తీర్పు వెలువడేనాటికి ఆమె కన్నుమూశారు. ఏదో ఒక సాకు చెప్పి న్యాయవాదులు వాయిదాలు కోరడం, న్యాయమూర్తులు ఉదారంగా అనుమతులీయడం ఒక ధోరణిగా మారింది. విచారణ ప్రక్రియంతా సీసీ కెమెరాల్లో రికార్డు చేస్తే ఈ ధోరణి ఎంతోకొంత తగ్గుతుంది. ఆమేరకు విశ్వసనీయత పెరుగుతుంది. అయితే అదే సమయంలో కేసును విచారించే న్యాయమూర్తిపై అది ఒత్తిడి కలగజేస్తుందన్నది కూడా నిజం. సాక్ష్యమూ, చట్టమూ తప్ప ఇతరత్రా అంశాల ప్రభావమేదీ కేసుపై పడకుండా చూసుకోవడం ఆ పీఠంపై ఉన్నవారికి ప్రధానమవుతుంది. న్యాయమూర్తి మాత్రమే కాదు... కేసుకు సంబంధించిన ఇరు పక్షాల న్యాయవాదులు, కోర్టు హాల్‌లో ఉండే సిబ్బంది, పోలీసు అధికారులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తారు.

చాలా దేశాల్లో కోర్టు విచారణలను కెమెరాల్లో రికార్డు చేసే సంప్రదాయం ఉంది. అమెరికాలో 1991లో తొలిసారి ఈ విధానం ప్రవేశపెట్టినప్పుడు అటు విమర్శలు, ఇటు ప్రశంసలు కూడా సమానంగా వచ్చాయి. ఆన్‌లైన్‌లో లభ్యమయ్యే ఆ వీడియోల వల్ల సొంత పనులపై బయటకు వెళ్లినప్పుడు సమస్యగా మారుతున్నదని న్యాయమూర్తులు కొందరు చెప్పారు. బాధితుల పక్షం న్యాయవాదిగా ఉన్న వారికి పెద్ద ఫర్వాలేదుగానీ... వారిని ఇబ్బందులపాలు చేసినవారి తరఫున వృత్తి ధర్మంతో వాదిస్తే అది తమపై వేరే అభిప్రాయం కలగజేస్తున్నదని వాపోయిన న్యాయవాదులున్నారు. మరోపక్క తమ గురించి అందరికీ తెలిసిపోతుందని సాక్ష్యం చెప్పేవారు భయాందోళనలకు గురికావడం, తడబడటం మామూలే. ఇలాంటి కారణాలు చూపి అమెరికాలోని కొన్ని ఫెడరల్ కోర్టులు కెమెరాల ఏర్పాటును తిరస్కరించాయి. క్రిమినల్ కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారం చేసే చానెళ్లు కూడా ఆ దేశంలో ఉన్నాయి. అక్కడి కోర్టు ఆఫ్ అప్పీల్స్ కెమెరాలను అంగీకరిస్తుంటే సుప్రీంకోర్టు కాదంటున్నది. మన సుప్రీంకోర్టు మాత్రం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయమంటూనే ఆ రికార్డులను సమాచార హక్కు చట్టం కింద బయట పెట్టకూడదన్న ఆంక్ష విధించింది. దీనికితోడు ఆయా రాష్ట్రాల్లోని హైకోర్టుల అనుమతి లేనిదే ఎవరికీ రికార్డయిన భాగాలు ఇవ్వకూడదని తెలిపింది.

అలాగని సీసీ కెమెరాల ఏర్పాటు ప్రభావంపై అతి అంచనాలకు పోవడం కూడా సరికాదు. కెమెరాల ఏర్పాటు దానికదే కేసుల విచారణను వేగవంతం చేస్తుందని, అంతా పారదర్శకమవుతుందని భావించకూడదు. పెండింగ్ కేసుల సమస్య పరిష్కారానికి తోడ్పడే అనేకానేక అంశాల్లో అదొకటి మాత్రమే. దేన్నయినా కోర్టులో పడేసి చేతులు దులుపుకునే ప్రభుత్వ యంత్రాంగం వైఖరి అటు సాధారణ పౌరులను కోర్టు పక్షుల్ని చేస్తున్నది. ఇటు న్యాయస్థానాలను ఊపిరి సలపనీయడం లేదు. అందుకే అందరికంటే ముందు మారాల్సింది పాలనా వ్యవస్థే. అది మారితేనే ఏ కాస్తయినా ప్రయోజనం కలుగుతుంది.



> సమాజ ప్రయోజనమే లక్ష్యంగా న్యాయాన్ని నిలబెట్టే అత్యున్నత న్యాయవ్యవస్థకు కూడా పారదర్శకతే శిరోభూషణం.
>
> – హ్యూగో బ్లాక్
> అమెరికా మాజీ న్యాయమూర్తి

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి బ.ఏకాదశి ఉ.8.34 వరకు, తదుపరి ద్వాదశి, నక్షత్రం ఆరుద్ర రా.8.51 వరకు, తదుపరి పునర్వసు, వర్జ్యం ఉ.6.18 నుంచి 7.48 వరకు, దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు, తదుపరి ప.12.29 నుంచి 1.19 వరకు, అమృతఘడియలు ప.11.31 నుంచి 1.01 వరకు.

సూర్యోదయం : 5.46
సూర్యాస్తమయం : 6.23
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు



నమాజ్ వేళలు

ఫజర్ : 4.44
జొహర్ : 12.20
అసర్ : 4.47
మగ్రీబ్ : 6.40
ఇషా : 7.55

'గోరఖ్‌పూర్' చెప్పే పాఠం

విశ్లేషణ



యోగేంద్ర యాదవ్

దేశ రాజకీయాలకు అరోగ్యమే ప్రాతిపదిక కావాలని నా ఆకాంక్ష. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య శాఖల ముందు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాలని నా కామన. పార్లమెంటులో, రాష్ట్ర శాసనసభలలో ఆరోగ్య బడ్జెట్లపైనా, ఆరోగ్య విధానాలపైనా పెద్ద ఎత్తున చర్చలు సాగడం నా కోరిక! ఇవన్నీ జరిగి ఉంటే, గోరఖ్‌పూర్ విషాదాన్ని చూడాల్సి వచ్చేదే కాదు. అది జరిగినది ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌లో కాబట్టి, అంతా ఆయన పైనా, బీజేపీపైనా, యూపీ ప్రభుత్వంపైనా విరుచుకుపడ్డారు. వారి నిర్లక్ష్యం క్షమార్హం కానిదేగానీ.. అలాంటి ప్రమాదాలు దేశంలోని ఏ ప్రభుత్వ అసుపత్రుల్లోనైనా జరిగే అవకాశం ఉందనేది నిజం.

ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ''ఆవో బచ్చే తుమే దిఖా ఝూన్‌కి హిందుస్థాన్ కీ...'' (రండి పిల్లలూ చూపిస్తా మీకు భారతదేశం అంటే ఏమిటో) అనే పాట రేడియోలో వినవచ్చింది. సరిగ్గా అదే సమయంలో నేను, కేవలం ఆక్సిజన్ లేక పోవడం వల్లనే హిందుస్థాన్‌ను కను విప్పి ఒక్కసారైనా చూడకుండానే ఈ ప్రపంచాన్ని వీడిన గోరఖ్‌పూర్ శిశువుల గురించి అదే పనిగా ఆలోచిస్తున్నాను. ''యే ధర్తీ హై బలిదాన్ కీ!'' (త్యాగ ధరిత్రి ఇది) అనేది ఆ పాటలోని మరో చరణం.



ఈ దేశ రాజకీయాలకు ఆరోగ్యమే ప్రాతిపదిక కావాలని నా ఆకాంక్ష. ప్రభుత్వ ఆసుపత్రుల ముందు, ఆరోగ్య శాఖల ముందు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాలని నా కామన. పార్లమెంటులో, రాష్ట్ర శాసనసభలలో ఆరోగ్య బడ్జెట్లపైనా, ఆరోగ్య విధానాలపైనా పెద్ద ఎత్తున చర్చలు సాగడం నా కోరిక! ఇవన్నీ జరిగి ఉంటే, నేడు మనం గోరఖ్‌పూర్ విషాదాన్ని చూడాల్సి వచ్చేదే కాదు. గోరఖ్‌పూర్ విషాదం గురించి చాలానే చెప్పారు. కానీ, మాట్లాడినంత ఎక్కువగా దాని గురించి బహుశా ఆలోచించి ఉండకపోవచ్చు. ఆ విషాదం సంభవించి నది యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌లో. కాబట్టి, అంతా ఆయనపైనా, బీజేపీపైనా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపైనా విరుచుకుపడ్డారు. వారి నిర్లక్ష్యం క్షమార్హంకానిదేగానీ... అలాంటి ప్రమాదాలు దేశంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనైనా జరిగే అవకాశం ఉందనేది నిజం. ఈ ప్రమాదం, మనం ఎదుర్కొంటున్న పెద్ద రుగ్మతకు సంబంధించిన చిన్న లక్షణం మాత్రమే. గోరఖ్‌పూర్ నుంచి మనమేమైనా గుణపాఠాలను నేర్చుకోవాలంటే, చర్చను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వానికే పరిమితం చేయడానికి బదులు దేశంలోని ప్రజారోగ్య వ్యవస్థ దుస్థితిని గురించి చర్చించడం అవసరం.

వైద్య అవసరాలు పెరిగి, ఖర్చులు కొండెక్కి..

ఆసుపత్రి బిల్లులు, డాక్టర్ బిల్లులు నేడు సాధారణ కుటుంబం మెడ మీద కత్తిలా కదలాడుతున్నాయి. చాలా కుటుంబాల విషయంలో కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఏదైనా పెద్ద జబ్బు చేస్తే, ఆ కుటుంబం వెన్ను విరిగిపోవడమే అవుతోంది. కుటుంబ సభ్యులలో ఒకరు ఎవరైనా పెద్ద వ్యాధులకు గురికావడం... పేదరిక రేఖకు ఎగువన జీవిస్తున్న కుటుంబాలు పేదరిక రేఖకు దిగువకు దిగజారిపోవడానికి ముఖ్య కారణమని పరిశోధకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వారికి మంచి, చౌక చికిత్సను అందించడమూ లేదు, ప్రైవేటు వైద్యం చేయించుకునేవారికి సహాయం చేయడమూ లేదు. ఈ జీవన్మరణ పోరాటంలో పేద కుటుంబాలే కాదు, ఎంతో కొంత మెరుగ్గా ఉన్న కుటుంబాలు సైతం నిస్సహాయ స్థితిని ఎదుర్కొంటున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సగటు భారతీయుల ఆరోగ్యం మెరుగుపడింది. 1947లో 32 ఏళ్లుగా ఉండిన భారతీయుల సగటు జీవిత కాలం దాదాపు 68 ఏళ్లకు పెరిగింది. శిశు మరణాల సంఖ్య వెయ్యి జననాలకు 146 నుంచి 40కి తగ్గాయి. తల్లుల ప్రసవ కాల మరణాలు సైతం గణనీయంగా తగ్గాయి. ఆరోగ్య సదుపాయాలు సైతం చాలా మెరుగుపడ్డాయనడంలో సందేహం లేదు. డాక్టర్ల సంఖ్య, ఆసుపత్రుల సంఖ్య పది రెట్ల కంటే ఎక్కువే పెరిగింది. అయినా అది అవసరమైనదాని కంటే చాలా తక్కువే. అలాగే ఔషధాల ఉత్పత్తి సదుపాయాలు, వైద్య పరీక్షలు కూడా పెరిగాయి. ప్రభుత్వం తరచుగా తాము సాధించినవాటి గురించి చెప్పుకోవడానికి ఈ గణాంకాలనే ఉపయోగిస్తుంటుంది. కానీ ఇది అర్ధ సత్యం మాత్రమే. సగటు జీవిత కాలం, వైద్య సదుపాయాల విస్తరణ జరిగినా ప్రజలు అనుభవిస్తున్న బాధలు మాత్రం తగ్గలేదు, సరికదా, వాస్తవానికి మరింత పెరిగాయనేది పూర్తి సత్యం. సగటు జీవిత కాలం పెరుగుదల, శిశు మరణాల సంఖ్య తగ్గుదల కారణంగా వైద్యసదుపాయాల అవసరం మునుపెన్నటికంటే ఎక్కువగా పెరిగింది. తిండి, బట్ట, నివాసం వంటి అవసరాలు సమకూరాక విద్య, ఆరోగ్యం జీవితానికి అత్యావశ్యకాలుగా మారాయి. ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉండటం వ్యాధులకు చికిత్స చేయించుకోవాలనే కోరికను, తప్పనిసరితనాన్ని కూడా సృష్టిస్తోంది. అంటే, ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటం వల్ల నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సదుపాయాల అవసరం తగ్గలేదు. నిజానికి ఆ అవసరం మరింత పెరిగింది.

ప్రభుత్వ శ్రద్ధ లేకనే ప్రైవేటు వైద్యం

ఆ అవసరాన్ని తీర్చాలంటే ప్రభుత్వం, ప్రభుత్వరంగ ఆరోగ్య సేవలను భారీ ఎత్తున విస్తరింపజేసి ఉండాల్సింది. కానీ అది జరగలేదు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో కనీసం 3 శాతాన్ని వైద్య రంగంపై ఖర్చు చేయాలనే డిమాండు గత కొన్ని దశాబ్దాలుగా పెరుగుతూ వస్తోంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగంపై చేసే మొత్తం వ్యయం దాదాపుగా జీడీపీలో 1 శాతం వద్ద నిలిచిపోయింది. తాజా గణాంక సమాచారం ప్రకారం మనం ఆరోగ్య రంగంపై చేస్తున్న వ్యయం జీడీపీలో 1.2 శాతం మాత్రమే. కాగా, ఇది చైనాలో 2.9 శాతం, బ్రెజిల్‌లో 4.1 శాతం, బ్రిటన్‌లో 7.8 శాతం, అమెరికాలాంటి పెట్టుబడిదారీ దేశంలో 8.5 శాతం. ఆరోగ్య రంగంపై చేయాల్సిన కనీసమైన ఖర్చులో కేవలం మూడోవంతు మాత్రమే మన ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నది కఠోర సత్యం.

ఆరోగ్యసేవల అవసరం పెరుగుదల, ప్రభుత్వం శ్రద్ధ కనబరచకపోవడం ఫలితమే ఆరోగ్యరంగ ప్రైవేటీకరణ. మహా నగరాల నుంచి చిన్న పట్టణాల వరకు కొత్త ఆసుపత్రులు, వైద్యశాలలు భారీ ఎత్తున పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణ ప్రాంత రోగులలో 72 శాతం, నగర ప్రాంత రోగులలో 79 శాతం ప్రైవేటు డాక్టర్ వద్దకు వెళ్లాలని కోరుకుంటున్నారు. తీవ్ర వ్యాధుల విషయంలో గ్రామీణ ప్రాంత రైతులలో 58 శాతం, నగర ప్రాంతాల ప్రజలలో 68 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ప్రైవేటు ఆసుపత్రులనే ఎంచుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా ఆర్థిక వ్యవస్థ మందగించిందిగానీ, ప్రైవేటు ఆసుపత్రులు మాత్రం వర్ధిల్లుతూనే ఉన్నాయి. దీనికితోడు అక్కడి ఫీజులు అసమంజసమైనంత ఎక్కువగా ఉంటున్నాయి. ఒక సగటు భారతీయ కుటుంబం ఆరోగ్య సదుపాయాల కోసం చేసే ఖర్చు, ఆదాయంలో 7 శాతం మాత్రమే. కొత్త పరీక్షలు, శస్త్రచికిత్సలు, ''సదుపాయాలు'' ప్రవేశిస్తున్నాయి. అవి తరుచుగా ఈ రోజుల్లో ప్రైవేటు ఆసుపత్రుల బిల్లులు పెరిగిపోవడానికి కారణం అవుతున్నాయి. ప్రభుత్వ లేదా సొంత ఖర్చుతో సమకూర్చుకునే ఆరోగ్య బీమా సదుపాయం ఉన్నది 18 శాతం ప్రజలకే. మిగతా వారందరివీ దైవాధీనం బతుకులే.

రాజకీయం చేస్తే తప్ప సమస్యలు పట్టవు

గోరఖ్‌పూర్ ప్రభుత్వరంగ సేవల దుస్థితికి చిన్న ఉదాహరణ మాత్రమే. ప్రభుత్వ ఆరోగ్య సేవలను రాజకీయ సమస్యగా మారిస్తే తప్ప ఈ పరిస్థితి మెరుగుపడదు. ఈ సూచనను విని చాలా మంది ఆశ్చర్యపోవచ్చు. 'రాజకీయాలు' 'రాజకీయం' అంటేనే అవి ప్రతి సమస్యకూ మూల కారణమే తప్ప, పరిష్కారాలు కావనిపించే తగా మనం ఆ పదాలను ప్రతికూలాత్మకమైన అర్థాన్ని ఇచ్చేవిగా చేసేశాం. కానీ మనం జాగ్రత్తగా గమనిస్తే, ఒక సమస్యను రాజకీయమైనదిగా చేసిన ప్రతిసారీ, ఎన్నికల్లో ఓడిపోతామని రాజకీయవేత్తలు భయపడతారు, ప్రభుత్వాలు ఆ సమస్య పట్ల శ్రద్ధ చూపడం తప్ప గత్యంతరం లేని స్థితి ఏర్పడుతుంది. అది సమస్యను పూర్తిగా పరి ష్కారం చేయదుగానీ, కొంత పురోగతిని సాధిస్తుంది. ఆకలి, ద్రవ్యోల్బణం రాజకీయ సమస్యలుగా మారినప్పుడే దేశవ్యాప్తంగా రేషన్ దుకాణాలను ప్రవేశపెట్టారు. కొన్నేళ్ల క్రితం విద్యుత్ సరఫరాను, రోడ్ల పరిస్థితిని ఎన్నికల సమయంలో రాజకీయం చేశారు. ఫలితంగా ఆ రెండు సమస్యల విషయంలోనూ గణనీయమైన మెరుగుదల కనిపించింది. పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక రైతులు రాజకీయంగా గొంతెత్తడంతో, ఆ రాష్ట్రాల ప్రభుత్వ విధానాలలో పెద్ద మెరుగుదల సంభవించింది. కాబట్టి రాజకీయం చేయడాన్ని నివారించడం కాదు, అందుకు బదులు ప్రతి ప్రధాన సమస్యను రాజకీయాల పరిధిలోకి తేవాల్సిన అవసరం ఉంది.

మహిళల పట్ల హింసకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్య, ప్రభుత్వ ఆసుపత్రులలోని చికిత్స రాజకీయ సమస్యలుగా మారితే తప్ప... ప్రభుత్వం వాటిపట్ల మౌనంగానే ఉండిపోతుంది. పరిస్థితిలో ఏ మార్పూ ఉండదు, గోరఖ్‌పూర్ విషాదం పునరావృతం అవుతూనే ఉంటుంది.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యుడు | మొబైల్ : 98688 88986

నిరుద్యోగి కష్టాలపై ఆర్టీఐ

ఉద్యోగానికి ఎంపిక కాని వారికి కూడా ఎందుకు ఎంపిక కాలేదో వివరించే బాధ్యత ప్రభుత్వ అధికార సంస్థలపైన ఉంటుంది. ఎవరు ఎందుకు ఎంపికయ్యారో మరికొందరిని తిరస్కరించడానికి కారణాలు ఏవో ప్రజలకి వివరించాలి.

విశ్లేషణ



మాడభూషి శ్రీధర్

ఆర్టీఐ కింద సమాచారం నిరాకరించడానికి అధికారులు అనేక రకాల యుక్తులు పన్నుతుంటారు. సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం కోసమే కాని సమస్యల పరిష్కారానికి కాదనీ, మీ బాధల నివారణ జరగకపోతే అది సమాచార సమస్య కాదని అంటూ ఉంటారు. మొదటి అప్పీలులో సీనియర్ అధికారి న్యాయంగా వ్యవహరించాలని చట్టం ఉద్దేశ్యం. కింద స్థాయిలో సీపీఐఓ ఏది రాస్తే అది ఆమోదించడం కాదు. వారు సమస్య గురించి చెబుతున్నారు. ఆర్టీఐ కింద దానికి పరిష్కారం లేదంటారు. సమాచారం అడిగిన వ్యక్తి విధిలేక సమాచార కమిషన్ ముందుకు రెండో అప్పీలు వేయకతప్పని పరిస్థితి కల్పిస్తారు.



ఒక యువ నిరుద్యోగి ఇ. సామినాథన్ పోస్టాఫీసు పెట్టిన కష్టాలు కమిషన్ ముందు ఏకరువు పెట్టాడు. అతనికి ఉద్యోగం ఇవ్వలేదు. మరో ఇద్దరికి ఉద్యోగం ఇచ్చారు. వారు చేరి పని చేస్తున్నారు కూడా. తన ఒరిజినల్ సర్టిఫికెట్లయినా తనకు వాపస్ ఇవ్వాలని కోరాడు. అవీ ఇవ్వలేదు. లంచం ఇవ్వకపోవడం వల్లనే తనకు ఉద్యోగం ఇవ్వలేదని, తన ఒరిజినల్ సర్టిఫికెట్లు కూడా అందుకోసమే ఇవ్వలేదని ఆరోపించాడు. తన విద్యా సర్టిఫికెట్లు ఇవ్వనందున కనీసం పై చదువులకు ప్రయత్నిం చడం కూడా సాధ్యం కావడం లేదని వివరించాడు.

అసలు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల్లో చేరితే ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలించే పేరుమీద వాటిని ఇవ్వకుండా స్వాధీనంలో ఉంచుకునేందుకు అధికారం ఎక్కడి నుంచి వచ్చింది, ఆ నియమాలేమిటి, అదేం విధానం, దాన్ని ఎవరు రూపొందించారు. అభ్యర్థులనుంచి ఏ తేదీన ఈవిధంగా సర్టిఫికెట్లు సేకరించారు, సరిచూడడానికి ఎవరికి ఏ తేదీన పంపారు, అవి పరిశీలన తరువాత ఎప్పుడు అంబత్తూర్ సబ్ డివిజన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్‌కు తిరిగి పంపారు అనే ప్రశ్నలకు సమాధానం కోరుతూ, పరిశీలన ఫలితాలు వివరిస్తూ పంపిన నివేదికల ప్రతులు, వాటికి సంబంధించిన ఫైల్ నోట్స్ ఇవ్వాలని ఆర్టీఐ కింద ఇ సామినాథన్ అడిగారు. నియామకాల విధాన ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నది కనుక అడిగిన సమాచారం ఇవ్వలేం అని అధికారి జవాబు ఇచ్చాడు. కోలతూర్‌లో నియామకాలు ఇంకా ముగియలేదని వాదించారు. నియామకాల ప్రక్రియ ముగిసే దాకా సమాచారం ఇవ్వకూడదనే నియమం ఆర్టీఐ చట్టంలో ఎక్కడా లేదు. కాని సమస్య పరిష్కారం గురించి కోరే నియమం చట్టంలో లేదని అంటాడు సీపీఐఓ. ఇక మొదటి అప్పీలులో పై అధికారి గుడ్డిగా కింది జవాబును సమర్థించారు.

అసలు నియామకాల ప్రక్రియ మొత్తం ముగిసిపోయి ఇద్దరు ఉద్యోగులు పనిచేస్తున్నారని, కమిషన్‌కు అబద్ధం చెబుతున్నారని సామినాథన్ గట్టిగా వాదించారు. అధికారి దగ్గర జవాబు లేదు. సెక్షన్ 18(1) ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం నిరోధించడానికి ప్రయత్నాలు, కుట్రలు జరిగితే దానిపైన ఫిర్యాదుగా స్వీకరించి కమిషన్ విచారణ చేయించే అవకాశం ఉంది. సర్టిఫికెట్ల నిలిపివేత, సమాచార నిరాకరణ, అవాస్తవాలు చెప్పడం వంటి పనులు చేశారనే ఆరోపణలపైన వెంటనే విచారణ జరిపించాలని, ఒక నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిషన్ తమిళనాడు ఛీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్‌ను ఆదేశించింది. సమాచారం ఇవ్వని కారణంగా జరిమానా ఎందుకు విధించకూడదో కారణాలు తెలపాలని తాంబరం పోస్టాఫీస్ సూపరింటెండెంట్ నీలకృష్ణ, సీపీఐఓ కృష్ణమూర్తి కారణాలు వివరించాలని ఈ ఇద్దరు అధికారులమీద క్రమశిక్షణాచర్యలు తీసుకోవాలని ఎందుకు సిఫార్సు చేయకూడదో కూడా వివరించాలని కమిషన్ నోటీసు జారీ చేసింది.


కానీ ఉద్యోగానికి ఎంపిక కాని వారికి కూడా ఎందుకు ఎంపిక కాలేదో వివరించే బాధ్యత ప్రభుత్వ అధికార సంస్థలపైన ఉంటుంది. వారికే కాదు సాధారణ ప్రజలకు కూడా ఎవరు ఎందుకు ఎంపికయ్యారో మరి కొందరిని తిరస్కరించడానికి కారణాలు ఏవో వివరించాలి. ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థుల జాబితా, వారికి వచ్చిన మార్కులు, వారి అర్హతలు, అనుభవం వంటి వివరాలు ఇస్తూ పోల్చినపుడు ఎంపికైన వారికి ఎంపిక కాని వారికి మధ్య తేడాలు గమనించే విధంగా పట్టికలు తయారు చేస్తారు. వాటి ప్రతులు అడిగిన వారికి ఇవ్వాలి. సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసే నోడల్ ఏజెన్సీ అయిన ఉద్యోగులు శిక్షణ మంత్రిత్వ శాఖ ఒక ఆఫీసు మెమొరాండం జారీ చేసింది. దాని ప్రకారం ఉద్యోగ నియామకాలకు సంబంధించిన వివరాలన్నీ ప్రతి ప్రభుత్వ శాఖ తమంత తామే ప్రకటించాలని ఆ మెమొరాండంలో ఆదేశించింది.

ఒక ప్రభుత్వ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు సమస్యలు, బాధలు, ఫిర్యాదులు ఉన్నాయంటే ఆ సంస్థ పాలనా నిర్వహణలో లోపాలున్నట్టే. ఆ లోపాలను సరిచేసుకుంటే తప్ప సుపరిపాలన సాధ్యం కాదు. సుపరిపాలనకోసమే ఆర్టీఐ అని అర్థం చేసుకోవాలి. (ఇ.సామినాథన్ వర్సస్ పోస్టాఫీస్ కేసు CIC/ POSTS/A-/2017/1358 26లో ఆగస్టు 16న ఇచ్చిన సీఐసీ ఆదేశం ఆధారంగా).

వ్యాసకర్త కేంద్ర సమాచార కమిషనర్
professorsridhar@gmail.com

రేప్ చేసిన చేతులకు రాఖీలా?

అభిప్రాయం



వరవరరావు

ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా పాల్నార్ గ్రామంలోని బాలికల వసతి గృహంలో 500 మంది ఆదివాసీ బాలికలు ఉన్నారు. రాఖీ పండుగ రోజున అక్కడి పాఠశాలను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. ఈ పాఠశాల పిల్లలతో సీఆర్‌పీఎఫ్ సైనికులకు రాఖీలు కట్టించాలని వారికి ఆలోచన వచ్చింది.

జూలై 31నే ఈ పథకాన్ని రచించి వందమంది జవాన్లను తీసుకొని ఆ వసతి గృహానికి వెళ్లారు. అధికారులు ఈ రాఖీ కట్టే దృశ్యాన్నంతా వీడియో తీసే ఏర్పాటు కూడా చేశారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆ రాష్ట్ర ఆదివాసీ మహిళలకు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సంరక్షకులుగా ఉన్నారని ఈ వీడియో ద్వారా ప్రపంచానికి చూపాలనుకున్నది. రక్షాబంధన్ రోజు ఆ కార్యక్రమాన్ని లైవ్ షో చేయాలనుకున్నారు. అందుకని రాఖీ పున్నమి రోజు చాలాసేపటి వరకు ఆ కార్యక్రమం కొనసాగింది.

ఉదయం నుంచి ఈ కార్యక్రమం చాలాసేపు కొనసాగడంతో కొంతమంది బాలికలు కార్యక్రమం మధ్యలో మరుగుదొడ్డికి వెళ్లారు. వాళ్లను ఐదారుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు అనుసరించారు. తాము మరుగుదొడ్ల లోపల ఉండగా బయట ఇట్లా జవాన్లు నిలబడడానికి ఆ అమ్మాయిలు తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఆ జవాన్లు బెదిరించారు. మీ శరీరంలోని రహస్య ప్రదేశాల్లో ఏం దాచుకున్నారో మేం వెతకాల్సి ఉంటుందని చెబుతూ ముగ్గురు అమ్మాయిల స్థనాలను దారుణంగా నలిపేశారు. ఒక అమ్మాయి మరుగుదొడ్డిలో తలుపు వేసుకొని ఉండిపోయింది. ముగ్గురు సైనికులు తలుపు తోసుకొని లోపలికి వెళ్లారు. 15 నిమిషాలు వాళ్లు ఆ లోపలే ఉండిపోయారు. మిగిలిన అమ్మాయిలను బయట ఉన్న జవాన్లు గొడవ చేయకుండా నోరు మూశారు.

తర్వాత రక్షా బంధన్ సంరక్షకుల కార్యక్రమం ముగిసింది. ఆ రాత్రి ఆ బాలికలు తమ వార్డెన్ ద్రౌపదీ సిన్హాకు జవాన్లు తమతో వ్యవహరించిన తీరు చెప్పారు. వార్డెన్ ఈ విషయాన్ని ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తెచ్చింది. ఈ ఫిర్యాదు చేసిన అమ్మాయిలను సీఆర్‌పీఎఫ్ క్యాంపునకు తీసుకురమ్మన్న కలెక్టర్, ఎస్పీ విషయం ఎవ్వరికీ చెప్పవద్దని హెచ్చరించారు. గ్రామస్తులు చొరవ తీసుకొని ఈ విషయం ప్రభుత్వం దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకుపోవాలని సోనీ సోరీని పిలిపించారు.


సోనీ సోరీ అక్కడికి వెళ్లినప్పుడు ఆ హాస్టల్ వార్డెన్ గేటుకు తాళం పెట్టి వాచ్‌మన్‌లాగా గేటు ముందు కూర్చున్నది. ఒక పోలీసు కానిస్టేబుల్‌ను పై అధికారులు అక్కడ నియమించారు. ఇంక చేసేది లేక సోనీ సోరీ అక్కడి పాఠశాలలో చదివే పిల్లల ఇళ్లల్లోకి వెళ్లి ఆ సంఘటనకు సంబంధించిన సమాచారమంతా సేకరించింది.

దంతెవాడలో చాలాకాలం పాటు వనవాసి ఆశ్రమం నిర్వహించి, పోలీసుల దౌర్జన్యంతో ఛత్తీస్‌గఢ్ వదిలి వెళ్లిన హిమాంశు కుమార్ ఈ సంఘటనను బయటి ప్రపంచం దృష్టికి తెచ్చాడు.

తమపై లైంగిక అత్యాచారం చేసిన జవాన్లకే తాము రాఖీలు కట్టే స్థితికి నెట్టబడిన ఆదివాసీ బాలికలపట్ల ఈ వ్యవస్థ వైఖరి ఏమిటి? ఆదివాసులపై సామూహిక లైంగిక అత్యాచారాలను ప్రోత్సహించిన నేరారోపణపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ముందు రుజువైన పోలీసు ఉన్నతాధికారి కల్లూరిని ఆగస్టు 15న ఒక విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి ఆహ్వానించడం రేప్ చేసిన చేతులకు రాఖీలు కట్టించడమనే దుర్మార్గానికి పరాకాష్ట కాదా?


వ్యాసకర్త విరసం వ్యవస్థాపక సభ్యుడు

అంతఃకరణ శుద్ధి



''యజ్ఞార్థాత్ కర్మణోన్యత్ర లోకోయం కర్మబంధనః!'' మానవులందరూ తమ జీవితంలోని అన్ని కర్మ బంధనాల నివారణకు నిత్య జీవితంలో 'యజ్ఞాన్ని' ఆచరించాలన్నది 'శివ భగవానుడి' ఉవాచ.

సాధారణంగా దుఃఖాలు, కష్టాలు, ఉపద్రవాల నివారణకు, విశ్వశాంతి కోసం రకరకాల 'స్థూల యజ్ఞాల'ను చేస్తుంటారు. ఇప్పటివరకు ప్రపంచంలో కొన్ని కోట్ల సంఖ్యలో ఇటువంటి 'యజ్ఞాలు' జరిగాయి. అయినా నానాటికీ దుఃఖం, అశాంతులు ఇంకా పెరుగుతూనే వచ్చాయి. కారణం స్థూలంగా 'మెటీరియల్ యజ్ఞాన్ని' ఆచరిస్తున్నాం కానీ దాని సూక్ష్మ భావాన్ని అర్థం చేసుకోవట్లేదు. వ్యయ ప్రయాసలతో కూడిన 'స్థూల' యజ్ఞాన్నైతే నిత్యం ఎవ్వరూ ఆచరించలేరు. అయినా ఎవరి వద్ద నైనా అంత సమయం ఎక్కడుంది? మరి ఇంతకీ 'భగవంతుడు' ఆచరించమని చెప్పింది ఏ యజ్ఞాన్ని?



జ్యోతిర్మయం

'యజ్ఞం' అంటే శుద్ధీకరణ కోసం చేసే కర్మ లేక ప్రక్రియ అని అర్థం. నవధాన్యాలు, నెయ్యి ఆహుతితో చేసే 'స్థూల యజ్ఞం'తో వాతావరణం మాత్రమే శుద్ధి అవుతుంది. కానీ విఘ్నాల నివారణకు కావల్సింది 'అంతఃకరణ శుద్ధి'. మానవుల మనస్సుల్లో పాతుకుపోయిన 'అరిషడ్వర్గాలే' అన్ని అరిష్టాలు, అశాంతులకు, విఘ్నాలకు మూల కారణం.

మానవ జీవితమే ఒక 'యజ్ఞం'. కాబట్టి ఇందులో మనో, వాక్ కర్మల నిత్యశుద్ధీకరణ అవసరం ఉంది. మనిషి చేసే ప్రతి పని కేవలం 'జీవన భృతి' కోసం మాత్రమే కాకుండా 'ఆత్మోన్నతికి' ఉపయోగపడే విధంగా ఉండాలి. ఇంద్రియ సుఖాల కోసమే జీవించే మనిషి, దుర్గుణాలకు వశమైన మనిషి వ్యర్థంగా జీవిస్తున్నట్లే. అటువంటి వ్యక్తి జీవితం దుఃఖ భరితం. మనిషి తన కర్మలతో ఎదుటివారి 'ఆశీర్వాదాలు' పొందేలా ఉండాలి కానీ 'శాపా'లను కాదు. మంచి ఆలోచనలే మంచి పనులకు ఆధారం. మంచి పనులవల్లే అందరి ఆశీర్వాదాలు పొందగల్గుతారు. ఆ ఆశీర్వాదాల బలమే 'ఆంతరంగిక తృప్తి'ని అనుభవం చేయిస్తుంది. 'ఆత్మ తృప్తి' ఉన్న చోట దుర్భిక్షానికి తావు లేదు.

కాబట్టి ప్రతి మనిషి స్వయంలోని కామ, క్రోధ, లోభ, అహంకారాది సర్వ బలహీనతలన్నింటినీ 'ఈశ్వరునికి' అర్పించి, దైవీ గుణాల (సద్గుణాలు)ను అలవర్చుకున్నప్పుడే జీవితంలో 'నిజమైన శుద్ధీకరణ' 'ఆత్మోన్నతి' జరిగి సత్యమైన సుఖశాంతులు పొందగల్గుతారు. ఆ సద్గుణాలే మనిషిని దుర్గతి నుంచి సద్గతి లోకి తీసుకు వెళ్లే సోపానాలు. కావున ప్రతి వ్యక్తి సదా 'భగవంతుని సాంగత్యం'లో ఉంటూ ప్రతి కర్మలో 'చెడు సాంగత్య దోషం' నుంచి తనను తాను రక్షించుకుంటూ ఉండాలి. అప్పుడే అన్ని విఘ్నాలు, దుఃఖ అశాంతులు సమాప్తం అవుతాయి. ఇదే అసలు సిసలైన 'యజ్ఞ ప్రక్రియ'.

సదా ఈశ్వరీయ సేవలో...

– బ్రహ్మకుమారీస్ వాణి



MSME పై తరచుగా అడిగే ప్రశ్నలు [FAQS]

ప్రశ్న 1 నమోదిత వ్యక్తి చట్టం క్రింద వివిధ అనుమతులు, ఆడిట్ మొదలైనవాటికి రెండు అధారిటీలు – కేంద్రం మరియు రాష్ట్రం వద్దకు వెళ్ళవచ్చునా?

జవాబు లేదు. అన్ని ఆచరణాత్మక అవసరాల కోసం నమోదిత వ్యక్తి ఒకే ఒక ట్యాక్స్ అధారిటీ వద్దకు వెళ్ళాలి. ప్రతీ నమోదిత వ్యక్తి ఒక పన్ను అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ కేంద్రంలో లేదా రాష్ట్రంలో కలిగి ఉండాలి. CGST, SGST మరియు IGST చట్టం క్రింద ఒక అధికారి అన్ని విధులు నెరవేర్చగలడనే హామీ కల్పించేందుకు న్యాయనిబంధనలు (క్రాస్ ఎంపవర్‌మెంట్) గా పిలువబడును) చేయబడినవి. నమోదిత వ్యక్తికి అతనికి సంబంధించిన ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ గురించి తెలియజేయబడును. CGST, SGST/UTGST మరియు IGST నిమిత్తం ఒకే నమోదు మంజూరు చేయబడుతుంది.

ప్రశ్న 2 ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అంటే ఏమిటి?

జవాబు వ్యాపారం చేయు వ్యక్తి వ్యాపార నిర్వహణ క్రమంలో లేదా వ్యాపార అభివృద్ధిలో భాగంగా తదుపరి సరఫరా చేయడానికి వస్తువుల కొనుగోలు చేస్తాడు / సర్వీసులు వినియోగించుకుంటారు. అతనిచే అట్టి కొనుగోళ్ళు చేయబడినపుడు అతని సరఫరాదారుచే పన్ను విధించబడుతుంది మరియు అతని నుంచి వసూలు చేయబడుతుంది. పన్ను అతని నుంచి వసూలు చేయబడినందున, అతనిచే అతని సరఫరాదారుకు చెల్లించబడిన ట్యాక్స్ క్రెడిట్‌ను అతను వినియోగించుకోవచ్చును. (అంటే, అతనిచే చేయబడిన తదుపరి సరఫరాపై అతని నుంచి పన్ను బకాయి చెల్లింపు చేయుటకు ఈ మొత్తాన్ని అతను వినియోగించుకోవచ్చును) ఇది స్వీకర్త కోసం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా పిలువుబడుతుంది.

ప్రశ్న 3 GST లో నమోదు కోసం ప్రారంభస్థాయి ఏమిటి?

జవాబు దేశవ్యాప్తంగా ఇవ్వబడిన PAN కోసం లెక్కించబడిన రూ. 20 లక్షలకు మించిన మొత్తం టర్నోవర్ కలిగిన వ్యాపారంగల వ్యక్తి GST క్రింద నమోదు చేయించుకోవాలి. CGST చట్టం, 2017 లోని సెక్షన్ 24లో తెలిపిన విధంగా ఈ నిబంధనకు కొన్ని మినహాయింపులు ఉన్నాయి. సదరు చట్టంలోని సెక్షన్ 2 (6)లో మొత్తం టర్నోవర్ నిర్వచించబడింది. ఉదాహరణకు, అదే PAN పై అనేక రాష్ట్రాలలో పన్ను విధించతగు వ్యక్తి వ్యాపారం ఉందని భావించాలి. అన్ని సరఫరాలు రూ. 10 లక్షలు కంటే తక్కువగా ఉండి, సమిష్టిగా రూ. 20 లక్షలకు పైగా ఉంటే అతను GST క్రింద నమోదు చేయించుకోవలసి ఉంటుంది.

ప్రశ్న 4 వ్యవసాయదారు నమోదు చేయించుకోవాలా ?

జవాబు లేదు. వ్యవసాయదారు భూమి సాగుచేయగా వచ్చిన పంట ఉత్పత్తి సరఫరా మేరకు నమోదుకు బాధ్యులుకారు.

ప్రశ్న 5 ప్రారంభస్థాయి మినహాయింపు పొందడానికి తీసుకోవలసిన ముందు జాగ్రత్త ఏమిటి?

జవాబు ప్రారంభస్థాయి మినహాయింపు వినియోగించుకునే MSME ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా పొందినప్పటికీ సదరు MSME ద్వారా ఎటువంటి అంతర్ రాష్ట్ర సరఫరా చేయరాదు.

ప్రశ్న 6 నేను ప్రత్యేకించి GST నుంచి మినహాయించబడిన వస్తువులు లేదా సేవల సరఫరా వ్యాపారంలో నిమగ్నమై ఉన్నాను. నేను నమోదు చేసుకోవాలా?

జవాబు లేదు.

ప్రశ్న 7 నేను నమోదు కోసం దరఖాస్తు చేయనట్లయితే నేను ఎలా సరఫరా చేయాలి?

జవాబు మీరు GST కామన్ పోర్టల్‌లో త్వరితగతిన నమోదు చేసుకొని, అప్లికేషన్ రిఫరెన్స్ నంబరు (ARN) పొందాలి. మీరు మీ వ్యాపారానికి అంతరాయం కలిగించనక్కరలేదు. GSTIN లేకుండా ఇన్వాయిస్‌లపై సరఫరా చేయడం కొనసాగించవచ్చును. రూ. 20 లక్షల టర్నోవరు దాటిన 30 రోజులలోగా లేదా CGST చట్టం, 2017లోని సెక్షన్ 24లో తెలిపిన ఏవేని నిబంధనలు విధించబడితే తప్పనిసరిగా నమోదుకు దరఖాస్తు చేయాలి. నమోదు తర్వాత మీరు సదరు చట్టంలోని సెక్షన్ 31(3) (a) క్రింద అనుమతించిన విధంగా మీరు సవరించిన ఇన్వాయిస్‌లు జారీ చేయవచ్చును. ఈ సరఫరాలను రిటర్న్‌లో మరియు వారికి చెల్లించిన పన్నులలో చూపించాలి.

ప్రశ్న 8 నేను తాత్కాలిక GSTIN (PID) పొందితే తుది GSTIN కోసం వేచి ఉండకుండా సరఫరా చేయడానికి అదే ఇన్వాయిస్‌పై దానిని ఉపయోగించవచ్చునా?

జవాబు తాత్కాలిక GSTIN (PID) క్రమంగా మీ తుది GSTIN అవుతుంది. సంఖ్య అదే విధంగా ఉంటుంది. అవును మీరు తుది GSTIN కోసం వేచి ఉండకుండా సరఫరాచేయడానికి ఇన్వాయిస్‌పై ఈ PID ఉపయోగించుకోవచ్చును.

ప్రశ్న 9 నా టర్నోవర్ రూ. 20 లక్షలకంటే తక్కువగా ఉన్నప్పటికీ నేను ఐచ్ఛికంగా నమోదు చేసుకోవచ్చునా. నమోదు తర్వాత చేసిన సరఫరాలపై నేను పన్ను చెల్లించవలసి ఉంటుందా?

జవాబు అవును. రూ. 20 లక్షలకంటే తక్కువగా టర్నోవర్ ఉన్నప్పటికీ మీరు ఐచ్ఛికంగా నమోదు చేయించుకుంటే, మీరు సాధారణ పన్ను విధించతగు వ్యక్తిగా పరిగణించబడతారు. మరియు నమోదు కోసం ప్రారంభ స్థాయికంటే తక్కువగా అవి ఉన్నప్పటికీ సరఫరాలపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడానికి హక్కు కలిగి ఉంటారు.

ప్రశ్న 10 'పన్ను ఇన్వాయిస్'లో ఏ వివరాలు ఉండాలి?

జవాబు పన్ను ఇన్వాయిస్‌లో ఇందుకు సంబంధించిన నిబంధనలో పేర్కొన్న విధంగా వివరాలు ఉండాలి. నిబంధనలలో పేర్కొన్న ముఖ్యమైన వివరాలు – సరఫరాదారు మరియు స్వీకర్త(నమోదు అయితే), పేరు, చిరునామా మరియు GSTIN, ఇన్వాయిస్ విశిష్ట సంఖ్య, జారీ తేది, వస్తువుల వివరణ, వస్తువుల విలువ, పన్ను రేటు, పన్ను మొత్తం మరియు సంతకం.

ప్రశ్న 11 వస్తువుల కోసం ఒక పన్ను ఇన్‌వాయిస్‌ను ఎప్పుడు జారీచేయాలి?

జవాబు వస్తువుల కోసం పన్ను ఇన్‌వాయిస్‌ను వస్తువుల తొలగింపు/బట్వాడా సమయంలో లేదా ఆ లోగా జారీచేయాలి. వస్తువులను నిరంతరంగా సరఫరా చేస్తున్నట్లయితే, దీనిని అకౌంట్స్ స్టేట్‌మెంట్ జారీ/చెల్లింపు స్వీకరణ సమయాన లేదా ఆ లోగా జారీ చేయాలి.

ప్రశ్న 12 చిన్న వ్యాపారులు మరియు తయారీదారుల కోసం GST క్రింద పన్నుల చెల్లింపు కోసం ఏదైనా పథకం ఉందా?

జవాబు అవును రూ.75 లక్షల వరకు టర్నోవర్ కలిగిన (J&K మరియు ఉత్తరాఖండ్ మినహా ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల కోసం రూ.50లక్షలు) చిన్న పన్ను చెల్లింపుదార్ల కోసం రూపొందించిన పన్ను విధింపు విధానం కాంపోజిషన్ లెవీకి ఒక ప్రత్యామ్నాయం. ఇది ఒక రకమైన టర్నోవర్ ట్యాక్స్. చిన్న పన్ను చెల్లింపుదార్ల కోసం సరళతరం చేయబడిన పన్ను చెల్లింపు విధానాన్ని ఏర్పాటు చేయడమే పథకం యొక్క ఉద్దేశం. పథకం ఐచ్ఛికమైనది మరియు ప్రధానముగా చిన్న వ్యాపారులు, తయారీదారులు మరియు రెస్టారెంట్ల కోసం ఉంటుంది.

ప్రశ్న 13 కాంపోజిషన్ లెవీ కోసం ఎంచుకొనుటకు అర్హతా ప్రమాణాలు ఏమిటి? CGST మరియు SGST ఉపయోగం కోసం కాంపోజిషన్ లెవీ కోసం టర్నోవర్ పరిమితి రూ. 50లక్షలు ఉన్న ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు ఏవి?

జవాబు కాంపోజిషన్ పథకం ఇంతకు ముందరి ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవర్ రూ.75 లక్షలు దాటని చిన్న పన్ను చెల్లింపుదార్లకు అందుబాటులో ఉన్న GST చెల్లింపు కోసం ఉద్దేశించిన పథకం. 9 ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు అంటే–అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర మరియు హిమాచల్‌ప్రదేశ్ విషయంలో ఇంతకు ముందటి ఆర్థిక సంవత్సరంలో టర్నోవర్ పరిమితి రూ. 50 లక్షలుగా ఉంటుంది. అయితే, ఒక వేళ మీరు ఐస్–క్రీమ్, పాన్ మసాలా లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల తయారీదారు లేదా రెస్టారెంట్ కాకుండా సర్వీస్ ప్రొవైడర్ అయితే మీరు కాంపోజిషన్ పథకం కోసం అర్హులు కారు.

ప్రశ్న 14 కాంపోజిషన్ పథకం క్రింద పన్ను చెల్లించదగు వ్యక్తిచే పన్ను చెల్లింపునకు సూచన కలిగి ఉన్న ఏ ఫారాన్ని ఇవ్వాలి?

జవాబు కాంపోజిషన్ పథకం ఐచ్ఛికం మరియు వినియోగించుకొనే ఐచ్ఛికత సూచన పన్ను చెల్లించవలసిన వ్యక్తి మారడం ద్వారా ఫారం GST CMP-01 లో ఎలక్ట్రానిక్ విధానంలో చేయవలెను. ఇది వరకే రిజిస్ట్రేషన్ పొంది, కాంపోజిషన్ లెవీ క్రింద చెల్లింపు కోసం ఎంచుకున్న వ్యక్తి ఆ తరువాత ఫారం GST CMP-02 లో ఎలక్ట్రానిక్ విధానంలో సూచన ఇవ్వవలసి ఉంటుంది.

ప్రశ్న 15 ఒక తయారీదారు కోసం కాంపోజిషన్ లెవీ క్రింద పన్ను రేటు ఎంత?

జవాబు తయారీదారుల కోసం కాంపోజిషన్ రేటు 2% (1% CGST మరియు 1% SGST).

ప్రశ్న 16 తయారీదారులందరూ కాంపోజిషన్ పథకం కోసం అర్హులా?

జవాబు దిగువ తెలిపిన తయారీదార్లు మినహా తయారీదారులందరూ కాంపోజిషన్ పథకాన్ని వినియోగించుకునేందుకు అర్హులు :

(ఎ) ఇంతకు ముందరి ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవర్ రూ. 75 లక్షలకు మించిన వారు.

(బి) రివర్స్ చార్జి ప్రాతిపదికన అట్టి వస్తువులు లేదా సేవలపై వారు GST ని చెల్లిస్తే తప్ప నమోదుకాని సరఫరాదార్ల నుండి వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేసినవారు

(సి) ఏవైనా అంతరాష్ట్ర వస్తువుల అవుట్‌డోర్ సరఫరాలను చేసినవారు.

(డి) ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్ ద్వారా వస్తువులను సరఫరా చేసినవారు

(ఇ) దిగువ తెలిపిన వస్తువులను తయారుచేయువారు

క్ర.సం.	టారీఫ్ హెడ్	వివరణ
1	2105 00 00	ఐస్ క్రీమ్ మరియు ఇతర తినదగు ఐస్, కోకోవ కలిగి ఉన్నది లేదా లేకుండా
2	2106 90 20	పాన్ మసాలా
3	24	పొగాకు మరియు తయారు చేసిన పొగాకు ప్రత్యామ్నాయాలు

ప్రశ్న 17 కాంపోజిషన్ స్కీమ్ క్రింద తయారీదారు అతని సరఫరా బిల్లు చేయగలుగుతారా ? కాంపోజిషన్ తయారీదారు నుండి వస్తువుల కొనుగోలు చేసిన నమోదిత వ్యక్తి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందగలరా ?

జవాబు కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించుటకు ఎన్నుకునే తయారీదారు అతని కొనుగోలుదారుకు ట్యాక్స్ ఇన్వాయిస్ జారీ చేయలేదు, కానీ సరఫరా బిల్లు జారీ చేయగలరు. అతని సరఫరా బిల్లు పైన అతను చేసిన సరఫరాలపైన ఎటువంటి పన్ను వసూలు అతను చేయలేరు మరియు సరఫరా కోసం విధించిన ధర మాత్రమే చూపించవలసి ఉంటుంది. ఫలితంగా, కాంపోజిషన్ తయారీదారు నుండి వస్తువులు కొనుగోలు చేసిన నమోదిత వ్యక్తి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందలేరు.

ప్రశ్న 18 నమోదు కాని వ్యక్తి నుండి ఇన్‌పుట్స్ లేదా ఇన్‌పుట్ సర్వీసెస్ అందుకునే కాంపోజిషన్ స్కీమ్ క్రింద తయారీదారు ఎలా GST చెల్లించగలరు ? కాంపోజిషన్ వినియోగించుకునే వ్యక్తి నుండి కొనుగోలు ఉంటే పన్ను రేటు ఎంత ?

జవాబు అట్టి తయారీదారు పొందిన ఇన్‌పుట్స్ మరియు ఇన్‌పుట్స్ సర్వీసెస్ పైన సాధారణ రేట్ల వంతున రివర్స్ చార్జ్ క్రింద GST చెల్లించాలి మరియు కాంపోజిషన్ రేట్లపైన కాదు. కాంపోజిషన్ స్కీమ్ క్రింద వ్యక్తి నుండి చేసిన కొనుగోలు నమోదిత వ్యక్తి నుండి చేసిన కొనుగోలుగా ఉంటుంది మరియు CGST చట్టం, 2017లోని సెక్షన్ 9(4) కిర్రింద రివర్స్ ఛార్జ్ క్రింద పన్ను విధించబడదు. ప్రస్తుత చట్టం నుండి కాంపోజిషన్ స్కీమ్‌కు మారిన ఏ వ్యక్తి అయిన నమోదు కానీ వ్యక్తి నుండి కొనుగోలు చేసిన వస్తువుల స్టాక్ గల వారు అట్టి వస్తువుల పైన పన్ను చెల్లించవలసి ఉంటుంది.

ప్రశ్న 19 కాంపోజిషన్ లెవీ వర్తింపు తేదీ ఏంటీ ?

జవాబు దిగువ తెలిపిన విధంగా సంబంధిత వర్తింపు తేదీలతో మూడు పరిస్థితులు ఉంటాయి.

స్థితి	కాంపోజిషన్ లెవీ వర్తింపు తేది
తాత్కాలిక రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడి మరియు కాంపోజిషన్ లెవీ ఎంచుకున్న వ్యక్తులు (ఫారం GST CMP-01 లోని రూల్ 3(1) క్రింద సమాచారం దాఖలు చేయాలి.	1 జూలై, 2017
అదే రిజిస్ట్రేషన్ దరఖాస్తులో కొత్త రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయు సమయంలో కాంపోజిషన్ లెవీ కోసం ఎంచుకునే వ్యక్తులు (ఫారం GST REG-01 లోని రూల్ 3(2) క్రింద సమాచారం)	రిజిస్ట్రేషన్ వర్తింపు తేదీ; రిజిస్ట్రేషన్ మంజూరు తరువాత మాత్రమే సమాచారం పరిగణించబడును మరియు కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించుటకు అతని ఐచ్ఛికత రిజిస్ట్రేషన్ వర్తింపు తేదీ నుండి వర్తిస్తుంది.
రిజిస్ట్రేషన్ పొందిన తర్వాత కాంపోజిషన్ లెవీ కోసం ఎంచుకునే వ్యక్తులు (ఫారం GST CMP-02 లోని రూల్ 3(3) క్రింద సమాచారం దాఖలు చేయాలి	మరుసటి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో

ప్రశ్న 20 కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించే వ్యక్తి SEZ కి వస్తువుల ఎగుమతులు లేదా సరఫరా చేయవచ్చునా ?

జవాబు లేదు, డొమెస్టిక్ టారిఫ్ ఏరియా నుండి SEZ కి ఎగుమతులు మరియు సరఫరాలు అంతర్ రాష్ట్ర సరఫరాలుగా భావించబడతాయి. కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించే వ్యక్తి వస్తువుల అంతర్ రాష్ట్ర వెలుపల సరఫరా చేయరాదు.

ప్రశ్న 21 కాంపోజిషన్ స్కిమ్ క్రింద తయారీదారు ఇతర తయారీదార్ల కోసం జాబ్–వర్క్ చేయవచ్చునా ?

జవాబు జాబ్ వర్క్ సర్వీస్ సరఫరా మరియు కాంపోజిషన్ స్కీమ్ కోసం అర్హత కలిగి లేదు. ఇతరుల కోసం జాబ్ వర్క్ చేయలనుకునే ఏ తయారీదారు లేదా ప్రాసెసర్ అయినా కాంపోజిషన్ స్కీమ్ కోసం అర్హులు కారు.

ప్రశ్న 22 కాంపోజిషన్ స్కీమ్ క్రింద నమోదిత వ్యక్తి అతని పన్నులను ప్రతినెలా చెల్లించాలా ?

జవాబు లేదు, కాంపోజిషన్ స్కీమ్ క్రింద నమోదిత వ్యక్తి ప్రతినెలా పన్నులు చెల్లించలేరు అతను త్రైమాసిక ప్రాతిపదికన అంటే ఆర్థిక సంవత్సరంలో ప్రతీ మూడు నెలలకు రిటర్న్ దాఖలు చేయగలుగుతారు మరియు పన్నులు చెల్లించగలగుతారు. పన్ను చెల్లించేందుకు వారికి గడువు తేది అట్టి మూడు నెలలు ముగిసిన మీదట 18వ రోజున లేదా ఆలోగా.

ప్రశ్న 23 కాంపోజిషన్ స్కీమ్ క్రింద తయారీదారు ఏ ఖాతాలను నిర్వహించవలసి ఉంటుంది?

జవాబు అకౌంట్స్ మరియు రికార్డుల పైన నియమాలు నిర్వహించవలసిన ఖాతాల వివరాలను అందిస్తాయి. వారు ఏ చిన్న తయారీదారు ద్వారా అయిన సాధారణ వ్యాపారం క్రింద నిర్వహించవచ్చును. సరఫరా చేసిన వస్తువులు, రివర్స్ చార్జ్ విధించబడే ఇన్‌వర్డ్ సరఫరాలు, ఇన్‌వాయిస్‌లు, సరఫరా చేసిన బిల్స్, డెలివరీ చాలన్లు, క్రెడిట్ నోట్స్, డెబిట్ నోట్స్, రిసిట్ వోచర్స్, పేమెంట్ వోచర్స్, రిఫండ్ వోచర్స్, మొ॥వి ఇతర ఖాతాలలో నిర్వహించబడే వివరాలు ఉండాలి.

ప్రశ్న 24 కాంపోజిషన్ పథకం క్రింద ఉన్న తయారీదారు స్వీకరించిన మరియు చేసిన ప్రతీ సరఫరాకు ఖాతాల వివరాలను నిర్వహించవలసి ఉంటుందా?

జవాబు లేదు, స్వీకరించిన వస్తువులు మరియు సరఫరా చేసిన వస్తువులు, జరుగుతున్న పని, పోయినవి, నశించినవి మొదలైన వాటికి సంబంధించ నిల్వలు సవివరమైన ఖాతాలను నిర్వహించే ఆవశ్యకత కాంపోజిషన్ పథకం క్రింద తయారీదారులకు వర్తించవు. అట్టి వ్యక్తి వస్తువుల ఉత్పత్తి లేదా తయారీ, ఇన్‌వర్డ్ మరియు అవుట్ వర్డ్ వస్తువులు సరఫరా, వస్తువుల నిల్వ, చెల్లించవలసిన, చెల్లించిన పన్నుకు సంబంధించి యదార్థమైన, సరియైన ఖాతాను నిర్వహించాలి.

ప్రశ్న 25 కాంపోజిషన్ పథకం క్రింద తయారీదారు ఇన్‌పుట్స్ ట్యాక్స్ క్రెడిట్ ఖాతను నిర్వహించవలసి ఉంటుందా?

జవాబు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగించుకోవటానికి అతనికి అనుమతివ్వబడనందున లేదా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగించుకొనే కొనుగోలుదారుకు వినియోంగిచుకునే పన్నును తెలిపే ఇన్వాయస్‌ను అతను జారీచేయలేదు కనుక కాంపోజిషన్ పథకం క్రింద తయారీదారు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మొదలైన ఖాతాను నిర్వహించనవసరం లేదు.

ప్రశ్న 26 కాంపోజిషన్ పథకం క్రింద తయారీదారు అతని ఖాతలను మాన్యువల్‌గా నిర్వహించవచ్చునా మరియు అతను అతని సరఫరా బిల్లును మాన్యువల్‌గా జారీచేయవచ్చునా ?

జవాబు అవును కాంపోజిషన్ స్కీమ్ కింద తయారీదారు క్రమసంఖ్య వేసిన రిజిస్టర్లలో అతని ఖాతాలను నిర్వహించాలి మరియు ఇందుకు సంబంధించి నిబంధనల్లో తెలిపిన దిగువ నిబంధనలను అనుసరిస్తూ సరఫరా బిల్లును మాన్యువల్‌గా కూడా జారీచేయవచ్చును.

ప్రశ్న 27 కాంపోజిషన్ పథకం క్రింద నమోదైన వ్యక్తి ఏవేని ఇన్‌పుట్ కొనుగోళ్ళు మరియు అవుట్‌పుట్ సరఫరాల హెచ్‌ఎస్‌ఎన్ కోడ్‌ను తెలుసుకోవాలా?

జవాబు లేదు. కాంపోజిషన్ పథకం క్రింద నమోదైన వ్యక్తి సరఫరా బిల్లు లేదా రిటర్న్‌లో తమ ఉత్పత్తుల హెచ్‌ఎస్‌ఎన్ కోడును తెలుపనవసరం లేదు. .

ప్రశ్న 28 కాంపోజిషన్ పథకం క్రింద నమోదిత వ్యక్తి ఏ రిటర్న్‌ను దాఖలు చేయాలి మరియు ఏ ఫ్రీక్వెన్సీలో దాఖలు చేయాలి?

జవాబు జిఎస్‌టి కాంపోజిషన్ స్కీం క్రింద నమోదైన వ్యక్తి 3 నెలల కాలం తరువాత వచ్చే 11వ రోజు మరియు 18వ రోజు మధ్య 3 నెలల రిటర్న్ అంటే జిఎస్‌టిఆర్–4 దాఖలు చేయవలసి ఉంటుంది..

ప్రశ్న 29 కాంపోజిషన్ స్కీం క్రింద నమోదైన వ్యక్తి దాఖలు చేయవలసిన రిటర్న్‌లో ఏ వివరములు దాఖలు చేయాలి?

జవాబు రిటర్న్‌ల్లో పూర్తిచేయడానికి అవసరమైన వివరాల కోసం జిఎస్‌టిఆర్–4ను రిఫర్ చేయవచ్చును. ఇది చాలా సులువైన రిటర్న్‌ను ఇందులో అవుట్‌వర్డ్ సరఫరాలు, సర్వీసుల దిగుమతి వివరాలు లేదా రివర్స్ చార్జ్ విధించబడే ఇతర సరఫరాలు మరియు ఆటో పాప్యులేట్ చేయబడే ఇన్‌వర్డ్ సరఫరాల కన్సాలిడేటెడ్ వివవరాలు ఉండాలి.

గమనిక: CGST చట్టం, 2017కు నిర్దేశంలో SGST చట్టం, 2017 మరియు UTGST చట్టం, 2017 నిర్దేశం కూడా చేర్చబడి ఉంటుంది.. MSME FAQ ల మరిన్ని వివరాలు URL: goo.gl/VoUAQb లో లభిస్తాయి.

డిస్‌క్లెయిమర్: పైన ఇవ్వబడిన సమాధానాలు అవగాహనకు మరియు మార్గదర్శకత్వం నిమిత్తం మాత్రమే ఇవ్వబడినవి మరియు దానికి ఎటువంటి చట్టబద్ధమైన చెల్లుబాటు ఉండదు.

బతకాలని ఒకరు.. బతికించుకోవాలని మరొకరు

- కిడ్నీ ఫెయిల్యూర్‌తో చావుబతుకుల్లో యువకుడు
- ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు



రజనీకాంత్

సాక్షి, హైదరాబాద్: భర్తను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెకు కొడుకే ఓ ధైర్యం అనుకుంది. కానీ విధి ఆమెపట్ల మరోలా ఆలోచించింది. తోటి స్నేహితుల మధ్య సరదాగా గడపాల్సిన ఆ యువకుడు అకస్మాత్తుగా అనారోగ్యంతో మంచం పట్టాడు. కడుపు తీపికి కడుపు కోతకు మధ్య జీవచ్ఛవంలా కన్నకొడుకు కళ్లముందే కదల్లేక మంచానికి పరిమితం కావడంతో చూడలేక ఆ తల్లి తల్లడిల్లిపోతోంది. కన్నకొడుకుని బతికించుకునేందుకు వైద్యం చేయించే స్తోమత లేక సాయం కోసం ఆ తల్లి ఆశగా ఎదురు చూస్తోంది. హైదరాబాద్ రాయదుర్గానికి చెందిన గోపాలకృష్ణ, ఈశ్వరమ్మ దంపతుల చిన్న కుమారుడు కందాళ రజనీకాంత్ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. 2014లో ఉన్నట్టుండి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అప్పటికే తండ్రి గోపాలకృష్ణ కూడా చనిపోయాడు. తల్లి ఈశ్వరమ్మ తన కుమారుడిని చికిత్స కోసం నిమ్స్‌లో చేర్పించగా, పరీక్షించిన వైద్యులు కిడ్నీ పనితీరు దెబ్బతిన్నట్లు గుర్తించారు. దీంతో తల్లి ఈశ్వరమ్మ తన రెండు కిడ్నీల్లో ఒక కిడ్నీని కుమారుడికి దానం చేసేందుకు ముందుకు వచ్చింది. 2015లో నిమ్స్‌లోని డాక్టర్ గంగాధర్ ఆయనకు కిడ్నీ మార్పిడి చికిత్స చేశారు. ఇందుకోసం రూ.15 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇన్‌ఫెక్షన్ కావడం, సర్జరీ సక్సెస్ కాకపోగా రజనీకాంత్ సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. దీంతో ఏడాది క్రితం ఆయన మరోసారి నిమ్స్ వైద్యుడు డాక్టర్ గంగాధర్‌ను సంప్రదించాడు. మరోసారి కిడ్నీ మార్పిడి చేయాలని సూచించారు. ప్రస్తుతం వారానికి 3 సార్లు డయాలసిస్ నిర్వహిస్తున్నారు. ఆయన అక్క వినోద తన రెండు కిడ్నీల్లో ఒక కిడ్నీని తమ్ముడు రజనీకాంత్‌కు దానం చేసేందుకు అంగీకరించింది. ఇప్పటికే కొడుకు వైద్యం కోసం తల్లి ఉన్న ఆస్తినంతా అమ్మేయడంతో ప్రస్తుతం ఆమె ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. బిడ్డ ఆరోగ్య పరిస్థితి చూడలేక, వైద్యం చేయించే స్తోమత లేక ఆ తల్లి విలవిల్లాడిపోతోంది. ఎవరైనా దాతలు ఆర్థిక సాయం చేస్తే తన కుమారుడిని కాపాడుకుంటానని వేడుకుంటోంది. మరిన్ని వివరాల కోసం 79897 57052 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు.

బెంగళూరు బస్సు.. బహుబాగు బాసూ!



ప్రజా రవాణా వ్యవస్థలో అత్యుత్తమ సేవలందిస్తున్న బెంగళూరు..

400 కోట్ల నష్టంతో, తీవ్ర కష్టాల్లో కునారిల్లుతున్న హైదరాబాద్ సిటీ ఆర్టీసీ

- బెంగళూరు వ్యాప్తంగా బీఎంటీసీ బస్సులు 6,350
- మరో 1,600 బస్సుల కొనుగోలుకు ప్రణాళిక
- మరోవైపు ఏటా బస్సులను తగ్గిస్తున్న హైదరాబాద్
- 3,700 బస్సులు నడుపుతూ.. భారీ నష్టాల్లో సంస్థ

హైదరాబాద్‌లో బస్సుల సంఖ్య ఇలా..



2013	3,950
2014	3,850
2015	3,840
2016	3,810
2017	3,700

	బెంగళూరు	హైదరాబాద్
జనాభా	కోటి పది లక్షలు	కోటి
సిటీ బస్సులు	6,350	3,700
ఏసీ బస్సులు	665	80
రోజూ చేరవేసే ప్రయాణికులు	53 లక్షలు	35 లక్షలు
ప్రత్యేక నగర కార్పొరేషన్	ఉంది	లేదు
గత ఆర్థిక సంవత్సర నష్టం	రూ.150 కోట్లు (అర్బన్ ప్రాంతాల్లో)	రూ.400 కోట్లు
2017 తొలి త్రైమాసికం (ఏప్రిల్ నుంచి జూన్ వరకు)	-	రూ.90 కోట్లు

సాక్షి, హైదరాబాద్: రెండు మహా నగరాలు.. కోటి చొప్పున జనాభా! సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో దేశానికే రెండు కళ్లు!! కానీ ప్రజా రవాణా వ్యవస్థ నిర్వహణలో మాత్రం భూమ్యాకాశాలకు ఉన్నంత తేడా!

ఈ రెండు మహా నగరాల్లో ఒకటి... అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా గుర్తింపు పొందిన బెంగళూరు. మరొకటి... ముక్కుతూ మూలుగుతూ పుట్టెడు నష్టాలతో ఆపసోపాలు పడుతున్న హైదరాబాద్ ఆర్టీసీ వ్యవస్థ! ఓవైపు మెట్రో రైలు, మరోవైపు కొత్త పుంతలు తొక్కుతున్న ప్రైవేటు క్యాబ్ సర్వీసులు, ఆటోలు, సొంత వాహనాలు.. ఇలా పోటీ ఎంతున్నా బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (బీఎంటీసీ) సగర్వంగా ముందుకు సాగుతోంది. కానీ క్రమంగా బస్సుల సంఖ్య తగ్గించుకుంటూ సాయం కోసం హైదరాబాద్ సిటీ బస్సు వ్యవస్థ నిస్తేజంగా మారుతోంది. గతేడాదితో పోలిస్తే నగరంలో వంద బస్సులు తగ్గగా.. అటు బెంగళూరులో కొత్తగా 1,600 బస్సులు కొనేందుకు రంగం సిద్ధం చేస్తోంది..



కాలనీల్లోనూ పరుగుపెట్టాలి..

కేవలం హైవేల మీదుగానే బస్సులు నడుస్తున్నంత కాలం హైదరాబాద్‌లో ప్రజా రవాణా మెరుగవడం కష్టమే. కాలనీలకూ వెళ్లాలి. బెంగళూరులో మెజెస్టిక్ నుంచి బన్నేర్‌గట్ట హైవేకు దూరంగా (దాదాపు 25 కి.మీ.) ఉండే అరికెరా వంటి ప్రాంతానికీ నిత్యం సిటీ బస్సులుంటాయి. అవి కాలనీల మీదుగా వెళ్తాయి గనుక కార్లున్న వారూ వాటిలోనే వెళ్తుంటారు.

– ఈమని శివనాగిరెడ్డి, రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి

బెంగళూరు విజయ రహస్యమిదే

ఢిల్లీలోని సాలీనా ఆర్టీసీ కార్పొరేషన్ సగటున రూ.వెయ్యి కోట్లు, ముంబై రూ.855 కోట్లు నష్టపోతుంటే, ఇప్పుడు భాగ్యనగరం వాటితో పోటీకి సై అంటూ 2016–17లో రూ.400 కోట్లు నష్టాల మూటగట్టుకుంది. బీఎంటీసీ మాత్రం నాలుగేళ్ల క్రితం వరకు లాభాల్లోనే ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.150 కోట్లు నష్టపోయింది. అర్బన్ ప్రాంతాల్లోనే ఈ నష్టాలు నమోదు కావడం గమనార్హం. ప్రపంచంలో ఎక్కడైనా అర్బన్ ప్రాంతాల్లో నష్టాలు పరిపాటి. అలా చూస్తే అతి తక్కువ నష్టాలున్నది బీఎంటీసీకే.

1. ట్రాఫిక్ చిక్కుల్లో బెంగళూరు కూడా ఇతర నగరాలకు తీసిపోదు. కానీ అనుసంధాన మార్గాలు, వంతెనలు, వన్‌వే నిబంధనలు, రోడ్ల విస్తరణ, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట తదితరాలతో అడ్డంకులను అధిగమిస్తోంది.
2. మెయిన్ రోడ్‌కు ఇరువైపులా కాలనీల్లోకి బస్సులు వెళ్లేలా రోడ్లను తీర్చిదిద్దారు. మొదటి కాలనీ అప్రోచ్ రోడ్డు 40 అడుగులుంటే, తదుపరి కాలనీ రోడ్డూ అంతే ఉంటుంది.
3. ప్రతి నెలా 4వ తేదీన బస్ డే ఉంటుంది. ఆ రోజు జనం బస్సుల్లోనే ప్రయాణిస్తారు.
4. ఏకంగా 655 ఏసీ బస్సులున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వాటికి అలవాటు పడేలా చేశారు.
5. ఆర్టీసీ అధికారులు నిత్యం పర్యటిస్తుంటారు. కొత్త మార్గాల అన్వేషణ బృందాలూ ఉన్నాయి.
6. ప్రభుత్వం ఏటా బడ్జెట్ నిధులు కేటాయిస్తోంది.
7. ప్రత్యేకంగా బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఏర్పాటు చేసి సీనియర్ ఐఏఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించారు.

హైదరాబాద్ సమస్యలివే..

- ఆర్టీసీ బస్సులు ప్రధాన రోడ్లకే పరిమితమవుతున్నాయి. కాలనీల్లోకి తక్కువ సంఖ్యలో తిరుగుతుండటంతో అవి ప్రయాణానికి అనుకూలం కాదని జనం భావిస్తున్నారు. రోడ్ల ఆక్రమణలు, ఎక్కడ పడితే అక్కడ ప్రార్థనా మందిరాలు, సరైన ప్రణాళిక లేకుండా రోడ్ల నిర్మాణం కారణంగా బస్సులు కాలనీల్లోకి, బస్తీల్లోకి వెళ్లలేకపోతున్నాయి.
- తీవ్ర నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకునే విషయంలో ప్రభుత్వపరంగా బడ్జెట్ కేటాయింపుల భరోసా లేదు. బకాయిల చెల్లింపూ లేదు.
- బస్సులెక్కేలా నగర ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు శూన్యం. సొంత వాహనాలను నియంత్రించే చర్యలు లేవు. పార్కింగ్ వసతి ఉంటేనే వాహనం కొనాలనే బెంగళూరు నిబంధనా ఇక్కడ లేదు.

మెరుగ్గానే నిర్వహిస్తున్నాం



సిటీ బస్సుల నిర్వహణ మెరుగ్గానే ఉందని చెప్పాలి. భారీగా కొత్త బస్సులు కొనాలని ప్లాన్ చేశాం, ఇటీవల 80 ఏసీ బస్సులు అందుబాటులోకి తెచ్చాం. మినీ బస్సులూ ప్రారంభించాం. సొంత వాహనాల వాడకాన్ని తగ్గిస్తే సిటీ బస్సులు మంచి సేవలందిస్తాయి

– పురుషోత్తం నాయక్, ఈడీ, హైదరాబాద్ సిటీ జోన్

ప్రభుత్వ దృక్పథం మారాలి

'నగరంలో ఏటా ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గటం మంచి పరిణామం కాదు. ప్రజలు సిటీ బస్సుల్లో ఎక్కువగా ప్రయాణించేలా ప్రభుత్వం కార్యాచరణ ఏర్పాటు చేయాలి. బెంగళూరును అధ్యయనం చేసి ఇక్కడా అలాంటి చర్యలు తీసుకోవాలి' – నాగేశ్వరరావు ఆర్టీసీ కార్మిక సంఘం నేత

బీజేపీలో చేరడానికి చాలా మంది రెడీ

సెప్టెంబర్‌లో రాష్ట్రానికి అమిత్‌షా: లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: బీజేపీలో చేరడానికి వివిధ పార్టీలకు చెందిన చాలామంది నాయకులు సిద్ధంగా ఉన్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వెల్లడించారు. పార్టీ కార్యాలయాన్ని ఆధునీకరించిన సందర్భంగా కార్యాలయంలో గురువారం పూజలు, హోమాలు నిర్వహించారు. కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి రాజేన్ గోహైన్‌తో కలసి పార్టీ కార్యాలయంలో లక్ష్మణ్ మాట్లాడారు. ఏయే పార్టీలకు చెందినవారు, ఎప్పుడు చేరుతారనేది సందర్భాన్ని బట్టి వెల్లడిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని, ప్రజలకు మేలుచేయాలనే యోచన టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి లేదని, రైతుల పంటలకోసం బీమా యోజన పథకాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు ఐటీఐఆర్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ కేవలం రాజకీయపరమైన విమర్శలకు దిగుతున్నారని లక్ష్మణ్ ఆరోపించారు. సెప్టెంబర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్రానికి వస్తున్నారని, మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉంటారని వెల్లడించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నామని, దీనికి కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవుతారని లక్ష్మణ్ వివరించారు. కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి రాజేన్ గోహైన్ మాట్లాడుతూ 2020లోగా కేంద్ర రైల్వే ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరిస్తామన్నారు. ఔటర్ రింగ్ రోడ్ వెంట 162 కిలోమీటర్ల మేరకు సర్క్యులర్ రైల్వే లైన్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు నల్లు ఇంద్రసేనారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో పుత్తడిబొమ్మ



నిఖా సందర్భంగా ముస్లిం మైనర్ బాలికతో అరబ్ షేక్

▶ మొదటి పేజీ తరువాయి

అఫ్జల్ బేగం ఆలియాస్ సైదున్నీసా, అఫ్సర్‌లు దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. పెద్ద అమ్మాయి తొమ్మిదో చదువుతోంది. తమ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో తమ అమ్మాయిని వట్టేపల్లిలోని ఉంటున్న చెల్లి గౌసియా ఇంట్లో ఉంచి చదివిస్తున్నారు. గౌసియా.. ఖద్దామా(సేవకురాలు) వీసాపై వెళ్లి ఒమన్‌లో నివసిస్తోంది. ఈమె ఒమన్ షేక్‌లకు ఇక్కడి అమ్మాయిలతో పెళ్లిళ్లు చేయిస్తోంది. ఇటీవల ఆ దేశం నుంచి వచ్చిన 76 ఏళ్ల షేక్‌కు ఐదుగురు అమ్మాయిలను చూపించింది. అతడికి ఎవరూ నచ్చకపోవడంతో గౌసియా దృష్టి తన ఇంట్లో ఉంటున్న అన్న కూతురిపై పడింది. ఒమన్ షేక్‌తో అమ్మాయి పెళ్లి చేయిస్తే రూ.5 లక్షలు వస్తాయని, పేదరికం పోతుందని ఆమె తల్లిదండ్రులకు చెప్పింది. అమ్మాయి కూడా విలాసవ విలాసవంతమైన జీవితం గడుపుతుందని మాయమాటలు చెప్పి ఒప్పించింది. రంజాన్ మాసంలో వివాహం చేయించింది.

అక్కడికి వెళ్లాక నరకం..

పెళ్లి అయిన నాలుగు రోజులు తర్వాత షేక్ ఒమన్ వెళ్లాడు. గతనెలలో గౌసియా.. తన మేనకోడల్ని ఒమన్ తీసుకెళ్లింది. అక్కడికి వెళ్లాక ఆమెకు నరకం చూపిస్తున్నారు. పెళ్లాడిన వృద్ధ షేక్ జాడ లేదు. తీసుకెళ్లిన మేనత్త ఆచూకీ లేదు. షేక్ కొడుకులు, మనవళ్లు లైంగిక దాడికి పాల్పడుతున్నారు. చివరికి తనకు అన్నం కూడా పెట్టడం లేదంటూ ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ తల్లికి ఫోన్ చేసింది. తనను ఇక్కడ్నుంచి విడిపించకుంటే విషం తాగి చచ్చిపోతానని చెప్పింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. అరబ్ షేక్ తన రూ.5 లక్షలు చెల్లిస్తే తిరిగి బాలికను పంపుతానని చెబుతున్నట్టు అమ్మాయి తల్లి చెబుతోంది. అరబ్ షేక్‌ను అరెస్ట్ చేస్తామని, బాలికను హైదరాబాద్ తెస్తామని పోలీసులు తెలిపారు. మేనత్త గౌసియా, ఆమె భర్త సికిందర్, పెళ్లి చేసిన ఖాజీలపై కేసులు నమోదు చేశామన్నారు. బాలికను రక్షించేందుకు ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపినట్టు చెప్పారు.

కర్ణాటకకు 'వ్యవసాయ' బృందం

సాక్షి, హైదరాబాద్: ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ కూలీల లోటును నియంత్రించే దిశగా కర్ణాటక చేపట్టిన ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించేందుకు ప్రభుత్వం గురువారం ప్రత్యేక బృందాన్ని కర్ణాటకకు పంపింది. ఈ బృందంలో ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు, గృహనిర్మాణ సంస్థ చైర్మన్ భూమ్‌రెడ్డి, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులున్నారు. ఈ బృందం కర్ణాటకలో మూడు రోజులు పర్యటించి ఆధునిక యంత్రాలు, సాగు పద్ధతులు పరిశీలించి నివేదిక సమర్పించనుంది.

యాసంగికి 1.70 లక్షల ఎకరాలకు నీరు

ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: వచ్చే యాసంగికి ఎత్తిపోతల పథకాల(లిఫ్టులు) కింద 1.70 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ) చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి వెల్లడించారు. కొత్తగా చేపట్టిన 74 పథకాల్లో 45 పథకాలను పూర్తి చేయడంతో 70 వేల ఎకరాలు, మరో 154 పథకాలను పునరుద్ధరణ చేయడం ద్వారా 90 వేల ఎకరాలకు నీరివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఐడీసీ పథకాలపై నీటి పారుదల శాఖ సెక్రటరీ వికాస్‌రాజ్, ఐడీసీ ఎండీ సురేశ్‌కుమార్‌లతో కలసి అన్ని జిల్లాల ఎస్‌ఈ, ఈఈలతో శంకర్‌రెడ్డి గురువారం సమీక్ష జరిపారు. ఐడీసీ పథకాల కింద నిర్ణయించిన ఆయకట్టు లక్ష్యాలు, జరుగుతున్న పనుల తీరుపై చర్చించారు. అనంతరం శంకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 582 ఎత్తిపోతల పథకాల్లో 404 పథకాలు పనిచేయడం లేదని, దశలవారీగా వాటిని పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. పులిచింతల ప్రాజెక్టు ద్వారా 12 ఎత్తిపోతలు ముంపునకు గురయ్యాయని, వీటిని కొత్తగా చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టామని వివరించారు. ఈ ఎత్తిపోతల పథకాలకు అందాల్సిన నిధులపై త్వరలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద 5 కొత్త ఎత్తిపోతల పథకాలను ఈ నెల 28న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సాదిక్‌ను నగరానికి తీసుకొస్తాం

- ఆయన తండ్రికి విదేశాంగ శాఖ లేఖ
- ఏజెంట్ల చేతిలో మోసపోయి సౌదీలో యువకుడి నరకయాతన
- 'సాక్షి' కథనానికి స్పందించిన అధికారులు



సాక్షి, హైదరాబాద్: ఉపాధి నిమిత్తం కానరాని దేశం వెళ్లి నరకయాతన అనుభవిస్తున్న ఓ యువకుడిని రక్షించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఏజెంట్ల మోసానికి బలై సౌదీ ఎడారిలో అష్టకష్టాలు పడుతున్న సాదిక్ అనే హైదరాబాద్ యువకుడిని నగరానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 'అలా ఉన్నాడు...ఇలా అయ్యాడు' అనే శీర్షికన ఇటీవల 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి కేంద్ర విదేశాంగ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు స్పందించారు. సాదిక్‌ను నగరానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని అతడి తండ్రి అలీయోద్దీన్‌కు విదేశాంగ కార్యాలయం అధికారులు లేఖ రాశారు. సాదిక్ ఉపాధి నిమిత్తం స్థానిక ఏజెంట్ అర్షద్, ముంబైలోని రాజు అనే ఏజెంట్ సాయంతో గత ఏడాది జూన్ 23న సౌదీకి వెళ్లాడు. తీరా వెళ్లాక ఏజెంట్లు హామీ ఇచ్చిన తోటమాలి పని కాకుండా అబా నగరంలో ఒంటెలు, మేకలకు కాపలా కాసే పనిలో పెట్టారు. అయితే, ఖఫీల్(యజమాని) అన్నపానీయాలు కూడా సరిగా ఇవ్వడంలేదు. 11 నెలలపాటు జీతం ఇవ్వలేదు. సౌదీ ఎడారిలో నరకం అనుభవించాడు. అతని దీనస్థితిని చూసిన అక్కడి హైదరాబాద్ యువకులు యజమాని చెర నుంచి పారిపోవడానికి సహకరించారు. ప్రస్తుతం సాదిక్ రియాద్ సమీపంలోని ఉన్నట్లు అలీయోద్దీన్ 'సాక్షి'కి తెలిపారు. ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని రెయిన్‌బజార్ పోలీసులను, ముంబైలోని అంధేరీ పోలీసులను వేడుకున్నారు. ఈ మేరకు ఏజెంట్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తన కొడుకును సౌదీ ఖఫీల్ బంధీఖానా నుంచి రక్షించాలని భారత విదేశాంగ వ్యవహారాలశాఖకు ఉత్తరం రాశారు. 'సాదిక్ సౌదీ నుంచి నగరానికి రప్పించడానికి చర్యలు తీసుకుంటాం' అంటూ సాదిక్ తండ్రికి విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయం నుంచి లేఖ వచ్చింది. మరోవైపు రియాద్‌లో ఉన్న హైదరాబాద్ యువకులు భారత కాన్సులేట్‌కు సాదిక్ వ్యవహారం తెలియజేశారు. దీంతో సౌదీ కాన్సులేట్ వారు సాదిక్ ఖఫీల్‌కు ఫోన్ చేసి రియాద్‌కు రావాలని కోరగా వారం రోజుల్లో వస్తానని చెప్పినట్లు తెలిసింది.

వరంగల్ డీసీసీబీ పాలకవర్గం రద్దు

- పూర్తిస్థాయి విచారణ తర్వాత సహకార శాఖ నిర్ణయం



సాక్షి, హైదరాబాద్: వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సహకార సొసైటీల చట్టం, 1964లోని సెక్షన్ 34 ప్రకారం సహకార శాఖ రిజిస్ట్రార్ ఎం. వీరభద్రయ్య గురువారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. బ్యాంకు వ్యవహారాల్లో అవినీతి జరిగిందంటూ వరంగల్‌కు సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఉద్యోగ నియామకాలు, లోన్లు, నోట్ల రద్దు సమయంలో అక్రమాలు జరిగినట్టు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సహకార శాఖ ప్రాథమిక విచారణ చేపట్టింది. ఈ ఫిర్యాదుపై విచారణ చేసిన తర్వాత పాలకవర్గాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 18న సహకార శాఖ ఆరునెలల పాటు రద్దు చేస్తున్నట్టు ఉత్తర్వులిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు సహకార శాఖ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఆ తర్వాత సహకార శాఖ పాలకవర్గానికి నోటీసులిచ్చి సమగ్ర విచారణ జరిపింది. ఈ విచారణలో పలు అక్రమాలు జరిగాయని నిర్ధారించుకున్న తర్వాత, నివేదిక ఆధారంగా పాలకవర్గాన్ని రద్దు చేస్తున్నట్టు సహకార శాఖ రిజిస్ట్రార్ తాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సొసైటీ ప్రత్యేక పాలనాధికారిగా వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. డీసీసీబీ చైర్మన్‌తోపాటు 16 మంది పాలకమండలి సభ్యులు నిధుల దుర్వినియోగం, బంగారం లేకుండానే రుణాలివ్వడం, పదోన్నతుల్లో అక్రమాలు, చైర్మన్‌కు నిబంధనలకు విరుద్ధంగా వాహన రుణం ఇవ్వడం లాంటి 20 అంశాల్లో పాలకవర్గం సహకార చట్టాలకు అనుగుణంగా నడుచుకోలేదని విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఈ విచారణ నివేదికను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కూడా సమర్పించారు. ఆర్బీఐతోపాటు నాబార్డు, టీఎస్‌క్యాబ్‌లు కూడా విచారణ జరిగిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సమాచార కమిషనర్లను నియమించాలి

సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ దిలీప్‌రెడ్డి



భీమవరం టౌన్/తణుకు టౌన్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సమాచార హక్కు కమిషన్లను ఏర్పాటు చేసి.. వాటికి కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు కమిషన్ మాజీ కమిషనర్, సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఆర్.దిలీప్‌రెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స.హ. కమిషన్ లేకుండా ఉంటే సరిపోతుందన్నట్లుగా ప్రభుత్వాల తీరుందని విమర్శించారు. ఒక స్వచ్ఛంద సంస్థ పిల్ దాఖలు చేయగా స్పందించిన హైకోర్టు ఆరు వారాల్లో స.హ.కమిషన్‌ను కమిషనర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ సమాచార హక్కు కమిషన్ ఏర్పాటు చేసినట్లు జీవో విడుదల చేసి వదిలేసిందన్నారు. అయితే కమిషన్ కార్యకలాపాలు ఇంతవరకూ అందుబాటులోకి రాలేదన్నారు. ఇదే రీతిలో తెలంగాణ ప్రభుత్వం సైతం సాగతీత పద్ధతిలో వ్యవహరిస్తోందన్నారు. చిత్తశుద్ధితో సమాచార హక్కు కమిషన్లను ఏర్పాటు చేసి అర్హుల్ని చీఫ్ కమిషనర్, కమిషనర్లుగా నియమించాలని ఆయన కోరారు.

'తుమ్మిళ్ల'కు 1.89శాతం లెస్‌తో టెండర్లు

సాక్షి, హైదరాబాద్: పాలమూరు జిల్లాలో ఆర్డీఎస్ పరిధిలోని ఆయకట్టుకు నీరందించేందుకు చేపట్టిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పనులకు 1.89శాతం లెస్‌తో స్యూ(ఎస్‌ఈడబ్ల్యూ) సంస్థ టెండర్ దక్కించుకుంది. రూ.161కోట్ల విలువైన ఈ పనులకు మూడు సంస్థలు పోటీపడగా, తక్కువ ధరకు కోట్ చేసిన స్యూకు టెండర్ దక్కింది. ప్రస్తుతం స్యూకు గల సాంకేతిక అర్హతలను కమిషనర్ ఆఫ్ టెండర్స్ (సీవోటీ) పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ అనంతరం ఒప్పందాలు జరగనున్నాయి.

27 నుంచి ఉద్యానోత్సవాలు

సాక్షి, హైదరాబాద్: ఉద్యాన, పట్టు పరిశ్రమల ప్రాముఖ్యత, సాంకేతిక పరిజ్ఞానం, నూతన పంటలు, మొక్కలు వాటి విశిష్టతలను తెలియజేసేందుకు ఈ నెల 27 నుంచి 31 వరకు ఉద్యాన మహోత్సవాన్ని నెక్లెస్‌రోడ్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీలతో వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి, ఉద్యాన శాఖ కమిషనర్ ఎల్.వెంకట్రామిరెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ ఉత్సవా లను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో నిర్వహించిన ఉత్సవాలను పరిశీలించి ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని కమిటీలకు పార్థసారథి సూచించారు.

ప్రమోషన్లు మాకంటే మాకు

విద్యాశాఖలో పదోన్నతుల లొల్లి • పర్యవేక్షణాధికారుల పోస్టుల కోసం వెల్లువెత్తుతున్న డిమాండ్లు

సాక్షి, హైదరాబాద్: విద్యాశాఖలో ప్రమోషన్ల లొల్లి మొదలైంది. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డిప్యూటీ ఈవో), మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్(ఎంఈవో) వంటి పర్యవేక్షణాధికారుల పోస్టులతోపాటు డైట్, బీఎడ్ కాలేజీ లెక్చరర్ల వంటి కొలువుల్లో పదోన్నతులను తమకంటే తమకే కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 1998 నుంచి 2005 వరకు ఇచ్చిన పదోన్నతులను రద్దు చేసి, సీనియారిటీ ఆధారంగా పర్యవేక్షణ అధికారి పోస్టులను తమకు కేటాయించాలని ప్రభుత్వ టీచర్లు డిమాండ్ చేస్తుండగా, ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, సమాన సీనియారిటీ ప్రాతిపదికన ఆ పోస్టుల్లో తమకే పదోన్నతులు కల్పించాలని పంచాయతీరాజ్ టీచర్లు కోరుతున్నారు. మరోవైపు



గిరిజన ప్రాంత టీచర్లు కూడా తమను ఏకీకృత సర్వీసు రూల్స్ పరిధిలోకి తెచ్చి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 1997లో జోనల్ కేడర్‌లో స్కూల్ అసిస్టెంట్లుగా నియమితులైన టీచర్లు కూడా ఇదే డిమాండ్ వినిపిస్తున్నారు. పర్యవేక్షణ అధికారి పోస్టు జోనల్ కేడర్ కావడం, తాము జోనల్ కేడర్‌లోనే నియమితులైనందున సీనియారిటీ ఆధారంగా తమకే ఆ పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలంటున్నారు. దీంతో విద్యాశాఖ రంగంలోకి దిగి వారంతా నిజంగా జోనల్ కేడర్‌లోనే నియమితులయ్యారా? అన్న అంశంపై స్పష్టత కోసం ఇటీవల ఏపీపీఎస్సీకి లేఖ రాసి వివరాలు తెప్పించుకుంది. ఏపీపీఎస్సీ కూడా వారంతా జోనల్ కేడర్‌లోనే నియమితులైనట్లు చెప్పడంతో ఏం చేయాలన్న దానిపై తర్జనభర్జన పడుతోంది.

అసలైన అర్హులెవరు: అన్ని వైపుల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో పర్యవేక్షణ అధికారి పోస్టుల్లో పదోన్నతులకు అసలు అర్హులెవరు అన్న అంశం తెరపైకి వచ్చింది. దీనిపై విద్యాశాఖ వివిధ కోణాల్లో పరిశీలన జరుపుతోంది. ఏకీకృత సర్వీసు రూల్స్ రూపకల్పనకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసినందున తమకే ఎక్కువ ప్రమోషన్లు లభిస్తాయని పంచాయతీరాజ్ టీచర్లు ఆనందంలో మునిగిపోయారు. ఈలోగా రాష్ట్రపతి ఏకీకృత సర్వీసు రూల్స్‌కు ఎలా ఆమోదం తెలుపుతారని ప్రభుత్వ టీచర్ల సంఘం హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు కూడా ఆ కేసు విచారణకు తీసుకుంది. అయితే కొద్దిరోజుల్లోనే ఆ వివాదం పరిష్కారం అవుతుందని, ఆలోగా సర్వీస్ రూల్స్‌ను సిద్ధంగా ఉంచేందుకు విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలోనే పర్యవేక్షణ అధికారి పోస్టులు తమకంటే తమకు ఇవ్వాలని ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలిశారు. ఇక 1976లోనే తమ పోస్టులను రాష్ట్రపతి ఉత్తర్వుల్లో లోకల్ కేడర్‌గా ఆర్గనైజ్ చేసినందున పర్యవేక్షణ అధికారితోపాటు లెక్చరర్ పోస్టులకు తాము అర్హులమేనంటూ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు డిమాండ్ చేస్తున్నారు.

16 పబ్బులకు ఎక్సైజ్ సిట్ తాఖీదులు

సాక్షి, హైదరాబాద్: డ్రగ్స్ కేసులో విచారణ పూర్తిచేసిన సిట్, వాటి నియంత్రణకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. విచారణలో భాగంగా సెలబ్రిటీలు, టెక్కీలు, వ్యాపారులు చెప్పిన అంశాలను బట్టి డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టింది. నగరంలోని 16 పబ్బుల్లోనే ప్రధానంగా డ్రగ్స్ సరఫరా జరుగుతోందని గుర్తించింది.గతంలోనే ఈ 16 పబ్బుల యాజమాన్యాలను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించిన సిట్ అధికారులు ఇప్పుడు హెచ్చరికల నోటీసులు జారీచేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పబ్బు లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కస్టమర్ల పేర్లు అడ్రస్‌లతో రికార్డు మెయింటెన్ చేయాలని సిట్ ఆదేశించింది. మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని పబ్బులు సిట్ జారీ చేసిన హెచ్చరికల జాబితాలో ఉన్నాయి.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
శుక్రవారం, 18-8-2017

సెలెక్షన్ పరేషాన్



ధృవ సినిమాలో రకుల్ 'ప్యార్‌లో పడిపోతే పరేషాన్ రా!' పాట అందరికీ గుర్తున్నదే! అందమైన రకుల్ వేసుకున్న ఇన్ని అందమైన డ్రెస్సుల్లో ఏది సెలెక్ట్ చేసుకోవాలన్నా పరేషానే కదా! అది సెలెక్షన్ పరేషాన్!!

నటి రకుల్‌తో
నీరజ కోన
సినీ తారల డ్రెస్ స్టైలిస్ట్, కాస్ట్యూమ్ డిజైనర్

■ జయ జానకి నాయక ప్రమోషన్ సందర్భంగా డిజైన్ చేసిన జేడ్ బ్లూ కలర్ లాంగ్ అనార్కలీ ఫ్రాక్ ఇది. ఎంతమందిలో ఉన్నా చాలా బ్రైట్‌గా స్పెషల్‌గా కనిపించేలా చేస్తుంది. సంప్రదాయ వేడుకలకు ఈ స్టైల్ డ్రెస్ బాగా నప్పుతుంది.

■ నారింజ, పసుపు రంగుల కాంబినేషన్‌తో రాజస్థానీ వర్క్‌తో ఆకట్టుకుంటున్న ఈ లంగావోణీ రితుకుమార్ డిజైన్ చేసింది. హాఫ్ శారీని 'రారండోయ్' ప్రమోషన్ కోసం వాడాం. అన్నిరకాల ప్రమోషన్స్‌కి హాఫ్ శారీస్‌నే వాడాం.

■ సింగిల్ షోల్డర్ కేప్‌ని జయంతీరెడ్డి డిజైన్ చేశారు. దీనికి ధోతీ ప్యాంట్ బాటమ్‌గా వాడాం. విన్నర్ మూవీ ప్రమోషన్ సమయంలో ఎంపిక చేసిన డ్రెస్ ఇది. ఎథ్నిక్ టచ్ ఉండాలి, అదే సమయంలో వెరైటీగా అనిపించాలనుకున్నాం. హెయిర్‌స్టైల్ కూడా మార్చాం. దీంతో ఇండోవెస్ట్రన్ లుక్‌తో అట్రాక్ట్ చేసింది. చెవులకు హ్యాంగింగ్స్ తప్ప ఇతరత్రా ఆభరణాలేవీ ఉపయోగించలేదు.

విన్నర్ సినిమాలో ఒక పాట కోసం 22 మీటర్ల ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన వెస్ట్రన్ గౌన్ ఇది. పువ్వుల ప్రింట్లు, సింగిల్ షోల్డర్ డిజైన్, దీనికి పొడవాటి పల్లూ ఉపయోగించడంతో హైలైట్ అయ్యింది.

కాటన్ క్లాత్ మీద బ్లాక్ ప్రింట్స్ అనుశ్రీ లేబుల్ లాంగ్ ఫ్రాక్ ఇది. జయ జానకి నాయక సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఈ డ్రెస్‌ను ఎంచుకున్నాం.

విన్నర్ సినిమాలో ఒక పాట కోసం ఈ లెహంగా బ్లౌజ్‌ని ఎంచుకున్నాం. బ్లౌజ్‌కి, లెహంగాకి మిర్రర్ వర్క్ ప్లాన్ చేశాం. ఇది సినిమాలో బాగా హైలైట్ అయ్యింది. టీనేజ్ అమ్మాయిలు సంప్రదాయ వేడుకలలో ధరించడానికి బాగుంటుంది.

ఎస్‌విఎ డిజైనర్ చేసిన లంగావోణీ కాంబినేషన్ ఇది. 'రారండోయ్ వేడుకచూద్దాం' ఆడియోలాంచ్‌కి ఈ కాన్సెప్ట్ అనుకున్నాం. ఆడియోలాంచ్ సాధారణంగా నైట్‌టైమ్ ఉంటుంది. ఈ సినిమాలో హీరోయిన్ డ్రెస్ ఎక్కువగా లంగాఓణీలే! అదే కాన్సెప్ట్‌లో లంగాఓణీలో బ్రైట్‌గా కనిపించాలనుకున్నాం. అందుకు లైట్ క్రీమ్‌కలర్ లంగా ఓణీని ఎంపిక చేశాం. ఈ డ్రెస్‌కు పూర్తిగా బీడ్ వర్క్ చేయడంతో మరింత ఫ్లెజెంట్ లుక్ వచ్చింది. అలంకరణలో ఆభరణాలు ఉపయోగించలేదు. ఈ డ్రెస్‌లో చుక్కల్లో చందమామలా వెలిగిపోయింది రకుల్!

విశాల్ సినిమా ఆడియో లాంచ్ సందర్భంగా రుచి డిజైన్ చేసిన శారీ ఇది. లెదర్‌బ్లౌజ్, మింట్ బ్లష్ ప్రీ డ్రేప్డ్ శారీ ఇది. దీనికి కొంగును జత చేసి స్టైలిష్‌లుక్ వచ్చేలా చేశాం. దీంతో వేడుకలో హైలైట్ అయ్యింది. బ్లాక్ కలర్ ఎప్పుడూ స్పెషల్‌గా ఉంటుంది. అయితే టాప్ టు బాటమ్ బ్లాక్ కలర్ ధరించినప్పుడు సింపుల్‌గానూ, స్టైలిష్‌గానూ కనిపించేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఇది సియాన్ గ్రీన్ కలర్ జంప్ సూట్. చీకటి రాజ్యం సినిమాకు వెళ్లడానికి ఈ క్యాజువల్ ఔట్‌ఫిట్‌ని ఎంపిక చేశాం. ఈ జంప్‌సూట్‌ని రితుకుమార్ డిజైన్ చేశారు. స్నేహితులతో కలిసి బయటకు వెళ్లినప్పుడు, సినిమాలకు, గెట్ టుగెదర్ వంటి పార్టీలకూ ఈ తరహా డ్రెస్ బాగా నప్పుతుంది.

'విన్నర్' సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ కోసం స్పెషల్‌గా ఎంచుకున్న స్టైల్ ఇది. తరుణ్ తహ్లియాన్ డిజైన్ శారీకి స్పెషల్ అట్రాక్షన్ ఫ్యాషన్‌బెల్ట్, నెక్‌పీస్.

నిర్వహణ: ఎన్.ఆర్.
ఫొటోలు: శివ మల్లాల

ఆత్మీయం

మంచి పని వల్ల ఎప్పటికైనా మంచే!



ఇతరులకు మనం మంచి చేస్తే మంచి ఫలితాన్ని, చెడు చేస్తే చెడు ఫలితాన్నీ పొందుతామన్న సూక్తిని హిందూమతం, ఇస్లాం, క్రైస్తవం, సిక్కుమతం, జైన మతం వంటి అన్ని మతాలూ బోధించాయి. అయితే దీని మీద మనకి నమ్మకం కాని, గురి కాని, గౌరవం కాని, భయం కాని లేకపోవడంతో ఈ దైవనియమాన్ని అర్థం చేసుకుని మన బాగు కోసం ప్రవర్తించడం మనం పూర్తిగా విస్మరించాం. దీని ఫలితమే నిత్యం నేడు మనం దినపత్రికల్లో చూసే వివిధ అకృత్యాలు, అన్యాయాలు, ఇతర దారుణాలు. 'నేను ఇతరులను బాధించి లబ్ధి పొందితే, తిరిగి దానికి నేను ఎక్కువ రెట్లు బాధ అనుభవించి, నేను లబ్ధి పొందిన దానికంటే ఎక్కువ రెట్లు కోల్పోతాను' అనే నమ్మకంతో కూడిన భయం స్పష్టమైన ఉదాహరణలతో మనకి అందక పోవడం వల్లే మనుషులు అన్యాయాలు చేయడానికి వెరవడం లేదు. కారణం లేకుండా కార్యం జరగదు అన్నది కర్మ సిద్ధాంతానికి పునాది కాబట్టి బిల్ గేట్స్ లేదా వారెన్ బఫెట్ ఉత్తినే ప్రపంచ కుబేరులు కాలేదు. గతజన్మల్లో ఈ ఫలితం వచ్చే పుణ్యకార్యాలు వారు చేసి ఉండబట్టే ఈ జన్మలో వారు కుబేరులయ్యారు. ఏ ప్రకారం వ్యాపార నడక సాగిస్తే, వారు ఆ స్థితికి చేరుకోగలరో ఆ నడకని వారికి స్ఫురింప చేసేది వారి గత జన్మకర్మలే. దీనినే అమెరికన్లు' సరైన మనిషి, సరైన ప్రదేశంలో, సరైన సమయంలో' అని చెబుతారు. హిందూమతం దీనినే కర్మసిద్ధాంతరూపంలో వివరిస్తుంది. దీన్ని లౌకికులు అదృష్టం లేదా దురదృష్టంగా పిలుస్తుంటారు.

గుడ్ ఫుడ్

ఇన్ఫెక్షన్లకు ఎదుర్కొనే వాము



కడుపునొప్పి వస్తోందంటూ చిన్న పిల్లలు తల్లితో చెప్పగానే తల్లులు తినిపించే ఇంటి ఔషధం వాము. అప్పట్నుంచి మొదలుకొని చాలా వంటకాల్లో వాము పంటి కిందికి రాగానే దాన్ని నమిలి ఆస్వాదించడం అందరికీ అనుభవంలోకి వచ్చే విషయమే. కడుపునొప్పిని తగ్గించడం మాత్రమే కాదు... వాము మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. అందులో కొన్ని...

● మంచి జీర్ణప్రక్రియకు వాము తోడ్పడుతుంది. వామును నమిలినప్పుడు ఇంపుగా ఉండే ఒక సుగంధపదార్థపు రుచి మనకు తెలుస్తుంది. వాములో ఉండే థైమ్ అనే ఔషధగుణాలున్న నూనె వంటి పదార్థమే ఇందుకు కారణం. వామును నమిలినప్పుడు స్రవించే ఈ రసం కడుపులోకి వెళ్లగానే జీర్ణక్రియను ప్రేరేపించే అనేక ఎంజైములను స్రవించేలా చేసి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది ● వాములో పీచు పదార్థాలు కూడా ఎక్కువే. అవి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడి మలబద్ధకాన్ని నివారిస్తుంది.

● వాములోని శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ అనేక రకాల క్యాన్సర్లను నివారిస్తాయి ● వాములో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. అందుకే వాము తినేవారికి బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుంచి స్వాభావిక రక్షణ ఉంటుంది ● వాము తినేవారిలో ఆస్తమా నియంత్రణలో ఉంటుంది ● గర్భవతుల్లో ఉండే వికారం, వాంతుల ఫీలింగ్ (మార్నింగ్ సిక్‌నెస్) తగ్గించడానికి కూడా వామును ఉపయోగిస్తారు ● వాములో మూడ్స్‌ను చక్కబరిచే గుణాలు ఉన్నాయి.

బ్యూటిప్స్

ఇల్లే బ్యూటీక్లినిక్

- మెటిమలు, నల్లమచ్చలు పోవాలంటే... ఒక స్పూను నిమ్మరసంలో అంతే మోతాదులో తేనె కలిపి ముఖానికి రాయాలి. పదిహేను నిమిషాల తర్వాత చన్నీటితో కడగాలి. పొడి చర్మం అయితే నిమ్మరసం బదులు కీరదోస రసం కలుపుకోవచ్చు.
- చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంటే... రాత్రి పడుకునే ముందు స్వచ్ఛమైన నెయ్యిని ముఖానికి రాయాలి. కోడిగుడ్డులోని పచ్చసొనను కూడా రాయవచ్చు. ఎగ్ ప్యాక్ ఆరిన తరవాత గోరువెచ్చటి నీటితో కడిగి ముఖానికి పన్నీరు అద్దాలి.
- మోచేతులు, మెడ, బాహుమూలల్లో నలుపు వదలాలంటే నిమ్మరసం లేదా కీరదోస రసం రాయాలి. కీరదోస ముక్కతో మసాజ్ చేసినట్లు రుద్దినా ఫలితం ఉంటుంది. సున్నితమైన చర్మానికి నిమ్మరసం రాస్తే మంటపుడుతుంది. కాబట్టి ముందుగా కొద్దిగా రాసి పరీక్షించుకోవాలి. నిమ్మరసం పడకపోతే కీరదోస వాడడమే మంచిది.
- వాతావరణంలో కాలుష్యం చర్మం మీద తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కాబట్టి బయటకు వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో ముఖం కడుక్కుని తుడిచిన తర్వాత పన్నీటిని అద్దాలి. దూదిని పన్నీటిలో ముంచి అద్దితే, పన్నీరు ముఖమంతా సమంగా పడుతుంది.



లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా... మా ఇద్దరి నేపథ్యాలు వేరు. ఒకరికొకరు చాలా ఇష్టం. తను లేకపోతే ఉండలేను. ఇంట్లో వాళ్లని ఒప్పించి పెళ్లి చేసుకుందాం అనుకున్నాం. కానీ, అమ్మకి చెబితే... వద్దంటుందేమోనని భయం. డాడీకి లవ్ అంటేనే పడదు. చనిపోతానని బెదిరిస్తారు కూడా. నాకు ఏం చెయ్యాలో అర్థం కావడం లేదు. నాకు పేరెంట్స్ కావాలి, తనూ కావాలి. ఇంట్లో లవ్ అని తెలియకుండా ఎలా ఒప్పించాలి అన్నా? ప్లీజ్ మంచి సలహా ఇవ్వండి. నాకు చావు తప్ప మరో దారి లేనట్లు అనిపిస్తుంది.

– స్రవంతి

అవ్వ కావాలి!
బువ్వ కావాలి!
నాన్న కావాలి!
నాని కావాలి!!
'సార్ ప్రకాష్ రాజ్ కావాలి!
మహేష్ బాబు కావాలి!!
సినిమా స్టోరీలా ఏంటి సార్..
దండకం చదువుతున్నారా..?'

'అక్కడ మీ చెల్లెలు అన్నా! అన్నా! అని అర్థిస్తుంటే కామెడీ చేస్తారేంటి సార్...?'

అబ్బాయి ఏమి చేస్తాడో తెలియదు.
ఆదరించగలడో.. అన్నమయినా పెట్టగలడో లేదో తెలియదు!!
నీ ప్రెషర్ తట్టుకోలేక...
పుసుక్కున లవ్ ఈజ్ గ్రేట్ అన్నానో...
ఫ్యూచర్‌లో ఏమవుద్దో తెలియదు!!
'అందుకని సినిమా స్టోరీ చెబుతారా?
అసలు మీకు ఉత్తరం రాసి సలహా అడగడమే వేస్ట్ సార్...

అక్కడ లవ్ అండ్ లైఫ్ మ్యాటర్ మీకేమో ఏమి చెప్పాలో తెలియదు..
ఇక మీరు డాక్టర్ ఏంటి సార్ వెరీ సిల్లీ సార్...'
రెచ్చగొట్టకు నీలాంబరీ...
'సార్ మీకు అంత సీన్ లేదు సార్ ఇవ్వాళ ఫ్రీగా అరటిపండు ఇస్తాను. ఓడిపోయానని ఒప్పేసుకోండి సార్'
స్రవంతీ! ప్రపంచమంతా ఇలాగే రెచ్చగొట్టుద్ది. ఆ బుట్టలో పడకు!!
అమ్మానాన్నలను కన్విన్స్ చేయడానికే ప్రయత్నం చెయ్యి!!
వీలయితే నాని బాయ్‌ని కూడా వచ్చి మీ పేరెంట్స్‌తో మాట్లాడమను!!
'అప్పుడు గానీ తీరదు తీట. నాని కాళ్లు విరిగి చక్రాల బల్ల మీద...
అమ్మా! ఒక అరటిపండు ధర్మం చేయండి. మీకు పుణ్యం ఉంటుంది... అని రోడ్డు మీద అడుక్కోవల్సిందే..'
ధైర్యం లేని వాడు ప్రేమించ కూడదు.
ధైర్యం లేని వాణ్ని ప్రేమించ కూడదు.
ప్రేమ అంటే డ్యూయెట్ కాదు లైఫ్‌తో ఫైట్!
'బాగానే మేనేజ్ చేశారు సార్ ఇంద అరటి పండు!!'

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

నాటి సినిమా

గాంధీ గిరిపుత్రిక



రెండు నెలల క్రితం...
తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి.
ఒక అమ్మాయి ఒక ఇంటి ముందు కూర్చుంది.
మాట లేదు. పలుకు లేదు.
ఆ ఇంటికి తాళం వేసి ఉంది.
లోపల ఉండాల్సిన మనుషులు తాళం వేసుకుని వెళ్లిపోయారు.
అయినా ఆ అమ్మాయి కదల్లేదు. మెదల్లేదు.
అక్కడే కూర్చుంది. అక్కడే నిద్రపోయింది. అక్కడే భీష్మించింది.
కారణం– ఆ ఇంటి కుర్రాడు ఆ అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లి ప్రస్తావన చేసే సరికి కాదు పొమ్మన్నాడు. అతడే కావాలని ఆ అమ్మాయి ఆ ఇంటి ముందు పోరాటానికి కూర్చుంది.

ఆ పోరాటం పేరు 'మౌన పోరాటం'.

కేవలం రెండు రోజుల్లోనే మీడియా ద్వారా ఆ అమ్మాయికి మద్దతు లభించింది. మహిళలంతా ఏకమయ్యారు. పారిపోయిన ప్రబుద్ధుణ్ణి పట్టి తెచ్చి పెళ్లి చేశారు.

ఈ ఘటనే కాదు. గత ఇరవై ఏళ్లలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. వందల మంది ఆడపిల్లలు తమను మోసం చేసిన అబ్బాయిల ఇళ్ల ముందు బైఠాయించి వారిని దారికి తెచ్చుకున్నారు. తాము న్యాయం పొందారు.
వీటన్నింటికి స్ఫూర్తి ఒకే ఒక సినిమా.
ఆ సినిమాయే 'మౌనపోరాటం'.

• • •

1988.
ఒరిస్సా రాష్ట్రంలోని సంబల్‌పూర్ గ్రామంలో సబితా బధేయి అనే పదమూడేళ్ల అమ్మాయి సాధారణ బీడీ కార్మికురాలు. బీడీ వ్యాపారి సోమనాథ్ ఆ అమ్మాయిని ప్రేమించాడు. వాళ్లిద్దరి ప్రేమ సంవత్సరం పాటు సాగింది. సబిత గర్భవతి అయ్యింది. బిడ్డకు జన్మనిచ్చింది. కాని సోమనాథ్ ఆమెనూ ఆమెకు పుట్టిన బిడ్డనూ అంగీకరించలేదు. పైగా సబితను కులట అని ఆమె బిడ్డను కులట సంతానమని అవమానించాడు. తనకు జరిగిన అవమానం కంటే తన బిడ్డకు జరిగిన అవమానాన్ని సబిత సహించలేకపోయింది. వెంటనే సోమనాథ్ ఇంటి ముందు ఒడిలో బిడ్డతో బైఠాయించింది. మౌన నిరసనకు దిగింది. మొదట ఎవరూ పట్టించుకోలేదు. రోజులు గడిచాయి. వారాలు గడిచాయి. నెలలు గడిచాయి. మొత్తం 14 నెలల పాటు సోమనాథ్ ఇంటి ముందు సబిత తన 'మౌన పోరాటం' కొనసాగించింది. అప్పుడు కదలిక వచ్చింది. పత్రికల్లో వార్తలు వచ్చాయి. జనం కదిలారు. ఆమెకు మద్దతుగా నిలిచారు. చినికి చినికి గాలివానై చివరకు ఇది 'లోక్ అదాలత్' దృష్టికి వెళ్లింది. స్వయంగా జడ్జిగారే సబిత దగ్గరకు వచ్చి ఆమె కేసును విచారించారు. తీర్పు వెలువడింది. సోమనాథ్‌తో చట్టప్రకారం జడ్జిగారే పెళ్లి జరిపించారు. అప్పటికి ఇది ఎవరూ ఎరగని పెద్ద విజయం. ఎందుకంటే ప్రేమ పేరుతో ఆడపిల్లలను అబ్బాయిలు మోసం చేసి ఆ తర్వాత వదిలేస్తే ఆ ఆడపిల్లలు ఏడ్చి వదిలేసేవారు. లేదంటే కొంత అలజడి సృష్టించి ఊరుకునేవారు. కాని పట్టుదలగా ఇలా మౌనపోరాటంతో సాధించి గెలిచిన వారు లేరు. ఒక రకంగా ఇది అహింసాయుతమైన పెద్ద ఆయుధంగా సబిత ప్రపంచానికి అందించింది.
ఇది చిన్న వార్తగా ఉండగా ఉషాకిరణ్ మూవీస్ దృష్టి దీని మీద పడింది. అది సినిమా రూపు దాల్చింది. అలా 1989లో తెలుగులో విడుదలై ఘనవిజయం సాధించిన సినిమా 'మౌన పోరాటం'.

• • •



మోహనగాంధి

'మౌనపోరాటం' కోసం కథను కొంత స్వేచ్ఛగా అల్లుకున్నారు. కథ విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో జరిగినట్టుగా చూపించారు. అమాయకురాలైన గిరిజన యువతిగా యమున, ఆమెను మోసం చేసే ఫారెస్ట్ అధికారిగా వినోద్ కుమార్ కనిపిస్తారు. అయితే మైదాన ప్రాంతం నుంచి గిరిజన ప్రాంతానికి వచ్చి, గిరిజన యువతలను పెళ్లాడి, గిరిజనుల బెనిఫిట్స్‌ను తాము ఆరగించే గిరిజనేతర మోసగాళ్లను కూడా కోట శ్రీనివాసరావు రూపంలో ఈ సినిమా చూపించింది. గిరిజనులు ఎప్పటికీ అమాయకులే. వారిని 'నాగరికులే' మోసం చేస్తుంటారు. ఈ సినిమాలో



యమునను మోసం చేసిన వినోద్ కుమార్ ఆమె పట్ల క్రూరంగా వ్యవహరిస్తాడు. జైలుకు పంపుతాడు. జైలులోనే యమున బిడ్డకు జన్మనిస్తుంది. తిరిగి వచ్చి అతని ఇంటి ముందే కూర్చుంటుంది. ఎవరు
ఏం అడిగినా ఏం మాట్లాడదు. మౌనమే సమాధానం. మౌనమే దీక్ష. మౌనమే న్యాయం కోసం చేసే ఆక్రందన. ఇంటి ఎదురుగా ఒక మనిషి కూర్చోవడం ఆ ఇంటి మనుషులకు ఎంత అశాంతి కలిగిస్తుందో అనుభవిస్తే తెలుస్తుంది. అందుకే అత్త, ఆడపడుచు దీనిని సహించలేకపోతారు. యమునను హింసించడానికి ఆమెపై వేడి నీళ్లు పోస్తారు. బిడ్డను వదిలించుకోవడానికి ఆ బిడ్డ నోట్లో యమున కన్నుగప్పి వడ్లగింజలు పోస్తారు. వీటన్నింటిని తట్టుకుని యమున నిలబడుతుంది. తన బిడ్డను కాపాడుకుంటుంది. చైతన్యం కలిగిన కాలేజీ ఆడపిల్లలు ఈ సినిమాలో యమునకు అండగా నిలవడాన్ని చూపి దర్శకుడు ఏ వర్గాల్లో మెసేజ్ పాస్ చేయదలుచుకున్నాడో ఆ వర్గాలకు పాస్ చేస్తాడు. నిజ జీవితంలో సబితకు మద్దతు లభించినట్టే సినిమాలో యమునకు కూడా మద్దతు లభిస్తుంది. లోక్ అదాలత్ కదిలి వస్తుంది. జడ్జిగారు వినోద్ కుమార్‌ను ఆమెను పెళ్లి చేసుకోమని ఆదేశిస్తూ తీర్పు చెబుతారు. యమునకు కావలసింది ఈ గెలుపే. ఆమె తాళి కట్టించుకుంటుంది. అయితే అత్తగారి ఇంటిలోకి వెళ్లదు. 'నా భర్త ఒక సామాన్యుడిగా నా గూడేనికి వచ్చినప్పుడే అతణ్ణి భర్తగా స్వీకరిస్తాను' అని చెప్పి వెళ్లిపోతుంది. యమున అతణ్ణి అలా నిరాకరించి ఆత్మాభిమానం చాటుకోవడం కూడా ప్రేక్షకులకు నచ్చింది. చిన్న వార్తను ఆధారంగా చేసుకొని పరుచూరి బ్రదర్స్ పకడ్బందీ రచన చేసి సినిమాను ఆర్ట్ ఫిల్మ్ ధోరణిలో పడకుండా కాపాడారు. మరో విశేషం ఏమిటంటే ఇది స్త్రీ ప్రధాన చిత్రం కనుక ఈ సినిమాకు ఒక మహిళ సంగీత దర్శకత్వం వహించడం. ఆమె ఎస్.జానకి. సంగీత దర్శకురాలిగా జానకికి ఇది తొలి సినిమా. అయితే ఆమెకు సహాయంగా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పని చేసి రీ రికార్డింగ్ బాధ్యతలు నెరవేర్చారు. రాళ్లపల్లి, మల్లికార్జునరావు, సుత్తి వేలు తదితరులు కొంచెం రిలీఫ్ కోసం ఉపయోగపడ్డారు. నటుడు, రచయిత సంజీవి ఈ సినిమాలో అమాయక గిరిజనుడిగా యమున ఆరాధకుడిగా ఆకట్టుకుంటాడు.

• • •

మౌన పోరాటం రిలీజయ్యాక సంచలన విజయం సాధించింది. అబ్బాయిల మోసం శృతి మించిన ఆ రోజుల్లో ఈ సినిమా ఆడవాళ్లందరికీ పెద్ద ధైర్యాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. నటి యమునకు, దర్శకుడు మోహన గాంధీకి ఈ సినిమా మంచిపేరు తెచ్చి పెట్టింది. అంతే కాదు ఉత్తమ తెలుగు చిత్రంగా నంది అవార్డు కూడా గెలుచుకుంది. ఈ సినిమా వచ్చిన దాదాపు పాతికేళ్లకు హిందీ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణి 'గాంధీగిరి' పేరుతో 'లగే రహో మున్నాభాయ్' తీశాడు. కాని దానికి ఎంతో కాలం ముందు అదే గాంధీగిరిని మౌన పోరాటంలో చూపించిన మనమే నిజంగా గొప్పవాళ్లం. దొడ్డవాళ్లం. ఇది తెలుగు సినిమా గొప్పగా చెప్పుకోవాల్సిన విషయం.

– కె

ఆదర్శం

ఆమెకు అన్నీ తానే...

ఆమె పేరు శోభ. సాధారణ గృహిణి... ఆమెకు పెళ్లయి పాతికేళ్లయింది.
పదిహేడేళ్లుగా ఆమె మంచం దిగనే లేదు.
ప్రమాదం ఆమె వెన్నును విరిచేసింది... విధి ఆమెను పరిహసించింది.
నాతి... చరామి... అని పెళ్లి నాడు చేసిన బాసను గుర్తు చేసుకున్నాడామె భర్త.
ఉద్యోగాన్ని వదిలేశాడు...
భార్యను కంటికి రెప్పలా కాపాడుకోవడమే తన బాధ్యత అనుకున్నాడు.
భర్త అంటే ఇంత బాధ్యతగా ఉండాలని చెబుతున్నాడు సిద్ధరామ్‌రెడ్డి.

మెదక్ జిల్లా పర్వతాపూర్ గ్రామానికి చెందిన సిద్ధరామ్‌రెడ్డి, కామారెడ్డి పట్టణానికి చెందిన శోభను సరిగ్గా పాతికేళ్ల కిందట పెళ్లి చేసుకున్నాడు. వారిది పెద్దలు కుదిర్చిన పెళ్లి. ఉద్యోగరీత్యా కామారెడ్డిలోనే స్థిరపడ్డాడు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా జీవించేవారు. వీరికి ఓ కుమారుడు జన్మించాడు. శోభ ఇంటి వద్దే ఉంటూ కొడుకును చూసుకునేది. దాదాపుగా ఏడెనిమిదేళ్లపాటు హాయిగా ఉన్నారు. విధి వీరి జీవితంలో పిడుగు వేసింది.

అది 2000 సంవత్సరం అక్టోబర్ 17వ తేదీ. ఆ దంపతులకు చేదు అనుభవం మిగిల్చిన రోజది. సాయంత్రం ఇంటి డాబా మీద ఏదో పనిచేస్తూ ఉంది శోభ. ప్రమాదవశాత్తు జారి కిందపడిపోయింది. ఆమెను పరీక్షించిన డాక్టర్లు ఆపరేషన్ల మీద ఆపరేషన్లు చేశారు. ఐదు లక్షలకు పైగా ఖర్చయింది. కానీ విరిగిన వెన్నును మామూలు చేయడం సాధ్యం కాదన్నారు. ఇక ఆమె లేచి నడవడం జరిగేపని కాదని తేల్చేశారు. తనతోపాటు ఏడడుగులు నడిచిన సహధర్మచారిణి ఇక నడవలేదని తెలిసి సిద్ధరామ్‌రెడ్డి తల్లడిల్లిపోయాడు. కన్నీళ్ల పర్యంతమవుతున్న శోభ కన్నీళ్లు తుడిచి తన జీవిత గమనాన్ని పూర్తిగా మార్చుకున్నాడు.

గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీలో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించే సిద్ధరామ్‌రెడ్డి భార్య కోసం తన ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేశాడు. కొంతకాలం పాటు అటు ఉద్యోగానికి వెళ్లడం, తిరిగి వచ్చి ఆమెకు సేవలు చేయడం ద్వారా అలసట తీవ్రమైన అలసటకు లోనయ్యేవాడు. దీంతో ఉద్యోగాన్ని వదిలేసి భార్యతోనే ఉంటున్నాడు. శోభను చేతులతో లేపి వీల్‌చైర్‌లో కూర్చోబెట్టుకుని బయటకు తీసుకెళతాడు. ఒక మోస్తరుగా కోలుకున్న తర్వాత శోభ భర్త వంట చేసి పెడితే తిని కూర్చోవడానికి మనసొప్పడం లేదని, తానే వంట చేస్తానని పట్టుపట్టింది. శోభ మంచం వద్దనే గ్యాస్ స్టౌను ఏర్పాటు చేయగా, ఆమె మంచం మీద కూర్చునే వంట చేస్తోంది. భర్త అన్ని సామాన్లను అందిస్తుంటే వంట పెడుతుంది. ఇంటికి ఎవరు వెళ్లినా చాయ్ చేసి తాగిన తర్వాత కానీ పంపించదు.



సిద్ధరామ్‌రెడ్డి... పేరు చెప్పగానే తెలిసిన వాళ్లంతా "ఆయన అందరిలా కాదు. ఆదర్శ భర్త. నేటి తరం ఆయన్ను చూసి నేర్చుకోవాలి" అంటారు. భార్యభర్తల బంధం ఇలా ఉండాలి అని నిరూపించిన వ్యక్తి. భార్యాభర్తలు ఒకరికి ఒకరు తోడు-నీడ అంటే అర్థం ఏమిటో ఈ దంపతులను చూస్తే తెలుస్తుంది. వీళ్లను చూస్తే వివాహ బంధం విలువ తెలుస్తుంది.

ఆయన త్యాగం గొప్పది

నా వెన్ను విరిగి మంచం పడితే అందరూ ఆయన్ను రెండో పెళ్లి చేసుకోమని వెంట పడ్డారు. కాని ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారు. అంతే గాక రోజూ ఉదయం లేచిన దగ్గర నుంచి పడుకునే వరకు ఎన్నో సేవలు చేస్తున్నాడు. ఎంత అలసట ఉన్నా నొచ్చుకున్న సందర్భం ఒక్కటీ లేదు. పదిహేడేళ్లుగా ఆయన నాకు చేసిన సేవలు నాలుగు జన్మలెత్తినా తీర్చుకోలేనివి. మా బాబుని ఆయనే పెంచి పెద్ద చేశాడు. ఎన్ని కష్టాలు వచ్చినా చలించిపోలేదు. నా కోసం ఎన్నో భరించాడు.

– శోభ



మంచం మీద నుంచే చాయ్ చేస్తున్న శోభ

అది నా బాధ్యత...



నా జీవితంలోకి వచ్చిన వ్యక్తి కష్టాలపాలైతే ఆమెను అలాగే వదిలేయడం ఎలా? అలాంటి ఇబ్బంది భర్తకు ఎదురైతే భార్యే అన్నీ చూస్తుంది. మరి భార్యకు కష్టం వస్తే చూసుకోవలసింది భర్తే కదా. నేను నా బాధ్యతను నిర్వర్తిస్తున్నా. ఆమె ధైర్యంగా ఉండడమే నాకు సంతోషం.

– సిద్ధరాంరెడ్డి,
శోభ భర్త

కొడుకుని పెంచి పెద్ద చేశాడు...

శోభకు ప్రమాదం జరిగేటప్పటికి కొడుకు వంశీ సాయికి రెండున్నరేళ్లు. అప్పటి నుంచి కొడుకు ఆలనా, పాలనా అంతా సిద్ధరామ్‌రెడ్డి చూసుకునేవాడు. వంశీ సాయి ఇప్పుడు జలంధర్‌లోని ఎన్ఐటీ (నిట్)లో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇంజనీరింగ్ పూర్తయి ఉద్యోగం సంపాదిస్తే తమకు ఆర్థిక కష్టాలు కూడా తీరుతాయని ఆ దంపతులు ఆశతో ఉన్నారు. ఇంట్లో తల్లి పరిస్థితి, తండ్రి కష్టాలను చూసిన వంశీ పట్టుదలతో చదివి నిట్‌లో సీటు తెచ్చుకున్నాడని వారు చెబుతున్నారు.

అదే నాకు జరిగితే!

మంచానికే పరిమితమైన శోభకు ధైర్యాన్నిస్తూ ఆమెకు అన్నీ తానై సేవలు చేయసాగాడు సిద్ధరామ్‌రెడ్డి. గడచిన పదిహేడేళ్లుగా సపర్యలు చేస్తూనే ఉన్నాడు. భార్య మంచాన పడడంతో బంధువులందరూ ఆయన్ను రెండో పెళ్లి చేసుకోవాలనే సలహా ఇచ్చారు, ఒత్తిడి చేశారు. కాని ఆయన ససేమిరా అన్నాడు. 'ఆమెకు అలా అయ్యిందని రెండో పెళ్లి చేసుకోమంటున్నారు. అదే నాకు జరిగి ఉంటే ఏమనేవారు' అని వారిని ఎదురు ప్రశ్నించేవారాయన. భార్య కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు. జీవచ్ఛవంలా పడి ఉన్న భార్యకు అన్ని సేవలు చేస్తూ ఆత్మస్థైర్యాన్ని నింపాడు. అవస్థలతో ఈ బతుకెందుకనుకున్న శోభకు మనోధైర్యాన్నిచ్చి ఆమెను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు. శోభ ఇప్పుడు తనలాంటి సమస్యతో నడవలేని వారెందరికో మనోధైర్యాన్నిచ్చే స్థాయికి ఎదిగింది. వెన్ను సమస్యతో మంచం పట్టిన వారి నంబర్లను సేకరించి వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి వారికి ఎప్పటికప్పుడు మనోధైర్యాన్ని నింపుతోంది.

– సేపూరి వేణుగోపాలచారి,
సాక్షి, కామారెడ్డి
ఫొటోలు: జి. అరుణ్

సెల్ఫ్‌చెక్

స్నేహానికి మీరిచ్చే స్థానం...?



స్నేహబంధం ఎంత మధురం... దేవుడే దిగివచ్చి ఏమి కావాలంటే మిద్దెలొద్దు మేడలొద్దు ఒకే నేస్తం చాలంటా!... ఆపదల్లో ఉన్నప్పుడు అయినవాళ్ల దగ్గరకు వెళ్లేకంటే స్నేహితుడి ఇంటికెళ్లటం మంచిదంటారు. ఇలా స్నేహం గురించి ఎంత చెప్పినా తక్కువే. అందరికీ అన్ని బంధాలూ లేకపోయినా స్నేహబంధం మాత్రం కచ్చితంగా ఉంటుంది. స్నేహం కోసం దేన్నైనా త్యాగం చేసేవారు కొందరైతే, స్నేహం పేరిట వంచించేది కొందరు. నిజమైన స్నేహితుల మధ్య ఎలాంటి ఘర్షణలు వచ్చినా చివరికి ఒకటౌతారు. అదే స్నేహం గొప్పదనం. స్నేహానికి మీరెలాంటి స్థానం ఇస్తున్నారు? స్నేహాన్ని స్నేహంగా చూస్తున్నారా? మిత్రులతో మనస్ఫూర్తిగా మెలుగుతున్నారా? మీతో స్నేహం చేయటానికి అందరూ ఇష్టపడుతున్నారా?

1. మీ స్నేహితుల పార్టీ (బర్త్‌డే, అభినందన సభ మొదలైనవి) జరుగుతుంటే ఆ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
2. మీ స్నేహితుల మధ్య ఏదైనా సమస్య వస్తే పెద్ద సీన్ చేస్తారు.
ఎ. కాదు ☐ బి. అవును ☐
3. మీ స్నేహితులు మిమ్మల్ని తరచుగా అభినందిస్తుంటారు. సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లు మీకందుతుంటాయి.
ఎ. అవును ☐ బి. కాదు ☐
4. మీ వస్తువులను మీ ఫ్రెండ్స్ తీసుకుని వాటిని పోగొట్టినప్పుడు మీరు పెద్దగా ఫీలవ్వరు. వేరేవాటిని కొనటానికి సిద్ధపడతారు.
ఎ.అవును ☐ బి. కాదు ☐
5. మీరనుకున్న పని మీ స్నేహితులు చేయనప్పుడు, మీరనుకున్న ప్రణాళికను మార్చినప్పుడు వారిపై కోపగించుకుంటారు. మీరు చెప్పిందే జరగాలని పట్టుపడతారు.
ఎ. కాదు ☐ బి. అవును ☐
6. మీ స్నేహితులందరూ ఒకేమాట మీద ఉన్నప్పుడు, ఏదైనా కార్యక్రమాన్ని ప్లాన్ చేసినప్పుడు వారితో మీరూ ఏకీభవిస్తారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
7. మీ స్నేహితులందరికంటే మీరే గొప్పని వారితో వాదిస్తుంటారు. వారికేమీ తెలియదని అవహేళన చేస్తారు.
ఎ. కాదు ☐ బి. అవును ☐
8. మీ స్నేహితులు ప్రమాదాలు లేదా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారి వెంట తప్పకుండా ఉంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
9. మీ అవసరాలప్పుడు స్నేహితులతో బాగా మాట్లాడుతూ అవసరం తీరాక ఇంకోలా ప్రవర్తిస్తారు. మీ అవసరాలు తీర్చడానికే మీ స్నేహితులున్నారనుకుంటారు.
ఎ. కాదు ☐ బి. అవును ☐
10. స్నేహితులంతా ఒకచోట చేరినప్పుడు మిమ్మల్ని సరదాగా కామెంట్ చేస్తే నొచ్చుకుంటారు. వారితో చాలారోజుల వరకు మాట్లాడరు.
ఎ. కాదు ☐ బి. అవును ☐

'ఎ' లు నాలుగు వస్తే మీరు స్నేహం చేయగలరు గాని మీ స్నేహానికి హద్దు ఉంటుంది. దాన్నుంచి బయటకు రాలేరు. 'ఎ' లు ఏడు దాటితే మీరు స్నేహం కోసం ఏదైనా చేయటానికి సిద్ధంగా ఉంటారు. నిజమైన స్నేహం ఎలా ఉంటుందో మిమ్మల్ని చూసి నేర్చుకోవాలన్నంత విలువను స్నేహానికి ఇస్తారు. మీ ఫ్రెండ్స్ వల్ల కొంచెం ఇబ్బంది కలిగినా దాన్ని సీరియస్‌గా తీసుకోరు. 'బి' లు 'ఎ' ల కన్నా ఎక్కువగా వస్తే స్నేహానికి మీరిచ్చే స్థానం చాలా చిన్నదిగా ఉంటుంది. అవసరాలప్పుడే మీకు స్నేహితులు గుర్తొస్తారు.

కాసుకో సుడోకు

3	5			8		4		1
1		6	4					
9	4				5		8	6
5	7			2	3		6	
6			7		4			8
	2		1	6			7	5
7	1		2				3	9
					7	1		2
2				3			5	7

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

6	7	5	3	1	4	8	2	9
2	1	9	5	8	6	3	4	7
3	4	8	2	9	7	1	5	6
1	8	4	6	7	2	9	3	5
7	9	3	4	5	1	2	6	8
5	2	6	9	3	8	7	1	4
4	6	7	8	2	3	6	9	1
8	5	2	1	4	9	6	7	3
9	3	1	7	6	5	4	8	2

సాక్షి ఫ్యామిలీ
సినిమా
హైదరాబాద్
శుక్రవారం
18-8-2017

పార్టీలకు.. అభిమానులకు అతీతమైనది సినిమా

– నందమూరి బాలకృష్ణ



● 'పైసా వసూల్' ఆడియో వేడుకలో ఓ దృశ్యం

''సినిమా అనేది పార్టీలకు, ఫ్యాన్స్‌కు అతీతం. మనకున్న మంచి సంగీత దర్శకుల్లో అనూప్ రూబెన్స్ ఒకరు. మంచి పాటలిచ్చారు. నేనెప్పుడూ నా ప్రేక్షకులను, నా అభిమానులను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేస్తాను'' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వి.ఆనందప్రసాద్ నిర్మించిన చిత్రం 'పైసా వసూల్'. సెప్టెంబర్ 1న విడుదల కానున్న ఈ చిత్రం ఆడియో వేడుక ఖమ్మంలో జరిగింది. ఆడియో సీడీని దర్శకుడు బోయపాటి శ్రీను ఆవిష్కరించి, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు అందజేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ – ''నువ్వు ఎవరు? అని అడిగితే భారతీయుణ్ణి అంటాను. ఇంకోసారి ఎవరు? అనడిగితే 'తెలుగువాణ్ణి' అని, మళ్లీ నువ్వు ఎవరు? అని అడిగితే నందమూరి తారకరామారావుగారి కొడుకుని అని చెబుతాను. మళ్లీ మళ్లీ నువ్వు ఎవరు? అనడిగితే అన్న (నందమూరి తారకరామారావు) అభిమానిని అని చెబుతాను. ఆయన బిడ్డగా, కళామతల్లి బిడ్డగా రావడం ఆనందంగా ఉంది. నటీనటుల నుంచి మంచి హావభావాలు రాబట్టుకోగల సమర్థుడు పూరి. ఈ 101వ సినిమా నాకు ఒకటో సినిమాతో సమానం. ఈ సినిమా 'రీ–లాంచింగ్ ఆఫ్ బాలకృష్ణ' అవుతుంది. నటుడు నిత్యావసర సరుకులాంటివాడు. ఎప్పుడూ విజ్ఞానాన్ని, వినోదాన్ని ఇస్తుండాలి. సెట్‌లో నిర్మాత మంచి వాతావరణాన్ని సృష్టించారు'' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ– ''అందరూ బాలయ్యకు కోపం అంటుంటారు. అవును.. కోపమే. దానికి కారణం ఉంటుంది. ఆయన మాటిస్తే హరిశ్చంద్రుడు. ఎదుటివారు మాట తప్పితే విశ్వామిత్రుడు. ఆ నిజం తెలిసినవారు ఆయనతో పని చేస్తే అద్భుతాలు చూడగలరు'' అన్నారు. పూరి జగన్నాథ్ మాట్లాడుతూ– ''ఇన్నేళ్లుగా బాలయ్యతో ఎందుకు పని చేయలేదని బాధపడ్డాను. అంత మంచి మనిషి. కోపం వచ్చినా ముఖం మీదే. ప్రేమ వచ్చినా ముఖం మీదే. ముక్కుసూటి మనిషి. ఇది ఆయనకు 101వ సినిమా. కానీ, దూకుడు చూస్తుంటే ఫస్ట్ సినిమా అనిపించింది. వేరే హీరోలు బయటకు వెళితే బౌన్సర్లు కావాలేమో! బాలయ్యకు అవసరం లేదు. ఫ్యాన్స్‌ను ఆయనే కంట్రోల్ చేసుకోగలరు. మీద పడుతుంటే కొడుతుంటారు. కామన్‌సెన్స్ ఏరియాలో తేడా వచ్చినప్పుడు మాత్రమే కొడతారు. ఫ్యాన్స్ కూడా ఎంజాయ్ చేస్తారు. బాలయ్యకు, ఫ్యాన్స్‌కు ఉన్న రిలేషన్ అది. భవిష్యత్‌లో బాలయ్య ఎవరినన్నా కొడితే అది లవ్‌స్టోరి. సీరియస్‌గా తీసుకోవద్దు. కోకోకోలా పెప్సీ.. బాలయ్య బాబు సెక్సీ. సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నా'' అన్నారు.

నిజం అని నమ్మి..!

'ఊ కొడతారా.. ఉలిక్కి పడతారా, గుండెల్లో గోదారి, దొంగాట' వంటి చిత్రాల్లో నటించి, నిర్మాతగానూ వ్యవహరించారు లక్ష్మీ మంచు. తాజాగా మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆమె ప్రధానపాత్రలో నటిస్తూ, నిర్మిస్తున్న కొత్త సినిమా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ చిత్రం ద్వారా విజయ్ యలంకంటిని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. హీరో మంచు మనోజ్, ఆయన భార్య ప్రణతి, మంచు లక్ష్మి కూతురు విద్యా నిర్వాణ స్క్రిప్ట్‌ని లక్ష్మీ, విజయ్‌లకు అందించారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ– ''నిజం కాని విషయాన్ని నిజమని భావించే ఓ యువతి కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఎమోషన్స్, రిలేషన్‌షిప్స్ చుట్టూనే కథంతా తిరుగుతుంది. 'ఈగ, బాహుబలి–1' సినిమాలకు రాజమౌళి గారి దగ్గర విజయ్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడు. ఈ సినిమా కాకుండా ఓ వెబ్ సిరీస్‌ను కూడా మొదలుపెట్టబోతున్నాం'' అన్నారు. ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ సుహాసిని, లత.



● విజయ్, లక్ష్మీ మంచు, ఆనంద్, బేబి విద్యా నిర్వాణ, మనోజ్, ప్రణతి

హీరోగా సన్నాఫ్ విజయన్

''ముప్పైఏళ్లుగా ఇండస్ట్రీ నాకెంతో అండగా నిలబడింది. నేను ఇండస్ట్రీకి చాలా రుణపడిపోయా. ఆ రుణం తీర్చుకోవడానికి మా అబ్బాయి రాహుల్ విజయ్‌ను హీరోగా, కూతురు దివ్యా విజయ్‌ను నిర్మాతగా పరిచయం చేస్తున్నా'' అని ఫైట్‌మాస్టర్ విజయ్ అన్నారు. రాహుల్ విజయ్ హీరోగా రాము కొప్పుల దర్శకత్వంలో వీయస్ క్రియేటివ్ వర్క్స్‌పై దివ్యా విజయ్ నిర్మిస్తున్న కొత్త సినిమా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి విజయన్ మాస్టర్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు వీవీ వినాయక్ క్లాప్ ఇచ్చారు. పూరి జగన్నాథ్ గౌరవ దర్శకత్వం వహించారు. రాము కొప్పుల మాట్లాడుతూ– ''సుకుమార్ దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేశా. నేను చెప్పిన కథ నచ్చడంతో విజయ్‌గారు ఈ సినిమాకి డైరెక్షన్ చేసే చాన్స్ ఇచ్చారు. మంచి కథ కుదిరింది'' అన్నారు. ''మేఘానంద్, సత్యానంద్‌గారి వద్ద రాహుల్ యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. ఈ నెల 21న రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం'' అన్నారు దివ్య. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: ఛోటా కె.నాయుడు, లైన్ ప్రొడ్యూసర్: రాజు ఓలేటి.



● రాహుల్ విజయ్‌పై క్లాప్ ఇస్తున్న వీవీ వినాయక్



● ప్రియాంకా చోప్రా

ఇండియాకి రావొద్దు!

పాపం.. ప్రియాంకా చోప్రా. తన చేష్టలతో ఈ మధ్య తరచూ వివాదాల్లో చిక్కుకుని విమర్శలపాలవుతున్నారు. ఆ మధ్య బెర్లిన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఈ బ్యూటీ చిట్టిపొట్టి డ్రెస్ వేసుకోవడం.. పైగా ప్రధాని ఎదుట కాలు మీద కాలు వేసుకుని కూర్చున్న తీరుపై నెటిజన్లతో పాటు పలువురు ఆమెను తప్పుబట్టారు. సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. అది మరచిపోక ముందే మరో వివాదంలో చిక్కుకున్నారామె. ప్రస్తుతం ప్రియాంక విదేశాల్లో ఉన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా 'హ్యాపీ ఇండిపెండెన్స్ డే' అంటూ ఆమె పోస్ట్ చేసిన సెల్ఫీ వివాదమైంది. జీన్స్ ప్యాంట్, లోనెక్ టీ–షర్ట్ వేసుకొని జాతీయ పతాకం రంగులతో ఉన్న చున్నీ మెడకు చుట్టుకుని, సెల్ఫీ తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారామె. అంతే.. విమర్శలు మొదలయ్యాయి. 'సంప్రదాయంగా చీర కట్టుకోకుండా ఆ పిచ్చి డ్రెస్ ఏంటి? పైగా జెండాను మెడకు చుట్టుకోవడం ఏంటి? ఇదేం దేశభక్తి? అసలు నువ్వు ఇండియాకి తిరిగి రావొద్దు?' అని సోషల్ మీడియా సాక్షిగా పలువురు మండిపడ్డారు. కొంతమంది ఫ్యాన్స్ మాత్రం ప్రియాంకను వెనకేసుకొస్తున్నారు. ఏదేమైనా పాపులార్టీతో పాటు ప్రియాంకను వివాదాలు కూడా చుట్టుముడుతున్నాయి.



● తాప్సీ

ఇప్పుడు తెలుగు సినిమాలే సెంటరాఫ్ ఎట్రాక్షన్!

''హారర్ సినిమాలను అంతగా ఇష్టపడను. మాములుగా దెయ్యాలంటే మనుషులు భయపడుతుంటారు. కానీ, మా 'ఆనందో్బ్రహ్మ' చిత్రంలో మాత్రం మనుషులకు దెయ్యాలు భయపడతాయి. డైరెక్టర్ మహి చెప్పిన ఈ పాయింట్ ఎగ్జైటింగ్‌గా అనిపించింది'' అన్నారు తాప్సీ. ఆమె ప్రధాన పాత్రలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, 'షకలక' శంకర్, తాగుబోతు రమేశ్ కీలక పాత్రల్లో మహి.వి. రాఘవ్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆనందో్బ్రహ్మ'. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈరోజు విడుదలవుతున్న సందర్భంగా తాప్సీ చెప్పిన విశేషాలు...

- స్టార్టింగ్ టు ఎండింగ్ ఆసక్తికరంగా ఉంటుంది. సినిమాలో నటించడంతోనే నా పనైపోయిందనుకోను... ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నా వంతు కృషి చేస్తాను. అది నటిగా నా బాధ్యత. ఈ సినిమాలో స్టార్ హీరోలు లేరు. అందుకే నా వంతుగా మూవీ ప్రమోషనల్ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నాను. సినిమా చేసేటప్పుడు నా సలహాలను డైరెక్టర్ మహి.వి. రాఘవ్ గౌరవించారు. నేను కూడా ఆయన దగ్గర కొన్ని దర్శకత్వ మెళకువలు నేర్చుకున్నా.
- ఒకప్పుడు నేను చేసిన తమిళ, తెలుగు చిత్రాలు అంతగా ప్రేక్షకాదరణ పొందలేకపోయాయి. అందుకే క్యారెక్టర్, స్క్రిప్ట్ పరంగా రాజీపడకూడదనుకున్నాను. హిందీలో స్ట్రాంగ్ క్యారెక్టర్ ఉన్న సినిమాలు చేస్తూ కొంత కాలం తీరిక లేకుండా ఉన్నాను. అలా అని హిందీలోనే యాక్ట్ చేస్తానని కాదు.. అక్కడ సినిమాల పరంగా నాకు కొన్ని ఒడిదుడుకులు ఉన్నాయి. తెలుగు సినిమాలను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఇప్పుడు తెలుగు సినిమాలు సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి.
- ప్రస్తుతం హిందీలో 'జుడ్వా 2' చేస్తున్నాను. తమిళంలో ఓ సినిమా చేద్దామనుకుంటున్నాను. 'ఆనందో్బ్రహ్మ' సినిమా ఫలితం కోసం ఎగ్జైట్‌గా ఎదురు చూస్తున్నాను. తెలుగులో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. నాకు క్రీడలంటే చాలా ఇష్టం. భవిష్యత్‌లో ఎవరైనా క్రీడాకారుల జీవిత చరిత్రలో నటించే అవకాశం వస్తే వదులుకోను.

నేడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించనున్న చైర్మన్, సభ్యులు

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనుల్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ(జలవనరుల విభాగం) శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది. హుకుంసింగ్ నేతృత్వంలో 31 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ కమిటీ విజయవాడ నుంచి శుక్రవారం ఉదయం 9 గంటలకు పోలవరానికి బయల్దేరనుంది. పోలవరం హెడ్ వర్క్స్(స్పిల్ వే, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్) పనుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది. అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహిస్తుంది. తర్వాత తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఎడమ కాలువ.. పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో కుడి కాలువ పనుల్ని పరిశీలించి రాత్రికి విజయవాడకు చేరుకుంటుంది. శనివారం ఉదయం పది గంటలకు సత్వర సాగునీటి ప్రయోజన పథకం(ఏఐబీపీ) కింద చేపట్టిన ప్రాజెక్టులతోపాటు పోలవరం ప్రాజెక్టు పనులపై జలవనరులశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తుంది. అనంతరం మధ్యాహ్నం 12.55 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖపట్నానికి బయల్దేరి వెళ్తుంది. అక్కడ తోటపల్లి ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహిస్తుంది. రాష్ట్ర పరిధిలో వ్యాప్కోస్(వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్) కార్యకలాపాల్ని సమీక్షించి.. శనివారం రాత్రికి విశాఖపట్నంలోనే బస చేస్తుంది. ఆదివారం ఉదయం 7.50 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయల్దేరి వెళ్తుంది. కమిటీలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపీలు మాగంటి మురళీమోహన్, ఎస్పీవై రెడ్డి, తెలంగాణ నుంచి బి.వినోద్‌కుమార్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

✦ అవి దిగజారుడు రాతలు

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



సాక్షి, హైదరాబాద్: తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబునాయుడికి వత్తాసు పలికే కొన్ని పత్రికలు, చానెళ్లు నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా పనిగట్టుకొని వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. దిగజారుడు రాతలతో పత్రికా విలువలను దిగజార్చడం సరికాదని హితవు పలికారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ''నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టి, భయపెట్టి గెలవాలనే తాపత్రయంతో చంద్రబాబు, మంత్రులు, టీడీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబుకి వత్తాసు పలికే కొన్ని పత్రికలు, చానెళ్లు పనిగట్టుకొని అక్కడి అంశాలను వక్రీకరిస్తున్నాయి. మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి టీడీపీలో చేరితే ఆయన వైఎస్సార్‌సీపీ నుంచి వలస వెళ్లి టీడీపీలో చేరినట్లు, వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ తగిలినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేశాయి. గంగుల ప్రతాప్‌రెడ్డికి, వైఎస్సార్‌సీపీకి ఎప్పుడూ సంబంధం లేదు. ఆయన వైఎస్సార్‌సీపీలో చేరలేదు, ఎప్పుడూ పనిచేయలేదు'' అని రాంబాబు స్పష్టంచేశారు.

దిగజారిన మీడియా అధిపతి :చంద్రబాబునాయుడితో అంటకాగుతున్న ఒక పత్రిక, చానెల్ అధిపతి పనిగట్టుకొని ఉపఎన్నికల ముందు ట్రెండ్ టీడీపీకి అనుకూలంగా ఉందని చూపించే నీచానికి దిగజారారని అంబటి దుయ్యబట్టారు. వాస్తవానికి టీడీపీ నుంచే వైఎస్సార్‌సీపీలోకి అనేకమంది తరలివస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ పదవినీ, ఇతర హోదాలను కూడా వదులుకుని శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా మోహన్‌రెడ్డి వచ్చారని, మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నిలుచున్నారని గుర్తుచేశారు.

✦ కాకినాడ ఎన్నికలకు లైన్ క్లియర్

సాక్షి, హైదరాబాద్: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికలు నిర్వహించకుండా స్టే మంజూరు చేయాలన్న అనుబంధ పిటిషన్లను తోసిపుచ్చింది. దీంతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు న్యాయపరమైన అడ్డంకి తొలగింది. అయితే ఎన్నికల ఫలితాలు తాము వెలువరించే తుది తీర్పుకు లోబడి ఉంటాయని న్యాయమూర్తి తన మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. స్టే మంజూరు చేయాలన్న అనుబంధ పిటిషన్లను డిస్మిస్ చేసిన హైకోర్టు.. ప్రధాన వ్యాజ్యాలను విచారణకు స్వీకరించింది. ప్రతివాదులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాదనలతో కౌంటర్ పిటిషన్లను దాఖలు చేయాలని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు గురువారం ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ అయ్యాక ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయకూడదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకించిన అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనతో న్యాయమూర్తి ఏకీభవించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో మేయర్ రిజర్వేషన్‌ను తిరిగి చేపట్టాలంటూ దాఖలైన వ్యాజ్యంపై ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈనెల 30వ తేదీకి వాయిదా వేసింది.

అందరినీ వంచించిన బాబుకు బుద్ధి చెప్పండి

నంద్యాల ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు

- నంద్యాల ఓటు అందుకు నాంది కావాలి
- న్యాయం వైపే ప్రజలు నిలబడి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించండి

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

వాగ్దానాలన్నీ విస్మరించి ప్రజలందరినీ మోసగించిన చంద్రబాబు దుర్మార్గ పాలనను అంతమొందించాలని, నంద్యాల ప్రజలు ఉప ఎన్నికలో బాబు అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసి అందుకు నాంది పలకాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రైతులు, పొదుపు సంఘాల అక్క, చెల్లెమ్మలు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు.. ఇలా అన్ని వర్గాల వారినీ మోసపూరిత వాగ్దానాలతో వంచించిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు ఇదే సరైన తరుణమన్నారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన ఏ వాగ్దానాన్నీ చంద్రబాబు అమలు చేయలేదు. ముఖ్యమంత్రి హోదాలో వచ్చి కర్నూలు జిల్లాకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు. ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక వచ్చేసరికి మళ్లీ పాత టేప్ రికార్డర్ ఆన్‌చేసి అవే అబద్ధాలు.. మాయ మాటలు చెబుతున్నాడు' అని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం తొమ్మిదో రోజు రోడ్‌షో పెద్దాసుపత్రి నుంచి ప్రారంభమై ఏకలవ్యనగర్, సుంకులమ్మ గుడి, మారుతీనగర్ మంచినీళ్ల బావి, హరిజనపేట, చెన్నకేశవ స్వామి గుడి సెంటర్, జిలేబీ సెంటర్, కొలిమిపేట, షాదిక్‌నగర్ మీదుగా 21, 22 వార్డుల వరకు సాగింది. రోడ్‌షోలో భాగంగా నూనెపల్లెలోని మంచినీళ్ల బావి వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధర్మ పాలనకు చరమగీతం పాడటానికి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జగన్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

అవినీతి డబ్బు ఉందని అహంకారం

''మూడున్నరేళ్లుగా ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌తో సహా కేబినెట్ సభ్యులందరూ నంద్యాల రోడ్లపై కనిపిస్తున్నారు.ఉప ఎన్నిక వచ్చేసరికి మళ్లీ పాత టేప్ రికార్డర్ ఆన్ చేశారు. ఈ మూడున్నరేళ్లలో తాను లంచాల రూపంలో సంపాదించిన అవినీతి డబ్బుతో ఏమైనా చేయొచ్చనేది బాబు ధీమా. 'డబ్బుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనుగోలు చేశా. చిన్నాచితక లీడర్లను కొనేశా. ప్రజలను కొనడం ఒక లెక్కా. వారిని కూడా కొనేస్తా'నన్న అహంకారంతో ఈ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని బాబు కుట్రలు పన్నుతున్నారు. నంద్యాలలో దారుణమైన పరిస్థితుల మధ్య జరుగుతోన్న ఈ ఉప ఎన్నికలో ప్రజలు బాబు చేసిన మోసానికి, అన్యాయానికి, దుర్మార్గానికి, అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయండి.



నంద్యాలలోని నూనెపల్లి వద్ద జరిగిన రోడ్‌షోలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్, చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి

డబ్బు మూటలతో వస్తారు..

రాబోయే రోజుల్లో చంద్రబాబు లంచాల రూపంలో సంపాదించిన డబ్బు మూటలతో మీ ఇంటికి వస్తారు. మీ చేతిలో రూ.5 వేలు పెట్టి.. ఆ తర్వాత జేబులో నుంచి దేవుడి పటం తీసి చేతిలో పెట్టి.. దేవుడి మీద ప్రమాణం వేయించుకుని మరీ డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేస్తారు. ప్రజలు లౌక్యంతో వ్యవహరించి ధర్మానికే ఓటు వేసి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలి. ప్రియతమ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోతూ ఇచ్చిన ఇంత పెద్ద కుటుంబం నాకున్న ఆస్తి. నాన్నగారు చేసిన ఆ సంక్షేమ పథకాలు ఇంకా మీ గుండెల్లో బతికే ఉండటం నాకున్న ఆస్తి. జగన్ అబద్ధం ఆడడు. జగన్ మాట ఇస్తే తప్పడు. ఏదైనా చెబితే చేస్తాడు.. అన్న విశ్వసనీయత నాకున్న ఆస్తి. నవరత్నాలతో జగన్ కూడా ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగులు నింపుతాడు.. వాళ్ల నాన్న మాదిరిగానే పేదల కోసం తపిస్తాడని ప్రజల్లో ఉన్న నమ్మకం నాకున్న ఆస్తి. దేవుడి దయ.. మీ ఆశీస్సులే నాకున్న ఆస్తి.'' అని జగన్ అన్నారు.

సైకో కిల్లర్‌కు ఉరిశిక్ష


నెల్లూరు అదనపు సెషన్స్ కోర్టు తీర్పు



నెల్లూరు (లీగల్): అతి కిరాతకంగా నలుగురిని హత్య చేసి.. మరో నలుగురిని హతమార్చేందుకు ప్రయత్నించిన ఉన్మాది కుక్కపల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేష్‌కు ఓ కేసులో ఉరి శిక్ష విధిస్తూ నెల్లూరు 4వ అదనపు సెషన్స్ కోర్టు గురువారం సంచలన తీర్పునిచ్చింది. నిందితుడు ప్రస్తుతం జంట హత్యల కేసులో జీవిత ఖైదు అనుభవిస్తుండగా.. మహిళను హత్య చేసిన మరో కేసులో అతడికి ప్రాణం పోయేవరకు ఉరి తీయాలంటూ సెషన్స్ కోర్టు జిల్లా జడ్జి బి.శ్రీనివాసరావు తీర్పు వెలువరించారు. టీచర్‌గా పనిచేస్తూ నెల్లూరు శ్రీసాయి నగర్‌లో నివాసముండే రావిప్రోలు ప్రభావతిని గత ఏడాది జూలై 9న వెంకటేష్ దారుణంగా హతమార్చాడు. ఆమె ఇంట్లో ఉండగా.. వెంకటేష్ ఇంట్లో జొరబడి ప్రభావతి తలపై సుత్తితో విచక్షణా రహితంగా కొట్టాడు. అడ్డుకునేందుకు వెళ్లిన ఆమె సోదరి కుమారుడు అనంతకృష్ణ, సోదరి కుమార్తె మాధురిపైనా దాడి చేసి వారి తలలు పగులగొట్టాడు. వారి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను అపహరించుకుపోతుండగా.. ప్రభావతి భర్త నాగేశ్వరరావు అటకాయించారు. స్థానికులు వచ్చి వెంకటేష్‌ను పట్టుకుని బాలాజీ నగర్ పోలీసులకు అప్పగించారు. తీవ్రంగా గాయపడిన ప్రభావతి మృతి చెందారు. అనంతకృష్ణ, మాధురి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వెంకటేష్ చేసిన నేరం రుజువు కావడంతో అతనికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ న్యాయమూర్తి బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నిందితుడు వెంకటేష్ పెద్దచెరుకూరు శివాలయం పూజారి దంపతులు నూతలపాటి చంద్రమౌళీశ్వరరావు, పుష్పవేణిలను హత్య చేసిన కేసులో ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ హత్య కేసులోనూ అతను నిందితుడు. వెంకటేష్ మొత్తం నాలుగు హత్యలు, నాలుగు హత్యాయత్నాలకు పాల్పడ్డాడు. ఇతడిపై పలు దోపిడీ కేసులు ఉన్నాయి.

జగన్‌పై దాడిని ఇంకా పెంచండి

టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు



సాక్షి, అమరావతి: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ప్రతిపక్ష నేత జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణల్ని ఇంకా పెద్దఎత్తున తిప్పికొట్టాలని సీఎం చంద్రబాబు మంత్రులు, పార్టీ నేతలకు ఉపదేశించారు. గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ప్రధానంగా నంద్యాల ఉప ఎన్నికపైనే చర్చించినట్లు తెలిసింది. అక్కడ పర్యటించి వచ్చిన మంత్రులు గెలుపు ఖాయమని చెప్పడంతో.. అక్కడి వాస్తవ పరిస్థితులన్నీ తనకు తెలుసునని సీఎం ఒకింత ఆగ్రహంతో అన్నట్లు సమాచారం. జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాలలోనే మకాం వేసి విస్తృతంగా ప్రచారం చేస్తుండడం, చంద్రబాబుపై చేస్తున్న ఆరోపణలను పలువురు ప్రస్తావించారు. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ జగన్ చేస్తున్న ఆరోపణల్ని నాయకులు సరిగ్గా తిప్పికొట్టలేకపోతున్నారని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.తాను రెండు రోజులు నంద్యాలలో పర్యటించి అన్ని విషయాలు చెబుతానని, అప్పటిదాకా మంత్రులు, ముఖ్యనేతలు ప్రతిపక్షాన్ని దీటుగా ఎదుర్కొనాలని సూచించారు.

పార్టీశ్రేణులు మనోస్థైర్యం కోల్పోకుండా చూడండి

నంద్యాలలో ఓటమి తప్పదని జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో పార్టీ శ్రేణులు మనోస్థైర్యం కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని సీఎం సూచించినట్టు తెలుస్తోంది. ఓడిపోతామనే భయంతో వైఎస్సార్‌సీపీ శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి ప్రయత్నిస్తోందని, ఎన్నికలు వాయిదా వేయించాలని చూస్తోందనే ప్రచారాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు, బాలకృష్ణ పార్టీ కార్యకర్తపై చేయిచేసుకున్న అంశం, డబ్బు ఇవ్వడం తదితరాలపైనా సమావేశంలో చర్చించారు.

అభ్యంతరాలున్నా భూ సేకరణ చేసుకోవచ్చు: హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: భూ సేకరణ సవరణ చట్టం (2017) ప్రకారం రాష్ట్ర సర్కార్‌కు భూ సేకరణ జరిపే అధికారం ఉందని ఉమ్మడి హైకోర్టు చెప్పింది. అయితే భూ సేకరణపై రైతుల అభ్యంతరాల్ని త్వరితగతిన పరిష్కరించాలని.. వారి సమ్మతి, అందుకు అనుగుణంగా జరిగే ఒప్పందాలన్నీ సవరణ చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని పేర్కొంది. అలాగే రాష్ట్ర సర్కార్ తీసుకొచ్చిన చట్ట సవరణలతో సంతృప్తి చెందనివారు వ్యాజ్యం దాఖలు చేసుకునే అధికారం వివరించింది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిల ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. తమ అభ్యంతరాలు పెండింగ్‌లో ఉండగానే ఇతర రైతులతో భూ సేకరణ చేపట్టారంటూ సిద్దిపేట జిల్లా ములుగు మండలం మామిడ్యాల గ్రామానికి చెందిన శ్రీనివాస్, మరికొందరు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యం విచారణ సందర్భంగా రైతుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రిజర్వాయర్ కోసం బైలాంపూర్, తానేదార్‌పల్లి, తానేదార్‌పల్లి తండా, మామిడ్యాల రైతుల అభ్యంతరాల్ని కొలిక్కి తేకుండానే ఇతర రైతులతో సిద్దిపేట కలెక్టర్ ఒప్పందాలు చేసుకున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం అభ్యంతరాల్ని పరిష్కరించకుండా సెక్షన్ 19 ప్రకారం ఒప్పందాలు చేయరాదన్నారు. అయితే 2013 భూ సేకరణ చట్టానికి సవరణలో సెక్షన్ 30–ఎ చేర్చారని, దీని వల్ల భూ సేకరణ అవార్డు విచారణ దశలోనూ రైతుల అంగీకారంతో భూమిని ప్రభుత్వం సేకరించవచ్చన్న రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ భూ సేకరణపై రైతుల వినతులు, అభ్యంతరాల్ని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి కోర్టు సూచించింది.

✦ భూకేటాయింపుపై మీ వైఖరేంటో చెప్పండి

హైకోర్టు ఉద్యోగుల హౌసింగ్ సొసైటీకి భూకేటాయింపుపై ధర్మాసనం

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఎంప్లాయీస్ పరస్పర సహకార హౌసింగ్ సొసైటీకి భూముల కేటాయింపుపై తమ వైఖరేంటో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వంతో పాటు పలు సహకార హౌసింగ్ సొసైటీలను హైకోర్టు ఆదేశించింది. సదరు సొసైటీకి 2004 జనవరిలో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచగచ్చిబౌలిలో 39 ఎకరాల్ని అప్పటి ప్రభుత్వం కేటాయించడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన ధన్‌గోపాల్‌రావు వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం గురువారం విచారణకు స్వీకరించింది. వివరణలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. భూకేటాయింపు జరిగి పుష్కర కాలం గడిచిన నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ విధానం ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణను వచ్చే నెల 5కు వాయిదా వేసింది.

✦ గ్రానైట్‌పై 28 శాతం జీఎస్టీ అన్యాయం

పలు కంపెనీల వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: గ్రానైట్ సంస్థలపై జీఎస్టీ 28 శాతం విధించడాన్ని సవాల్ చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. తదుపరి విచారణలోగా పిటిషనర్లకు చెందిన గ్రానైట్ సంస్థల నుంచి పెంచిన జీఎస్టీ 28 శాతం పన్ను వసూలుకు చొరవ చూపవద్దని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.రామసుబ్రమణియన్, జస్టిస్ టి.రజనీతో కూడిన ధర్మాసనం ప్రతివాదులకు సూచించింది. గ్రానైట్ వ్యాపారంపై జీఎస్టీ 28 శాతం విధించడాన్ని వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన మహేశ్వరి స్టోన్ సప్లయింగ్ కంపెనీ, మరో రెండు కంపెనీలు వేసిన వ్యాజ్యాల్ని గురువారం ధర్మాసనం విచారించి కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లైమ్‌స్టోన్ వ్యాపారంపై 5 శాతమే పన్ను ఉండేదని, జీఎస్టీ వచ్చాక 28 శాతానికి పెరిగిందని, ఇది అన్యాయమని పిటిషనర్ వాదన. విచారణ రెండు వారాలు వాయిదా పడింది.

తెలంగాణ

పోలీస్ శాఖలో బలప్రదర్శన!

- సీనియారిటీ జాబితా, అడహక్ పదోన్నతులపై ఇన్‌స్పెక్టర్ల సిగపట్లు
- హోంమంత్రి నాయినిపై ఒత్తిడి పెంచిన అధికారులు
- రెండు వర్గాలకూ చెక్‌పెడుతూ ఆదేశాలిచ్చిన హోం శాఖ

సాక్షి, హైదరాబాద్: పోలీస్ శాఖలో కొన్నేళ్లుగా నలుగుతున్న ఇన్‌స్పెక్టర్ల సీనియారిటీ జాబితాను కొలిక్కి తెచ్చేందుకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. వారికి డీఎస్పీలుగా పదోన్నతి కల్పించేందుకు 3 సార్లు ప్రయత్నించి డీజీపీ కార్యాలయం భంగపడింది. తమ సీనియారిటీని పట్టించుకోకుండా పదోన్నతులు కల్పిస్తున్నారంటూ హైదరాబాద్ రేంజ్ అధికారులు.. తమను కిందకు నెట్టివేస్తున్నారంటూ సిటీ అధికారులు.. ముందు నుంచి తమకు తీవ్ర అన్యాయం చేశారంటూ వరంగల్ రేంజ్ అధికారులు.. ఇలా ఒకరిపై ఒకరు కోర్టుల చుట్టూ, ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరిగారు. కొందరు పదోన్నతులు ఆపేందుకు, మరికొందరు పదోన్నతులు కల్పించేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. రెండుసార్లు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ భేటీ అయి పదోన్నతుల ఆదేశాలిచ్చే చివరి నిమిషంలో ప్రభుత్వ పెద్దల నుంచి ఒత్తిడి తీసుకొచ్చి కొంతమంది ఇన్‌స్పెక్టర్లు బ్రేక్ వేయించారు.

హోంశాఖ నుంచి అల్టిమేటం..

డీజీపీ కార్యాలయం నుంచి వెళ్లిన పదోన్నతుల ప్రతిపాదనల జాబితాను హోం శాఖ తిప్పిపంపింది. సీనియారిటీ జాబితా జీవో నంబర్ 54ను సవరించాకే పదోన్నతుల ప్రతిపాదనలు పంపాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి నుంచి డీజీపీ కార్యాలయానికి అల్టిమేటం జారీ అయ్యింది. దీంతో డీజీపీ కార్యాలయం ఇన్‌స్పెక్టర్ల సీనియారిటీ జాబితా ను సవరించేందుకు అనుమతివ్వాలం టూ సీఎస్‌కు లేఖ రాసింది. రెండు నెలల కింద పంపిన ఈ లేఖపై రెండు రోజుల కింద సీఎస్ ఉన్నతాధికారులతో చర్చించి సానుకూలంగా స్పందించారు.

హోంమంత్రి వద్ద హంగామా..

సీఎస్ నుంచి ఫైలు హోంశాఖకు వచ్చిందో లేదో హైదరాబాద్ రేంజ్, సిటీ, వరంగల్ ఇన్‌స్పెక్టర్లు హోంమంత్రి ఎదుట బుధవారం బలప్రదర్శన నిర్వహించారు. తమకు అన్యాయం జరిగిందంటూ వాపోయారు. సీఎస్ నుంచి వచ్చిన ఫైలుపై అడహక్ ప్రమోషన్లకు ఆదేశిస్తూ సంతకం చేయాలని ఒక వర్గం.. జీవో 54 సీనియారిటీ జాబితాను సవరించాకే పదోన్నతులు కల్పించాలని మరో వర్గం హోంమంత్రి పై ఒత్తిడి తీసుకొచ్చాయి. బుధవారం రాత్రి 9 గంటల వరకు హోంమంత్రి కార్యాలయంలో ఇదే చర్చ కొనసాగింది. అందరి వాదనలు విన్న హోంమంత్రి నాయిని గురువారం నిర్ణయం తీసుకుంటానని చెప్పి వారిని పంపించారు.

అడహక్ విత్ రెక్టిఫైడ్ సీనియారిటీ..

సీనియారిటీ జాబితాగా ఉన్న జీవో నంబర్ 54ను సవరిస్తూ అడహక్ పదోన్నతులకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేదీని ఆదేశించారు. దీంతో రెండు వర్గాల్లో ఎవరి ఒత్తిడి జయించిందనేది ఎవరికీ క్లారిటీ లేకుండా పోయింది. అన్ని రేంజీల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్ల సీనియారిటీని ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితాగా రూపొందించి, ఆ జాబితాను హోం శాఖకు పంపించాల్సి ఉందని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆ జాబితాను హోం శాఖ ఆమోదించి రెక్టిఫైడ్ సీనియారిటీ జాబితాను మరో కొత్త జీవో రూపంలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపింది. డీజీపీకి ఉన్న విచక్షణ అధికారాలు ఉపయోగించి అడహక్ పదోన్నతులు కల్పించిన తర్వాత కూడా సీనియారిటీ జీవో సవరించే అవకాశం ఉందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఉప రాష్ట్రపతికి పౌరసన్మానం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి
- అధికారులకు సీఎస్ ఆదేశం

సాక్షి, హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌరసన్మానానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతిగా పదవి చేపట్టిన తర్వాత తొలిసారి వెంకయ్య నాయుడు తెలంగాణకి వస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఈ నెల 21న పౌరసన్మానం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత, బేగంపేట ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా లాంటి పనులు చేపట్టాలని సూచించారు. 21న ఉదయం బేగంపేట ఎయిర్‌పోర్టులో ఉపరాష్ట్రపతికి స్వాగత కార్యక్రమం ఉంటుందన్నారు.

కాంగ్రెస్‌లో 'కోమటిరెడ్డి' కాక

ఇన్‌చార్జినే విమర్శించడంపై విస్మయం

- రాహుల్‌గాంధీతో టచ్‌లో ఉన్నారా?
- లేక అమీతుమీకి సిద్ధమయ్యారా?
- రాష్ట్ర కాంగ్రెస్‌లో జోరుగా చర్చలు



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



రాజగోపాల్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డిల తాజా వ్యాఖ్యలు పార్టీలో కలకలం సృష్టిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపైనే కాకుండా నేరుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ కుంతియాపైనా వారు విమర్శలకు దిగడంపై విస్మయం వ్యక్తమవుతోంది. ఉత్తమ్ పీసీసీ చీఫ్ అయినప్పటి నుంచే ఆయనపై వారు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఆయన నాయకత్వాన్ని గుర్తించేది లేదని, గడ్డాలు పెంచితే అధికారంలోకి రాలేమని నేరుగా విమర్శలు కూడా సంధించారు. ఉత్తమ్ నేతృత్వంలో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నిక, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి నాయకత్వ వైఫల్యమే కారణమంటూ దుయ్యబట్టారు కూడా. ఇప్పుడు మరింత ముందుకెళ్లి, 'రాష్ట్ర నాయకత్వంలో మార్పు లేదు. 2019 దాకా ఇన్‌చార్జ్‌గా నేను, పీసీసీ చీఫ్‌గా ఉత్తమ్ ఉంటారు' అంటూ కుంతియా చేసిన ప్రకటనను తీవ్రంగా తప్పుబట్టడం కాంగ్రెస్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దీని వెనుక వ్యూహం ఏమై ఉంటుందా అని కాంగ్రెస్ సీనియర్లలో చర్చ జరుగుతోంది. కోమటిరెడ్డి సోదరులు పార్టీ మారతారంటూ కాంగ్రెస్‌లో ఓ వర్గం కొంతకాలంగా ప్రచారం చేస్తోంది. వారి తాజా వ్యవహార శైలి ఆ దిశగానే ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ పరువు తీస్తున్నారంటూ పీసీసీ సీనియర్లు కొందరు వారిపై ఇప్పటికే పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి సోదరులు మాత్రం తాము కేవలం స్థానిక నాయకత్వ వైఫల్యాన్నే ఎత్తి చూపుతున్నామని, పార్టీకి విధేయులమేనని చెబుతున్నారు. పార్టీలో తమ స్థానాన్ని పదిలం చేసుకోవడం కూడా వారి తాజా విమర్శల వెనక ఓ వ్యూహం కావచ్చన్న వాదన ఉంది. ఉత్తమ్ నేతృత్వంలోనే వచ్చే ఎన్నికలకు వెళ్తే తమకు టికెట్లు వస్తాయో రావోనన్న అనుమానం వారిని వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో తమ భవితవ్యం ఏమిటన్న దానిపై నేరుగా అధిష్టానం వద్దే తేల్చుకోవాలని వారు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

రాహుల్‌తో టచ్‌లో ఉన్నారా..?

కోమటిరెడ్డి సోదరులు రాహుల్‌తో టచ్‌లో ఉన్నారేమోనని కూడా పీసీసీ సీనియర్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ''ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో రాహుల్‌తో ఎక్కువ సాన్నిహిత్యమున్నది ఉత్తమ్‌కే. అలాంటి నేతతో పాటు ఏకంగా రాష్ట్ర ఇన్‌చార్జ్ మీదే విమర్శలు ఎక్కుపెట్టారంటే కచ్చితంగా ఏదో వ్యూహం ఉండే ఉంటుంది. అధిష్టానంలోని ముఖ్య నేతల అండ ఉంటే తప్ప వారిలాంటి వ్యాఖ్యలు చేయలేరు. రాహుల్‌తోనూ, ఢిల్లీ ముఖ్యులతోనూ వారు టచ్‌లో ఉన్నట్టున్నారు. లేదంటే ఇలాంటి వ్యాఖ్యలు చేసి పార్టీలో కొనసాగడం అంత సులువు కాదు. ఇటు రాష్ట్ర ఇన్‌చార్జ్‌తో, పీసీసీ చీఫ్‌తో వైరం పెట్టుకుని, అటు అధిష్టానం పెద్దల సహకారమూ లేకపోతే పార్టీలో నెగ్గుకురావడం చాలా కష్టం. ఇవన్నీ తెలిసీ ఆషామాషీగా ఇలాంటి వ్యాఖ్యలు చేయరు' అని కాంగ్రెస్ ముఖ్య నాయకుడొకరు విశ్లేషించారు. పీసీసీ సారథ్యంతో పాటు ముఖ్య పదవుల్లో ఎలాంటి మార్పులూ ఉండవని కుంతియా ప్రకటించాక కూడా మౌనంగా ఉంటే పార్టీలో తమ ఉనికికే ప్రమాదమని కోమటిరెడ్డి సోదరులు భావిస్తున్నారు. పైగా ఎన్నికల నాటికి తమను పార్టీలో ఏకాకిని చేసే ప్రయత్నాలు ముమ్మరమవుతాయని అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో తమ సన్నిహిత నేతలను ఇప్పటికే ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో వారేం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.


సమావేశంలో పాల్గొన్న మన్మోహన్, రాహుల్, శరద్‌యాదవ్, సీతారాం ఏచూరి

'సచ్ భారత్' కావాలి

- అధికారంలోకి వచ్చాకే జాతీయ జెండాను గౌరవిస్తున్న ఆరెస్సెస్
- 'కాంపోజిట్ కల్చర్' సమావేశంలో రాహుల్ ధ్వజం
- హాజరైన 12 ప్రతిపక్ష పార్టీలు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ మానసపుత్రిక అయిన 'స్వచ్ఛ భారత్' కన్నా 'సచ్ భారత్' ముఖ్యమని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సత్యానికి విలువ ఇచ్చే భారత్‌కే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'మన వైవిధ్య సంస్కృతిని కాపాడుకుందాం' పేరిట జేడీయూ తిరుగుబాటు నేత శరద్ యాదవ్ గురువారం నిర్వహించిన సమావేశంలో రాహుల్... బీజేపీ, ఆరెస్సెస్, ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఎస్పీ, బీఎస్పీ, ఎన్సీపీ, ఆర్జేడీ, ఎన్సీ, జేడీఎస్, ఆర్ఎల్డీ తదితర 12 పార్టీలు హాజరయ్యాయి. అధికార బీజేపీని ఉమ్మడిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చాయి. శరద్ యాదవ్ పోరాటానికి సంఘీభావంగా నిలిచాయి. బీజేపీ, ఆరెస్సెస్‌ని నిలువరించాలంటే ప్రతిపక్షాల ఐక్యత తప్పనిసరి అని రాహుల్ నొక్కి చెప్పారు. 'మోదీ స్వచ్ఛ భారత్ సృష్టిస్తానంటున్నారు. కానీ మనకు కావాల్సింది సచ్ భారత్. మనమంతా ఐక్యంగా పోరాడితే బీజేపీ, ఆరెస్సెస్ లాంటివి కనిపించకుండా పోతాయి. అసలు బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు ఆరెస్సెస్ ఎప్పుడూ జాతీయ జెండాకు వందనం చేయలేదు. ఇక్కడ దేశాన్ని రెండు పార్శ్వాల్లో చూడాలి. ఒకరేమో ఈ దేశం నాదని అంటారు. మరొకరేమో నేను ఈ దేశానికి చెందుతాను అని అంటారు. ఆరెస్సెస్‌కు మిగతావారికి అదే తేడా' అని రాహుల్ అన్నా రు. రాహుల్ వ్యాఖ్యలతో శరద్ యాదవ్ ఏకీభవించారు. ప్రజలు ఏకమైతే హిట్లర్ కూడా తుడిచిపెట్టుకుపోతాడన్నారు. మన ఉమ్మడి సంస్కృతిని కాపాడటంలో శరద్ యాదవ్ ముఖ్య పాత్ర పోషించాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి పేర్కొన్నారు.

సైన్యానికి అపాచీ హెలికాప్టర్లు



న్యూఢిల్లీ: భారత సైన్యం కోసం అమెరికా దిగ్గజ సంస్థ బోయింగ్ నుంచి ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన గురువారం సమావేశమైన రక్షణ సామగ్రి సేకరణ మండలి(డీఏసీ) రూ.4,168 కోట్ల విలువైన ఈ ఒప్పందానికి ఆమోదముద్ర వేసింది. మరో మూడేళ్లలో వీటిని భారత సైన్యానికి అప్పగించనున్నారు. ఒప్పందంలో భాగంగా బోయింగ్ సంస్థ దాడికి ఉపయోగించే ఆరు అపాచీ హెలికాప్టర్లతో పాటు ఆయుధ వ్యవస్థ, మందుగుండు, విడిభాగాలు, శిక్షణ అందించనుంది. 2015, సెప్టెంబర్‌లో భారత వైమానిక దళం(ఐఏఎఫ్) కోసం ఆర్డర్ ఇచ్చిన 22 అపాచీ, 15 చినూక్ హెలికాప్టర్లకు అదనంగా ఇవి భారత అమ్ములపొదిలో చేరనున్నాయి.

ఖతార్ సరిహద్దు తెరిచిన సౌదీ

రియాద్: హజ్ యాత్ర సందర్భంగా సౌదీ అరేబియా–ఖతార్ మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ముందడుగు పడింది. హజ్ యాత్రికుల కోసం ఖతార్ సరిహద్దును తిరిగి తెరవాలని సౌదీ అరేబియా నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రియాద్‌వాసులు హజ్ యాత్రకు రావడానికి మార్గం సుగమమైంది. ఖతార్ రాజ కుటుంబ సభ్యుడైన షేక్ అబ్దుల్లా అల్ తానీతో జెడ్డాలో ప్రత్యేకంగా సమావేశమైన సౌదీ రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక జెట్ విమానాలను సౌదీలోని జెడ్డా నుంచి ఖతార్ రాజధాని దోహాకు పంపించనున్నట్లు సౌదీ మీడియా తెలిపింది. దీనికయ్యే ఖర్చంతా సౌదీ రాజు భరిస్తారంది. ఉగ్రవాదానికి మద్దతిస్తోందంటూ సౌదీ, ఈజిప్టు, బహ్రెయిన్, యూఏఈ.. ఖతార్‌తో దౌత్య సంబంధాలను తెంచుకున్న సంగతి తెలిసిందే.

నిరాడంబరంగా ఇరోం షర్మిల వివాహం



కొడైకెనాల్: మణిపూర్ ఉక్కు మహిళ ఇరోం షర్మిల తన సహచరుడైన బ్రిటిష్ జాతీయుడు డెస్మండ్ కౌటిన్హోను వివాహమాడారు. గురువారం నాడిక్కడ సబ్ రిజిస్ట్రార్ రాధాకృష్ణన్ సమక్షంలో షర్మిల వేలికి కౌటిన్హో ఉంగరం తొడిగారు. ప్రత్యేక వివాహాల చట్టం ప్రకారం జరిగిన ఈ పెళ్లికి వధూవరుల కుటుంబ సభ్యులెవరూ హాజరుకాలేదు. నిరాడంబరంగా జరిగిన వివాహం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ కొడైకెనాల్ చాలా ప్రశాంతమైన ప్రాంతమనీ, ప్రశాంతత కోసం సాగుతున్న తన అన్వేషణ ఇక్కడ ముగిసిందన్నారు. ఇకపై కొడైకెనాల్ పర్వత ప్రాంతాల్లోని గిరిజనుల సంక్షేమం కోసం పోరాడుతానని షర్మిల పేర్కొన్నారు. ఇరోం వివాహాన్ని హిందూ మక్కల్ కట్చి, ఉళవర్ ఉళైప్పాళర్ తదితర సంఘాలు వ్యతిరేకించడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

రైళ్లను లక్ష్యంగా చేసుకోండి: అల్ కాయిదా



లండన్: విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పశ్చిమ దేశాల్లోని రైలు మార్గాలను లక్ష్యంగా చేసుకోవాలని అల్‌కాయిదా తమ ఉగ్రవాదులకు పిలుపునిచ్చింది. రద్దీగా ఉండే రైలు మార్గాల్లో పట్టాలు తప్పించడం, రైళ్ల లోపలి నుంచి దాడికి పాల్పడటం ద్వారా భారీగా ప్రాణనష్టం కలిగించవచ్చుంది. ఈ దాడి కోసం ఎలాంటి ప్రాణత్యాగం చేయాల్సిన అవసరం లేదనీ, ఒకే వ్యక్తి మళ్లీమళ్లీ దాడులకు పాల్పడవచ్చని పేర్కొంది. ఈ మేరకు బాంబుల నిపుణుడు ఇబ్రహీం అల్ అసిరీ అల్ కాయి దా అధికార పత్రిక 'ఇన్‌స్పైర్'లో 18 పేజీల వ్యాసం రాశాడు. రైళ్లను పట్టాలు తప్పించేందుకు వాడే పేలుడు పదార్థాలను ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు వాడకుండా ఎలా తయారుచేయాలో అందులో వివరించాడు. దీనివల్ల విచారణ సంస్థలకు ఎలాంటి ఆధారాలు లభించవన్నాడు. తన వ్యాసంలో ఇబ్రహీం ముఖ్యంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లను ప్రస్తావించాడు. 'అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థను కలిగి ఉంది. మొత్తం 2,40,000 కి.మీ రైలు మార్గంలో వాళ్లు(అమెరికా) ఎక్కడెక్కడని రక్షణ కల్పిస్తారు? అది సాధ్యం కాని పని. ఇదే అంశం బ్రిటన్ (18,500 కి.మీ), ఫ్రాన్స్ (29,743 కి.మీ)కు వర్తిస్తుంద'ని వ్యాసంలో ఇబ్రహీం తెలిపాడు.

వరదలకు మరో 74 మంది మృతి

పట్నా/గువాహటి: బిహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో వరదలకు తాజాగా మరో 74 మంది చనిపోయినట్లు అధికారులు గురువారం చెప్పారు. దీంతో బిహార్‌లో ఈ వర్షాకాలంలో మరణించిన వారి సంఖ్య 119కి చేరింది. అటు అస్సాంలో ఇప్పటికే వంద మందికి పైగా మరణించడం తెలిసిందే. నేపాల్, బిహార్‌లలో వర్షాలు మరో వారం కొనసాగుతాయని వాతావరణ విభాగం చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో వరద కారణాలతో మరణించిన వారి సంఖ్య 49కి చేరింది.



13ఏళ్ల క్రితం పెరట్లో కలుపుమొక్కలు తీస్తుండగా 84ఏళ్ల బామ్మ వేలు నుంచి జారి పడిన నిశ్చితార్థపు వజ్రపు ఉంగరం ఇది. తాజాగా పెరట్లో పెంచిన క్యారెట్లను బామ్మ కోడలు తీస్తుండగా ఇలా దొరికింది. కెనడాలోని ఆల్బెర్టా సిటీలో జరిగిందీ అరుదైన ఘటన.

బీజేపీకి 705 కోట్లు.. కాంగ్రెస్‌కు 198 కోట్లు

గత నాలుగేళ్లలో కార్పొరేట్ కంపెనీల విరాళాలు



న్యూఢిల్లీ: గత నాలుగేళ్లలో బీజేపీ పార్టీకే అత్యధికంగా కార్పొరేట్ కంపెనీల విరాళాలు అందినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. దేశంలోని జాతీయ పార్టీలకు నాలుగేళ్లలో రూ. 956.77 కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలు విరాళాలుగా ఇవ్వగా.. ఇందులో అత్యధికంగా 73 శాతం (రూ. 705.81 కోట్లు) నిధులు బీజేపీకే అందాయని పేర్కొంది. 2012–13 నుంచి 2015–16 వరకు ఈ మొత్తం ఆయా పార్టీలకు చేరినట్లు తెలిపిన ఏడీఆర్.. బీజేపీకి 2,987 కార్పొరేట్ సంస్థల నుంచి ఈ మొత్తం అందిందని వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీకి 167 సంస్థల నుంచి రూ. 198.16 కోట్లు అందినట్లు.. ఎన్నికల సంఘం అందించిన వివరాలను ఉటంకిస్తూ పేర్కొంది. ఎన్సీపీకి రూ. 50.73 కోట్లు, సీపీఎంకు రూ.1.89కోట్లు, సీపీఐకి రూ. 18 లక్షలు విరాళాలుగా అందాయి. 1,546 మంది దాతల నుంచి జాతీయ పార్టీలకు వచ్చిన 355.08 కోట్ల రూపాయలకు సంబంధించి ఎవరు విరాళాలు ఇచ్చారనే వివరాల్లేవు. ఇలాంటి వాటిలో బీజేపీకి వచ్చిన వాటిలో రూ. 159.59 కోట్ల విరాళాల్లో 99 శాతం నిధులకు పాన్ నంబర్లు, చిరునామాలు వెల్లడించలేదని ఏడీఆర్ తెలిపింది. ఏ ఒక్కరి నుంచి కూడా రూ. 20వేల కన్నా ఎక్కువ మొత్తం స్వచ్ఛంద విరాళంగా అందనందున బీఎస్పీని ఈ జాబితాలో చేర్చలేదని ఏడీఆర్ తెలిపింది. 'గత నాలుగేళ్లలో ఐదు జాతీయ పార్టీలకు రూ.1,070.68 కోట్ల విరాళం అందింది. ఇందులో రూ. 956.77 కోట్లు కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చిందే' అని సంస్థ పేర్కొంది. 2004–05 నుంచి 2011–12 వరకు (ఎనిమిదేళ్లలో) జాతీయ పార్టీలకు రూ. 378.89 కోట్ల విరాళం అందిందని ఏడీఆర్ గుర్తుచేసింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి రూ.20వేల కన్నా ఎక్కువగా చేసే విరాళాల వివరాలు ప్రకటించాలన్న ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో ఆయా పార్టీలు తమ దాతల వివరాలను, అందిన మొత్తాన్ని ఈసీకి అందజేశాయి. 2014–15 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే పార్టీలకు కార్పొరేట్ ఫండింగ్ పెద్దమొత్తంలో జరిగిందని కూడా ఏడీఆర్ వెల్లడించింది. ఆ సమయంలోనే బీజేపీకి ఎక్కువ విరాళాలు అందాయని పేర్కొంది.

స్పెయిన్‌లో ఉగ్రదాడి

13 మంది మృతి.. 50 మందికి తీవ్ర గాయాలు

- పాదచారులపైకి దూసుకెళ్లిన వ్యాను
- అప్రమత్తమైన ఐరోపా దేశాలు
- బాధితుల్లో భారతీయులు లేరు: సుష్మాస్వరాజ్


బార్సిలోనాలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు


బార్సిలోనాలో అప్రమత్తమైన భద్రతా బలగాలు

బార్సిలోనా: స్పెయిన్‌పై ఉగ్రదాడి జరిగింది. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బార్సిలోనాలోని లాస్ రాంబ్లాస్‌లో పర్యాటకులపైకి గురువారం సాయంత్రం వేగంగా వచ్చిన ఓ వ్యాన్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా.. 50 మందికి పైగా తీవ్రగాయాలయ్యాయి. పాదచారులను ఢీకొన్న తర్వాత దాదాపు అరకిలోమీటరు దూరం వరకు వ్యాన్ దూసుకెళ్లటంతో మృతులు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొదట ప్రమాదంగా దీన్ని భావించినప్పటికీ.. కాసేపటికే ఇది ఉగ్రదాడని బార్సిలోనా పోలీసులు ధ్రువీకరించారు. కనీసం ఇద్దరు సాయుధులు ఈ ఘటనలో పాల్గొని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. పర్యాటకులను వ్యాన్‌తో ఢీకొట్టిన ఓ ఉగ్రవాది.. పారిపోయి పక్కనున్న బార్‌లో దాక్కున్నాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఆకస్మిక ఘటనతో అక్కడి పర్యాటకులు తీవ్ర భయాందోళనలకు గురై పరుగులుతీశారు. లాస్ రాంబ్లాస్‌లో రద్దీ ఎక్కువగా ఉన్నసమయంలోనే వ్యాన్ బీభత్సం సృష్టించిందని ఆమిర్ అన్వర్ అనే ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఉగ్రదాడిపై వెంటనే స్పందించిన పోలీసులు ముందుగా క్షతగాత్రులను అంబులెన్సుల్లో సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. లాస్ రాంబ్లాస్‌తో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల్లో జనసంచారంపై నిషేధం విధించారు. బార్సిలోనాలో మెట్రోతో పాటు పలు రవాణా మార్గాలను నిలిపివేశారు. మరోవైపు, ఘటనాస్థలానికి సమీపంలోని ఓ డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో కాల్పులు శబ్దం విన్నట్లు స్థానికులు తెలిపారు. బార్సిలోనా శివార్లలోనూ ఇలాంటి దాడికోసం ఉద్దేశించిన రెండో వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనతో స్పెయిన్ సహా యూరప్ దేశాలన్నీ అప్రమత్తమయ్యాయి. ఈ ఏడాది లండన్ బ్రిడ్జి వద్ద, ఏడాది క్రితం ఫ్రాన్స్‌లోని నీస్‌లోనూ ఇదే తరహాలో దాడికి ఉగ్రవాదులు ప్రయత్నించిన సంగతి తెలిసిదే. బార్సిలోనా ఘటనపై విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల్లో భారతీయులెవరూ లేరని ఆమె ట్వీట్ చేశారు. ఉగ్రదాడి నేపథ్యంలో స్పెయిన్‌కు దౌత్యపరమైన సా యం అందించేందుకు సిద్ధమేనని అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్‌సన్ స్పష్టం చేశారు. అమెరికా మిత్రదేశాలపై ఉగ్రదాడులను సహించబోమని ఆయన తెలిపారు.

అవినీతి వ్యవస్థీకృతమైంది!



యువవాణిజ్యవేత్తలతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

సామాన్యుల కష్టాలను తొలగించేందుకు మరిన్ని కార్యక్రమాలు ● యువ వాణిజ్యవేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: దేశంలో క్షేత్రస్థాయి వరకు వేళ్లూనుకుపోయిన అవినీతిని పెకిలించి వేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. సామాన్యుల కష్టాలను తొలగించేందుకు కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో గురువారం నీతిఆయోగ్ ఆధ్వర్యంలో 'చాంపియన్స్ ఆఫ్ చేంజ్' పేరుతో జరిగిన కార్యక్రమంలో 200 మంది యువ స్టార్టప్ వాణిజ్యవేత్తలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. 'అవినీతి వ్యవస్థీకృతమైంది. వ్యతిరేకంగా ఏర్పాట్లు చేయకపోతే.. దీన్ని ఆపటం కష్టం. దళారుల వ్యవస్థను చాలా మటుకు తగ్గించాం. వాళ్లే ఇప్పుడు నిరుద్యోగం పెరిగిపోతోందంటున్నారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాల వల్లే నవ భారత నిర్మాణం జరగదని.. ప్రతి భారతీయుడు మార్పుకోసం శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టార్టప్‌ల ప్రెజెంటేషన్

యువ వ్యాపారవేత్తల్లో సృజనాత్మకత పెంచటం, ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలను సూచించేందుకు ఈ 'చాంపియన్స్ ఆఫ్ చేంజ్' కార్యక్రమాన్ని ఏడాదికోసారి నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వ్యాపారవేత్తల్లోని వివిధ వర్గాలను ఆయా మంత్రిత్వ శాఖలకు శాశ్వత పద్ధతిలో జోడించామని ప్రధాని తెలిపారు. ఈ యువ వాణిజ్యవేత్తలు సాఫ్ట్ పవర్, ఇంక్రెడిబుల్ ఇండియా 2.0, విద్య–నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం–పౌష్టికాహారం, డిజిటల్ ఇండియా, 2022 కల్లా నవభారతం ఇతివృత్తాలతో ప్రజెంటేషన్ ఇచ్చారు. వీరి కొత్త ఆలోచనలను ప్రధాని అభినందించారు. కొత్త ఆలోచనలను వ్యవస్థీకృతం చేసేందుకు అన్ని సాధ్యమైన మార్గాల్లో ప్రయత్నిస్తామన్నారు. స్టార్టప్‌ల ద్వారా ఈ గ్రూపులు మరిన్ని కొత్త ఆలోచనల కోసం పోటీపడాలని అందుకు తమ ప్రోత్సాహం ఉంటుందని మోదీ చెప్పారు. సామాజిక సంక్షేమ పథకాలను ప్రమోట్ చేసేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

చిన్న మార్పులతో భారీ ఫలితాలు

తమ ప్రభుత్వం తీసుకొస్తున్న చిన్న చిన్న మార్పులు స్పష్టమైన ఫలితాలనిస్తున్నాయని ప్రధాని తెలిపారు. సామాన్యులకు సమస్యల్లేకుండా చేసేందుకు ప్రభుత్వం సర్టిఫికెట్లకు సెల్ఫ్ అటెస్టేషన్ చేయటం, కిందిస్థాయి పోస్టులకు ఇంటర్వ్యూలను రద్దుచేయటం వంటి కార్యక్రమాలను చేపట్టిందని మోదీ పేర్కొన్నారు. సీనియర్ అధికారుల బృందం ప్రజల సౌకర్యాలను పెంచేందుకు అవసరమైన మార్గాలను అన్వేషిస్తోందన్నారు. 'గతంలో మంత్రుల ప్రతిపాదనల ఆధారంగా పద్మ అవార్డులు ఇచ్చేవారు. మేం దీనికి చిన్న మార్పు చేశాం. బహిరంగ నామినేషన్లను ఆహ్వానించాం. ఎవరైనా సరైన వ్యక్తులను ఈ అవార్డులకు సిఫారసు చేయవచ్చు' అని ఆయన వ్యాఖ్యానించారు. నవభారత నిర్మాణంలో ప్రజలతో కలిసి ముందుకెళ్లనున్నట్లు ప్రధాని పునరుద్ఘాటించారు. 'మనలో ప్రతి ఒక్కరూ దేశభక్తులే. దేశం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నవారే. దేశంపై ప్రేమ విషయంలో మన మధ్య ఎలాంటి తేడాల్లేవు' అని ప్రధాని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగడియా, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పురపాలికల్లో తృణమూల్ హవా

రెండో స్థానంలో బీజేపీ


కూపర్స్ మున్సిపాలిటీలో టీఎంసీ కార్యకర్తల సంబరాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జరిగిన పురపాలక సంఘ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఘన విజయం సాధించింది. ఎన్నికలు నిర్వహించిన మొత్తం ఏడు పురపాలక సంఘాలనూ టీఎంసీ కైవసం చేసుకుంది. ఏడు మున్సిపాలిటీల్లోనూ కలిపి మొత్తం 148 వార్డులకు ఆగస్టు 13న పోలింగ్ జరిగింది. గురువారం ఫలితాలు వెలువడగా టీఎంసీ 140 వార్డుల్లో గెలుపొందింది. వామపక్షాలను కాదని ఈసారి బీజేపీ ఆరు స్థానాలు సాధించి రెండో స్థానంలో నిలవడం గమనార్హం. సీపీఎం, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయాయి. వామపక్ష కూటమిలోని ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి ఒక వార్డులో, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో విజయం సాధించారు. తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని హల్దియా, పశ్చిమ బుర్ద్వాన్ జిల్లాలోని దుర్గాపూర్, కూపర్స్ క్యాంప్‌లలో అన్ని వార్డుల్లోనూ టీఎంసీ అభ్యర్థులే గెలుపొందారు. నాలుగు పురపాలక సంఘాల్లో బీజేపీ అసలు ఖాతానే తెరవలేకపోయింది. కాగా ఎన్నికల్లో టీఎంసీ తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. టీఎంసీ ప్రజలను బెదిరించి, భయపెట్టినా తాము రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నామని బీజేపీ నాయకుడొకరు అన్నారు. ఎన్నికలు నియంతృత్వంగా సాగాయనీ, పోలింగ్ జరిగిన రోజునే ఎన్నికలను రద్దు చేయాల్సిందిగా తాము కోరామనీ, ఇది నిజమైన ప్రజాతీర్పు కాదని కాంగ్రెస్ పేర్కొంది.

మంత్రి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

- ఆదినారాయణ రెడ్డి దళితులకు క్షమాపణలు చెప్పాలి
- అంబేడ్కర్ మనవడు ప్రకాశ్ అంబేడ్కర్ డిమాండ్


ప్రకాశ్ అంబేడ్కర్‌తో అనిల్‌కుమార్ (ఎడమ)

సాక్షి, న్యూఢిల్లీ: దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని అంబేడ్కర్ మనవడు, భారతీయ రిపబ్లికన్ పక్షాల బహుజన్ మహాసంఘ్ (బీబీఎం) పార్టీ జాతీయ నేత ప్రకాశ్ అంబేడ్కర్ డిమాండ్ చేశారు. దళితులను ఉద్దేశించి మంత్రి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇండియన్ ఎకనమిక్స్ అసోసియేషన్ సభ్యుడు బోరుగడ్డ అనిల్‌కుమార్ గురువారం ప్రకాశ్ అంబేడ్కర్‌ను ఢిల్లీలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరు తెలుగు రాష్ట్రాల్లో దళితుల సంక్షేమం గురించి చర్చించుకున్నారు. గరగపర్రులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నందుకు గ్రామ దళితులను సామూహికంగా బహిష్కరించడం, దళితులపై రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి అనిల్ వివరించారు. దీనిపై ప్రకాశ్ అంబేడ్కర్ స్పందిస్తూ.. ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను, అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నందుకు దళితులను సామూహికంగా బహిష్కరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. గరగపర్రు దళితులను తాను త్వరలోనే పరామర్శిస్తానని, సెప్టెంబర్ 24 తరువాత గరగపర్రులో పర్యటిస్తానని తెలిపారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ ఒక దళితుడని, భారత రాష్ట్రపతి ఒక దళితుడని గుర్తు చేస్తూ.. మంత్రి వ్యాఖ్యల ఉద్దేశమేంటని ప్రశ్నించారు.

దళితులు నిద్రపోతున్న సింహాలు

దళితులు నిద్రపోతున్న సింహాలని, వారిని రెచ్చగొడితే ప్రభుత్వాలే కూలిపోతాయని అనిల్ అన్నారు. దళితుల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రిని హెచ్చరించారు. దళితులపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లండన్‌లో విద్యనభ్యసించిన అనిల్ ఇండియన్ ఎకనమిక్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఇటీవలే ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్‌లో మాజీ, ప్రస్తుత రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు, కేంద్ర ఆర్థిక మంత్రులు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. దళితులు, మైనారిటీల సంక్షేమం కోసం అనిల్ వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు.

'అమ్మ' మరణంపై విచారణ కమిషన్

- స్మారక మందిరంగా జయలలిత నివాసం
- అన్నా డీఎంకే వర్గాల విలీనం ఖరారు!


వేదనిలయం నుంచి పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న జయలలిత(ఫైల్)

సాక్షి ప్రతినిధి, చెన్నై: అన్నాడీఎంకే అధినేత్రి, దివంగత ముఖ్యమంత్రి జయలలిత మరణంపై తమిళనాడు సీఎం ఎడపాడి పళనిస్వామి గురువారం న్యాయ విచారణకు ఆదేశించారు. మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. జయ కన్నుమూసిన తరువాత ఆమె మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవడంతో వాటి నివృత్తి కోసమే ఈ విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు పళనిస్వామి చెప్పారు. అలాగే జయలలిత నివసించిన చెన్నై పోయెస్ గార్డెన్‌లోని వేద నిలయం ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్మారక మందిరంగా మార్చనున్నట్లు ఆయన తెలిపారు. సీఎంగా ఉండగానే గతేడాది సెప్టెంబరు 22న అనారోగ్యంతో చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరిన జయలలిత... 75 రోజులు వైద్యశాలలోనే ఉండి డిసెంబరు 5న గుండెపోటుతో మరణించడం తెలిసిందే. మరోవైపు విచారణకు కమిషన్ ఏర్పాటు చేయనుండటంతో అన్నా డీఎంకేలోని రెండు వర్గాల విలీనం దాదాపు ఖారరైంది. తన వర్గాన్ని విలీనం చేయాలంటే జయ మరణంపై విచారణ జరపాలనీ, వేద నిలయంను స్మారక మందిరంగా మార్చాలని మాజీ సీఎం పన్నీర్‌సెల్వం ప్రధానంగా డిమాండ్ చేస్తూ వచ్చారు. అయితే అన్నాడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శశికళ, ఆమె కుటుంబ సభ్యులను పార్టీ నుంచి పూర్తిగా తొలగించినప్పుడే విలీనంపై ముందుకెళ్తామని పన్నీర్ సెల్వం సన్నిహితులు అంటున్నారు. జయ మరణంపై విచారణకు ఆదేశించడాన్ని శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ వర్గం తమకు లభించిన విజయంగా పేర్కొంది. జయ మరణానికి శశికళ కారణమని గతంలో ఊహాగానాలు వచ్చాయి. కాగా, జయ మరణంపై విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వర్గాలు చెప్పాయి.

నాడు రూ.1.32 లక్షలు...నేడు రూ.72.09 కోట్లు

1967 మే 15న జయలలిత, ఆమె తల్లి వేద (తమిళ సినీరంగంలో సంధ్యగా ప్రాచుర్యం పొందారు) కలిసి చెన్నైలో పోయెస్ గార్డెన్‌లో ఈ ఇంటిని రూ.1.32 లక్షలకు కొన్నారు. తల్లిపై ప్రేమను చాటుతూ జయ ఆ ఇంటికి వేద నిలయం అని పేరు పెట్టారు. జయ తన స్నేహితురాలు శశికళతో కలిసి ఇక్కడే మూడు దశాబ్దాలకు పైగా నివసించారు. జయ చనిపోయిన తర్వాత కూడా అక్రమాస్తుల కేసులో జైలుకెళ్లే వరకు శశికళ ఈ ఇంట్లోనే ఉన్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికకు జయ నామినేషన్ వేసినప్పుడు ఇంటి విలువ 72.09 కోట్లని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

విద్య నేటి విద్యలో..
● జనరల్ స్టడీస్: ఇండియన్ ఎకానమీ
● బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

దరఖాస్తు చేశారా?

- ఏయిరిండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్‌లో 85 అసిస్టెంట్ సూపర్‌వైజర్ పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 20
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్ (ఐఐహెచ్ఆర్)లో జేఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్, ఆర్ఏ తదితర 26 ఖాళీలకు చివరి తేదీ: ఆగస్టు 21
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయలాజికల్స్‌లో రీసెర్చ్ సైంటిస్ట్, సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్ తదితర 12 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 21

బయోటెక్నాలజీ ప్రయోజనాలు



1. జీవ సాంకేతిక శాస్త్రం అంటే ఏమిటి? దాని పరిధి, ప్రయోజనాలను వివరించండి?

మానవాళి మనుగడకు, సంక్షేమానికి అవసరమైన ఉత్పత్తులను తయారు చేయడం కోసం సూక్ష్మజీవుల ధర్మాలను, వాటి వల్ల కలిగే ఉపయోగాలను లేదా కణాలు, వాటిలోని భాగాలను పారిశ్రామిక స్థాయిలో వినియోగించుకొనే విజ్ఞానమే జీవ సాంకేతిక శాస్త్రం.

(లేదా)

సూక్ష్మజీవులను లేదా వాటి శరీర భాగాలను ఉపయోగించి మానవజాతికి ఉపయోగకరమైన ఉత్పత్తులను తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని 'జీవసాంకేతిక శాస్త్రం' లేదా 'బయోటెక్నాలజీ' అంటారు. ఈ పదాన్ని మొదటిసారిగా కార్ల్ ఎరిక్ (1919) అనే శాస్త్రవేత్త ఉపయోగించాడు.

- **పరిధి:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే, వ్యాధి నిరోధకత కలిగిన వంగడాల అభివృద్ధికి, వ్యాక్సిన్ల తయారీకి, అధిక స్థాయిలో ఔషధాలు, రసాయనాలు, జీవ ఎరువులు, బయోపెస్టిసైడ్‌ల ఉత్పత్తికి జీవసాంకేతిక శాస్త్రం ఉపయోగపడుతుంది.

జీవసాంకేతిక శాస్త్ర ప్రయోజనాలు

వైద్యశాస్త్రంలో...

- మానవ హార్మోన్లయిన ఇన్సులిన్, పెరుగుదల హార్మోన్, ఇంటర్‌ఫెరాన్ వంటి వాటిని జెనెటిక్ ఇంజనీరింగ్ ప్రక్రియ ద్వారా వాణిజ్య పరంగా ఉత్పత్తి చేయడం.
- పోలియో, మశూచి, హెపటైటిస్-బి, డిఫ్తీరియా వంటి వ్యాధులను నియంత్రించే అధునాతన వ్యాక్సిన్ల తయారీ.
- సూక్ష్మజీవులను ఉపయోగించి విటమిన్లు ఉత్పత్తి చేయడం.
- సూక్ష్మజీవ నాశకాలైన పెన్సిలిన్, ఎరిథ్రోమైసిన్ వంటి యాంటీ బయాటిక్‌లను వాణిజ్య స్థాయిలో తక్కువ ధరకు ఉత్పత్తి చేయడం.
- వ్యాధులను గుర్తించే Diagnostic kitsను ఉత్పత్తి చేయడం. ఉదా: ఎయిడ్స్ టెస్ట్ కిట్, మలేరియా టెస్ట్ కిట్, వైడల్ టెస్ట్ కిట్, గర్భనిర్ధారణ టెస్ట్ కిట్ మొదలైనవి.

వ్యవసాయ రంగంలో జీవ సాంకేతిక శాస్త్రం

- అధిక దిగుబడినిచ్చే వరి, గోధుమ, పండ్లు, కూరగాయలు, ఇతర వంగడాలు, హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేయొచ్చు.
- వ్యాధి నిరోధక శక్తి కలిగిన వంగడాలను ఉత్పత్తి చేయొచ్చు **ఉదా:** Bt పత్తి, Bt వంకాయ.
- అధిక పోషక విలువలు కలిగిన పంటలు ఉత్పత్తి చేయొచ్చు. **ఉదా:** గోల్డెన్ రైస్ (విటమిన్-ఎ).
- వైరస్, కీటక, గుల్మనాశక నిరోధకతతో పాటు మంచి పోషక విలువలను కలిగిన వందలాది పరివర్తిత మొక్కలను ఉత్పత్తి చేయొచ్చు.
- జీవ ఎరువులు, జీవ కీటక నాశినులను, కృత్రిమ విత్తనాలను ఉత్పత్తి చేయొచ్చు.

పరిశ్రమల్లో జీవ సాంకేతిక శాస్త్రం

జీవ సాంకేతిక శాస్త్రం సహాయంతో వాణిజ్యపరంగా సూక్ష్మజీవులు, మొక్కలు, జంతువులు వంటి వాటి నుంచి పారిశ్రామిక స్థాయిలో ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తున్నారు.

- **జంతు ఎంజైమ్‌లు:** లైపేజ్, ట్రిప్సిన్, రెన్నట్...
- **వృక్ష ఎంజైమ్‌లు:** పపైన్, ప్రోటియేజ్, అమైలేజ్..
- **సూక్ష్మజీవుల నుంచి లభించే ఎంజైమ్‌లు:** గ్లూకోజ్, ఐసోమెరేజ్, ఆల్ఫా అమైలేజ్, ప్రోటియేజ్. ఈ ఎంజైమ్‌లను డిటర్జెంట్లు, పిండి పదార్థాలు, బీర్, వైన్, మందుల పరిశ్రమల్లో వినియోగిస్తున్నారు. **ఉదా:** మాంసాన్ని మృదువుగా ఉంచడానికి పపైన్ ఎంజైమ్, తోళ్లను మెత్తబరచడానికి ప్రోటియేజ్‌ను, జున్ను ఉత్పత్తికి రెన్నట్‌ను, ఆహార పదార్థాలకు రుచి తేవడానికి మోనో సోడియం గ్లుటామేట్ వంటివి వాడుతున్నారు.
- విటమిన్లు, హార్మోన్లు, అమైనో ఆమ్లాలను ఉత్పత్తి చేయొచ్చు.
- కృత్రిమ తీపి పదార్థాలను కూడా పారిశ్రామికంగా తయారు చేయొచ్చు.

ఆహార రంగంలో

- అధిక పోషక విలువలు కలిగిన ఏక కణ ప్రొటీన్లను (Single cell protein) ఉత్పత్తి చేయొచ్చు. **ఉదా:** స్పైరులినా.
- ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు, ఆవశ్యక అమైనో ఆమ్లాలు పుష్కలంగా లభించే పుట్టగొడుగులను పారిశ్రామిక స్థాయిలో ఉత్పత్తి చేయొచ్చు.
- అధిక దిగుబడినిచ్చే జన్యు పరివర్తిత వంగడాలను ఉత్పత్తి చేయొచ్చు. **ఉదా:** Btవంకాయ, Gmసోయా, Gm మొక్కజొన్న మొదలైనవి.

నేర పరిశోధనలో జీవ సాంకేతిక శాస్త్రం

- D.N.A ఫింగర్ ప్రింటింగ్ సహాయంతో నేర నిర్ధారణ చేయొచ్చు. అలాగే జీవుల ఆవిర్భావం, వర్గీకరణ మొదలైన వాటి గురించి తెలుసుకోవచ్చు.

పర్యావరణంలో జీవ సాంకేతిక శాస్త్రం

- బయోమైనింగ్, బయోరెమిడియేషన్ పద్ధతుల ద్వారా పర్యావరణాన్ని శుభ్రపర్చొచ్చు. కాలుష్యాన్ని తగ్గించే సూక్ష్మజీవులను ఉత్పత్తి చేయొచ్చు.
- బయోగ్యాస్, వర్మి కంపోస్ట్, బయోఫెర్టిలైజర్స్ వంటి పర్యావరణ హిత పద్ధతులను అభివృద్ధి చేయొచ్చు.

2. పర్యావరణ పరిరక్షణలో జీవ సాంకేతిక శాస్త్ర పాత్రను వివరించండి?

పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, ఇతర కాలుష్య కారకాల వల్ల భూమి కలుషితం అవుతోంది. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం జీవసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. బయోరెమిడియేషన్, బయో స్క్రబ్బింగ్, బయోప్లాస్టిక్, బయోఫెర్టిలైజర్స్, బయోపెస్టిసైడ్స్, బయోడీజిల్, బయోగ్యాస్ వంటి వాటిని ఉపయోగించి పర్యావరణాన్ని పరిరక్షించొచ్చు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో జీవసాంకేతిక శాస్త్రం ప్రధాన పాత్ర పోషిస్తోంది.



- ప్రమాదవశాత్తు సముద్రంలో పడే ముడి చమురును విచ్ఛిన్నం చేయడానికి, ఓడరేవుల్లో చమురుతెట్టును తొలగించడానికి సూపర్‌బగ్‌గా పిలిచే సూడో మోనాస్ పుటిడా అనే బ్యాక్టీరియాను ఉపయోగిస్తున్నారు.
- **బయోరెమిడియేషన్:** సూక్ష్మజీవులను ఉపయోగించి హానికర కాలుష్య కారకాలను నిర్వీర్యం చేయడం లేదా తొలగించడాన్ని బయోరెమిడియేషన్ అంటారు. వృక్ష ప్లవకాలు లేదా మొక్కల సాయంతో పర్యావరణంలోని కాలుష్య కారకాలను తొలగించడాన్ని ఫైటోరెమిడియేషన్ అంటారు.
- **ఉదా:** క్లోరెల్లా, యూగ్లీనా, క్లామిడోమోనాస్, సినిడెస్మస్ తదితర శైవలాలు మురుగునీటిలోని కర్బన పదార్థాలను తొలగిస్తాయి. నీటి నుంచి కాపర్, పాదరసం, యురేనియం మూలకాలను క్లోరెల్లా తొలగిస్తుంది. రైజోపస్, ఆస్పరజిల్లస్, పెన్సిలియం, న్యూరోస్పోరా తదితర శిలీంధ్రాలు లెడ్, పాదరసం వంటి మూలకాలను తొలగిస్తాయి.
- పాడి, చెరకు, పండ్లరసాల పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పర్యావరణానికి హాని చేస్తాయి. ఈ వ్యర్థాల ఆధారంగా పుట్టగొడుగులు పెంచడంతోపాటు ఏకకణ ప్రొటీన్లను ఉత్పత్తి చేయొచ్చు. ఈ విధానం ద్వారా పర్యావరణానికి కలిగే హానిని నివారించొచ్చు.
- **బయోఫెర్టిలైజర్స్:** రసాయన ఎరువుల వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. అందువల్ల నత్రజని లోపం ఉన్న నేలల్లో రసాయన ఎరువులకు బదులుగా జీవ ఎరువులైన రైజోబియం, నాస్టాక్, అనాబినా, అజోల్లా, అజటోబ్యాక్టర్, బాసిల్లస్, సూడోమోనాస్ వంటి సూక్ష్మజీవులను జీవ ఎరువులుగా ఉపయోగించి రసాయన ఎరువుల వాడకాన్ని నివారించాలి. ఈ విధానం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించొచ్చు.
- **బయోపెస్టిసైడ్స్:** రసాయన పురుగు మందుల వల్ల ఎన్నో అనారోగ్యాలు కలుగుతున్నాయి. బాక్యులోవైరస్, ట్రైకోడెర్మా, బవేరియా బస్సీనా వంటి శైవలాలను క్రిమిసంహారకాలుగా వాడుతున్నారు.

ప్రమాదకర లోహాల తొలగింపునకు..



- పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల్లో పాదరసం, ఆర్సెనిక్, కాడ్మియం, సీసం, నికెల్ వంటి ప్రమాదకర లోహాలుంటాయి. కొన్ని రకాల సూక్ష్మజీవులను ఉపయోగించి వీటిని నిర్వీర్యం చేయొచ్చు.
- **ఉదా:** స్టెఫెలోకోకస్ ఆరియస్ అనే బ్యాక్టీరియా భూమి, నీటిలో ఉన్న పాదరసాన్ని తొలగిస్తుంది. కొరినే బ్యాక్టీరియం ఫ్లక్కమ్ ఫేషియన్స్ అనే బ్యాక్టీరియా.. నేల/నీటి నుంచి ఆర్సెనిక్‌ను తొలగిస్తుంది. సూడోమోనాస్ ఆర్యునోసా MG6 అనే బ్యాక్టీరియా క్రోమియాన్ని తొలగిస్తుంది. ఎశ్చరిషియా కోలై (E.Coli R 773) అనే బ్యాక్టీరియా ఆర్సెనిక్, ఆంటిమొనీ లోహాలను, E.Coli R 1004 అనే జాతి రాగి లోహాలను తొలగిస్తుంది.
- ఆస్పరజిల్లస్ నైగర్, ఫ్యూసేరియా ఆక్సీస్పోరమ్, మ్యూకర్ వంటి శిలీంధ్రాలు పర్యావరణం నుంచి DDTని తొలగిస్తాయి.

జన్యు మార్పిడి పంటల ద్వారా పర్యావరణ పరిరక్షణ

సిట్రేట్ సింథటేస్ అనే ఎంజైమ్ తయారీకి కావాల్సిన జన్యువును కలిగి ఉన్న Gm బొప్పాయి, Gm పొగాకు, Gm మొక్కజొన్న, Gm వరి వంటి జన్యు మార్పిడి మొక్కలు భూమిలో అధికంగా ఉన్న అల్యూమినియాన్ని తొలగిస్తాయి.

- నైట్రోరిడక్టేస్ అనే ఎంజైమ్ తయారీకి కావాల్సిన జన్యువును కలిగి ఉన్న జన్యు మార్పిడి పొగాకు మొక్క భూమిలో పాతిపెట్టిన మందుపాతరల్లోని ప్రమాదకర పేలుడు పదార్థం TNTని నిర్వీర్యం చేస్తుంది.
- **బయోమైనింగ్:** సూక్ష్మజీవులను, అవి విడుదలచేసే ఎంజైమ్‌లను ఉపయోగించి గనుల్లో నుంచి లోహాన్ని వేరుపరిచే ప్రక్రియనే బయోమైనింగ్ అంటారు. అలాగే కొన్ని సూక్ష్మజీవులు లోహాలను కూడా కరిగిస్తాయి. దీన్ని బయోలీచింగ్ అంటారు.
  - **ఉదా:** థయోబాసిల్లస్ ఫెర్రోఆక్సిడెన్స్ – ఇనుప దాతువు నుంచి రాగిని వేరు చేస్తుంది. లెప్టోస్పైరిల్లం ఫెర్రోఆక్సిడెన్స్ – ఫెర్రస్, కాపర్‌లను కరిగిస్తుంది. ఆస్పర్‌జిల్లస్, పెన్సిలియమ్ – Cu, Pb, Ni, Al, Zn లను కరిగిస్తుంది.
- **Biosorption:** అంటే సూక్ష్మజీవుల సహాయంతో నీటిలో కరిగి ఉన్న లోహాలను తొలగించడం. సాధారణంగా ఎరువులు, తోళ్లు, వస్త్రాల తయారీ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థపదార్థాల్లో ఆర్సెనిక్, కాడ్మియం, క్రోమియం, లెడ్, నికెల్, మెర్క్యూరి, జింక్ లోహాలు అధికంగా ఉంటాయి. కొన్ని రకాల సూక్ష్మజీవులు నీటిలో ఉన్న లోహాలను తొలగించి పరిసరాలను శుభ్రపరుస్తాయి. కాలుష్య కోరల్లో చిక్కుకున్న నదులు, సరస్సుల్లో ఈ సూక్ష్మజీవులను వదిలితే అవి నీటిని శుభ్రపరుస్తాయి. ● **ఉదా:** హైపోమైక్రోబియం (మాంగనీస్), గాలియోనెల్లా (fe & cu)
- జీవసాంకేతిక విధానాలను ఉపయోగించి బంజరు భూములు, చవుడుబారిన నేలలను సారవంతంగా మార్చొచ్చు.
- బయోగ్యాస్ తయారీలో సమర్థ మీథేన్ జనక ఆర్కిబ్యాక్టీరియాన్ని ఉపయోగించడం ద్వారా అధిక ఫలితాన్ని పొందొచ్చు.
- ప్రత్యామ్నాయ ఇంధన వనరుల తయారీలో కూడా బయోటెక్నాలజీ ముఖ్య పాత్ర పోషిస్తోంది. నీలి ఆకుపచ్చ శైవలాలు, బ్యాక్టీరియమ్‌లు హైడ్రోజన్ ఉత్పత్తికి తోడ్పడతాయని కనుగొన్నారు. కాలుష్య రహిత హైడ్రోజన్ వాయువును అభివృద్ధి చేసి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించొచ్చు.

ప్రవీణ్ దత్తు
అధ్యాపకులు, ఎల్.హెచ్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.



SOILS IN INDIA

కాంపిటీటివ్ గైడెన్స్

జాగ్రఫీ

- Soil is the thin layer of loose mixture of small rock particles and rotting organic matter that covers much of the world's land surface. It supports all forests, grasslands and crops from which all living creatures on the earth derive their food.
- Various forces of nature such as changing temperature, running water and wind affect soil. These forces of nature along with the chemical and organic changes that take place in the soil contribute to the evolution of soil. Thus soil itself, has evolved over thousands of years.
- Soils are derived from parent rock material through a process of break- up or wear and tear. Decomposed vegetal and animal remains, referred to as humus, add to the fertility of the soil.
- Faulty agricultural practices, overgrazing and deforestation lead to soil erosion. Improved agricultural practices, reduced pressure of grazing and afforestation can help in the conservation of soils.
- The study of soil is known as Pedology.

SOIL FERTILITY

Soil fertility refers to the strength of the soil to support plant life. Fertile soil has the following characteristics:

- It contains adequate amount of moisture to supply essential nutrients to the plants.
- It has sufficient depth to enable the plants to grow their roots as per their requirement.
- It can be improved by adding fertilizers to the soil to make up for the missing nutrients.

SOIL CLASSIFICATION

- The process of soil formation is called Pedogenesis.
- According to formation, soil can be categorized as:
- **Residual or Sedimentary Soil:** Almost all soils are formed 'in situ', that is, they are formed in their original position by the breaking up of parent rocks. They include black soil, red soil, laterite soil, desert soil, etc.
- **Transported Soil:** These soils are transported by various natural forces such as erosion, to a new site and consist of sediments carried and deposited by rivers and winds.

MAJOR SOIL TYPES

- *India is a vast region with varied natural environment. We find several physiographic regions and different types of climate. Therefore, a number of soil types have developed.*
- *The ICAR (Indian Council of Agricultural Research) has classified Indian soils into 8 categories:*

1. Alluvial Soils
2. Black Soils
3. Red Soils
4. Laterite Soils
5. Desert Soils
6. Saline Soils
7. Peaty and Organic Soils
8. Forest and Mountain Soils





ALLUVIAL SOILS

- These soils are formed by the sediments brought by the rivers, and are rich in chemical ingredients. The rivers deposit very fine particles of soil called alluvium in their plains during the course of their long journey. Alluvial soil is also known as riverine soil because it is mainly found in the river basins. It is a mixture of sand, clay and silt, called loam. These soils occupy 40 per cent of the land area. The entire Northern Plains are made up of these soils. They form the largest and most important group as they contribute the largest share to the agricultural wealth of India. These soils are also predominant in coastal plains and deltas.

Areas: These soils are found on the plains of the Indus, the Ganga and the Brahmaputra rivers, extending from Punjab and Sindh (Pakistan) to Bangladesh and Assam (India). Punjab, Haryana, Uttar Pradesh, Bihar, West Bengal have alluvial soils. These soils also cover a part of Gujarat and a few patches in Rajasthan.

Characteristics of Alluvial Soil

(i) It is formed by the deposition of the river load as it flows from the upper to the lower course.

(ii) In the upper reaches of the rivers valleys (near the place of their origin) the soils are coarse. Soil particles are large and not uniform. Such soils are predominant in piedmont plains (plains near the foot of mountains). As we move further down a river valley, the soil particles become smaller and more uniform. They are found upto a depth of 500 metres.

(iii) The alluvial soil of the Upper Ganga Valley is dry, porous, sandy, faint yellow and consists of clay and organic matter, while the soils of lower Ganga Valley i.e., of West Bengal and Bangladesh are more compact, less coarse and are more moist.

(iv) It is light and porous, therefore easily tillable.

(v) It is a fertile soil as it is rich in minerals, especially potash and lime.

(vi) It is deficient in nitrogen and humus, except the alluvium of the Ganga deltaic region which is rich in humus.

(vii) It is suitable for the growth of a large variety of rabi and kharif crops.

(viii) Soils in the drier areas are more alkaline.

Types of Alluvial Soil

(i) **Khadar:** Newer alluvium deposited mainly in flood zones. It is sandy in texture and light in colour.

(ii) **Bhangar:** Older alluvium deposits, found on the higher reaches about 30m above the flood level. It is clayey and darker in colour.

(iii) **Kankar:** A few meter below the surface of Bhangar are the beds of lime nodules, called the Kankar.

(iv) **Bhabar:** These are course gravels, generally found in the foothills of Siwalik mountains in the form of alluvial fans.

(v) **Terai:** South of Bhabar, it is swampy lowland with silty soil. These soils differ from one another in accordance with the variation of climate, surface conditional and vegetations.

Crops: The soils are fertile and suitable for cultivation of rice, wheat, sugarcane, cotton, tobacco, gram and oil seeds. In the lower Ganga - Brahmaputra valley they are congenial for jute cultivation.

Characteristics of Northern Plains

1. Alluvial soils are characteristic of the northern plains consisting of the plains of the Indus, the Ganga and the Brahmaputra. These plains are separated from the peninsular region by the Aravalli and the Vindhya ranges of mountains. These plains are very important to the climate and geography of the Indian subcontinent.
2. The northern plains are densely populated. Therefore, natural vegetation is sacrificed for housing and agriculture.
3. Alluvial soil is formed in level sheets and its nature depends on its depth, water conditions and texture. Of late, the soil is rapidly losing its fertility due to lowering of the water table, removal of vegetation cover and continuous agricultural use.

N.D.Nagesh,
Subject Expert,
Hyderabad.



కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీ పరీక్షలకు సంబంధించి పాలిటీ అంశాలకు ఎలా సిద్ధమవాలి?

- వి. రవికుమార్, హైదరాబాద్.

- పాలిటీని విశ్లేషణాత్మక దృక్పథంతో చదవడం ద్వారా అభ్యర్థులు ఒకే సమయంలో వివిధ పరీక్షలకు సన్నద్ధత పొందొచ్చు. రాజ్యాంగం మొదలు తాజా రాజకీయ పరిణామాల వరకు సమ్మిళిత ప్రిపరేషన్ కొనసాగించడం లాభిస్తుంది. రాజ్యాంగానికి సంబంధించి రాజ్యాంగ పరిషత్-ఎన్నికలు-చైర్మన్, ముసాయిదా కమిటీలపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలి. ఆ తర్వాత క్రమంలో రాజ్యాంగ పీఠిక-సవరణలపై అవగాహన పెంపొందించుకోవాలి. అదే విధంగా శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల నిర్మాణ శైలి, ప్రస్తుతం వాటి పనితీరు, అవి వివాదాస్పదం అవుతున్న సంఘటనలపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఆర్డినెన్స్‌లు దుర్వినియోగం అవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పాత్ర గురించి అధ్యయనం చేయాలి. రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న, వివాదాస్పదంగా మారుతున్న అంశాల నుంచి ప్రశ్నలు అడిగే అవకాశముంది. ఇటీవల కాలంలో తరచుగా న్యాయ వ్యవస్థ, శాసన శాఖ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం; ఈ రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం ఏర్పడటానికి కారణాలు తెలుసుకోవాలి. న్యాయవ్యవస్థ పనితీరుకు సంబంధించి కేశవానంద భారతి కేసు పూర్వాపరాలు సమీక్షించాలి. దాంతోపాటు రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, క్రమేణా వాటి పరిధి విస్తృతమవుతున్న తీరును అధ్యయనం చేయాలి. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం తదితరాలపై దృష్టిసారించాలి. పాలిటీ పరంగా అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించాల్సిన మరో అంశం స్థానిక స్వపరిపాలన సంస్థలు. వీటి ఏర్పాటు దిశగా చేసిన 73, 74 సవరణలు, వీటికి సంబంధించి బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ, అశోక్ మెహతా కమిటీ సూచనలపై పట్టు సాధించాలి. గ్రామ సభల ప్రాధాన్యత, గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణం సమయంలో నిర్వాసితులుగా మారుతున్న ప్రజల స్థితిగతులు, అందుకు దారితీస్తున్న కారణాలను తెలుసుకోవాలి. ఈ క్రమంలో **PESA (Panchayati Raj Extension Services Act)** యాక్ట్ గురించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. పంచాయతీ సెక్రటరీ పోస్టుల ఔత్సాహికులు రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు - వాటి పనితీరు, పూర్వాపరాలను క్షుణ్నంగా పరిశీలించాలి. రాష్ట్ర విభజనకు దారితీసిన రాజకీయ, సామాజిక కారణాలు తెలుసుకోవడమే కాకుండా.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన, ఉద్యోగుల పంపిణీ-విభజన విషయంలో కమలనాథన్ కమిటీ సిఫార్సులు తెలుసుకోవాలి. మొత్తం మీద పాలిటీ పరంగా అభ్యర్థులు కేవలం బిట్స్ ప్రిపరేషన్‌కే పరిమితం కాకుండా.. ఆయా అంశాలకు సంబంధించి నేపథ్యం, కారణం, ప్రస్తుత పనితీరు కోణంలో విస్తృత దృక్పథంతో విశ్లేషణాత్మకంగా చదవాలి. ఏపీపీఎస్సీ పరీక్షలకు సంబంధించి స్క్రీనింగ్ టెస్ట్‌కు సన్నద్ధమయ్యే సమయంలోనే మెయిన్ పరీక్ష కోణంలో చదవడం మేలు. సమకాలీనంగా ప్రాధాన్యం సంతరించుకున్న రాజకీయపరమైన నిర్ణయాలుగా పేర్కొనే పథకాల (ఉదా: స్మార్ట్ సిటీ, అమృత్ సిటీ కాన్సెప్ట్స్ తదితర)పై అవగాహన పెంచుకుంటే.. పాలిటీలో పట్టు లభించడమే కాకుండా పరీక్షలోనూ మెరుగ్గా సమాధానాలు ఇచ్చే నైపుణ్యం లభిస్తుంది.





జర్మనీ విద్య..

ఉపకార చేయూత

ఫారెన్ ఎడ్యుకేషన్

ప్రపంచంలోని 200 అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో 12 ఆ దేశంలోనివే..
పరిశోధనా విద్యలో ముందంజలో అధిక శాతం యూనివర్సిటీలు..
ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అండర్ గ్రాడ్యుయేషన్ ఉచితం..
విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చు తక్కువే...!
విదేశాల్లో చదవాలనుకునేవారికి చక్కటి గమ్యస్థానం..!
ఆ దేశమే జర్మనీ..! ఇక్కడి వర్సిటీల్లో ఆయా కోర్సుల్లో చేరాలనుకునే వారికి తోడ్పడే స్కాలర్‌షిప్స్ గురించి తెలుసుకుందాం..!

మూడు రకాల స్కాలర్‌షిప్‌లు

జర్మనీలో చదవాలనుకునే విదేశీ విద్యార్థులకు పలు స్కాలర్‌షిప్స్ అందుబాటులో ఉన్నాయి. ఇవి విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, ఇతర ఖర్చులకు దోహదపడతాయి. ఈ స్కాలర్‌షిప్స్‌ను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి... గవర్నమెంట్ ఫండెడ్, నాన్ గవర్నమెంట్ ఫండెడ్, యూనివర్సిటీ స్పెసిఫిక్ స్కాలర్‌షిప్స్.

1 గవర్నమెంట్ ఫండెడ్

వీటికి అవసరమైన మొత్తాన్ని ప్రభుత్వమే సమకూరుస్తుంది. ఇందులో ప్రధానమైనవి.

ఎ) **డాడ్ (డీఏఏడీ) స్కాలర్‌షిప్స్:** అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ ప్రోగామ్స్ చదివే విదేశీ విద్యార్థుల కోసం 'ది జర్మన్ అకడమిక్ సర్వీస్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ (డీఏఏడీ)' వీటిని అందిస్తోంది.

బి) **ఎరాస్మస్ ప్లస్ (+):** యూరోపియన్ యూనియన్ (ఈయూ) సమకూరుస్తుంది. 100కు పైగా మాస్టర్స్ ప్రోగ్రామ్స్‌లో ఈ స్కాలర్‌షిప్స్ అందుబాటులో ఉన్నాయి. యూరప్‌లో చదవాలనుకునే విదేశీ విద్యార్థులు జీవన వ్యయానికి అవసరమైన మొత్తాన్ని వీటితో పొందవచ్చు.

2 నాన్-గవర్నమెంట్ ఫండెడ్

వీటికి ప్రభుత్వం నిధులు సమకూర్చదు. ఇందులో ముఖ్యమైనవి..

ఎ) **హెన్రిచ్ బోల్ స్కాలర్‌షిప్స్:** వీటిని జర్మనీ ఫెడరల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బీఎంబీఎఫ్), ఫారిన్ ఆఫీస్ మార్గదర్శకాల ప్రకారం అందిస్తారు. ఏటా రెండుసార్లు దరఖాస్తులు ఆహ్వానిస్తారు. మొదటిసారి మార్చి 1, రెండోసారి ఆగస్ట్ 31 దరఖాస్తులకు తుదిగడువు.

బి) **హమ్‌బోల్ట్ రీసెర్చ్ ఫెలోషిప్స్:** పీహెచ్‌డీ పూర్తిచేసి పోస్ట్ డాక్టోరల్ స్టడీ (6-24 నెలలు) అభ్యసించేవారికి మాత్రమే వీటిని ఇస్తారు. ఈ స్కాలర్ షిప్స్‌ను అలెగ్జాండర్ వాన్ హమ్‌బోల్ట్ ఫౌండేషన్ అందిస్తుంది. ఏటా దాదాపు 500 మందికి ఇస్తారు.

సి) **కొన్రడ్-అడెన్యుయర్-స్టిఫ్టుంగ్ (కేఏఎస్) స్కాలర్‌షిప్స్:** మాస్టర్స్, డాక్టోరల్ ప్రోగ్రామ్స్‌లో చేరే అంతర్జాతీయ విద్యార్థులకు కేఏఎస్ స్కాలర్‌షిప్స్ అందిస్తారు. అప్లైడ్ సైన్స్, టెక్నికల్ కోర్సుల విశ్వ విద్యాలయాలు, కళాశాలల్లో చేరే విదేశీ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు గరిష్ట వయో పరిమితి 30 ఏళ్లు.

డి) **బేయర్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్:** బేయర్ ఫౌండేషన్ ఐదు ఫెలోషిప్ విభాగాలుగా వేర్వేరు కోర్సుల అభ్యర్థులకు అందిస్తుంది. అందులో..

- **ఒట్టో బేయర్ స్కాలర్‌షిప్ :** బయాలజీ, మాలిక్యులార్ బయాలజీ, బయో ఇంజనీరింగ్, బయోఇన్ఫర్మేటిక్స్, కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్స్, కంప్యుటేషనల్ లైఫ్ సైన్సెస్.
- **కార్ల్ డ్యూస్‌బెర్గ్ స్కాలర్‌షిప్:** హ్యూమన్ అండ్ వెటర్నరీ మెడిసిన్, మెడికల్ సైన్స్, మెడికల్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అండ్ హెల్త్ ఎకనమిక్స్.
- **జెఫ్ షెల్ స్కాలర్‌షిప్ :** ఆగ్రో సైన్సెస్, డిజిటల్ ఫార్మింగ్, ఆగ్రోనమీ, క్రాప్ సైన్సెస్, గ్రీన్ బయో టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ అండ్ సస్టైనబిలిటీ.
- **హెర్మాన్ స్టెంగర్ స్కాలర్‌షిప్ :** నాన్ అకడమిక్స్ ప్రొఫెషన్స్‌లోని అప్రెంటీసెస్, యంగ్ ప్రొఫెషనల్స్ అభ్యర్థులకు ఇస్తారు.
- **కర్ట్ హన్సెన్ స్కాలర్‌షిప్ :** బయాలజీ, కెమిస్ట్రీ విభాగాల్లోని స్టూడెంట్ టీచర్స్‌కు మాస్టర్స్ డిగ్రీ స్థాయి వరకు వీటిని అందిస్తారు.

ఈ) **మెరీ స్కాల్డొవ్‌స్కా-కురీ అక్షన్స్:** వివిధ విభాగాల్లోని రీసెర్చర్స్‌కు మెరీ స్కాల్డొవ్‌స్కా-కురీ అక్షన్స్ (ఎంఎస్‌సీఏ) నాలుగు రకాల స్కాలర్‌షిప్స్‌ను ఇస్తోంది. ఇవి వివిధ సంస్థలు, విశ్వవిద్యాలయాల్లోని పరిశోధకులను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతున్నాయి. అవి..

- **రీసెర్చ్ నెట్‌వర్క్స్(ఐటీఎన్):** వినూత్న ఆవిష్కరణ సంస్థలకు ఇది తోడ్పాటునిస్తుంది. దీనిని యురోపియన్ పార్టనర్‌షిప్స్ ఆఫ్ యూనివర్సిటీస్, నాన్-అకడమిక్ ఆర్గనైజేషన్స్, రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. డాక్టోరల్ కోర్సు ఉన్నా, లేకున్నా.. నాన్ -అకడమిక్ విభాగంలోని పరిశోధన స్కిల్స్‌ను ప్రోత్సహించే ఉద్దేశంలో మంజూరు చేస్తున్నారు.
- **ఇండివిడ్యువల్ ఫెలోషిప్స్ (ఐఎఫ్):** యూరోపియన్ యూనియన్ దేశాల్లోని అనుభవజ్ఞులైన పరిశోధకులకు ఈ స్కాలర్‌షిప్స్‌ను అందిస్తారు. ఇందులో రెండేళ్లకు సరిపడా జీతం, భత్యం, పరిశోధనల వ్యయం ఇస్తారు.
- **రీసెర్చ్ అండ్ ఇన్నొవేషన్ స్టాఫ్ ఎక్ఛేంజెస్(ఆర్ఐఎస్ఈ):** ఇది అంతర్జాతీయ, ఇంటర్ సెక్టారల్ కోఆపరేషన్‌కు ఉద్దేశించింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి నుంచి మేనేజ్‌మెంట్ స్థాయి వరకు అన్ని దశల్లోనూ విద్యార్థులకు కావల్సిన స్కాలర్‌షిప్స్ ఇస్తుంది. అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ స్టాఫ్ కూడా దీని ద్వారా లబ్ధి పొందొచ్చు.
- **కోఫండ్ పోగ్రామ్స్:** జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధనలకు, కెరీర్ అభివృద్ధికి కావాల్సిన నిధులను అందిస్తుంది.

ఎఫ్) **డీకేఎఫ్‌జడ్ పోస్ట్‌డాక్ ప్రోగ్రామ్:** హెడిల్‌బర్గ్‌లోని ప్రఖ్యాత బయో మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అయిన జర్మన్ కేన్సర్ రీసెర్చ్ సెంటర్ (డీకేఎఫ్‌జడ్)లో పరిశోధన విద్య అభ్యసించే వారికి ఈ స్కాలర్‌షిప్స్ ఇస్తారు. ఏటా 500 మందికి పైగా వీటిని అందజేస్తారు. సెల్ బయాలజీ అండ్ ట్యూమర్ బయాలజీ, ఫంక్షనల్ అండ్ స్ట్రక్చరల్ జెనోమిక్స్, కేన్సర్ రిస్క్ ఫ్యాక్టర్స్ అండ్ ప్రివెన్షన్, ట్యూమర్ ఇమ్యునాలజీ, ఇమేజింగ్ అండ్ రేడియో ఆంకాలజీ, ఇన్‌ఫెక్షన్, ఇన్‌ఫ్లెమేషన్ అండ్ కేన్సర్, ట్రాన్స్‌లేషనల్ కేన్సర్ రీసెర్చ్ విభాగాలోని పీహెచ్‌డీ పరిశోధకులకు వీటిని ఇస్తారు.

జి) **డ్యుట్చెలాండ్ స్టైపెండియం:** ఆదాయం, జాతీయతకు సంబంధం లేకుండా మెరిట్ ఆధారంగా వీటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో అందిస్తారు. ఇందులో స్కాలర్‌షిప్ మొత్తం 300 యూరోలు. ప్రైవేట్ భాగస్వామ్యం కింద 150 యూరోలు ఉంటుంది.

3 యూనివర్సిటీ స్కాలర్‌షిప్స్


వీటిని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు అందిస్తాయి. ఇందులో ముఖ్యమైనవి...

ఎ) **బ్రెమెన్ ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ సోషియల్ సైన్సెస్(బీఐజీఎస్ఎస్ఎస్) :** యూనివర్సిటీ ఆఫ్ బ్రెమెన్, జాకబ్స్ యూనివర్శిటీ ఇతర పరిశోధన విద్యా సంస్థలతో కలసి బీఐజీఎస్ఎస్ఎస్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ కింద ఈ స్కాలర్‌షిప్స్ అందిస్తున్నాయి. బీఐజీఎస్ఎస్ఎస్ నెట్‌వర్క్‌లోని ఇతర విద్యాసంస్థలు బొస్పరస్ యూనివర్శిటీ, ఈయూఐ ఫ్లోరెన్స్, ఎల్ఎస్ఈ, యూనివర్సిటీ ఆఫ్ మిలాన్, ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా, చాపెల్ హిల్, యేల్ యూనివర్సిటీ, యోన్సెయ్ యూనివర్సిటీ.



బి) **ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్ డాక్టోరల్ ట్యూషన్ వీవర్స్:** డాక్టోరల్ స్టూడెంట్స్ కోసం పది ట్యూషన్ ఫీజు మినహాయింపు స్కాలర్‌షిప్స్‌ను ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్ అందిస్తుంది. ఈ స్కాలర్‌షిప్ ట్యూషన్ ఫీజుతో పాటు ట్రావెల్ అలవెన్సులకు ప్రతి నెలా స్టైపెండ్ అందిస్తుంది.

సి) **ఫ్రైస్ కోఫండ్ ఫెలోషిప్ ప్రోగ్రామ్స్(ఎఫ్‌సీఎఫ్‌పీ) ఫర్ ఇంటర్నేషనల్ రీసెర్చర్స్:** ఫ్రియెబర్గ్ యూవర్సిటీ, లీగ్ ఆఫ్ యూరోపియన్ రీసెర్చ్ యూనివర్సిటీస్ (ఎల్ఈఆర్‌యు) మంజూరు చేస్తాయి. ఫ్రియబర్గ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ (ఎఫ్ఆర్ఐఏఎస్)లో 3-12 నెలల పరిశోధనాత్మక విద్య అభ్యసించే 25 మందికి ఈ ఫెలోషిప్స్ అందుబాటులో ఉంటాయి. దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 10, 2017.



డి) **హెచ్‌హెచ్‌ఎల్ ఇంటర్నేషనల్ ఎంఎస్సీ స్కాలర్‌షిప్ ఫర్ ఎఫెక్టివ్ అండ్ రెస్పాన్సిబుల్ లీడర్‌షిప్:** హెచ్‌హెచ్‌ఎల్ లీప్జిగ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.. మాస్టర్స్, ఎంబీఏ, డాక్టోరల్ ప్రోగ్రామ్స్ విభాగాల్లోని వారికి ఈ ఫెలోషిప్స్ అందిస్తుంది. ఇందులోనే కోఫీ అన్నన్ బిజినెస్ స్కూల్ ఫౌండేషన్ (కేఏబీఎస్ఎఫ్), హెచ్‌హెచ్‌ఎల్ స్కాలర్‌షిప్ ఫర్ ఎఫెక్టివ్ అండ్ రెస్పాన్సిబుల్ లీడర్‌షిప్, ఫ్యూచర్ ఎంటర్‌ప్రెన్యూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్, హెచ్‌హెచ్‌ఎల్ ఏసియా-పసిఫిక్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ వంటివి ఉన్నాయి. పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

ఈ) **హమ్‌బోల్ట్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఫెలోషిప్స్:** బెర్లిన్‌లోని హమ్‌బోల్ట్ యూనివర్సిటీ ఏటా 10-15 మంది సీనియర్ పరిశోధకులు, పోస్ట్ డాక్టోరల్ అభ్యర్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఇస్తుంది. హ్యూమానిటీస్ అండ్ సోషియల్ సైన్సెస్‌లోని చరిత్ర, ఆంత్రోపాలజీ, లా, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, ఏరియా స్టడీస్ విభాగాల అభ్యర్థులు అర్హులు. దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబర్ 10, 2017.

ఎఫ్) **ఇంటర్నేషనల్ డాక్టోరల్ పొజిషన్స్ ఎట్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఈస్ట్ అండ్ సౌతీస్ట్ యూరోపియన్ స్టడీస్:** లుడ్విగ్ మాక్సిమిలన్ యూనివర్సిటీ (మ్యునిచ్), యూనివర్సిటీ ఆఫ్ రిజెన్స్‌బర్గ్, గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఈస్ట్ అండ్ సౌతీస్ట్ యూరోపియన్ సంయుక్తంగా ఈ ప్రోగ్రామ్‌ను అందిస్తున్నాయి. మూడు విభాగాల్లో అసిస్టెంట్, పీహెచ్‌డీ స్కాలర్‌షిప్స్ ఆఫర్ చేస్తున్నాయి. అవి.. ఒరిజిన్స్ అండ్ ఫామ్స్ ఆఫ్ సోషియల్ అండ్ పొలిటికల్ ఛేంజ్; కల్చరల్ సిస్టమ్స్; ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మైగ్రేషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నాలెడ్జ్. రీసెర్చ్ అసిస్టెంట్ పొజిషన్స్‌కు జర్మనీ పబ్లిక్ సర్వీస్ శాలరీ స్కేల్ గ్రేడ్ ఈ-3 (65శాతం) ప్రకారం వేతనం అందిస్తారు. పీహెచ్‌డీ స్కాలర్స్‌కు నెలవారీ స్టైపెండ్ ఇస్తారు. ప్రయాణ ఖర్చులు, పిల్లల సంరక్షణ వ్యయం తదితరాలను భరిస్తారు.

జి) **యూనివర్సిటీ హాంబర్గ్ మెరిట్ స్కాలర్‌షిప్స్:** డిగ్రీ స్థాయిలో అసమాన ప్రతిభ చూపే అంతర్జాతీయ విద్యార్థులకు, డాక్టోరల్ విద్యార్థులకు యూనివర్సిటీ ఆఫ్ హాంబర్గ్ ఈ స్కాలర్‌షిప్స్ అందిస్తుంది. పీహెచ్‌డీ విద్యార్థులకు నెలవారీ స్టైపెండ్ 650-1,000 యూరోలు ఉంటుంది.

హెచ్) **ఏఐసీఈఎస్ స్కాలర్‌షిప్స్ ఆర్‌డబ్ల్యూటీహెచ్ ఆచెన్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్స్:** కంప్యూటేషనల్ ఇంజనీరింగ్ సైన్స్‌లో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు చేసే ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆచెన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ కంప్యూటేషనల్ ఇంజనీరింగ్ సైన్స్(ఏఐసీఈఎస్) ఈ స్కాలర్‌షిప్స్ అందిస్తోంది. నెలవారీ స్టైపెండ్ 2 వేల యూరోలు.

బులెటిన్ బోర్డ్

ఎయిర్‌ఫోర్స్‌లో 95 ఖాళీలు

న్యూఢిల్లీలోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రధాన కార్యాలయం 95 గ్రూప్ 'సి' సివిలియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన వెలువరించింది.

- **పోస్టుల పేరు- ఖాళీలు:** సూపరింటెండెంట్(స్టోర్)-55, స్టోర్ కీపర్-40
- **అర్హతలు:** సూపరింటెండెంట్(స్టోర్) పోస్టులకు డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత అనుసరించి ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత/డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత; స్టోర్ కీపర్ పోస్టులకు ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత. దీంతోపాటు అన్ని పోస్టులకూ ఏదైనా పబ్లిక్/ప్రైవేట్ సంస్థల్లో స్టోర్స్, అకౌంట్స్ విభాగంలో పనిచేసిన అనుభవం ఉండాలి.
- **వయో పరిమితి:** 18-25 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం :** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్/ ప్రాక్టికల్ టెస్ట్/ ఫిజికల్ టెస్ట్
- **దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్‌లో పేర్కొన్న విధంగా నిర్దేశిత విధానంలో దరఖాస్తు పత్రంలో వివరాలు నింపి దానికి సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జతచేసి కవరులో ఉంచి 'డైరెక్టర్ పీసీ(ఏహెచ్‌సీ), ఎయిర్ హెడ్‌క్వార్టర్, 'జె' బ్లాక్, న్యూఢిల్లీ-110106' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి. దరఖాస్తు చేసుకునే విభాగం పేరును కవరు మీద నిర్దేశిత విధానంలో తప్పనిసరిగా రాయాలి.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో నోటిఫికేషన్ వెలువడిన ముప్పై రోజుల్లోపు.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.indianairforce.nic.in

నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌క్యాస్టింగ్‌లో 29 ఖాళీలు

నోయిడాలోని నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌క్యాస్టింగ్(ఎన్‌సీఎంఆర్‌డబ్ల్యూఎఫ్).. 29 'సైంటిస్ట్' ఖాళీలను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల పేరు-ఖాళీలు:** సైంటిస్ట్ 'సి'-20 ; సైంటిస్ట్ 'డి'-9.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి 60శాతం మార్కులతో ఎంఎస్సీ/ఎంటెక్. దీంతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం. పోర్‌ట్రాన్/సి/పైథాన్/యునిక్స్/లినిక్స్‌లో నైపుణ్యం తదితరం.
- **వేతనం:** సైంటిస్ట్ 'సి' పోస్టులకు రూ.60,000; సైంటిస్ట్ 'డి' పోస్టులకు రూ.62,000.
- **వయోపరిమితి:** 2017 సెప్టెంబర్ 3 నాటికి సైంటిస్ట్ 'సి' పోస్టులకు 40 ఏళ్లు, సైంటిస్ట్ 'డి' పోస్టులకు 50 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులు పంపాల్సిన చిరునామా:** ది హెడ్, ఎన్‌సీఎంఆర్‌డబ్ల్యూఎఫ్, ఎ-50, సెక్టార్-62, నోయిడా-201309. దీంతోపాటు దరఖాస్తు సాఫ్ట్ కాపీని director@ncmrwf.gov.in మెయిల్ ఐడీకి మెయిల్ చేయాలి.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** సెప్టెంబర్ 3, 2017
- **వెబ్‌సైట్:** www.ncmrwf.gov.in

ఖతార్ పిలుస్తోంది

జాబ్స్ అబ్రాడ్



ఖతార్.. చమురు నిక్షేపాల నిలయం. అత్యాధునిక సదుపాయాల నెలవు. ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే వాతావరణం, ఉద్యోగ పరిస్థితులు మెరుగు. వేతనాలూ ఆకర్షణీయమే. అందుకే విదేశీ ఉద్యోగాల పరంగా భారతీయ యువతకు గల్ఫ్‌లో తొలి ప్రాధాన్యంగా నిలుస్తోంది. ఈ దేశంలో పర్మనెంట్ రెసిడెన్సీ (పీఆర్) ఇప్పటివరకు కష్టంగానే ఉండేది. కానీ.. ప్రభుత్వం తెచ్చిన కొత్త ఇమ్మిగ్రేషన్ విధానంతో పర్మనెంట్ రెసిడెన్సీ పొందడం సులువు కానుంది. ఆ విధానం గురించి తెలుసుకుందాం..!

పెళ్లి చేసుకుంటే.. పర్మనెంట్ రెసిడెన్సీ

ఖతార్ ప్రభుత్వ ప్రతిపాదిత నూతన ఇమ్మిగ్రేషన్ డ్రాఫ్ట్ బిల్లులో ప్రధానాంశం.. స్థానిక మహిళను వివాహం చేసుకున్న విదేశీ వ్యక్తులకు తక్షణమే పర్మనెంట్ రెసిడెన్సీ (శాశ్వత నివాస హోదా) కల్పించడం. ఈ వెసులుబాటు ఫలితంగా ఖతార్‌కు వచ్చే మ్యాన్ పవర్ పెరుగుతుందని భావిస్తున్నారు. తద్వారా తమ దేశంలో ప్రస్తుతం నెలకొన్న నైపుణ్య కొరత సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆదేశ ప్రభుత్వ వర్గాల అంచనా.

అత్యున్నత నైపుణ్యాలుంటే

అత్యున్నత నైపుణ్యాలున్న అభ్యర్థులకు ఖతార్‌లో కాలు పెట్టిన వెంటనే పర్మనెంట్ రెసిడెన్సీ హోదా ఇచ్చేలా డ్రాఫ్ట్ బిల్లులో ప్రతిపాదన చేశారు. ఆయా విభాగాల్లో పీజీ, పీహెచ్‌డీ చేసినవారికి.. పని అనుభవం ఉన్న ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తాజా డ్రాఫ్ట్ బిల్లు అంశాల ఆధారంగా పీఆర్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తుల అభ్యర్థిత్వాలను పరిశీలించడానికి ఖతార్ ప్రభుత్వ ఇమ్మిగ్రేషన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కమిటీని నియమించనుంది. ఈ కమిటీ దరఖాస్తుదారుల్లో అర్హుల జాబితా రూపొందించి వారికి పీఆర్ స్టేటస్‌తో కూడిన వీసా మంజూరు చేస్తుంది.

ప్రభుత్వ పథకాలకూ అర్హులు

వివాహం, లేదా అత్యున్నత నైపుణ్యాల ద్వారా పర్మనెంట్ రెసిడెన్సీ పొందిన అభ్యర్థులు ఖతార్ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలకు అర్హులవుతారు. ఉచిత విద్య, వైద్యం, సామాజిక భద్రత వంటి సదుపాయాలు పొందొచ్చు. స్థిరాస్తులు సైతం కొనుగోలు చేయొచ్చు. ఉద్యోగంతో పాటు ఆర్థిక స్థోమత ఉంటే స్థానికంగా ఏదైనా వ్యాపారంలో పెట్టుబడి పెట్టి భాగస్వాములు కావొచ్చు.

ఫిఫా అసంతృప్తి.. పొరుగు ఆంక్షలే కారణమా?

విదేశీ ఉద్యోగులకు అనుమతుల్లో ఇంత కాలం ఖతార్ ఆంక్షలు అమలు చేసింది. అలాంటిది ఒక్కసారిగా నిబంధనలు సరళం చేయడానికి ప్రధాన కారణం ఫిఫా-2022 ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుండటమే అనేది నిపుణుల అభిప్రాయం. ప్రపంచకప్ ఏర్పాట్లపై ఇటీవలే ఫిఫా కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. పనులు ఇంకా పూర్తి కాలేదని వ్యాఖ్యానించింది. దీనికి నిపుణులైన ఉద్యోగుల కొరితే.. కారణమని ఖతార్ ప్రభుత్వం అంచనాకు వచ్చింది. ఫలితంగానే కొత్తగా పీఆర్ నిబంధనల్లో వెసులుబాట్లు చేపట్టింది. ఇటీవల సౌదీ అరేబియా సహా నాలుగు అరబ్ దేశాలు.. ఖతార్‌పై ఆంక్షలు విధించాయి. ఇది కూడా మరో ముఖ్య కారణంగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

డిమాండింగ్ జాబ్స్

ఖతార్‌లో పీఆర్ నిబంధనలు సరళీకృతమైన నేపథ్యంలో అక్కడ జాబ్ మార్కెట్ పరంగా డిమాండ్ ఉన్న రంగాలు..

- హాస్పిటాలిటీ
- హెల్త్‌కేర్
- ఇంజనీరింగ్
- పెట్రోలియం
- కన్‌స్ట్రక్షన్
- ఎడ్యుకేషన్
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

భారత యువతకు అనుకూలం

అమెరికా, యూకే వంటి దేశాల్లో ఇమ్మిగ్రేషన్ నిబంధనలు రోజురోజుకీ కఠినం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖతార్ విధానాన్ని మన యువత అనుకూలంగా మలుచుకుంటే.. అయిదేళ్లపాటు భవిష్యత్తు పరంగా దిగులు లేకుండా సాగిపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఖతార్ ఫిఫా ఫుట్‌బాల్ పోటీల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది కాబట్టి ఇప్పుడు ఆ దేశంలో ఏదో ఒక ఉద్యోగంలో అడుగుపెడితే 2022 వరకు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

6 లక్షల మంది మనోళ్లే

వాస్తవానికి ఖతార్‌లో ఇప్పటికే భారతీయుల సంఖ్య లక్షల్లో ఉంది. విదేశీ మంత్రిత్వ వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం- 2016 చివరి నాటికి దాదాపు ఆరు లక్షల మంది పలు రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో దాదాపు 70 శాతం మంది ఐటీఐ, డిప్లొమా అర్హతలతో సెమీ-స్కిల్డ్ హోదాల్లోనే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఖతార్ అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం జాబ్ మార్కెట్‌లో హై-స్కిల్డ్ ప్రొఫెషనల్స్ కొరత 40 శాతం మేర పైనే ఉంది.

తొంబై శాతం విదేశీయులే

ఖతార్ జనాభా 24 లక్షలు. కేవలం భారత్ నుంచి వెళ్లినవారే కాక.. ఇక్కడి మొత్తం జనాభాలో దాదాపు 90 శాతం మంది విదేశీయులుండటం గమనార్హం. వీరిలో ఆగ్నేయాసియా దేశాల నుంచి వెళ్లిన వలస కార్మికులే అధికం. నిర్మాణ రంగంలో అసంఘటిత కార్మికులుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. ప్రస్తుత హై స్కిల్డ్ ప్రొఫెషనల్స్ అన్వేషణ మన దేశ యువతకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంజనీరింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీ, పీజీ పూర్తి చేసిన యువత చక్కటి అవకాశాలు అందుకోవచ్చు.

ఎంప్లాయర్ స్పాన్సర్‌షిప్

ఖతార్‌లో ఉద్యోగం సొంతం చేసుకోవాలంటే ముందుగా అక్కడి అవకాశాలను అన్వేషించాలి. ఒక ఉద్యోగం లభించిన తర్వాత ఆ ఎంప్లాయర్ ద్వారా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు స్పాన్సర్‌షిప్ లెటర్ అందించాలి. దీని ఆధారంగా అభ్యర్థులకు వీసా మంజూరు చేస్తారు.

సగటు వేతనాలు

ప్రస్తుతం ఖతార్‌లో డిమాండింగ్ జాబ్ సెక్టార్స్‌లో స్కిల్డ్ హోదాలో సగటు వేతనాలు..

విభాగం	వార్షిక వేతనం (ఖతారీ రియాల్స్‌లో)
ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్	37,240
బ్యాంకింగ్	38,230
ఐటీ	44,339
ఇంజనీరింగ్	90 వేల నుంచి 1.5 లక్షలు
కన్‌స్ట్రక్షన్	ఒక లక్ష నుంచి 3 లక్షలు

సాక్షి బిజినెస్

శుక్రవారం 18-8-2017

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
25 ▲	7 ▲
31,795	9,904

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు సూచీలు రాత్రి 11.30)

సూచీ		మార్పు
నాస్‌డాక్	6,260	▽ 85
డోజోన్స్	21,849	▽ 176
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,388	▽ 45
డాక్స్	12,203	▽ 60
షాంఘై	3,269	▲ 22
నికాయ్	19,703	▽ 27

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	58.37	67.68
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	75.32	87.35
€	యూరో	ఎస్‌బీఐ	68.74	79.73
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	53.11	61.60
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	46.31	53.59
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	42.82	50.72
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.52	18.40
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.89	18.57
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.79	11.04

'నోకియా-8' వచ్చేస్తోంది..

ధర సుమారు రూ.45,000



హెల్సింకి/న్యూఢిల్లీ: నోకియా ప్రియుల ఎదురుచూపులు తీరాయి. నోకియా తొలి హైఎండ్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వచ్చేస్తోంది. హెచ్‌ఎండీ గ్లోబల్ తాజాగా 'నోకియా-8' స్మార్ట్‌ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. దీని ధర దాదాపుగా రూ.45,000గా (599 యూరోలు) ఉంది. ఇవి వచ్చే నెలలో అందుబాటులోకి రానున్నవి. అయితే ఈ స్మార్ట్‌ఫోన్లను కంపెనీ ఎప్పుడు భారతీయ మార్కెట్‌లో ఆవిష్కరిస్తుందో ప్రకటించలేదు. ఇక ఇందులో క్విక్ చార్జ్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 835 ప్రాసెసర్, 3,090 ఎంఏహెచ్ బ్యాటరీ, వైర్‌లెస్ హెడ్‌సెట్, 4 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ మెమరీ, 5.3 అంగుళాల ఐపీఎస్ ఎల్‌సీడీ క్యూహెచ్‌డీ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్, 13 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 13 ఎంపీ డ్యూయెల్ రియర్ కెమెరాలు, ఆండ్రాయిడ్ 7.1.1 ఓఎస్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని కంపెనీ వివరించింది.

డ్యూయెల్ సైట్ మోడ్: నోకియా-8లో డ్యూయెల్ సైట్ మోడ్ అనే ఫీచర్ ఉంది. ఇక్కడ ఫ్రంట్, రియర్ కెమెరాలను రెండింటినీ ఒకేసారి ఉపయోగించొచ్చు. అది ఫోటోలకైనా, వీడియోలకైనా. ఫ్రంట్, రియర్ కెమెరాలను ఒకే సమయంలో వాడేటప్పుడు స్క్రీన్ స్ప్లిట్ అవుతుంది. డ్యూయెల్ సైట్ మోడ్ ఫీచర్‌తో వస్తోన్న తొలి అంతర్జాతీయ స్మార్ట్‌ఫోన్ ఇదే. జీస్ ఆప్టిక్స్ కెమెరాలతో 4కే వీడియోలను తీసుకోవచ్చు.

బీఎస్‌ఎన్‌ఎల్ మొబైల్ వాలెట్



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ 'బీఎస్‌ఎన్‌ఎల్' తాజాగా సబ్‌స్క్రైబర్ల కోసం మొబైల్ వాలెట్‌ను ఆవిష్కరించింది. దీన్ని మొబిక్విక్ అభివృద్ధి చేసింది. వాలెట్ సాయంతో ఆన్‌లైన్ రీచార్జ్ చేసుకోవచ్చని, బిల్లులు చెల్లించొచ్చని, బస్సు/ట్రైన్ టికెట్లను బుక్ చేసుకోవచ్చని, దైనందిన కొనుగోళ్లు, షాపింగ్ చేయవచ్చని బీఎస్‌ఎన్‌ఎల్ తెలిపింది. టెలికం మంత్రి మనోజ్ సిన్హా ఈ డిజిటల్ వాలెట్‌ను ఆవిష్కరించారు.

ఇన్ఫీ బైబ్యాక్ రెడీ..!

19న బోర్డు సమావేశంలో నిర్ణయం...

- రూ.13,000 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసే అవకాశం
- కంపెనీ చరిత్రలో తొలి బైబ్యాక్...
- భారీగా ఉన్న నగదు నిల్వలను వాటాదారులకు పంచడమే లక్ష్యం
- తాజా ప్రకటనతో 5 శాతం దూసుకెళ్లిన షేరు



బెంగళూరు: దేశంలో రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్.. షేర్ల బైబ్యాక్‌కు రంగం సిద్ధమైంది. వాటాదారుల నుంచి షేర్లను తిరిగి కొనుగోలు చేసే(బైబ్యాక్) ప్రతిపాదనపై ఈ నెల 19న(శనివారం)బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఎంతమొత్తంలో బైబ్యాక్ ఉంటుందనేది ఇన్ఫీ వెల్లడించనప్పటికీ.. సుమారు రూ.13,000 కోట్లుగా ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. కంపెనీ వద్దనున్న భారీ నగదు నిల్వలను వాటాదారులకు పంచాలంటూ కొంతమంది ప్రమోటర్లు, ఇతర మాజీ ఎగ్జిక్యూటివ్‌లు చాన్నాళ్లుగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ లేదా షేర్ల బైబ్యాక్ లేదా రెండింటి రూపంలో వాటాదారులకు దాదాపు రూ.13,000 కోట్లను చెల్లించనున్నట్లు ఇన్ఫోసిస్ ఏప్రిల్‌లోనే ప్రకటించింది. కాగా, 36 ఏళ్ల ఇన్ఫోసిస్ చరిత్రలో ఇదే తొలి షేర్ల బైబ్యాక్ కానుండటం గమనార్హం.

షేరు రయ్...

బైబ్యాక్ ప్రకటన వెలువడటంతో ఇన్ఫోసిస్ షేరు దూసుకుపోయింది. గురువారం బీఎస్‌ఈలో దాదాపు 5 శాతంపైగానే ఎగబాకి రూ.1,026ను తాకింది. చివరకు 4.5 శాతం లాభంతో రూ.1,021 వద్ద ముగిసింది. ఒక్కరోజులోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.10,190 కోట్లు దూసుకెళ్లి రూ.2,34,555 కోట్లకు చేరింది.

ఇతర దిగ్గజాల బాటలోనే...

దేశీ సాఫ్ట్‌వేర్ అగ్రగామి టీసీఎస్ మొదలు... విప్రో, హెచ్‌సీఎల్ టెక్, కాగ్నిజెంట్, మైండ్‌ట్రీ ఇతరత్రా పలు ఐటీ కంపెనీలు ఇటీవల వరుసపెట్టి షేర్ల బైబ్యాక్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. టీసీఎస్ రూ.16,000 కోట్ల షేర్లను బైబ్యాక్ చేయగా... కాగ్నిజెంట్ 3.4 బిలియన్ డాలర్ల బైబ్యాక్‌ను చేపట్టింది. ఈ వరుస బైబ్యాక్‌ల ఒత్తిడితో ఇన్ఫోసిస్ కూడా ఎట్టకేలకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ ఏడాది జూన్ చివరినాటికి ఇన్ఫోసిస్ వద్ద 6 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ.39,000 కోట్లు) నగదు నిల్వలు ఉన్నాయి. జూన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశం(ఏజీఎం)లోనే రూ.13,000 కోట్ల నగదు నిల్వల కేటాయింపు ప్రణాళికలపై కసరత్తు చేస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. కాగా, బైబ్యాక్‌కు తమ బోర్డు ఆమోదం తెలిపితే... అమెరికాలో కూడా ఏడీఆర్ ల బైబ్యాక్ కోసం యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని ఇన్ఫోసిస్ పేర్కొంది. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాతే బైబ్యాక్ చేపట్టేందుకు వీలవుతుందని తెలిపింది.

వెంటాడుతున్న అనిశ్చితి...: మార్కెట్ పరిస్థితులు సరిగ్గా లేనప్పుడు షేరు ధరకు పునరుత్తేజం కల్పించడం కోసం, అదేవిధంగా మిగులు నగదును వాటాదారులకు పంచడం కోసం కంపెనీలు ఈ షేర్ల బైబ్యాక్‌ను ప్రకటిస్తూ ఉంటాయి. మార్కెట్‌లో ప్రస్తుత ధరతో పోలిస్తే భారీగానే ప్రీమియం రేటును ఆఫర్ చేస్తుంటాయి. వాటాదారుల నుంచి షేర్లను వెనక్కి తీసుకోవడంతో షేర్ల సంఖ్య తగ్గి ఒక్కో షేరుపై రాబడి(ఈపీఎస్) మెరుగుపడేందుకు దోహదం చేస్తుంది. అమెరికా సహా పలు దేశాలు ఇటీవల వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఐటీకి డిమాండ్ మందగిండచంతో దేశీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. లాభాలను నిలబెట్టుకోవడం కోసం ఉద్యోగాల కోతలకు కూడా వెనుకాడటం లేదు. ఈ మందగమన పరిస్థితులు కూడా ఐటీ సంస్థల వరుస బైబ్యాక్‌లకు ఒక కారణంగా పరిశీలకులు పేర్కొంటున్నారు.

ప్రమోటర్ల ఒత్తిడితో...

ఎన్‌ఆర్ నారాయణ మూర్తి సహా కొందరు ప్రమోటర్లు కొంతకాలంగా ఇన్ఫోసిస్ యాజమాన్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రధానంగా కంపెనీ సీఈఓ విశాల్ సిక్కాతో పాటు ఇతరత్రా కొందరు టాప్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన ప్యాకేజీలను భారీగా పెంచడం, కంపెనీని వీడిపోయిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు భారీమొత్తంలో వీడ్కోలు ప్యాకేజీలను ఇవ్వడాన్ని ప్రమోటర్లు తీవ్రంగా తప్పుబట్టారు. కంపెనీలో కార్పొరేట్ గవర్నెన్స్ సరిగ్గా లేదంటూ ఆరోపణలు కూడా గుప్పించారు. మరోపక్క, మోహన్‌దాస్ పాయ్ వంటి ఇతర మాజీ ఎగ్జిక్యూటివ్‌లు కూడా యాజమాన్య నిర్ణయాలపై నిరసన గళం వినిపిస్తున్నారు. భారీగా ఉన్న నగదు నిల్వలను ఇష్టానుసారం ఖర్చుచేయకుండా వాటాదారులకు పంచాలని, బైబ్యాక్‌ను ఆఫర్ చేయాలనేది వారి దీర్ఘకాల డిమాండ్. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్ బైబ్యాక్ ప్రక్రియకు తెరతీసింది. 2014లో తాను ఇన్ఫీ చైర్మన్ పదవినుంచి వైదొలగడం పట్ల ఇప్పుడు చింతిస్తున్నానని.. కొనసాగాలంటూ తన సహచరులు(కో-ఫౌండర్స్) ఇచ్చిన సూచనలను వినిఉండాల్సిందంటూ మూర్తి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కంపెనీలో మళ్లీ ఏదైనా బాధ్యతలను చేపట్టాలని నారాయణమూర్తి భావిస్తే.. పరిశీలించేందుకు తాము సిద్ధమేనంటూ ఇటీవల ఇన్ఫీ సహ-చైర్మన్ రవి వెంకటేశన్ పేర్కొన్నట్లుగా వార్తలు వచ్చాయి.

మారుతీ 'సియాజ్'లో స్పోర్టీ వెర్షన్

ప్రారంభ ధర రూ.9.39 లక్షలు



న్యూఢిల్లీ: దిగ్గజ వాహన తయారీ కంపెనీ 'మారుతీ సుజుకీ ఇండియా' తాజాగా తన ప్రముఖ మిడ్‌సైజ్డ్ సెడాన్ 'సియాజ్'లో స్పోర్టీ వెర్షన్ 'సియాజ్ ఎస్'ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. పెట్రోల్ వేరియంట్ ధర రూ.9.39 లక్షలుగా, డీజిల్ వేరియంట్ ధర రూ.11.55 లక్షలుగా ఉంది. ధరలన్నీ ఎక్స్‌షోరూమ్ ఢిల్లీవి. 'సియాజ్ ఎస్' ఆవిష్కరణ వల్ల మార్కెట్‌లో సియాజ్ స్థానం మరింత బలోపేతమౌతుందని మారుతీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) ఆర్‌ఎస్ కల్సి ధీమా వ్యక్తంచేశారు.

మార్కెట్‌లోకి ఆడి కొత్త ఎడిషన్స్



న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ 'ఆడి' తాజాగా తన ప్రముఖ ఎస్‌యూవీ 'క్యూ7', సెడాన్ 'ఏ6'లలో 'డిజైన్ ఎడిషన్స్'ను భారత మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. వీటి ధరలు వరుసగా రూ.81.99 లక్షలు, రూ.56.78 లక్షలుగా ఉన్నాయి. ధరలన్నీ ఎక్స్‌షోరూమ్ ఇండియావి. క్యూ7 డిజైన్ ఎడిషన్‌లో 249 హార్స్‌పవర్ (హెచ్‌పీ)తో కూడిన 3 లీటర్ డీజిల్ ఇంజిన్‌ను అమర్చినట్లు కంపెనీ తెలిపింది. ఇది 0-100 కిలోమీటర్ల వేగాన్ని 7.1 సెకన్లలో అందుకుంటుందని, దీని గరిష్ఠ వేగం గంటకు 234 కిలోమీటర్లని వివరించింది. ఇక ఏ6 డిజైన్ ఎడిషన్‌లో 190 హెచ్‌పీతో కూడిన 2 లీటర్ డీజిల్ ఇంజిన్‌ను అమర్చినట్లు కంపెనీ తెలిపింది. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా కొత్త ఎడిషన్లను ఆవిష్కరించినట్లు ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారి తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ 'శుభ్ ఆరంభ్'

అందుబాటులోకి కొత్త గృహ రుణ పథకం ● కొన్ని ఈఎంఐల మాఫీ ప్రయోజనం



ముంబై: ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్ కొత్తగా 'శుభ్ ఆరంభ్' పేరిట మరో గృహ రుణ పథకాన్ని ప్రవేశపెట్టింది. రుణ చెల్లింపు వ్యవధిలో కొన్ని నెలవారీ వాయిదా చెల్లింపులకు (ఈఎంఐ) మినహాయింపు లభించేలా ఈ పథకాన్ని తీర్చిదిద్దారు. నాలుగు, ఎనిమిది, పన్నెండు సంవత్సరాల చివర్లో నాలుగు ఈఎంఐలను బ్యాంక్ మాఫీ చేస్తుంది. ఇలా 20 ఏళ్ల వ్యవధికి రుణం తీసుకున్నవారికి మొత్తం మీద 12 ఈఎంఐల మేర మాఫీ లభిస్తుంది. సుమారు రూ. 30 లక్షల రుణంపై మొత్తం మీద రూ. 3.09 లక్షల మేర ఆదా అవుతుందని బ్యాంక్ తెలిపింది. రూ. 30 లక్షల దాకా గృహ రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని, రుణ చెల్లింపు వ్యవధి తగ్గింపు రూపంలో ఈ ప్రయోజనం అందిస్తామని వివరించింది. ఆసాంతం వడ్డీ రేటు స్థిరంగా 8.35 శాతంగానే కొనసాగుతుందని పేర్కొంది. ఒకవేళ ఏ ఒక్క ఈఎంఐని చెల్లించకపోయినా.. వారికి ఈ పథకం ప్రయోజనాలు లభించవు.

సేవింగ్స్ వడ్డీరేట్లకు మరో రెండు బ్యాంకుల కోత

పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొదుపు ఖాతాలపై అరశాతం కట్



న్యూఢిల్లీ: దిగ్గజ ఎస్‌బీఐ తదితర బ్యాంకుల బాటలోనే తాజాగా పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొదుపు ఖాతాల డిపాజిట్లపై వడ్డీ రేట్లను అరశాతం తగ్గించాయి. రూ. 50 లక్షల దాకా బ్యాలెన్స్ ఉండే పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 3.50 శాతం తగ్గిస్తున్నట్లు పీఎన్‌బీ తెలిపింది. అలాగే వివిధ మెచ్యూరిటీలకు సంబంధించి రూ. 1 కోటి దాకా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేటును 15-40 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్లు వివరించింది. అటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం రూ. 50 లక్షల లోపు బ్యాలెన్స్ ఉన్న పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గిస్తున్నట్లు, రూ. 50 లక్షల పైగా బ్యాలెన్స్ ఉన్న ఖాతాలపై యథాప్రకారం 4 శాతం వడ్డీ రేటు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. రెండు బ్యాంకులు సవరించిన వడ్డీ రేట్లు ఆగస్టు 19 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నింటికన్నా ముందుగా పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్ల తగ్గింపునకు ఎస్‌బీఐ శ్రీకారం చుట్టింది. అర శాతం తగ్గించి 3.5 శాతానికి పరిమితం చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత యాక్సిస్ బ్యాంక్, బీఓబీ కూడా రూ. 50 లక్షల్లోపు ఖాతాలపై ఇదే బాటలో 3.5% వడ్డీ రేటు ఖరారు చేశాయి.

పుత్తడి పరుగు

ఢిల్లీలో రూ. 30,000 దాటిన ధర



న్యూయార్క్/ముంబై: అమెరికా సెంట్రల్ బ్యాంక్- ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది ఇక ఫండ్ రేటును (ప్రస్తుత శ్రేణి 1-1.25 శాతం) పెంచే అవకాశం లేదన్న అంచనాలు బంగారానికి బలాన్ని ఇస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా కమోడిటీ ఎక్స్ఛేంజ్-నైమెక్స్‌లో ఔన్స్ (31.1గ్రా) ధర గురువారం ఒక దశలో బుధవారం ముగింపుతో పోల్చితే 12 డాలర్లు పెరిగి 1,295 డాలర్లకు చేరింది. గురువారం న్యూఢిల్లీ మార్కెట్లో పుత్తడి తిరిగి రూ. 30,000 స్థాయిని అధిగమించింది. 99.9 స్వచ్ఛతగల 10 గ్రాముల బంగారం ధర ఢిల్లీలో రూ. 30,050 వద్ద ముగిసింది. ముంబై స్పాట్ మార్కెట్‌లో 99.9 స్వచ్ఛత 10 గ్రాముల పసిడి ధర రూ.305 పెరిగి రూ.29,110కి ఎగసింది. 99.5 స్వచ్ఛత ధర కూడా అంతే ఎగసి రూ.28,960కి చేరింది. వెండి కేజీ ధర రూ.745 పెరిగి రూ. 39,000కి ఎగసింది. కడపటి సమాచారం మేరకు ఫ్యూచర్స్ మార్కెట్-మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో చురుగ్గా ట్రేడవుతున్న పసిడి కాంట్రాక్ట్ ధర రూ.200 లాభంతో రూ.29,150 వద్ద ట్రేడవుతోంది. వెండి రూ.250 లాభంతో రూ.39,100 వద్ద ట్రేడవుతోంది.

మిస్త్రీ కంపెనీలకు పూర్తిగా 'టాటా'



న్యూఢిల్లీ: మాజీ చైర్మన్ సైరస్ మిస్త్రీకి చెందిన షాపూర్‌జీ పల్లోంజీ (ఎస్‌పీ) గ్రూప్‌తో వ్యాపార లావాదేవీలు పూర్తిగా తెగదెంపులు చేసుకోవడంపై టాటా గ్రూప్ దృష్టి పెట్టింది. టాటా గ్రూప్ ప్రమోటింగ్ సంస్థ టాటా సన్స్ ఈ మేరకు.. తమ గ్రూప్ సంస్థలకు ఈ నెల ప్రారంభంలో ఆదేశాలు ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు టాటా సన్స్ చైర్మన్‌గా మిస్త్రీ ఉన్న రోజుల్లోనే టాటా కంపెనీల నుంచి తమకొచ్చే ఇంజనీరింగ్, నిర్మాణ కాంట్రాక్టులు సున్నా స్థాయికి పడిపోయాయని, ఒక వేళ ఒకటీ అరా ఉన్నా అవి పెద్దగా ప్రాధాన్యం లేనివేనని షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ పేర్కొంది. 2013 నవంబర్‌లో టాటా సన్స్‌కి చైర్మన్‌గా ఉన్నప్పుడే తన పదవీ కాలంలో ఎస్‌పీ గ్రూప్‌నకు కొత్తగా ఎటువంటి ఇంజనీరింగ్, నిర్మాణ కాంట్రాక్టులు ఇవ్వరాదంటూ మిస్త్రీ స్వయంగా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించింది. ఈ నేపథ్యంలోనే టాటా గ్రూప్ నుంచి 2012-13లో రూ. 1,125 కోట్లుగా ఉన్న ఆర్డర్ల పరిమాణం 2015-16 నాటికల్లా సున్నా స్థాయికి తగ్గిపోయాయని ఎస్‌పీ గ్రూప్ ఒక ప్రకటనలో పేర్కొంది. మిస్త్రీకి ఉద్వాసన పలికిన అనంతరం రెండు గ్రూప్‌ల మధ్య మొదలైన వైరానికి ఇది కొనసాగింపుగా పరిశీలకులు అభిప్రాయపడ్డారు. 18.4 శాతం వాటాలతో టాటా సన్స్‌లో ఎస్‌పీ గ్రూప్ అతి పెద్ద వాటాదారుగా ఉంది.

రేమండ్ చేతికి కామసూత్ర బ్రాండ్

- భాగస్వామ్య సంస్థ నుంచి 50% వాటాల కొనుగోలు
- రూ. 19.30 కోట్ల డీల్



న్యూఢిల్లీ: టెక్స్‌టైల్ దిగ్గజం రేమండ్ తాజాగా కామసూత్ర బ్రాండ్‌ను పూర్తి స్థాయిలో దక్కించుకుంది. ఈ బ్రాండ్ కింద కండోమ్‌లు, డియోడరెంట్లు విక్రయించే జాయింట్ వెంచర్ జేకే అన్సెల్‌లో భాగస్వామ్య సంస్థ అన్సెల్‌కి ఉన్న 50% వాటాలను కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ రూ. 19.30 కోట్లు. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు తయారు చేసే జేకే అన్సెల్ ఇకపై జేకే ఇన్వెస్టో ట్రేడ్ (జేకేఐటీ)కి అనుబంధ సంస్థగా మారుతుందని రేమండ్ గ్రూప్ పేర్కొంది. డీల్‌లో భాగంగా జేకే అన్సెల్.. తమ సర్జికల్ గ్లవ్స్ వ్యాపారాన్ని అన్సెల్ గ్రూప్‌లో భాగమైన పసిఫిక్ డన్‌లప్ హోల్డింగ్స్‌కి విక్రయిస్తుంది. ఈ ఒప్పంద విలువ రూ. 11.30 కోట్లు. కామసూత్ర బ్రాండ్ యాజమాన్య హక్కులు పూర్తిగా సొంతం చేసుకోవడం ద్వారా తమ ఎఫ్‌ఎంసీజీ విభాగం మరింత పటిష్టం కాగలదని రేమండ్ సీఎండీ గౌతమ్ సింఘానియా చెప్పారు. అనుబంధ సంస్థ జేకే హెలెన్ కర్టిస్ ద్వారా రేమండ్ గ్రూప్ 1964లో ఎఫ్‌ఎంసీజీ లో ప్రవేశించింది. పార్క్ అవెన్యూ బ్రాండ్ కింద పలు ఉత్పత్తులు విక్రయిస్తోంది.

పవన విద్యుత్‌కు ఎదురుగాలి



అమ్మకానికి 3,000 మెగావాట్ల ప్రాజెక్టులు

పన్ను రాయితీలు ఎత్తివేత ● తగ్గిపోతున్న యూనిట్ విద్యుత్ రేటు.. రూ.3.46కు చేరిక

రాష్ట్రాల నుంచి అందని మద్దతు ● వదిలించుకునే పనిలో పడ్డ యాజమాన్యాలు

న్యూఢిల్లీ: గాలితో నడిచే కాలుష్య రహితమైన, పర్యావరణహితమైన పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఇప్పుడు ఎదురుగాలి వీస్తోంది. దీనికి తట్టుకోలేక పవన విద్యుత్ ప్రాజెక్టులపై భారీగా పెట్టుబడులు పెట్టిన కంపెనీలు విక్రయించి వచ్చినంత సొమ్మును జేబులో వేసుకునే పనిలో పడ్డాయి. మారిన పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు.... ఫలితంగా ఈ రంగానికి కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రస్తుతం ఏడు రాష్ట్రాల పరిధిలో 3,000 మెగావాట్ల సామర్థ్యంగల విండ్ పవర్ ప్రాజెక్టులు రూ.15,000 కోట్లకు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

కర్ణుడి చావుకు కోటి కారణాలన్నట్టు... పవన విద్యుత్ రంగం గడ్డు పరిస్థితులకూ పలు కారణాలున్నాయి. పన్ను ప్రయోజనాలు తగ్గిపోవడం, పోటీ బిడ్డింగ్ విధానంతో విద్యుత్ కొనుగోలు ధరలు (టారిఫ్) రోజురోజుకీ కనిష్ఠ స్థాయికి చేరుతుండటం, అదే సమయంలో రాష్ట్రాల నుంచి సంప్రదాయేతర విద్యుత్‌కు డిమాండ్ పెరగకపోవడం ఇవన్నీ పవన విద్యుత్ ప్రాజెక్టులకు సమస్యల్ని తెచ్చిపెడుతున్నాయి. దీంతో పరిస్థితులు మరింత దారుణంగా మారకముందే చాలా మంది పవన విద్యుత్ ప్రాజెక్టులను విక్రయించుకునే పనిలో పడ్డారు.

ప్రోత్సాహకాలకు చెల్లు

ప్రస్తుతం అమ్మకానికి వచ్చిన 3,000 మెగావాట్ల ప్రాజెక్టుల్లో ఎక్కువ శాతం ఇంధనేతర కంపెనీల చేతుల్లో ఉన్నవే. ప్రముఖ సిమెంట్ కంపెనీలు, స్టీల్ కంపెనీలు, విదేశీ కంపెనీలకు చెందిన భారతీయ విభాగాలు వీటిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులపై ఐటీ చట్టం కింద యాక్సిలరేటెడ్ డిప్రిసియేషన్ (ఏడీ) పన్ను ప్రయోజనం తగ్గిపోవడం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఎందుకంటే ఏడీ ప్రయోజనాన్ని గరిష్ఠంగా 40 శాతానికి పరిమితం చేస్తూ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ సందర్భంగా నిర్ణయాన్ని ప్రకటించింది. ఇది ఏప్రిల్ నుంచి అమల్లోకి కూడా వచ్చింది. ఇది అంతకుముందు వరకు 80 శాతంగా ఉండేది. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పన్ను ప్రయోజనాన్ని పూర్తిగా ఎత్తేయనున్నారు. మన దేశంలో ప్రస్తుతం 32,000 మెగావాట్ల సామర్థ్యంగల పవన విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో 70 శాతం ఏడీ పన్ను ప్రయోజనానికి సంబంధించినవే. మిగిలినవి ఉత్పత్తి ఆధారిత ప్రయోజనం (జీబీఐ) కింద నిర్మితమైనవి. తాజాగా అమ్మకానికి వచ్చిన ప్రాజెక్టుల్లో ఇవి కూడా ఉండటం గమనార్హం. జీబీఐ కింద ప్రతి యూనిట్ విద్యుత్‌పై 50 పైసలు ప్రభుత్వం నుంచి రాయితీగా వచ్చేది. దీన్ని కూడా ప్రభుత్వం ఎత్తేసింది.

రాష్ట్ర ప్రభుత్వాల విరుద్ధ వైఖరి..

ఈ పరిస్థితులపై ఆర్థా ఎనర్జీ రిసోర్సెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ అనిమేష్ దమానీ మాట్లాడుతూ... ''సంప్రదాయేతర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు కేంద్రం గట్టిగా ప్రయత్నిస్తోంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. అధిక పవన విద్యుత్‌కు అవకాశం ఉండే రోజుల్లో గ్రిడ్ అనుసంధానతను తగ్గించడం, మహారాష్ట్ర, రాజస్తాన్, తమిళనాడు రాష్ట్రాలు 18 నెలల వరకు చెల్లింపులను ఆలస్యం చేయడం వంటివి ఉదాహరణలు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతమున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ)ను సమీక్షించి, ఇటీవల వేలంలో పలికిన ధర మేరకు కొనుగోలు ధరను తగ్గించుకోవాలని చూస్తున్నాయి'' అని దమానీ వివరించారు. కర్ణాటక డిస్కమ్ ప్రస్తుతం అమల్లో ఉన్న పవన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలన్నింటినీ రద్దు చేసే యోచనలో ఉందని దమానీ తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో పవన విద్యుత్‌పై పెట్టుబడులు పెట్టిన వారు అవి భారంగా మారకముందే విక్రయించాలనుకుంటారని దమానీ అభిప్రాయపడ్డారు. పోటీ బిడ్డింగ్ విధానంవల్ల ఒక యూనిట్ పవన విద్యుత్ ధర ఈ ఏడాది ఫిబ్రవరిలో కనిష్ఠ స్థాయి 3.46కు దిగొచ్చింది. వాస్తవానికి అంతకుముందు వరకు ఈ రంగం 'ఫీడ్ ఇన్ టారిఫ్' పద్ధతి కింద ఉంది. ఈ విధానంలో ఉత్పత్తి వ్యయం ఆధారంగా ఒక్కో యూనిట్ కొనుగోలు ధర నిర్ణయం జరిగేది.

తమిళనాడులోనే అధికం...

జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ సైతం కొన్ని ప్రాజెక్టుల యాజమాన్యాలకు వేరే రూపంలో కష్టాలు తెచ్చిపెట్టింది. ఉదాహరణకు తమిళనాడు టెక్స్‌టైల్ పరిశ్రమ 1,000 మెగావాట్ల సామర్థ్యం గల పవన విద్యుత్ యూనిట్లను కలిగి ఉంది. జీఎస్టీ రేట్ల వల్ల తమిళనాడులో టెక్స్‌టైల్ రంగంపై గట్టి ప్రభావమే పడింది. దీంతో వీటిని విక్రయానికి పెట్టారు. ఇదే రాష్ట్రంలో మరో 700 మె.వా. సామర్థ్యం గల పవన విద్యుత్ యూనిట్లు సైతం అమ్మకానికి ఉన్నాయి. ఆ తర్వాత మహారాష్ట్రలో 400 మె.వా. ప్రాజెక్టులు, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 100 మె.వా. చొప్పున మొత్తం 300 మె.వా. సామర్థ్యంగల ప్రాజెక్టులు, రాజస్తాన్‌లో 300 మె.వా. సామర్థ్యం ఉన్నవి విక్రయానికి ఉన్నాయి.

నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	మిర్చి (వరంగల్, తేజ)	పసుపు (నిజామాబాద్, కొమ్ము)	ఉల్లి (కర్నూలు)	చక్కెర (చెన్నై)	బియ్యం (కరీంనగర్)	కందిపప్పు (చెన్నై)	సుబాబులు (కృష్ణా)	ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)
రూ.4,900 (కనిష్టం) రూ.5,360 (గరిష్టం)	రూ.2,000(కనిష్టం) రూ.4,700(గరిష్టం)	రూ.3,200 (కనిష్టం) రూ.7,871 (గరిష్టం) (11న ముగింపు)	రూ.260 (కనిష్టం) రూ.840 (గరిష్టం) (20న ముగింపు)	రూ.4,080	రూ.3,600 (హెచ్ఎంటీ)	రూ.7,800	రూ.4,400 (టన్నుకు)	రూ.6,781

సిగ్నా టీటీకేలో వాటా పెంచుకోనున్న సిగ్నా

హైదరాబాద్: సిగ్నా టీటీకే హెల్త్ ఇన్సూరెన్స్‌లో సిగ్నా తన వాటాను ప్రస్తుతమున్న 26 శాతం నుంచి 49 శాతానికి పెంచుకోనుంది. ఇందుకు సంబంధించి బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్డీఏ) వద్ద దరఖాస్తు చేసుకుంది. సిగ్నా టీటీకే హెల్త్ ఇన్సూరెన్స్ అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్, మనదేశానికి చెందిన టీటీకే గ్రూపు సంయుక్త సంస్థ.

పీటీసీ ఇండియా ఫైనాన్షియల్, ఐపీఎల్ ఒప్పందం



న్యూఢిల్లీ: పీటీసీ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (పీఎఫ్ఎస్), ఐఐఎఫ్‌సీఎల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (ఐపీఎల్) ఇటీవల ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దేశంలో మౌలిక సదుపాయాల రంగానికి అవసరమైన సలహా సేవలు, నిర్వహణ, రుణ సదుపాయం, ప్రాజెక్టు అభివృద్ధి సేవలు అందించేందుకు ఈ రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

స్వైప్ 5 అంగుళాల 4జీ స్మార్ట్‌ఫోన్ రూ.3,999



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మొబైల్స్ బ్రాండ్ స్వైప్ తాజాగా 5 అంగుళాల సైజులో ఎలైట్ 4జీ స్మార్ట్‌ఫోన్‌ను రూ.3,999 ధరలో విడుదల చేసింది. 1 జీబీ ర్యామ్, 8 జీబీ ఇంటర్నల్ మెమరీ, 1.3 గిగాహెర్ట్జ్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్ వంటి ఫీచర్లున్నాయి. 8 ఎంపీ కెమెరా, 5 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 2,500 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుపరిచారు. ఈ ఫోన్ ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే దొరుకుతుంది.

నేటి బోర్డు మీటింగ్స్

- ఆర్తి డ్రగ్స్
- ఐఓఎల్ కెమికల్స్
- జేఎంటీ ఆటో
- మాంటే కార్లో
- ఆర్‌పీపీ ఇన్‌ఫ్రా
- వి-మార్ట్ రిటైల్

వడ్డీ రేట్లు

బేస్‌రేట్ రేంజ్	9.00 – 9.55
డిపాజిట్ రేట్ రేంజ్ (ఏడాది)	6.25 – 6.75
డాలర్ లిబార్ (6 నెలలు)	1.45

అంకెలు శాతాల్లో

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	29,110	▲	305
బంగారం (99.5, 10గ్రా)	28,960	▲	305
వెండి (కిలో)	39,000	▲	745
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	27,760	▲	280
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,670	▲	160
బంగారం (22 క్యారెట్లు)	27,740	▲	150
వెండి(కిలో)	39,530	▲	715
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,950	▲	200
బంగారం (22 క్యారెట్లు)	27,730	▲	140
వెండి(కిలో)	40,300	▲	800
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	30,150	▲	200
బంగారం (22 క్యారెట్లు)	27,740	▲	190
వెండి(కిలో)	40,500		0
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	30,000	▲	100
బంగారం (22 క్యారెట్లు)	28,000	▲	300
వెండి(కిలో)	40,400	▲	600
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	30,080	▲	310
బంగారం (22 క్యారెట్లు)	27,850	▲	290
వెండి(కిలో)	40,300	▲	820

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	46.98 (రాత్రి 11.30కు)	$46.78 (బుధవారం ముగింపు)
బ్రెంట్	50.81 (రాత్రి 11.30కు)	$50.27 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 18-8-2017

విశాఖ	362–00
చిత్తూరు	390–00
వరంగల్	357–00
ముంబై	400–00
చెన్నై	397–00
విజయవాడ	359–00
గోదావరి	359–00
నమక్కల్	387–00
17–8–2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	355–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.15
బెంగళూరు	380–00
ఢిల్లీ	370–00
కోల్‌కతా	393–00

200 పాయింట్ల శ్రేణిలో హెచ్చుతగ్గులు

చివరకు స్వల్ప లాభాలతో ముగింపు



ముంబై: అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్ కమిటీ సభ్యులు వడ్డీ రేట్ల పెంపుదల పట్ల స్పష్టమైన వైఖరి వెల్లడించకపోవడంతో గురువారం ప్రపంచ ట్రెండ్‌కు అనుగుణంగా భారత్ సూచీలు హెచ్చుతగ్గులకు లోనయ్యాయి. ఆగస్టు తొలి నాళ్లలో జరిగిన ఫెడ్ సమావేశపు మినిట్స్ క్రితంరోజు రాత్రి వెల్లడయ్యాయి. మరోవైపు ద్రవ్యోల్బణం పెరుగుదల పట్ల రిజర్వ్‌బ్యాంక్ సమావేశపు మినిట్స్‌లో కూడా ఆందోళన వ్యక్తంకావడంతో బ్యాంకింగ్ షేర్లు క్షీణించాయి. ఈ నెల 19న బైబ్యాక్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోనున్నట్లు ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రకటించడంతో ట్రేడింగ్ తొలిదశలో బీఎస్ఈ సెన్సెక్స్ 31,928 పాయింట్ల గరిష్టస్థాయికి చేరింది.అటుతర్వాత ఇతర రంగాల్లో తలెత్తిన అమ్మకాల ఫలితంగా 21,722 పాయింట్ల కనిష్టస్థాయికి పడిపోయింది. చివరకు క్రితం ముగింపుతో పోలిస్తే 25 పాయింట్ల పెరుగుదలతో 31,795 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 557 పాయింట్లు పెరిగిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 9,948 పాయింట్ల గరిష్టస్థాయి నుంచి 9,883 పాయింట్ల కనిష్టస్థాయికి పడిపోయింది. చివరకు 7 పాయింట్ల లాభంతో 9,904 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గుతున్నందున, వడ్డీ రేట్ల పెంపుపై ఫెడ్ మినిట్స్‌లో అనిశ్చితి వ్యక్తమయ్యిందని, అయితే ఇన్ఫోసిస్ బైబ్యాక్ ప్రకటన మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతుగా నిల్చిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

పీఎస్‌యూ షేర్ల ర్యాలీ...

బైబ్యాక్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకునేందుకు తేదీని ప్రకటించడంతో ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ 4.54 శాతం ర్యాలీ జరిపి రూ. 1,021 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో అధికంగా లాభపడిన షేరు ఇదే. ఈ షేరుతో పాటు పలు ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు జోరుగా పెరిగాయి. కోల్ ఇండియా 4.22 శాతం పెరగ్గా, ఎన్‌టీపీసీ 4 శాతం, బీపీసీఎల్ 2 శాతం, గెయిల్, ఐఓసీలు 1 శాతం చొప్పున ఎగిసాయి. ప్రధాన సూచీల్లో భాగంకాని ఇతర పీఎస్‌యూ షేర్లలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 6 శాతంపైగా ర్యాలీ జరిపింది. భారత్ ఎలక్ట్రానిక్స్ 4.6 శాతం, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ 3.5 శాతం చొప్పున పెరిగాయి. కాంకర్, ఎన్ఎండీసీలు 1.4 శాతం మేర జంప్‌చేశాయి. మరోవైపు సిప్లా, ఏసీసీ, మారుతి, కొటక్ బ్యాంక్‌లు 1–3 శాతం మధ్య తగ్గాయి.

స్టాక్ మార్కెట్ డేటా

టర్నోవర్ (రూ. కోట్లలో)

బీఎస్ఈ	3,235
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	24,336
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	11,47,207
ఎఫ్ఐఐ	-981
డీఐఐ	829

కోల్ ఇండియా.. ఫ్యూచర్స్ సిగ్నల్స్

గురువారం పలు ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు ర్యాలీ జరపగా, వాటిలో కోల్ ఇండియా అధిక ట్రేడింగ్ పరిమాణంతో 4.5 శాతంపైగా పెరిగి 7 రోజుల గరిష్టస్థాయి రూ. 247 వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కోల్ ఇండియా ఫ్యూచర్ కాంట్రాక్టు ఓపెన్ ఇంట్రస్ట్ (ఓఐ)లో 25.87 లక్షల షేర్లు (10.3 శాతం) తాజాగా యాడ్ అయ్యాయి. స్పాట్ ధరతో పోలిస్తే క్రితం రోజు వున్న రూ. 1.15 ఫ్యూచర్ ప్రీమియం గురువారం హరించుకుపోయింది. స్పాట్ మార్కెట్లో భారీ ట్రేడింగ్ పరిమాణం (ఎన్ఎస్ఈలో 2 కోట్లకుపైగా షేర్లు చేతులు మారాయి) నమోదు కావడం, ఫ్యూచర్ ఓఐ పెరిగినప్పటికీ, ప్రీమియం కోల్పోవడం వంటి అంశాలు...స్పాట్ కొనుగోళ్లకు ఫ్యూచర్ షార్టింగ్ ద్వారా ఇన్వెస్టర్లు రక్షణ కల్పించినట్లు భావించవచ్చు. ఆప్షన్స్ విభాగంలో రూ. 250 స్ట్రయిక్ వద్ద భారీ కాల్ రైటింగ్ జరగడంతో 5.45 లక్షల షేర్లు యాడ్ అయ్యాయి. దీంతో మొత్తం కాల్ బిల్డప్ 18.42 లక్షలకు చేరింది. రూ. 260 స్ట్రయిక్ వద్ద స్వల్పంగా షేర్లు యాడ్‌కాగా, కాల్ బిల్డప్ 13.82 లక్షలకు పెరిగింది. రూ. 240 స్ట్రయిక్ వద్ద పుట్ రైటింగ్ ఫలితంగా 3.40 లక్షల షేర్లు యాడ్‌కాగా, పుట్ బిల్డప్ 9.45 లక్షల షేర్లకు చేరింది. సమీప భవిష్యత్తులో ఈ షేరు రూ. 250 స్థాయిని దాటి స్థిరపడితేనే మరింతగా పెరిగే అవకాశం వుంటుందని, క్షీణత సంభవిస్తే రూ. 240 సమీపంలో మద్దతు పొందవచ్చని ఆప్షన్ డేటా వెల్లడిస్తున్నది.

→ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఫ్యూచర్ సంకేతాలు ఎలా వున్నాయి? ఈ వివరాలు www.sakshibusiness.comలో

టెలికంలో 30 లక్షల ఉద్యోగాలు!!

అసోచాం – కేపీఎంజీ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ: టెల్కోల మధ్య తీవ్ర పోటీతో టెలికం రంగం ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ వచ్చే ఏడాది నాటికి గణనీయంగా ఉపాధి అవకాశాలు కల్పించనుంది. 2018 నాటికి 30 లక్షల ఉద్యోగాలు టెలికం రంగం కల్పించగలదని అసోచాం, కేపీఎంజీ ఒక సంయుక్త అధ్యయనంలో అంచనా వేశాయి. 4జీ టెక్నాలజీ విస్తృతి చెందడం, డేటా వినియోగం పెరుగుతుండటం, డిజిటల్ వాలెట్లు.. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడం తదితర అంశాలు ఇందుకు దోహదపడనున్నట్లు వివరించాయి. పోటీతో టారిఫ్‌లు పడిపోయి, ఆపరేటర్ల ఆదాయాలు.. లాభదాయకతపై ప్రతికూల ప్రభావం చూపుతున్న తరుణంలో అసోచాం–కేపీఎంజీ ఆశావహ నివేదికను రూపొందించడం గమనార్హం. యూజర్‌పై సగటు ఆదాయం తగ్గుతున్నప్పటికీ... టెలికం రంగం మెరుగ్గానే రాణించగలిగే అవకాశాలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. పోటీని దీటుగా ఎదుర్కొనేందుకు కంపెనీలు తప్పనిసరిగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టక తప్పని పరిస్థితి నెలకొందని వివరించింది. టెలికం రంగంలో ప్రస్తుతమున్న మానవ వనరులు.. సంఖ్యాపరంగాను, నైపుణ్యాలపరంగానూ రాబోయే డిమాండ్‌కు సరిపోకపోవచ్చని నివేదిక తెలిపింది. 2020 నాటికి మొత్తం సిమ్ కనెక్షన్ల సంఖ్య ప్రస్తుతమున్న 110 కోట్ల నుంచి 140 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. అప్పటికల్లా స్థూల దేశీయోత్పత్తిలో (జీడీపీ) టెలికం రంగ వాటా 8.2 శాతానికి చేరగలదని పేర్కొంది.

డిష్ టీవీ నష్టాలు రూ.14 కోట్లు

న్యూఢిల్లీ: డైరెక్ట్–టు–హోమ్ ఆపరేటర్ 'డిష్ టీవీ' తాజాగా జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్‌గా రూ.13.94 కోట్ల నికర నిష్టాలను ప్రకటించింది. కాగా సంస్థ గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.36.15 కోట్ల నికర లాభాన్ని ప్రకటించడం గమనార్హం. ఇక డిష్ టీవీ మొత్తం ఆదాయం కూడా 5.24 శాతం క్షీణతతో రూ.790.09 కోట్ల నుంచి రూ.748.68 కోట్లకు తగ్గింది. సంస్థ మొత్తం వ్యయాలు 5.87 శాతం వృద్ధితో రూ.735.66 కోట్ల నుంచి రూ.778.85 కోట్లకు పెరిగాయి. కాగా ఆర్థిక ఫలితాల నేపథ్యంలో సంస్థ షేరు ధర బీఎస్ఈలో 2.5 శాతం పెరుగుదలతో రూ.73.85 వద్ద ముగిసింది.

రిలయన్స్ ఏఎంసీలో ఐఐఎఫ్ఎల్ ఫండ్‌కు వాటా

న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్స్ సంస్థ రిలయన్స్ నిప్పన్ లైఫ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఆర్ఎన్ఎల్ఏఎం)లో ఇండియా ఇన్ఫోలైన్ లిమిటెడ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 2.59% వాటాను కొనుగోలు చేసింది. ఇందుకోసం రూ.385 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. ఐఐఎఫ్ఎల్ అస్సెట్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ఐఐఎఫ్ఎల్ స్పెషల్ అపార్చునిటీస్ ఫండ్ సిరీస్ 2, 3 పథకాల తరపున ఆర్ఎన్ఎల్ఏఎంలో 2.59% వాటాను కొనుగోలు చేసినట్లు సంస్థ తెలిపింది. దీనికి తోడు రెండు విదేశీ ఫండ్స్ సైతం ఆర్ఎన్ఎల్ఏఎంలో 4.5% వాటాను 100 మిలియన్ డాలర్లు (రూ.640 కోట్లు) వెచ్చించి కొనుగోలు చేశాయి.

సాసన్‌కు జాతీయ భద్రత అవార్డు


రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వేణుగోపాల్. చిత్రంలో ఇతరులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ అయిన సాసన్ పవర్ లిమిటెడ్‌కు మైనింగ్ విభాగంలో జాతీయ భద్రత అవార్డు దక్కింది. సురక్షితమైన వాతావరణం, భద్రతా విధానాలను పాటించిందుకుగాను 2013–14 సంవత్సరానికి గాను ఈ అవార్డు దక్కిందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా రిలయెన్స్ పవర్ హోల్‌టైం డెరెక్టర్ ఎన్ వేణుగోపాల్ ఈ అవార్డును అందుకున్నారు.

నాలుగు నెలల్లో రూ.40,000 కోట్లు

ఏప్రిల్–జూలై మధ్య స్టాక్స్‌లో ఫండ్స్ పెట్టుబడులు



న్యూఢిల్లీ: కేవలం నాలుగు నెలల్లో స్టాక్ మార్కెట్లో మ్యూచువల్ ఫండ్స్ రూ.41,508 కోట్లు పెట్టుబడులు పెట్టాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై చివరి నాటికి గణాంకాలు ఇవి. రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి చక్కని స్పందనే ఇందుకు కారణం. ఇదే సమయంలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు రూ.21,000 కోట్లుగానే ఉండటం గమనార్హం. ఎఫ్‌పీఐలతో పోలిస్తే ఫండ్స్ రెట్టింపు మేర ఇన్వెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. నెలవారీగా చూసుకుంటే ఏప్రిల్‌లో రూ.11,244 కోట్లు, మే నెలలో రూ.9,358 కోట్లు, జూన్‌లో రూ.9,106 కోట్లు, జూలైలో రూ.11,800 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. బంగారం, రియల్ ఎస్టేట్‌లో రాబడులు తగ్గడంతో అటు నుంచి నిధులు ఈక్విటీల్లోకి మళ్లుతున్నాయని ఫండ్స్ ఇండియా రీసెర్చ్ హెడ్ విద్యాబాల తెలిపారు. స్టాక్ మార్కెట్ల ర్యాలీ కూడా భారీగా నిధుల రాకకు ప్రాథమిక కారణమని బజాజ్ క్యాపిటల్ సీఈవో రాహుల్ పారిఖ్ అంటున్నారు. జీఎస్టీని విజయవంతంగా అమలు చేయడం, ఏ వ్యాపార రంగంపైనా ప్రతికూల ప్రభావం పడకపోవడంతో ఫండ్స్ మేనేజర్ల ఈక్విటీ కొనుగోళ్లు కొనసాగుతున్నట్టు చెప్పారు.

పెన్నార్‌కు రూ.252 కోట్ల ఆర్డర్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: పెన్నార్ ఇండస్ట్రీస్ రూ.252 కోట్ల విలువైన పలు కాంట్రాక్టులను దక్కించుకుంది. ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, మోడర్న్ కోచ్ ఫ్యాక్టరీ, టాటా పవర్, ఎల్అండ్‌టీ, ఎన్‌టీపీసీ, జీఈ పవర్, కియా మోటార్స్, ఫినిక్స్ తదితర కంపెనీల నుంచి ఈ ఆర్డర్లు వచ్చినట్టు పెన్నార్ తెలిపింది.

ట్రేడింగ్‌లో ఫిన్‌లెర్న్ అకాడమీ శిక్షణ

ముంబై: ముంబైకి చెందిన ఫిన్‌లెర్న్ అకాడమీ స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్‌కు సంబంధించి అత్యాధునిక శిక్షణను 'స్మార్ట్ ట్రేడర్' పేరుతో ఆరంభించింది. లైవ్ మార్కెట్ వాతావరణంలో ట్రేడ్ చేయడం ఎలా అన్నదానిపై, చార్ట్‌లు, సాఫ్ట్‌వేర్, ఆడియో, వీడియో పాఠాల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ తెలిపింది. ఏడాది కాలవ్యవధి గల కోర్సునకు క్లాస్‌రూమ్ శిక్షణ అయితే రూ.40,000, ఆన్‌లైన్‌లో అయితే రూ.20,000 చార్జ్ చేస్తున్నట్టు తెలిపింది.

వర్జీనియా హింసను ఖండించిన సత్య నాదెళ్ల



న్యూఢిల్లీ: వర్జీనియాలో ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనను భారతీయ సంతతికి చెందిన మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ (సీఈఓ) సత్య నాదెళ్ల త్రీవంగా ఖండించారు. ''మన సమాజంలో పక్షపాతానికి, స్వపక్ష దురాభిమానానికి, విచక్షణారహిత హింసకు'' తావులేదు అని ఆయన ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అమెరికాలోని వర్జీనియాలో గత శనివారం శ్వేతజాతీయులు 'యునైట్ ది రైట్' అనే పేరిట నిర్వహించిన జాత్యహంకార ర్యాలీ హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. భిన్నత్వంలో ఏకత్వం అనే అంశానికి మైక్రోసాఫ్ట్ అత్యంత విలువను ఇస్తుందని ఈ సంఘటనను ప్రస్తావిస్తూ, నాదెళ్ల పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి అనుభవాలను పంచుకుంటూ, ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాల్లో పాలు పంచుకోడానికి ప్రతి ఒక్క మైక్రోసాఫ్ట్ ఉద్యోగి ప్రయత్నించాలని కూడా ఆయన కోరారు. జాత్యహంకార ప్రదర్శలను అధ్యక్షుడు ట్రంప్ స్పష్టంగా ఖండించకపోవడంపై ఇప్పటికే పలు ప్రముఖ సీఈఓలు ఖండించడం గమనార్హం. మెర్క్, ఇంటెల్, అండర్ ఆర్మోర్ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వైట్ హౌస్ సలహామండలి నుంచి వైదొలగారు.

జూలైలో పీఈ పెట్టుబడులు 1.22 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: ఈ ఏడాది జూలై నెలలో ప్రైవేటు ఈక్విటీ (పీఈ) పెట్టుబడులు ఏకంగా 48% పెరిగాయి. 1.22 బిలియన్ డాలర్ల (రూ.7,808 కోట్లు) విలువైన 59 పీఈ లావాదేవీలు జరిగినట్టు గ్రాంట్ థార్న్‌టన్ ఇండియా సంస్థ తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోల్చి చూస్తే 48% అధికం. గతేడాది జూలైలో 88 పీఈ లావాదేవీలు జరగ్గా వీటి విలువ 826 మిలియన్ డాలర్లు (రూ.5,286 కోట్లు)గా ఉంది. ఇక ఈ ఏడాది జనవరి – జూలై వరకు 472 ప్రైవేటు ఈక్విటీ లావాదేవీలు జరగ్గా వాటి విలువ 8.81 బిలియన్ డాలర్లుగా ఉంది.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1780.1	1811.2
ADANI PORT	389.3	397.55
AMBUJA CEME	270.9	270.05
ASIAN PAINT	1134.95	1141.3
AXIS BANK L	497.15	499.5
BAJAJ AUTO	2825.85	2849.2
BANK OF BAR	148.25	147.15
BHARTI AIRT	416.35	407.75
BOSCH LIMIT	22037.95	22309.9
BHARAT PETR	493.7	483.95
CIPLA LTD	573.2	590.45
COAL INDIA	246.95	237.95
EICHER MOTO	30928	30617
GAIL (INDIA	376.2	371.2
HCL TECHNOL	871.4	864.5
HDFC LTD	1759.25	1741.75
HDFC BANK L	1765.4	1781.25
HERO MOTOCO	3997.85	4022.1
HINDALCO I	230.3	233.6
HIND.Unilever	1177.3	1186.35
INDIABULLS	1200.45	1209.1
ICICI BANK	293.15	294.95
INDUSIND BA	1628.5	1647.2
BHARTI INFR	379.35	382.9
INFOSYS LIM	1020.85	975.2
INDIAN OIL	426.3	422.3
ITC LTD	280	279.2
KOTAK MAHIN	989	1000.55
LARSEN & TO	1134	1142.25
LUPIN LIMIT	953.95	961
MAHINDRA &	1367	1371.2
MARUTI SUZU	7582.45	7701.15
NTPC LTD	176.8	170.1
OIL AND NAT	160.6	160.95
POWER GRID	219.45	220.7
RELIANCE IN	1567.1	1566.1
STATE BANK	280.85	283.1
SUN PHARMAC	488.25	485.7
TATA MOTORS	385.3	389.25
TATA MOTORS	228.6	231.6
TATA POWER	81.65	82.05
TATA STEEL	625.4	631.2
TATA CONSUL	2485.65	2492.35
TECH MAHIND	424.4	419.95
ULTRATECH C	3932.9	3941.3
VEDANTA LIM	304.8	297.2
WIPRO LTD	288.35	289.95
YES BANK LI	1738.1	1761.85
ZEE ENTERTA	526.75	518.7

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1365.6	1357.6
ASHOK LEYLA	105.3	104.75
BAJAJ FINSE	5304.45	5356.8
BAJAJ FINAN	1728.75	1721.35
BHARAT ELEC	183.15	175.3
BHEL	129.25	129.95
BRITANNIA I	4250.5	4299.95
CADILA HEAL	481.6	483.25
COLGATE PAL	1059.65	1066.8
CONTAINER C	1241.75	1230.4
CUMMINS IND	901.5	921
DABUR INDIA	307.95	309.05
DLF LIMITED	185.2	180.8
EMAMI LIMIT	1090.7	1124.55
GLAXOSMITHK	2392.55	2381.55
GLENMARK PH	619.4	621.6
GODREJ CONS	919.6	921.9
GLAXOSMITHK	5296	5344.15
HAVELLS IND	472.85	464.65
HIND.Petroleum	433.95	436.4
HIND.Zinc	294.8	290.9
ICICI PRU L	425.25	434.85
IDEA CELLUL	89.35	86.95
INTERGLOBE	1312.4	1313.2
JSW STEEL L	234.6	237.75
LIC HOUSING	661.4	659.55
MARICO LIMI	319.85	315.95
UNITED SPIR	2601.4	2548.45
MOTHERSON S	323.75	331.75
NHPC LTD	30.85	31.1
NMDC LTD.	122.9	121.15
ORACLE FIN	3508.4	3562.75
OIL INDIA L	282.75	286.45
PIRAMAL ENT	2713.85	2748.85
PETRONET LN	228.15	229.6
POWER FIN C	125.6	118.5
P&G HYGIENE	8198.35	8191.85
PIDILITE IN	818.2	817.9
PUNJAB NATI	146.3	147.55
RURAL ELEC	169.1	164.15
STEEL AUTHO	59.05	59.25
SHREE CEMEN	17296.45	17494.1
SIEMENS LTD	1322.9	1308.55
SHRIRAM TRA	976.75	978.1
SUN TV NETW	752.8	748.45
TITAN COMPA	621.5	627.7
TORRENT PHA	1311.7	1323.95
UNITED BREW	805.9	808.65
UPL LIMITED	855.25	852.1

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.95	8.9
Alphageo	798.9	802.7
Alu Flouride	55.35	54.65
Amar Raja Bat	807.45	813.35
And Bank	51.4	51.2
And Cemen	8.95	8.95
And Paper	294.5	299.6
And Petro	27.6	27.65
Anjani Portl	209	204.55
Aries Agro Ltd	151.15	143.95
Aurobindo Ph	703.5	714.2
Avantel Soft	221	220
Avanti Feeds	1901	1941.05
AvonOrg	5	4.93
BN Rathi Sec	32.65	32.5
Balaji Amin	312	313.65
Bambino Agro	173.1	174.6
Baron Info	0.34	0.34
Bartronics	14.1	14
Bhagira Chem	195.05	170
Bhagya Nag	23.45	23.1
Bhagya Wood	26	25
Brilliant Sec	7.25	7.16
CIL Securi	32.5	31.15
Color Chip	47.45	50.3
Combat Drugs	11.71	11.71
Cont Coffee	280	279
CoroFert	443.8	448.4
Cosboard Ind	45.95	44.95
Country Club	13.62	13.28
Cubex Tub	17	17.2
DR Reddy	2010	1998.8
Danlaw Tec	49.5	52.6
DecCement	1145.75	1133
Divi's Lab	645.5	656.4
Divya Granit	100	99.9
Dredgin Corp	606.6	580.95
Empee Sugars	5.03	5.23
Everest Org	97.95	94.2
Fortune Info	83.85	85.45
Four Soft	89	91.75
GMR Ferro	4.24	4.04
GMR Infra	18.6	16.4
GVK Power	13.24	12.76
Gati Corpn	112.8	112.9
Gayatri Bio	10.83	11.4
Gayatri Proj	163.65	164.6
Gayatri Sugrs	8.82	8.53
Gennex Lab	3.94	3.94
GodavDru	39	36.5
Goldstn Tele	124.15	118.25
Goldstone Tech	11.26	11.01
Granules (I)	126.8	126.55
HBL Nife Pow	45.3	45.7
HYDIndus	1159.9	1157
Heritage Food	1292	1335.45
Hifco Marwel	18.85	18.85
ICSA Ltd	2.75	2.8
IDL Industrs	545	521.45
IQMS Soft	16	15.35
IVRCL Infras	5.24	5.23
Incap	59	58.65
IndoNationl	840.6	871.9
Infotech En	507.4	499.85
Innaredy Com	2.75	2.8
Invinex Lab	116.95	112.4
JSTL	38.6	38
KCP LTD	105.15	102.3
KNR Constructio	220.6	220.6
KakatiCem	346.2	343.45
Kallam Spg	28.15	27.5
Kernex Micro	33.15	32.6
Krebs Bio	96	92
LGS Global	6.83	6.77
LancoIndus	365	363.55
Lokesh Mach	80.55	81.3
MIC Elec	8.12	7.39
Madhucon Proje	30.2	28.9
Maytas Infra	42.8	41.45
Mold-tek	49.25	49.3
Moldtek Plastic	283.5	282.95
Moschip Semi	44.3	44.35
NCLInd	221.2	221.75
NETTLINX	96.1	100.85
NMDC Ltd	123.3	121.2
NagarAgrich	37.05	36.05
NagarConst	87.7	87.75
Natco Pharma	772.6	765.7
Nava Bh Ventur	129.05	127.95
Neha Inter	4.98	5.37
Neocure Ther	3.45	3.4
Neuland Lab	1297.7	1279.8
Nihar Info Glo	15.05	15.6
Nile	621.85	583.45
Oil Country	43.45	42.05
Ortin labs	16.8	17.1
Pankaj Poly	12.62	12.02
Panyam Cemen	61	62.15
PennInd	58.7	56.7
PennProf	2.43	2.55
Phytochem I	46.75	44.75
Pitti Lamin	54.3	51.85
Pokarna	1218	1229.35
Prajay Engs	7.94	8.04
PremiExpl	484	468.95
Prism Cement	111.8	112.5
Rain Industries	130	126.75
Raj Packagin	58	58.25
Ram Informat	47.8	46.5
RavilFin	7.56	7.2
Reg.Ceramic	5.5	5.67
Restile Cer	4.68	4.94
Roopa Indus	12.43	11.84
Sagar Cem	825	821.75
Samkrg Pist	264	264.5
Sampre Nutri	41	40.5
SangInd	82.8	80.7
Satvah. Ispat	39.35	38.15
Saven Techno	22.75	22.45
Sibar Auto	15.5	15.21
Softpro Sys	4.7	4.63
Softsol	35	36
South Bio Tech	3.35	3.5
South Magnes	32	33.55
SrRayAlk	28.35	29.05
Srinivasa Ship	56.35	55.8
Sujana Metal	1.65	1.74
Sujana Towers	4.05	4.32
Sujana Univers	0.99	1
Surana Strip	2.23	2.3
Surana Tele	4.66	4.8
Suryachakra Pow	1.26	1.24
Suryalata Sp	132.05	132.5
Suryava Spin	8.98	8.57
SuvarCem	153	153.85
Suven Pharma	163.8	157.55
TCI Finance	21.7	21.35
Taj Gvk Hotel	163	160.15
Tanla Solutions	31.7	32.2
Trans Biotek	2.3	2.28
Transport Co	288.5	284.65
Trendy Knit	0.19	0.19
Ushakiran Fi	5	4.77
Usher Agro	6.9	6.9
VBC Ferro	38.2	36.4
VST Indus	2888.35	2821.2
Vamshi Rubb	62	58
Viceroy Hotels	17.05	17
VijayTextil	60.05	58.8
Vimta Labs	131.7	133.35
Virat Crane	38.35	37.95
Virinchi Con	80.15	80.65
VisakaInd	506	510.3
Vision Tech	1.51	1.47
Vista Pharma	29.8	28.4
Vivimed Labs	106.5	104
ZenoTech Lab	46.05	46.1

దుబ్బాక ఆస్పత్రిలో బాలభీముడు

5.5 కిలోల బరువుతో జన్మించిన శిశువు



దుబ్బాక: సిద్దిపేట జిల్లా దుబ్బాక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓ శిశువు గురువారం 5.5 కిలోల బరువుతో జన్మించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకి చెందిన చింతకింది స్రవంతికి పురిటినొప్పులు రావడంతో గురువారం ఉదయం దుబ్బాక ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ ఆమెకు వైద్యులు సిజేరియన్ చేశారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని డ్యూటీ డాక్టర్ భార్గవి తెలిపారు. 5.5 కిలోల బరువుతో జన్మించడం ఆసుపత్రి చరిత్రలోనే ప్రథమమని పేర్కొన్నారు.

బాలాజీ ఆలయాన్ని సందర్శించిన గొమాంగో



కురవి(డోర్నకల్): ఒడిషా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గొమాంగో గురువారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సీరోలు గ్రామ శివారు జగ్యాతండాలోని బాలాజీస్వామి ఆలయాన్ని సందర్శించారు. భద్రాచలంలోని రాములవారిని దర్శించుకునేందుకు వచ్చిన ఆయనను ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి తేజావత్ రాంచంద్రునాయక్ ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అరెస్టు.. విడుదల

సాక్షి, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే డిమాండుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు అడ్డుకున్నారు. గురువారం మధ్యాహ్నం తన ఇంటి నుంచి బయలుదేరిన జగ్గారెడ్డిని టౌన్ పోలీసుస్టేషన్ ఎదుట పోలీసులు అడ్డుకున్నారు. ఆమరణ నిరాహారదీక్షకు అనుమతి లేదని చెప్పగా.. ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించిన జగ్గారెడ్డిని పుల్కల్ పోలీస్‌స్టేషన్‌కు, ఆయన అనుచరులను కంది మండలం ఇంద్రకరణ్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అనంతరం పుల్కల్ పోలీసుస్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేయాల్సిన మెడికల్ కాలేజీని సిద్దిపేటకు తరలించినా.. ఎమ్మెల్యే అడ్డుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

ఘరానా మోసం

రూ.8.50 లక్షలు కాజేసిన తోటి ప్రయాణికురాలు

మిర్యాలగూడ అర్బన్ : నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం ఘరానా మోసం జరిగింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి అదే గ్రామంలో ఉన్న శ్రీదేవి ప్రసన్న రైస్ ఇండస్ట్రీ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు. మిల్లు లావాదేవీల్లో భాగంగా హైదరాబాద్‌లో రావాల్సిన రూ.9.34 లక్షలను తీసుకురావడానికి బుధవారం వెళ్లారు. డబ్బులు తీసుకొని తిరిగి గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో ఉదయం ఆర్టీసీ బస్సు ఎక్కి మిర్యాలగూడలోని రాజీవ్‌చౌక్ వద్ద దిగారు. స్వగ్రామం చిల్లేపల్లి వెళ్లడానికి బస్సు రాకపోవడంతో ఆటో ఎక్కాడు. డ్రైవర్ పక్కన కూర్చోగా అతడి చేతిలో ఉన్న దుస్తులతో కూడిన సంచి పెట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని వెనుక సీట్లో కూర్చున్న మహిళకు ఇచ్చారు. ఈదులగూడ చౌరస్తాకు చేరుకున్న తరువాత తమకు పని ఉందని ఆటో ఆపి సదరు మహిళతో పాటు మరో ఇద్దరు మహిళలు వెంకట్‌రెడ్డికి సంచి ఇచ్చి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తరువాత అనుమానం వచ్చిన వెంకట్‌రెడ్డి సంచి తెరిచి చూడగా అందులో కేవలం 84 వేల రూపాయలే ఉన్నాయి. మరో రూ.8 లక్షల 50 వేలు చోరీకి గురయ్యాయని గుర్తించారు. వెంటనే ఆటోను వెనుకకు తిప్పి ఆ ప్రాంతంలో వెతికినా మహిళలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పలు బృందాలుగా విడిపోయి వెతికినా ఫలితం లేకుండా పోయింది.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

జైనథ్(ఆదిలాబాద్): అప్పుల బాధతో ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం ఖాప్రి గ్రామానికి చెందిన కల్లెం లచ్చన్న (35) ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం లచ్చన్న భార్య సురేఖ పేరుమీద 2015లో మూడెకరాల భూమి ఇచ్చింది. గతేడాది తన మూడెకరాల్లో పత్తి, కౌలుకు తీసు కున్న మరో మూడెకరాల్లో సోయా సాగు చేశాడు. దిగుబడి రాక పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేకపోయాడు. ఈ ఏడాది కూడా ఆరెకరాల్లో పత్తి సాగు చేశాడు. వాతా వరణం అనుకూలించక పోవడంతో దిగు బడి రాదేమోననే బెంగ పెట్టుకున్నాడు. మంగళవారం రాత్రి తాగిన మైకంలో పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు.

గణపయ్యలకు చేనేత కండువాలు

ఖైరతాబాద్ గణేశ్‌కు 25 మీటర్ల పొడవు ● బాలాపూర్ వినాయకుడికి 12.25 మీటర్లు

భూదాన్ పోచంపల్లి: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, బాలాపూర్‌లో ప్రతిష్ఠించే మహాగణపతి మెడలో వేసే కండువాలను భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని హ్యాండ్లూమ్ పార్కులో తయారు చేసి చేనేత కార్మికులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. రెండేళ్లుగా హ్యాండ్లూమ్ పార్కు పాలకవర్గం ఖైరతాబాద్ మహా గణపతికి కండువాను తయారు చేసి బహూకరిస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే పరంపరను కొనసాగిస్తూ 25 మీటర్ల భారీ కండువాను తయారు చేస్తున్నారు. ఎరుపు రంగు గల కండువాలో ఓం గణేశాయ నమః, ఓంకారం, శివలింగం, త్రిశూలం, తామరపువ్వు, లడ్డూలు, స్వస్తిక్ గుర్తు, పూర్ణకుంభంతోపాటు పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును ఆంగ్లంలో షార్ట్‌కట్ రూపంలో పీహెచ్‌పీ వచ్చే విధంగా ఇరువైపులా జరీతో గులాబీ రంగులో తయారు చేస్తున్నారు. బాలాపూర్ గణేశుడికి కూడా మొదటిసారిగా 12.50 మీటర్ల పొడవున్న పసుపు వర్ణంలో కండువాను తయారు చేశారు.

15 రోజులు శ్రమించి..

కండువాను తయారు చేసే ముందు పార్కు పాలకవర్గం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంది. కార్మికుడు, డిజైనర్ కండువా పని పూర్తయ్యే వరకు ఎంతో నియమ, నిష్ఠలతో ఉంటారు. మొత్తం 10 మంది చేనేత కళాకారులు 15 రోజులు శ్రమించి కండువాను తయారు చేశారు. వినాయక చవితి రోజున స్థానిక మార్కండేశ్వరస్వామి దేవాలయంలో కండువాను ఉంచి ప్రత్యేక పూజలు చేసిన తరువాత ఖైరతాబాద్‌లోని గణపతికి బహూకరిస్తారు. కాగా, వినాయకుడికి కండువా బహూకరి స్తున్నందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని హ్యాండ్లూమ్ పార్కు చైర్మన్ కడవేరు దేవేందర్ చెప్పారు.



సిద్ధమైన ఖైరతాబాద్ గణేశుడి చేనేత కండువా

అక్రమ ప్రాజెక్టులపై ఎట్టకేలకు కదలిక

ఏపీ చేపట్టిన 9 ప్రాజెక్టులపై తొలిసారి స్పందించిన కృష్ణా బోర్డు

- 22న జరిగే భేటీలో ఈ ప్రాజెక్టుల డీపీఆర్‌లపై చర్చ
- ఏపీ వినతితో మళ్లీ మైనర్ జలాల వినియోగం తెరపైకి

సాక్షి, హైదరాబాద్: కృష్ణా నదీ బేసిన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ చేపట్టిన అక్రమ ప్రాజెక్టులపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు స్పందించింది. ఇన్నాళ్లుగా మౌనం వహిస్తూ వచ్చిన బోర్డు, తెలంగాణ ఏకంగా కేంద్ర జల వనరుల శాఖకే ఫిర్యాదు చేయడంతో తొలి సారి 9 ప్రాజెక్టుల సమగ్ర ప్రాజెక్టుల నివేదిక (డీపీఆర్)ల అంశాన్ని ఈ నెల 22న జరిగే సమావేశపు ఎజెండాలో చేర్చింది. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టం 85(సీ) నిబంధన మేరకు ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగం జరుగుతోందా? అన్న అంశాలపై చర్చిద్దామంటూ గురువారం ఇరు రాష్ట్రాలకు లేఖలు రాసింది.

తెలంగాణ ఫిర్యాదుతో కదలిన బోర్డు..

పాలమూరు-రంగారెడ్డి, డిండి, భక్తరామదాస పథకాలు కొత్తవి కావని పదేపదే వివరణ ఇస్తున్నా, వీటిపై అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాలని ఏపీ పట్టుబట్టిన తీరుతో విసిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అక్రమ ప్రాజెక్టులపై గురిపెట్టింది. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలో చేపట్టిన 1.23 టీఎంసీలు ఎత్తిపోసే పులికనుమ, 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసే సిద్దాపురం, మరో 2 టీఎంసీలు తరలిస్తున్న గాజులదిన్నె అంశాలను తెరపైకి తెచ్చింది. ఏపీలోని గుండ్రేవుల రిజర్వాయర్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 2,371 హెక్టార్ల భూమి ప్రభావితం అవుతున్న అంశాన్నీ లేవనెత్తింది. అలాగే శివభాష్యంసాగర్ ప్రతిపాదన ఉమ్మడి ఏపీలో ఎక్కడా లేదని, మున్నేరు బ్యారేజీతో తెలంగాణలో ముంపు ఉంటున్నా పట్టించుకోకుండా నిర్మాణం చేపడుతున్న విషయాన్ని ఎత్తిచూపింది. వీటితో పాటే ముచ్చుమర్రి, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ కుడికాల్వ ద్వారా ఏపీ అక్రమ వినియోగం చేస్తోందని గుర్తించి, ఈ 9 ప్రాజెక్టులపై నెల రోజుల కిందట నేరుగా కేంద్ర జల వనరుల శాఖకు లేఖ ద్వారా ఫిర్యాదు చేసింది. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని 85(సీ) నిబంధన కింద ఏదైనా కొత్త ప్రాజెక్టు చేపడితే దానికి బోర్డు నుంచి కచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా, ఈ ప్రాజెక్టుల విషయంలో అలా జరగలేదని, ఎలాంటి అనుమతులు, కేటాయింపులు లేకుండా చేపడుతున్న ఈ ప్రాజెక్టులను కేంద్రం నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. తెలంగాణ రాసిన ఈ లేఖ కృష్ణా బోర్డులో చలనం తెచ్చింది. దీంతో ఈ నెల 22న అమరావతిలో జరిగే బోర్డు సమావేశంలో ఈ తొమ్మిది ప్రాజెక్టుల అంశాన్ని, వాటి డీపీఆర్‌లపై ఏపీ ప్రభుత్వ వివరణ తీసుకోవాలని బోర్డు నిర్ణయించింది. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-1లో లేని ఈ ప్రాజెక్టులను ఏ హక్కుతో నిర్మిస్తున్నారన్న అంశాలపై బోర్డు వివరణ తీసుకోనుంది. ఇక వీటితో పాటే ఇప్పటికే పలుమార్లు చర్చించిన తెలంగాణకు చెందిన పాలమూరు, డిండి, భక్తరామదాస, వాటర్‌గ్రిడ్, కల్వకుర్తి, తుమ్మిళ్ల ప్రాజెక్టులను ఎజెండాలో చేర్చింది.



మళ్లీ తెరపైకి మైనర్ వినియోగం

ఇక ఇదే ఎజెండాలో బోర్డు ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్ కింద జరుగుతున్న నీటి వినియోగాన్ని చేర్చింది. కేవలం ఏపీ చేసిన ఫిర్యాదుతో ఈ అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చినట్లుగా తెలంగాణ అనుమానిస్తోంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఏపీకి మైనర్ ఇరిగేషన్ కింద 111.26 టీఎంసీలు కేటాయించగా, ఇందులో తెలంగాణకు గరిష్ఠంగా 89.15 టీఎంసీలు, ఏపీకి 22.11 టీఎంసీలు కేటాయించారు. అయితే తెలంగాణ మైనర్ ఇరిగేషన్ కింద గత మూడేళ్లుగా పెద్దగా నీటిని వాడుకుంటున్న దాఖలాలే లేవు. మొత్తంగా చెరువుల కింద ఈ ఏడాది 20 నుంచి 25 టీఎంసీలకు మించి వినియోగం ఉండటం లేదు. అయితే ఇవేమీ పట్టని ఏపీ, చెరువుల్లోకి చేరుతున్న నీటిని నమోదు చేయకుండా, కృష్ణా జలాల్లో అధిక వాటా కొట్టేసేందుకు తెలంగాణ యత్నిస్తోందంటూ కొత్త వాదన తెరపైకి తెస్తోంది. ప్రస్తుతం మళ్లీఅదే వాదనను చర్చకు పెట్టింది. ఇక వీటితోపాటే తొలి విడత టెలిమెట్రీ పరికరాల అమరిక, రెండో విడత ప్రతిపాదనల అంశంపైనా చర్చిస్తామని బోర్డు తన లేఖలో పేర్కొంది.

యూనివర్సిటీల్లో న్యాక్ బృందం పరిశీలన

సాక్షి, హైదరాబాద్: నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) అధికారుల బృందాలు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్టీయూహెచ్‌లో పర్యటించాయి. ప్రొఫెసర్ జీడీ యాదవ్ నేతృత్వంలో ప్రొఫెసర్ ఎస్‌కే జైన్, డాక్టర్ సంజయ్‌సింగ్, డాక్టర్ ఎంఎస్ సుభాష్, ప్రొఫెసర్ బిద్యుత్ భరణ్ చౌదరి, డాక్టర్.ఎస్‌కే సింగ్ జేఎన్టీయూహెచ్‌లో పలు విభాగాలను పరిశీలించాయి. జేఎన్టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వేణుగోపాల్‌రెడ్డి వర్సిటీ ప్రత్యేకలతో కూడిన నివేదికను వారికి అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ కేపీ సింగ్ నేతృత్వంలో 9 మంది సభ్యులు కలిగిన మూడు బృం దాలు పలు విభాగాలను పరిశీలించాయి. ఆర్ట్స్, న్యాయ, సైన్స్ కళాశాలల్లో పలు విభాగాల పని తీరును పరిశీలించారు.

14 ప్రభుత్వ స్కూళ్లకు 'స్వచ్ఛ' పురస్కారాలు

ఒక్కో పాఠశాలకు రూ.50 వేల నగదు బహుమతి

సాక్షి, హైదరాబాద్: స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి రాష్ట్రంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్వచ్ఛ విద్యాలయ-2016 పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా మొత్తం 172 ప్రభుత్వ పాఠశాలలు ఎంపికయ్యాయి. 2016-17 విద్యా సంవత్సరంలో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్‌వాష్, టాయిలెట్ల పరిశుభ్రత వంటి అంశాల్లో చర్యలు చేపట్టినందుకుగాను రాష్ట్రస్థాయిలో 40 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి విద్యాశాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ జాబితా ప్రకటించింది. ఎంపికైన పాఠశాలలకు రూ.50 వేల చొప్పున నగదు బహుమతి అందజేయనుంది. సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతితోపాటు, సర్టిఫికెట్లను ఇవ్వనున్నట్లు సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాలు ప్రత్యేక అవార్డులకు ఎంపికయ్యాయని చెప్పారు. ఆయా పాఠశాలలకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అభినందనలు తెలిపారు.

పురస్కారానికి ఎంపికైన పాఠశాలలు ఇవే...

జిల్లా	పాఠశాల
ఆదిలాబాద్	ఎంపీయూపీఎస్ బండల్ నాగపూర్
మంచిర్యాల	టీఎస్‌ఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాయ్స్ వార్డు నంబర్-19 బెల్లంపల్లి
జగిత్యాల	జెడ్పీహెచ్‌ఎస్ అంబారీపేట
కరీంనగర్	టీఎస్‌ఎంఎస్ గంగాధర, ఎంపీయూపీఎస్ కొత్తపల్లి (పీఎన్)
సిద్దిపేట	ఎంపీయూపీఎస్ ఇబ్రహీంపూర్
వికారాబాద్	ఎంపీపీఎస్ బుద్ధారం
మహబూబ్‌నగర్	ఎంపీపీఎస్ చౌటగడ్డతండ
సూర్యాపేట	జెడ్పీహెచ్‌ఎస్ అనంతారం
జయశంకర్	జెడ్పీహెచ్‌ఎస్ తిమ్మాపేట్
ఖమ్మం	టీఎస్‌ఎంఎస్ కారేపల్లి, ఎంపీపీఎస్ మల్లారం, టీఎస్‌ఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ సింగారెడ్డి పాలెం, ఎంపీయూపీఎస్ గండగలపాడు

రిమ్స్ డైరెక్టర్‌పై కేసు నమోదు

దేశ చిత్రపటంపై నిలబడి స్వతంత్ర వేడుకలు జరిపినందుకు..

ఆదిలాబాద్: ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ అశోక్‌కుమార్‌పై ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకంలోని మూడు రంగులతో కూడిన భారతదేశ చిత్రపటంపై నిలబడి వేడుకలు నిర్వహించినందుకుగానూ ఆయనపై దేవేందర్ అనే వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భారతదేశ గౌరవాన్ని అవమానించినందుకుగాను సెక్షన్-2 ఆఫ్ ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ హానర్ యాక్ట్-1971 కింద కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ స్వామి తెలిపారు.

హద్దు మీరిన అధ్యాపకులు

- విద్యార్థుల తల వెంట్రుకలు కత్తిరించిన లెక్చరర్లు
- ధర్మపురి జూనియర్ కళాశాలలో ఘటన



ధర్మపురి కళాశాలలో లెక్చరర్లు కత్తిరించిన తలవెంట్రుకలు చూపిస్తున్న విద్యార్థులు

ధర్మపురి: క్రమశిక్షణ పేరిట జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు హద్దుమీరి ప్రవర్తించారు. జుట్టు ఎక్కువ పెంచారని, కళాశాలకు సరిగ్గా రావడం లేదని తరగతి గదిలోనే పది మంది విద్యార్థుల జుట్టు కత్తిరించిన ఘటన ఇది. గురువారం జువాలజీ, కామర్స్ లెక్చరర్లు వెంకటరెడ్డి, శ్రీనివాస్ తరగతి గదుల్లోకి వచ్చారు. కొందరు జుట్టు ఎక్కువగా పెంచారని, కళాశాలకు రెగ్యులర్‌గా రావడం లేదని విద్యార్థులనుద్దేశించి అన్నారు. తమ జుట్టు చిన్నదిగా ఉన్నదని, రోజూ కళాశాలకు వస్తున్నామని విద్యార్థులు తెలిపినా పట్టించుకోలేదు. అంజయ్య, కాల్ల వంశీకృష్ణ, రామన్న, రాజ్‌కుమార్, ముఖేశ్, శేఖర్, అనిల్, హరీశ్ తదితరుల జుట్టును అధ్యాపకులు కత్తిరించారు. జుట్టు కత్తిరించడం అవమానంగా భరించిన విద్యార్థులు భోరుమన్నారు. బాధ్యులైన అధ్యాపకులపై చర్య లు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై కామర్స్ లెక్చరర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ కోసమే తాము జుట్టు కత్తిరించామని తెలిపారు. ఒకరికి మాత్రమే తాను కత్తిరించానని చెప్పారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీవాణి మాట్లాడుతూ కొందరు విద్యార్థులు టీసీలు కావాలని కోరారని, తాము నిరాకరించడంతో కావాలనే తమ జుట్టు కత్తిరించుకున్నారని అన్నారు.



అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ వివాహ వేడుకకు హాజరైన ఆ రాష్ట్ర సీఎం పెమాఖండూ తదితరులు


లక్కారంలో 'అరుణాచలం' సందడి

చౌటుప్పల్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలో గురువారం పలువురు ప్రముఖుల రాకతో సందడిగా కనిపించింది. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కడగంచి రమేశ్ అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేస్తున్నాడు. ఇతడి వివాహం లక్కారంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజీజు, రైల్వే శాఖ సహాయ మంత్రి రాజన్ గోగాయ్, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ, పలువురు మంత్రులు, 25 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. దీంతో లక్కారం గ్రామమంతా సందడి కనిపించింది. అంతకుముందు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిరణ్ రిజీజు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

డెంగ్యూ, చికున్ గున్యాకు చెక్

సత్వర వైద్యానికి చర్యలు

- రాష్ట్రంలో కొత్తగా 20 పరీక్ష కేంద్రాలు
- ఈ ఏడాది ఏడు ప్రారంభం
- వచ్చే ఏడాది మరో 13 ఏర్పాటు
- ఆరోగ్యశాఖ నిర్ణయం



సాక్షి, హైదరాబాద్: శరీరంలోని అన్ని వ్యవస్థల ను దెబ్బతీస్తూ... జీవితకాలం ఆరోగ్య సమస్య లను తెస్తున్న డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులను వెంటనే గుర్తించి వేగంగా చికిత్స అందించడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆరోగ్య శాఖ భావిస్తోంది. నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 14 చోట్ల డెంగ్యూ, చికున్ గున్యా నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా మరో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భద్రాచలం, కొత్తగూడెం కేంద్రాలు ఇప్పటికే ప్రారంభమ య్యాయి. సిద్దిపేట, తాండూరు, కామారెడ్డి, నిర్మల్, బాన్సువాడలో త్వరలో కొత్త కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇవి కాక వచ్చే ఏడాది మరో 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఆరోగ్య శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో పరీక్ష కేంద్రాలు ఉండడంతో వైద్య సేవలు ఆలస్యమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్నవి, కొత్తవాటితో కలిపి రాష్ట్రంలో 34 పరీక్ష కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. దీం తో వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్స జరగ నుంది. దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్ర తపై అందరికీ అవగాహన కల్పిస్తూ నే... చికున్ గున్యా, డెంగ్యూ చికిత్సను వేగంగా అందించే దుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆరోగ్య శాఖ అదన పు సంచాలకురాలు ఎస్.ప్రభావతి తెలిపారు.

చికున్ గున్యా, డెంగ్యూ పరీక్ష కేంద్రాలు

ప్రస్తుతం పని చేస్తున్నవి: వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లోని ఐపీఎం, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్, రొనాల్డ్ రాస్ ఆస్పత్రులు.

ప్రతిపాదిత కేంద్రాలు

యాదాద్రి, సూర్యాపేట, వనపర్తి, నాగర్‌కర్నూలు, గద్వాల, భూపాలపల్లి, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, జనగామ, మహబూబాబాద్, ఆర్మూర్, బోధన్.


డెంగ్యూ కేసులు...

జిల్లా పేరు	2016	2017
ఖమ్మం	1416	205
హైదరాబాద్	780	71
రంగారెడ్డి	568	31
నిజామాబాద్	258	18
కరీంనగర్	210	15
వరంగల్	207	08
మహబూబ్‌నగర్	122	12
మెదక్	93	11
నల్లగొండ	66	01
ఆదిలాబాద్	39	04

వివరాలు.. 2017 ఆగస్టు 16 వరకు.

చికున్ గున్యా కేసులు జిల్లాల వారీగా

జిల్లా పేరు	2016	2017
హైదరాబాద్	22	5
మహబూబ్‌నగర్	23	3
ఖమ్మం	15	0
రంగారెడ్డి	7	2
నిజామాబాద్	1	1
ఆదిలాబాద్	0	1
వరంగల్	0	1



బల్గేరియా ఓపెన్ సింగిల్స్ విజేత లక్ష్య సేన్

ప్రపంచ జూనియర్ నంబర్‌వన్, భారత యువ బ్యాడ్మింటన్ ఆటగాడు లక్ష్య సేన్ సీనియర్ స్థాయిలో బల్గేరియా ఓపెన్ అంతర్జాతీయ సిరీస్ టోర్నమెంట్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో 16 ఏళ్ల లక్ష్య సేన్ 18–21, 21–12, 21–17తో రెండో సీడ్ జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్ (క్రొయేషియా)పై గెలుపొందాడు. ఇటీవలే ఆల్ ఇంగ్లండ్ మాజీ చాంపియన్ పీటర్ గేడ్ (డెన్మార్క్) వద్ద పది రోజులపాటు శిక్షణ తీసుకున్న లక్ష్య సేన్ ఈ ఏడాది జాతీయ సీనియర్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా కూడా నిలిచాడు.



‘కూల్’గా ఆడగలడా!

ధోనిపై పెరిగిన ఒత్తిడి • ఇకపై ప్రతీ సిరీస్ సవాలే • సెలక్టర్ల ప్రత్యేక దృష్టి

‘ధోని ఆటను బట్టే అతడిని జట్టులో కొనసాగించడం గురించి మున్ముందు ఆలోచిస్తాం. మంచి ప్రదర్శన ఇవ్వకపోతే ప్రత్యామ్నాయాన్ని చూడాల్సి ఉంటుంది’... భారత క్రికెట్ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఈ మాట చెప్పగానే దేశంలోని ధోని అభిమాన గణం మొత్తం ఆయనపై విరుచుకు పడింది. మా ఎమ్మెస్ గురించి మాట్లాడే స్థాయి ఈ ఎమ్మెస్కేకు ఎక్కడ ఉందంటూ వారంతా విమర్శలకు దిగారు. అయితే భారత క్రికెట్ చరిత్రలో దిగ్గజాలు జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఉన్న సెలక్టర్లు గానీ, అందులో ఎంతో మంది కెరీర్‌లు అర్ధాంతరంగా ముగిసిన సమయంలో ఉన్న సెలక్టర్లు గానీ ఆయా ఆటగాళ్లకంటే గొప్పవాళ్లు కాకపోవచ్చు. కానీ సెలక్టర్ హోదాలో వారు నిర్దాక్షిణ్యంగా సంచలన నిర్ణయాలు తీసుకున్న ఘటనలు చాలా ఉన్నాయి.

ధోనిలాంటి సూపర్ స్టార్ గురించి బహిరంగ ప్రకటన చేయడం ఆషామాషీ వ్యవహారం కాదు. కాబట్టి ఇప్పటికిప్పుడు ఇబ్బంది లేకపోయినా ధోనికి పరిస్థితి అంత సానుకూలంగా ఏమీ లేదని అర్థమవుతోంది. బోర్డు వ్యవహారాలు, సెలక్షన్ రాజకీయాల గురించి ధోనిలాంటి వాడికి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. 2019 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగాలని పట్టుదలగా ఉన్న ఈ మాజీ కెప్టెన్... నేరుగా హెచ్చరికలు అందుకుంటున్న ఇలాంటి స్థితిలో తన సహజ శైలిలో ఆడగలడా? సత్తా చాటి తన స్థానం మరో రెండేళ్ల పాటు సుస్థిరం చేసుకోగలడా?

సాక్షి క్రీడా విభాగం

ధోని స్థాయి ఆటగాడికి తన ఇష్ట ప్రకారమే తప్పుకునే హక్కు ఉంది తప్ప ఎవరూ బలవంత పెట్టకూడదు, తాను జట్టుకు ఉపయోగపడనని తెలిసిన రోజున అతనే వెళ్లిపోతాడు తప్ప ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధార పడడు... ‘మిస్టర్ కూల్’ గురించి చాలా మంది క్రికెటర్లు, మాజీలు, సన్నిహితులు తరచుగా చెప్పే మాట ఇది. అతను టెస్టు క్రికెట్ నుంచి తప్పుకున్న రోజున అందరూ దీనిని ఉదాహరణగా చూపించారు. గత జనవరిలో ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు వన్డే, టి20 కెప్టెన్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధోని ప్రకటించిన రోజున కూడా అంతా ఇదే అనుకున్నారు. అయితే తదనంతర పరిణామాల్లో ధోని స్వయంగా తప్పుకోలేదని, సెలక్టర్లు అతడితో చర్చించిన తర్వాతే అతను ఆ నిర్ణయం తీసుకున్నాడని తెలిసింది. ధోని ప్రకటనకు ఒక రోజు ముందే చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ సుదీర్ఘంగా ధోనితో మాట్లాడిన విషయం దానిని నిర్ధారించింది. ఇప్పుడు అదే ప్రసాద్, ధోని భవిష్యత్తు గురించి చెబుతున్నారంటే అదేదో ఊరికే నోటిమాటగా భావించడానికి వీల్లేదు. కచ్చితంగా సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ విషయంలో సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరమే ప్రసాద్ తమ ఉద్దేశం బయటకు వెల్లడించారు. కాబట్టి మహి విషయంలో వారికి స్పష్టత ఉంది. అందుకే ప్రదర్శన, ప్రత్యామ్నాయం గురించి వారు చెబుతున్నారు.

ఆట బాగున్నా...

కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత ధోని 13 వన్డేలు ఆడాడు. ఇందులో నాలుగు సార్లు బ్యాటింగ్ చేసే అవకాశమే రాలేదు. మిగతా మ్యాచ్‌లలో ఒక సెంచరీ, మూడు అర్ధ సెంచరీలు అంటే చాలా మంచి ప్రదర్శనగానే లెక్క. వికెట్ కీపర్‌గా, ఫిట్‌నెస్ పరంగా కూడా అతను చురుగ్గా ఉన్నాడు. అంతా బాగున్నప్పుడు సమస్య ఏముంది అనిపించవచ్చు. అయితే సెలక్టర్ల దృష్టిలో ఇప్పుడు సిద్ధం చేస్తున్న జట్టు 2019 ప్రపంచ కప్ కోసమే. ఆలోగా జట్టు వచ్చే రెండేళ్ల పాటు నిలకడైన ప్రదర్శన ఇవ్వాలని సెలక్టర్లు కోరుకుంటున్నారు. ఇందులో భాగంగా వైఫల్యాలతో సంబంధం లేకుండా కుర్రాళ్లందరికీ వరుసగా అవకాశాలు ఇవ్వాల్సి ఉంటుంది. కోహ్లి నాయకత్వంలోని ఈ యువ జట్టులో ధోని ఒక్కడే బాగా సీనియర్. కెప్టెన్, కోచ్ రవిశాస్త్రి ప్రణాళికల్లో బహుశా ధోని లేకపోవచ్చు. కోచ్‌గా తన తొలి సిరీస్‌కు ముందు శాస్త్రి మాట్లాడుతూ... ‘ఇద్దరు చాంపియన్ క్రికెటర్ల గురించి సమయం వచ్చినప్పుడు స్పందిస్తాం. కెప్టెన్‌తో చర్చించిన తర్వాతే ఏం చేయాలో ఆలోచిస్తాం’ అని చెప్పారు. మరి వారిద్దరు ఈ విషయంలో ఎలాంటి చర్చలు జరిపారో తెలీదు కానీ... ఇప్పటికే యువరాజ్ సింగ్‌ను తప్పించి సెలక్టర్లు భవిష్యత్తు గురించి తమ ఆలోచనలను వెల్లడించారు. అడిగినా, అడగకపోయినా జట్టు ఫిట్‌నెస్ గురించే శాస్త్రి పదే పదే మాట్లాడటంలో ఆశ్చర్యం ఏమీ కనిపించడం లేదు. కాబట్టి వచ్చే రెండేళ్ల పాటు ధోని ఫిట్‌నెస్‌ను కాపాడుకోగలడా అనేది కూడా కీలకం.

సత్తా చాటాల్సిందే...

రాహుల్ ద్రవిడ్‌లాంటి దిగ్గజాలు కూడా యువీ, ధోనిలపై నిర్ణయం తీసుకుంటే మంచిదనే అభిప్రాయం ఇటీవల వ్యక్త పరిచారు. వారు ఏ స్థానాల్లో ఆడతారులాంటివి కూడా ప్రశ్నించడాన్ని బట్టి చూస్తే పరోక్షంగా వారు లేకుండానే జట్టును నిర్మించడం మంచిదనే సూచన కనిపిస్తోంది! వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో వన్డేలో మెరుగైన స్థితిలో ఉండి కూడా మ్యాచ్‌ను ముగించలేని పరిస్థితి ధోని బయోడేటాను దెబ్బ తీసింది. ధోని ఇప్పుడు కూడా మెరుగైన ఆటగాడే అయినా... సహజంగానే అతని పాత తరహా ఆటతో పోల్చి చూస్తున్నారు. ఆ రకంగా చూస్తే ‘ఇలాంటి ధోని’ అవసరం జట్టుకు అంతగా కనిపించడం లేదేమో! ఒక ప్రధాన బ్యాట్స్‌మన్ కంటే కూడా ఇప్పుడు ధోని రెగ్యులర్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్‌లాగే కనిపిస్తున్నాడనేది వాస్తవం. ఇక కెప్టెన్‌గా కూడా రాటుదేలిన కోహ్లికి మున్ముందు సలహాల విషయంలో ధోని అవసరం రాకపోవచ్చేమో. అందుకే ప్రత్యామ్నాయం చూస్తామంటూ స్వయంగా వికెట్ కీపర్ అయిన ప్రసాద్ అంత గట్టిగా చెప్పగలిగారు. ప్రస్తుత శ్రీలంక సిరీస్‌లో 5 వన్డేలతో పాటు ఇదే ఏడాది భారత్ సొంతగడ్డపై మరో ఎనిమిది వన్డేలు కూడా ఆడనుంది. దాదాపు ఇదే జట్టు ఆ మ్యాచ్‌లకు కూడా కొనసాగవచ్చు. సెలక్టర్ల మాటలను బట్టి చూస్తే గత రికార్డు, గొప్పతనంలాంటివేవీ ఇప్పుడు ధోనిని ఆదుకునే పరిస్థితి మాత్రం లేదనేది అర్థమైంది. 2019 వరల్డ్ కప్ గురించి ఆలోచించాలంటే దాదాపు ప్రతీ మ్యాచ్‌లో అతను బాగా ఆడాల్సి ఉంటుంది. జట్టు పరాజయంలో ఏదో ఒక రూపంలో ధోని పరోక్షంగా కారణమైనా...సెలక్టర్లకు సాకు దొరికినట్లే!

మరో 4 ఆడితే...

ధోని తన కెరీర్‌లో మరో కీలక మైలురాయికి చేరువయ్యాడు. ప్రస్తుతం 296 వన్డేలు ఆడిన మాజీ కెప్టెన్, మరో నాలుగు మ్యాచ్‌లు ఆడితే 300 మ్యాచ్‌ల క్లబ్‌లో చోటు దక్కించుకుంటాడు. భారత్ తరఫున సచిన్, ద్రవిడ్, అజహర్, గంగూలీ, యువరాజ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఓవరాల్‌గా 19 మంది మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. వన్డే కెరీర్‌లో 9,496 పరుగులు చేసిన ధోని ప్రస్తుత సగటు 51.32. తర్వాతి నాలుగు వన్డేల్లో అతను ఒక్క పరుగూ చేయకపోయినా కూడా అతని సగటు 50.24గా ఉంటుంది. 300 మ్యాచ్‌లు ఆడిన తర్వాత కూడా వన్డే సగటు కనీసం 50 పరుగులు ఉండే ఏకైక ఆటగాడు ధోనినే కానుండటం విశేషం.

ప్రాక్టీస్... ప్రాక్టీస్...

దంబుల్లా: వన్డే సిరీస్‌కు ముందు ధోని తొలిసారి శ్రీలంకలో తన సన్నాహకాలకు పదును పెట్టాడు. గురువారం అతను సుదీర్ఘ సమయం పాటు నెట్స్‌లో ప్రాక్టీస్ చేశాడు. ఆరంభంలో కొంత ఇబ్బంది పడ్డా, ఆ తర్వాత తన సహజ శైలిలో షాట్‌లు ఆడాడు. ఆప్షనల్ ప్రాక్టీస్ కావడంతో టెస్టు సిరీస్ ఆడిన ఆటగాళ్లెవరూ ప్రాక్టీస్‌కు రాలేదు. ధోనితో పాటు జాదవ్, పాండే, చహల్, శార్దుల్ సాధన చేశారు.



దంబుల్లా చేరుకున్నాక ఐస్‌క్రీమ్ తింటున్న ధోని

చివరి క్షణాల్లో గెలిచిన దబంగ్ ఢిల్లీ

అహ్మదాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో దబంగ్ ఢిల్లీ జట్టు రెండో విజయాన్ని నమోదు చేసింది. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సహ యజమానిగా ఉన్న తమిళ్ తలైవాస్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 30–29తో ఒక్క పాయింట్ తేడాతో గెలిచింది. మ్యాచ్ ముగియడానికి మరో 40 సెకన్ల వ్యవధి ఉందనగా ఢిల్లీ 27–28తో వెనుకబడి ఉంది. ఈ దశలో రైడింగ్‌కు వెళ్లిన ఢిల్లీ ప్లేయర్ మేరాజ్ షేక్ మూడు పాయింట్లు సాధించడంతో ఢిల్లీ 30–28తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత తమిళ్ తలైవాస్ రైడర్ అజయ్ ఠాకూర్ ఒకపాయింట్ సాధించినా ఫలితం లేకపోయింది. చివరకు ఢిల్లీ జట్టు ఒక్క పాయింట్‌తో గట్టెక్కింది. తలైవాస్ తరఫున అజయ్ ఠాకూర్ 14 పాయింట్లు స్కోరు చేసినా జట్టును మాత్రం గెలిపించలేకపోయాడు. ఢిల్లీ తరఫున మేరాజ్ షేక్ అత్యధికంగా తొమ్మిది పాయింట్లు సాధించాడు. మరోవైపు గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్, బెంగాల్ వారియర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 26–26తో టైగా ముగిసింది. శుక్రవారం జరిగే మ్యాచ్‌ల్లో యూపీ యోధతో యు ముంబా; బెంగళూరు బుల్స్‌తో జైపూర్ పింక్ పాంథర్స్ తలపడతాయి. ఈ మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్స్–2 చానెల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.



తమిళ్ తలైవాస్‌తో జరిగిన మ్యాచ్‌లో రైడింగ్ చేస్తున్న ఢిల్లీ ప్లేయర్ రోహిత్

భారత్ తొలి పోరు ఆసీస్‌తో

అండర్–19 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

దుబాయ్: వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 3 వరకు న్యూజిలాండ్‌లో జరిగే అండర్–19 ప్రపంచకప్ షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేసింది. మూడుసార్లు చాంపియన్‌గా నిలిచిన భారత కుర్రాళ్లు తమ తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కోనున్నారు. గ్రూప్ ‘బి’లో ఈ రెండు జట్లతో పాటు జింబాబ్వే, పపువా న్యూగినియా జట్లు కూడా ఉన్నాయి. మొత్తం 16 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ వెస్టిండీస్... న్యూజిలాండ్‌తో తలపడుతుంది. మ్యాచ్‌లు క్రైస్ట్‌చర్చ్, క్వీన్స్‌టౌన్, టౌరంగ, వాంగరీలోని ఏడు మైదానాల్లో జరుగుతాయి. ప్రతీ గ్రూప్‌లోని టాప్–2 జట్లు సూపర్ లీగ్‌కు అర్హత సాధిస్తాయి. వీటి మధ్య క్వార్టర్స్, సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. మిగిలిన 8 జట్ల మధ్య ప్లేట్ చాంపియన్‌షిప్ జరుగుతుంది. ఇది కూడా ప్రధాన టోర్నీతో పాటే జరగడంతో పాటు జనవరి 28న ఫైనల్ ఉంటుంది.

క్వార్టర్స్‌లో సానియా జంట

ఒహాయో: తన కొత్త భాగస్వామి షుయె పెంగ్ (చైనా)తో కలిసి భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా సిన్సినాటి ఓపెన్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో ‘బై’ పొందిన ఈ ఇండో–చైనా ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్లో 7–5, 6–4తో జూలియా జార్జెస్ (జర్మనీ)–ఓల్గా సావ్‌చుక్ (ఉక్రెయిన్) జోడీపై విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్లో ఇరీనా కామెలియా బేగూ–రలూకా (రొమేనియా) జంటతో సానియా – షుయె పెంగ్ ద్వయం తలపడుతుంది.

పోరాడి ఓడిన రామ్‌కుమార్

మరోవైపు ఇదే టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత యువతార రామ్‌కుమార్ రామనాథన్ రెండో రౌండ్‌లో నిష్క్రమించాడు. ప్రపంచ 60వ ర్యాంకర్ జారెడ్ డొనాల్డ్‌సన్ (అమెరికా)తో జరిగిన మ్యాచ్‌లో రామ్‌కుమార్ 4–6, 6–2, 4–6తో పోరాడి ఓడిపోయాడు. గంటా 56 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రామ్‌కుమార్ 12 ఏస్‌లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. రెండో రౌండ్‌లో వెనుదిరిగిన రామ్‌కుమార్‌కు 32,780 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 21 లక్షలు) తోపాటు 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.







కాస్పరోవ్, ఆనంద్‌లకు నిరాశ

సెయింట్ లూయిస్ (అమెరికా): ప్రపంచ మాజీ చాంపియన్స్ గ్యారీ కాస్పరోవ్ (రష్యా), విశ్వనాథన్ ఆనంద్ (భారత్)... సెయింట్ లూయిస్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో నిరాశాజనక ప్రదర్శన కనబరిచారు. పది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నీలో కాస్పరోవ్ పదో స్థానంలో, ఆనంద్ తొమ్మిదో స్థానంలో నిలువడం గమనార్హం. 3.5 పాయింట్లతో డేవిడ్ నవారా (చెక్ రిపబ్లిక్), కాస్పరోవ్, ఆనంద్ సంయుక్తంగా ఎనిమిదో స్థానంలో నిలిచారు. అయితే సాధించిన విజయాల సంఖ్య, ముఖాముఖి గేమ్‌ల ఫలితాల ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించగా... నవారా ఎనిమిదో స్థానంలో, ఆనంద్ తొమ్మిదో స్థానంలో, కాస్పరోవ్ పదో స్థానంలో నిలిచారు. ఆరు పాయింట్లు సాధించిన లెవాన్ అరోనియన్ (అర్మేనియా) టైటిల్‌ను దక్కించుకున్నాడు.



కెనడాలోని టొరంటోలో జరిగిన ప్రపంచ మరుగుజ్జుల క్రీడల్లో భారత్ మెరిసింది. 24 దేశాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రీడల్లో భారత్‌కు మొత్తం 37 పతకాలు వచ్చాయి. ఇందులో 15 స్వర్ణాలు, 10 రజతాలు, 12 కాంస్యాలు ఉండటం విశేషం.

దుబాయ్‌లో అశ్విన్ అకాడమీ



చెన్నై: సీనియర్ సహచరుడు ధోని బాటలోనే భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా దుబాయ్‌లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయనున్నాడు. జనరేషన్ నెక్ట్స్ పేరుతో నిర్వహించే ఈ అకాడమీలో చిన్నారులకు శిక్షణ ఇస్తారు. ఇదే పేరుతో అశ్విన్‌కు చెన్నైలో ఇప్పటికే సొంత అకాడమీ ఉంది. అకాడమీ కోసం కోచింగ్‌కు సంబంధించిన ప్రత్యేక ప్రోగ్రామ్‌ను అశ్విన్ స్వయంగా రూపొందించడం విశేషం. ఈ నెల చివర్లో అకాడమీ ప్రారంభమవుతుంది. దీనికి డైరెక్టర్‌గా మాజీ క్రికెటర్, కెన్యా క్రికెట్ సీఈఓ కోబస్ ఒలివర్‌ను అశ్విన్ నియమించాడు.

సైనాపై అంచనాలు లేకపోవడం మంచిదే


కోచ్ విమల్ కుమార్ అభిప్రాయం

న్యూఢిల్లీ: ఇటీవలి కాలంలో ఎలాంటి అంతర్జాతీయ ఈవెంట్స్ జరిగినా స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్‌పై అభిమానులు పెద్దగా ఎలాంటి అంచనాలు పెట్టుకోవడం లేదనే చెప్పవచ్చు. గాయాలతో పాటు వరుస పరాజయాలు ఆమెను వెనక్కి నెడుతున్నాయి. మరోవైపు పీవీ సింధు, శ్రీకాంత్, సాయిప్రణీత్‌లాంటి వారు చక్కటి విజయాలతో దూసుకెళుతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి ప్రతిష్టాత్మక వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సైనాకు మేలు చేస్తుందని ఆమె కోచ్ విమల్ కుమార్ అభిప్రాయపడ్డారు. 2015లో ఇదే టోర్నీలో రజతం సాధించిన తొలి భారత మహిళా బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా సైనా చరిత్ర సృష్టించింది. ‘మోకాలి గాయం తర్వాత సైనా ఇబ్బంది పడుతోంది. కొన్ని గెలవాల్సిన మ్యాచ్‌లను కూడా కోల్పోయింది. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే అగ్రశ్రేణి ఆటగాళ్లను ఓడించే సత్తా ఉంది. ఇప్పటికైతే అందరి ఫోకస్ సైనాపై లేదు. సింధు, శ్రీకాంత్‌లపై అంచనాలున్నాయి. ఇదే తనకు మేలు చేస్తుంది. గాయం కూడా ఇబ్బంది పెట్టడం లేదు. డ్రా మాత్రం కఠినంగానే ఉంది. తొలి రౌండ్‌లో నెగ్గితే ప్రపంచ నంబర్ 2 సంగ్ జీతో సైనా తలపడాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆమెపై సైనా నెగ్గింది’ అని విమల్ అన్నారు.



హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా రాయుడు

మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీకి జట్ల ప్రకటన



సాక్షి, హైదరాబాద్: ఆలిండియా మొయినుద్దౌలా గోల్డ్ కప్‌తో హైదరాబాద్ క్రికెట్ జట్టు కొత్త సీజన్‌కు సిద్ధమైంది. ఈ నెల 22 నుంచి 31 వరకు హైదరాబాద్‌లోనే ఈ టోర్నీ జరుగుతుంది. ఇందులో పాల్గొనే రెండు హైదరాబాద్ జట్లను హెచ్‌సీఏ ప్రకటించింది. హెచ్‌సీఏ ఎలెవన్ జట్టుకు అంబటి రాయుడు, హెచ్‌సీఏ ప్రెసిడెంట్స్ ఎలెవన్ జట్టుకు అమోల్ షిండే కెప్టెన్లుగా వ్యవహరిస్తారు.

జట్ల వివరాలు: హెచ్‌సీఏ ఎలెవన్: ఏటీ రాయుడు (కెప్టెన్), సీవీ మిలింద్, అక్షత్ రెడ్డి, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తిలక్ వర్మ, బి.సందీప్, ఆశిష్ రెడ్డి, ఆకాశ్ భండారి, మెహదీ హసన్, ఎండీ సిరాజ్, రవికిరణ్, కె.సుమంత్, ఎండీ ముదస్సిర్, సాకేత్ సాయిరామ్, భగత్ వర్మ.

హెచ్‌సీఏ ప్రెసిడెంట్స్ ఎలెవన్: అమోల్ షిండే (కెప్టెన్), యతిన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, బి.రాహుల్, చందన్ సహాని, మీర్ జావీద్ అలీ, రోహిత్ రెడ్డి, నీరజ్ బిస్త్, ప్రణీత్ రెడ్డి, కార్తీక్, తనయ్ త్యాగరాజన్, సుదీప్ త్యాగి, హితేశ్ యాదవ్, ఒమర్ ఖాన్, ఎం. రాధాకృష్ణ, వంశీవర్ధన్ రెడ్డి.

విజయంతో ముగించారు

ఆస్ట్రియాపై 4–3తో నెగ్గిన భారత్

అమ్‌స్టెల్వీన్ (నెదర్లాండ్స్): తమ యూరోప్ పర్యటనను భారత హాకీ జట్టు విజయవంతంగా ముగించింది. గురువారం ఆస్ట్రియాతో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో టీమిండియా 4–3తో ఘనవిజయం సాధించింది. భారత్ తరఫున రమణ్‌దీప్ సింగ్ (25వ, 32వ నిమిషాల్లో), చింగ్లెన్‌సన సింగ్ (37వ, 60వ నిమిషాల్లో) రెండేసి గోల్స్‌తో చెలరేగారు. టూర్ ఆరంభంలో బెల్జియం చేతిలో వరుసగా రెండు పరాజయాలు ఎదురైనా... ఆ తర్వాత ప్రపంచ నాలుగో ర్యాంకర్ నెదర్లాండ్స్‌పై భారత్ రెండు విజయాలు సాధించి సిరీస్‌ను 2–0తో సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.



రమణ్‌దీప్



వేధింపులకు కళ్లెమేదీ?

రమ..
ఓ కార్పొరేట్ ఆఫీస్‌లో మానవ వనరుల విభాగంలో పనిచేస్తోంది. ఉదయం ఆఫీసుకు వెళ్లేటప్పుడు చలాకీగా కనిపించే ఆమె.. ఇంటికి రాగానే దిగాలుగా కన్పిస్తోంది! తనలో తానే కుమిలిపోతోంది. ఓరోజు భర్తకు అసలు విషయం చెప్పి గొల్లున ఏడ్చింది. తన పైఅధికారి అనుచిత ప్రవర్తనను భరించలేకపోతున్నానని కన్నీళ్లు పెట్టుకుంది. పోలీస్ కేసు నమోదు చేద్దామన్న భర్త సలహాను సున్నితంగా తిరస్కరిస్తూ.. విషయం పెద్దదైతే పరువు పోతుందని వాపోయింది.

సునీత..
ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఏడాదికి రూ. 5.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగంలో చేరింది. రెండేళ్లలో రెట్టింపు జీతంతో పదో న్నతి పొందింది. కానీ ఈ మధ్య ఉద్యోగం మానేస్తానని, లేదంటే వేరే కంపెనీలో చేరతానని భర్తతో అంటోంది. కారణం తెలుసుకు నే ప్రయత్నం చేశాడు సునీత భర్త. టీమ్ లీడర్ వేధింపులే కారణమని తెలియడంతో కంపెనీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశాడు. స్పందించిన యాజమాన్యం.. సునీతను మరో టీమ్‌కు బదిలీ చేసిం ది. ఆ టీమ్‌లోనూ సర్దుకోలేక సునీత ఉద్యోగానికి రాజీనామా చేసింది.

సాక్షి, హైదరాబాద్

చట్టాలున్నా.. ఎన్నో నియంత్రణలు ఉన్నా పనిచేసే చోట మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట పడటం లేదు. దీంతో కార్పొరేట్ కంపెనీల్లో స్వేచ్ఛగా పనిచేయాలంటే మహిళలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. హైదరాబాద్‌లోనూ కార్పొరేట్ కంపెనీలతో పాటు సాధారణ, మధ్య తరహా సంస్థల్లో వేధింపులు తీవ్రంగా ఉన్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. సగటున 58 శాతం మహిళలు ఇలాంటి చేదు అనుభవాన్ని ఎదుర్కొంటున్నట్లు ఆ శాఖ ఇటీవల నిర్వహించిన పరిశీలనలో వెల్లడైంది. మహిళలు ఉద్యోగం చేసే చోట వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు 2013లోనే కేంద్రం 'సెక్సువల్ హెరాస్‌మెంట్ ఆఫ్ ఉమెన్ ఎట్ వర్క్‌ప్లేస్ యాక్ట్'ను తెచ్చింది. ఈ చట్టం ప్రకారం.. పదిమంది కంటే ఎక్కువ మంది పనిచేస్తున్న సంస్థ, కార్యాలయంలో కచ్చితంగా ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఇందులో మహిళా ఉద్యోగులనే ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యం చేయాలి. లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన, పరుష పదజాలంతో దూషణ తదితర పరిస్థితులను ఎదుర్కొన్న మహిళలు నేరుగా ఈ కమిటీకి ఫిర్యాదు చేయొచ్చు. ఆ ఫిర్యాదుపై వెంటనే కమిటీ సమావేశమై విచారణ చేసి, తక్షణ చర్యలకు యాజమాన్యానికి సిఫారసు చేయాలి. యాజమాన్యం ఆ సిఫార్సును అమలు చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు కార్యాలయాల్లోనూ ఈ కమిటీలను తప్పకుండా ఏర్పాటు చేయాలి. కానీ వీటి ఏర్పాటు, నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదు.

కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ

చట్టం ప్రకారం ప్రతి ఆఫీసులో అంతర్గత కమిటీ ఉన్నట్టే.. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఫిర్యాదుల కమిటీ ఉంటుంది. కార్యాలయాలు, సంస్థల్లోని కమిటీలో స్పందన లేకుంటే జిల్లా స్థాయి కమిటీ దృష్టికి తీసుకెళ్లవచ్చు. జిల్లాస్థాయికి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువగా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించినవే ఉంటున్నాయి. గతనెలలో రాష్ట్రవ్యాప్తంగా 19 కేసులు జిల్లాస్థాయి కమిటీ దృష్టికి రాగా.. వాటిలో 17 కేసులను పరిష్కరించారు. వీటిలో అధికంగా నల్లగొండ జిల్లాలో 5, వరంగల్ జిల్లాలో 4, నిజామాబాద్ జిల్లాలో 3 కేసులున్నాయి. మరో రెండు కేసులు విచారణ దశలో ఉన్నాయి.

ఫిర్యాదుకు వెనుకాడుతున్న బాధితులు

పని ప్రదేశాల్లో వేధింపులకు గురవుతున్న మహిళల్లో చాలామంది ఫిర్యాదుకు దూరంగా ఉంటున్నారు. ఫిర్యాదు చేస్తే ఉద్యోగం కోల్పోవాల్సి వస్తుందేమోనన్న భయంతో కొందరు, ఇంక్రిమెంట్లు, పదోన్నతిలో ఇబ్బందులు వస్తాయేమోనన్న భావనతో మరికొందరు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారుల పరిశీలనలో వెల్లడైంది.

పేరుకే.. కమిటీలు!

వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం తెచ్చిన చట్టంపై క్షేత్రస్థాయిలో అవగాహన అంతంత మాత్రంగానే ఉంది. కార్పొరేట్ కంపెనీలు మినహాయిస్తే మధ్య తరహా, చిన్న కంపెనీల్లో అంతర్గత కమిటీలే ఏర్పాటు కాలేదు. కొన్నిచోట్ల కమిటీలు ఏర్పాటు చేసినా క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించడం, సమస్యలపై చర్చించడం లాంటివి జరగడం లేదు. ఈ కమిటీలపై పర్యవేక్షణ కూడా పెద్దగా లేకపోవడంతో చట్టం పకడ్బందీగా అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కొత్తగా ఉమెన్ హెల్ప్‌లైన్ (181)ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

ఢిల్లీ పర్యాటకురాలిపై అత్యాచారం

బంజారాహిల్స్‌లో ఘటన


హైదరాబాద్: నగర సందర్శనకు వచ్చిన ఓ పర్యాటకురాలిపై అత్యాచారం జరిగిన ఘటన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఢిల్లీకి చెందిన యువతి (20) తన స్నేహితులతో కలసి ఈ నెల 13న హైదరాబాద్ పర్యటనకు వచ్చింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్–10లోని వోయో హోటల్‌లో బస చేసింది. ఈ నెల 15 రాత్రి 9 గంటల సమయంలో నగర సందర్శన అనంతరం ఆమె హోటల్‌కు తిరిగి వచ్చింది. లిఫ్ట్‌లో తన రూమ్‌కు వెళుతుండగా... అదే హోటల్‌లో బస చేస్తున్న నలుగురు యువకులు యువతితో అసభ్యంగా ప్రవర్తించారు. తమ గదికి రావాలంటూ బెదిరించారు. ఎలాగో వారి నుంచి తప్పించుకుని ఆమె తన గదిలోకి వెళ్లింది. మరుసటి రోజు తెల్లవారుజాము 4 గంటలకు సర్వీస్ బాయ్‌నంటూ ఓ యువకుడు యువతి రూమ్ తలుపు తట్టి, ఆమెను బలవంతంగా తన గదిలోకి లాక్కెళ్లాడు. యువతి కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు గురువారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనా స్థలంలోని సీసీటీవీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. నగరంలో దిగినప్పటి నుంచీ యువతిని వెంబడిస్తూ వచ్చిన ఆ యువకుడు, ఆమె బస చేసిన హోటల్ తెలుసుకుని అక్కడే మకాం వేసినట్టు తెలిసింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్

సాక్షి, హైదరాబాద్: దూర విద్యా విధానంలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ప్రవేశాల నోటిఫికేషన్ జారీ అయింది. ఈ ప్రవేశాలకు సంబంధించిన ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారాలను విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్.ఆర్.ఆచార్య గురువారం విడుదల చేశారు. వచ్చే నెల 14 వరకు అభ్యర్థులు ఫీజు చెల్లించి కోర్సుల్లో చేరవచ్చని వివరించారు. మరిన్ని వివరాలను telanganaopenschool. org వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు.

సూపర్‌స్పెషాలిటీ సీట్ల కౌన్సెలింగ్ నిలిపివేత

కాళోజీ, ఎన్టీఆర్ వర్సిటీ పరిధిలో కౌన్సెలింగ్‌కు హైకోర్టు బ్రేక్



సాక్షి, హైదరాబాద్: కాళోజీ నారాయణరావు, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయాల పరిధిలోని ఎంసీహెచ్, డీఎం సూపర్‌స్పెషాలిటీ కోర్సుల సీట్ల భర్తీ కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. రాజ్యాంగంలోని 371(డి) అధికరణం అమల్లో ఉన్నందున కౌన్సెలింగ్ నిర్వహించరాదని న్యాయమూర్తులు జస్టిస్ వి.రామసుబ్రమణియన్, జస్టిస్ టి.రజనిల ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. తెలుగు రాష్ట్రాల్లోని సూపర్‌స్పెషాలిటీ కోర్సులకు సీట్ల భర్తీని జాతీయ కౌన్సెలింగ్ విధానంలో చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన ఆదేశాలను వైద్యుడు బి.సతీశ్‌కుమార్ హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ధర్మాసనం విచారణ జరిపింది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ అసమానతల తొలగింపునకే 371(డి) అధికరణం ఉందని, ఇతర రాష్ట్రాల్లోని అసమానతల్ని తొలగింపునకు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందుకే సీట్ల భర్తీ కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని ఉత్తర్వులిస్తున్నట్టు పేర్కొంది. తమ వాదనలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని కేంద్రంతోపాటు ప్రతివాదుల్ని ఆదేశించింది. అడ్మిషన్లపై సుప్రీంకోర్టు విధించిన నిర్దిష్ట వ్యవధిలోగా ఈ కేసును పరిష్కరిస్తామని వెల్లడించింది. కాగా, తెలుగు రాష్ట్రాల్లోని సీట్లను జాతీయ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయడానికి వీల్లేదని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి కోర్టుకు తెలిపారు.

రెండో మెరిట్ జాబితాతో ఏఈ పోస్టులు!

- విద్యుత్ సంస్థలకు సుప్రీంకోర్టు అనుమతి
- 239 మిగులు పోస్టుల భర్తీకి మార్గం సుగమం
- త్వరలో 1,000 ఏఈ పోస్టుల భర్తీకి ఉమ్మడి ప్రకటన



సాక్షి, హైదరాబాద్: అసిస్టెంట్ విద్యుత్ ఇంజనీర్ పోస్టుల భర్తీలో మెరిట్ అభ్యర్థులకు భారీ ఊరట లభించింది. రాష్ట్రంలోని 4 విద్యుత్ సంస్థల్లో మిగిలిన 239 అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పోస్టులను రెండో మెరిట్ జాబితాతో భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండో మెరిట్ జాబితాతో మిగిలిన పోస్టుల భర్తీకి ఇంధన శాఖ జారీ చేసిన సర్క్యులర్ చెల్లుబాటు కాదంటూ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను గురువారం కొట్టేసింది.

కేసు నేపథ్యమిది..
జెన్‌కోలో 856, ట్రాన్స్‌కోలో 206, ఎన్పీడీసీఎల్‌లో 164, ఎస్పీడీసీఎల్‌లో 201 ఏఈ పోస్టులు కలిపి 1,427 పోస్టుల భర్తీకి గతేడాది విద్యుత్ సంస్థలు నియామక ప్రకటనలు జారీ చేశాయి. ఒక్కో అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ సంస్థల్లో ఎంపికై ఏదో ఓ సంస్థలో చేరడంతో టీఎస్ఎన్పీడీసీఎల్‌లో 164 ఏఈ పోస్టులకు 107, ట్రాన్స్‌కోలో 206 పోస్టులకు 59, టీఎస్ఎస్పీడీసీఎల్‌లో 201 పోస్టులకు 73 పోస్టులు ఖాళీగా మిగిలాయి. ట్రాన్స్‌కో, టీఎస్ఎస్పీడీసీఎల్, టీఎస్ఎన్పీడీసీఎల్‌లో 239 పోస్టులను రెండో జాబితాతో భర్తీ చేయాలని ఇంధన శాఖ ఉత్తర్వులు జారీ చేయగా నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. 1997 జనవరి 22న అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.89 ప్రకారం భర్తీ చేయడానికి వీల్లేదని నిరుద్యోగుల వాదనతో కోర్టు ఏకీభవిస్తూ గతేడాది ఆగస్టు 29న ఉత్తర్వులిచ్చింది. ఇంధన శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసింది. హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. సుప్రీంకోర్టు స్పందిస్తూ.. 4 విద్యుత్ సంస్థల్లో ఏఈ పోస్టుల భర్తీకి ఒకేసారి వేర్వేరు ప్రకటనలివ్వడం, పరీక్షలు నిర్వహించడంతో మెరిట్ గల అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని, దీంతో ప్రత్యేక పరిస్థితులు తలెత్తాయని వ్యాఖ్యానించింది. మిగిలిపోయిన పోస్టుల భర్తీలో జీవో నం.89 వర్తింపజేయాల్సిన అవసరం లేదని, రెండో జాబితాతో భర్తీకి విద్యుత్ సంస్థలు చర్యలు తీసుకోవచ్చని తాజా తీర్పులో పేర్కొంది.

తొలుత 239 పోస్టుల భర్తీ

తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, టీఎస్ ఎస్పీడీసీఎల్, టీఎస్ఎన్పీడీసీఎల్‌లో 1,000 ఏఈ పోస్టుల భర్తీకి త్వరలో ఉమ్మడి ప్రకటన జారీ చేయాలని యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం 239 పోస్టులను తొలుత భర్తీ చేస్తామని, తర్వాత ఏఈ పోస్టుల ఖాళీలను గుర్తించి నియామక ప్రకటన ఇస్తామని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు తెలిపారు.

వెట్టి చేయనందుకు ముక్కు కోసేశారు

సాగర్: వెట్టి చేయడానికి నిరాకరించిన దళిత వ్యక్తిని చితకబాదడంతో పాటు అతని భార్య ముక్కును అగ్రవర్ణాలు కోసేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మధ్యప్రదేశ్‌లోని రెన్వ్‌ఝాలో అగ్రవర్ణాలకు చెందిన నరేంద్ర సింగ్(32), అతని తండ్రి సాహబ్ సింగ్‌లు తమ ఇంట్లో పనిచేయాల్సిందిగా ఓ దళిత వ్యక్తిని సోమవారం ఆదేశించారు. కాని ఆ పనిచేయడానికి సదరు దళిత వ్యక్తి నిరాకరించాడు. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన తండ్రీ కొడుకులు దళిత వ్యక్తిని విచక్షణారహితంగా చితకబాదారు. గాయపడ్డ బాధితుడిని ఆస్పత్రికి తరలిస్తున్న అతని భార్య(35)పై దాడిచేసి ఆమె ముక్కు కోసేశారు.

బిడ్డకు జన్మనిచ్చిన పదేళ్ల బాలిక

చండీగఢ్: దగ్గరి బంధువు చేతిలో పలుమార్లు అత్యాచారానికి గురైన ఓ పదేళ్ల బాలిక తనకు తెలియకుండానే బిడ్డకు జన్మనిచ్చింది. కడుపులో రాళ్లు ఉన్నాయనీ, ఆపరేషన్ చేయాలని చెప్పి ఆమెను తల్లిదండ్రులు వైద్యశాలకు తీసుకొచ్చారు. బాలిక గర్భస్రావానికి సుప్రీంకోర్టు గత నెల 28న అనుమతి నిరాకరించడంతో చండీగఢ్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు గురువారం ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించి కాన్పు చేశారు. ఇది అసాధారణ గర్భమైనా సిజేరియన్ సజావుగా సాగిందనీ, శిశువు బరువు (2.2 కేజీలు) తక్కువగా ఉండటంతో ఐసీయూలో ఉంచామని వైద్యులు తెలిపారు. బాలిక భవిష్యత్తు దృష్ట్యా బిడ్డను ఎవరికన్నా దత్తత ఇవ్వాలని ఆమె తండ్రి ఆసుపత్రి వర్గాలను కోరారు.

కుడి ఎడమయ్యాయి..

వృద్ధుడి అంతర్ అవయవాల కూర్పులో తేడా ● అరుదైన వ్యక్తికి బైపాస్ సర్జరీ

కర్నూలు (హాస్పిటల్): నీ గుండెపై చెయ్యి వేసుకుని చెప్పు అని ఎవరైనా అంటే.. వెంటనే కుడి చేతిని ఎడమ వైపు ఛాతీపై పెట్టుకుంటారు. కానీ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా సి.బెళగల్‌కు చెందిన 67 ఏళ్ల బన్నూరు నాగప్ప మాత్రం ఎడమ చేతిని కుడివైపు ఛాతీపై ఉంచుకుంటారు. ఇదేమిటి.. గుండె ఎడమ వైపున కదా ఉండాల్సింది అని ఆలోచిస్తున్నారా? మీరనుకున్నట్టు ఎడమ వైపునే ఉండాలి. కానీ, ఈయనకు మాత్రం కుడివైపున ఉంది. గుండె మాత్రమే కాదు.. జీర్ణాశయం కూడా కుడి వైపునే ఉంది. కుడిపక్కన ఉండాల్సిన కాలేయం ఎడమ వైపున.. ఇలా కుడివైపున ఉండాల్సిన అవయవాలు ఎడమ వైపున, ఎడమ వైపున ఉండాల్సిన అవయవాలు కుడి వైపున ఉన్నాయి. ఇన్నేళ్లుగా ఆయనకు ఎలాంటి ఇబ్బందీ రాలేదు. కానీ, ఇటీవల గుండె నొప్పి రావడంతో కుటుంబసభ్యులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు అవయవాల అమరిక చూసి ఆశ్చర్యపోయారు. పది వేల మందిలో ఒకరికి ఇలా అవయవాల అమరిక ఉంటుందని చెప్పారు. గుండెలో మూడు రక్తనాళాలు పూడుకుపోయి ఉండటంతో ఆరు రోజుల క్రితం బైపాస్ సర్జరీ చేసి ప్రాణం పోశారు. ఆసుపత్రిలో గురువారం కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లక్ష్మీనారాయణాచారి మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు. కుడి వైపు ఉన్న గుండెకు బైపాస్ సర్జరీని పూర్తిగా అద్దంలో చూసినట్లుగా చేయాలని చెప్పారు. సమావేశంలో కార్డియాలజిస్టులు డాక్టర్ చైతన్యకుమార్, డాక్టర్ తేజానందరెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అవయవాల అమరికలో తేడా ఉన్న బన్నూరు నాగప్ప

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.